# కృష్ణాజిల్లా గ్రామనామాలు

## -చారిత్రక-సామాజిక-భాషా

# పరిశీలన

పరిశోధన:

డి.వి. వరప్రసాద్

పర్యవేక్షణ:

డా॥యన్ శ్రీరామరాజు

హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి
పి.హెచ్.డి పట్టకోసం సమర్పించిన సిద్ధాంతగ్రంథం

—తెలుగుశాఖ—
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
-అక్టోబర్: 1997.

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD - 500 046.

Date: 13-10-97.

## CERTIFICATE

This is to certify that **Mr. I. DEEVI VARAPRASAD** have carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph.D., ordinances of the University. My Topic of the Ph.D. programme is "KRISHNA ZILLA GRAMA NAMALU - CHARITRAKA SHMAJIKA BHASHA PARISEEANA", I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of research degree of any university.

D. Varaprasad

**(D. VARAPRASAD)**
Ph.D. Regd.No. 92HTPH03

**Signature of the Supervisor**

Dr R. Srihari
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134.

Head, Dept of Telugu

Dean

School of Humanities

DEAN
SCHOOL OF HUMANITIES.
University of Hyderabad,
Hyderabad-500 134.

# కృతజ్ఞతలు

ఆర్థిక పరమైన ఎన్ని ఇబ్బందులున్నా నన్ను ఇంత వాడిని చేసిన, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,

ఎంతో ప్రేమతో ప్రాథమిక స్థాయినుండి విశ్వ విద్యాలయ స్థాయి వరకు చదివించిన వాత్సల్యమూర్తి అజాత శత్రువు కీ.శే. నా మాతామహులకు, అమృత మయమైన వాత్సల్య పూర్వక ఆశీస్సులందిస్తూ జీవిత పథ నిర్దేశం చేసే నా అమ్మమ్మకు,

నా పరిశోధనకు మార్గదర్శకత్వం వహించడమే కాక, నాలో అనుక్షణం నూతనోత్తేజాన్ని కలిగించి, తగు సూచనలిస్తూ ముందుకు నడిపించిన గురువర్యులు డాక్టర్ నడుపల్లి శ్రీరామ రాజు గారికి,

నేను ఎప్పుడు కనిపించినా 'ఏమండీ బాగున్నారా' అంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించే తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య రవ్వా. శ్రీహరి గారికి,

"ఏమ మిత్రమా బాగున్నావా" అంటూ ఆదరంగా పలకరించి, అనుక్షణం ప్రోత్సహించే గురువులు, ఆచార్య కె. కె. రంగనాథాచార్యులు గారికి,

పరిశోధన పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగించిన పూర్వాచార్యులు శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, శ్రీమతి సి. ఆనందారామం గారికి,

నన్ను ఆత్మీయంగా పలకరిస్తూ, పరిశోధనా ప్రగతిని అడిగి తెలుసుకుంటూ, ప్రోత్సహించే డా॥ ముదిగొండ వీరభద్రయ్య గారికి, డా॥ పరిమి రామనరసింహం గారికి, డా॥ శరత్ జ్యోత్స్నా రాణి గారికి, తెలుగుశాఖసిబ్బందికి

నాకు పరిశోధనలో ప్రవృత్తి నిర్ణయంలో తగు సలహాల నిచ్చి ప్రోత్సహించిన ఆచార్య యార్లగడ్డ బాల గంగాధర రావు గారికి, డా॥ వేదాంతం రాజగోపాల చక్రవర్తి గారికి,

తెలుగు, నాగార్జున, వికే విశ్వవిద్యాలయాల గ్రంథాలయాల సిబ్బందికి, స్టేట్ ఆర్కైవ్స్ సిబ్బందికి,

అడిగినదే తడవుగా 'ఎడ్యుకేషన్ లోన్' ఇప్పించి ఆర్థిక పరమైన చిక్కుల్ని తొలగించిన బోరబండ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ సర్వదే గారికి,

నా సహాధ్యాయి మిత్రులు డి.ఆర్.ఎస్.శర్మ, పి.రాములు ఆచార్యవేణి శర్మ, మాధవరెడ్డి గారలకు, శ్రీ రాజు గారికి

ఆత్మీయులు M. నాగరాజు, డి.కె.దాస్, శ్రీమతి విద్యాసర్వదే, కుమారి శారద గారలకు, శ్రీ NSRaju గారి కుటుంబ సభ్యులకు,

స్థానికంగా నాతో ఉన్నప్పుడు వేనితో టును తీర్చి ఆతిథ్యమిచ్చిన, అక్షర శిల్పి ఘూసేన్, మస్తాన్ రావు దంపతులకు, నా విశ్వవిద్యాలయ అధ్యయనానికి పునాది వేసి ఆర్థిక సమస్యలకు పరిష్కారమార్గం చూపిన శ్రీ వాసుదేవ్ గారికి,

నా పురోభివృద్ధిని కాంక్షిస్తూ నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహించే అక్కా బావగార్లకు, చెల్లాయి, బావగార్లకు అన్న సత్యనారాయణ గారికి, చి॥ నా తమ్ముళ్ళకు, గీతకి,

నాసిద్ధాంత వ్యాస తుదిప్రతిని సిద్ధం చేయడంలో చేదోడు వాదోడుగా ఉండి ముందుకు నడిపించిన నా శ్రీమతి శైలజకు

కృతజ్ఞతాభివందనాలు.

# విషయ సూచిక


సంక్షిప్త రూపాలు - సంకేత వివరణ i - ii

1. ప్రస్తావన 1 - 14

1.1. గ్రామ నామాలు - పరిశోధన

1.1.1. నామ విజ్ఞానం 1 - 2

1.1.2. గ్రామ నామాల పరిశీలన 3 - 0

1.1.3. గ్రామ నామ పరిశోధనా వికాసం 3 - 7

1.2. గ్రామ నామాలు పరిశోధన - ప్రణాళిక 8.

1.2.1. సేకరించిన గ్రామ నామాల జాబితాలు. 8 - 9

1.2.2 మ్యాపులు 9

1.2.3. శాసనాలు. 9

1.2.4. కైఫీయతులు. 9 - 11

1.2.5. నిఘంటు నిర్మాణ పద్ధతి 12 - 14

2. కృష్ణాజిల్లా - స్వరూపం 15 - 21

2.1. జిల్లా విభాగం ఏర్పాటు 15 - 16

2.2. భౌగోళికం 16 - 18

2.3. చారిత్రకం 18 - 20

2.4. సాంస్కృతికం 20 - 21

3. కృష్ణా జిల్లా గ్రామ నామాలు - భాషాపరిశీలన 22 - 52

3.1. సంధి పరిశీలన 22 -

3.1.1. సంస్కృత సంధులు 23 - 24

3.1.2. తెలుగు సంధులు 24 -

అ. అచ్సంధి 24 - 25

ఆ. హల్సంధి 25 - 28

ఇ. ఆగమాలు

| | |
|---|---|
| ఇ. ఆదేశాలు | 30-32 |
| ఈ. లోపవిభక్తికాలు | 32-33 |
| ఉ. ఏక, బహువచన రూపాలు | 33- |
| 3.2. గ్రామనామ రూప నిర్మాణ పరిశీలన | 34-37 |
| 3.3. గ్రామ నామ నిర్మాణ పరిశీలన | 38 |
| 3.3.1. అసమస్తాలు | 39- |
| 2. సమస్తాలు | 40-45 |
| 3.4. గ్రామనామాల అర్థ పరిశీలన | 46- |
| 3.4.1. సామాన్య నామ సూచకాలు. | 47-50 |
| 3.4.2. సంజ్ఞా నామ సూచకాలు | 50-52 |
| 4. గ్రామ నామాలు - సామాజిక పరిశీలన | 53- |
| 4.1. భౌగోళిక విశేషాలు | 53-58 |
| 4.2 సాంస్కృతిక విశేషాలు | 59-61 |
| 4.3. చారిత్రక విశేషాలు | 62-68 |
| 5. గ్రామ నామ ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు | 69-279 |
| 6. గ్రామ నామ ద్వితీయావయవ వ్యుత్పత్తి నిఘంటువు | 280-302 |
| 7. సారాంశం | 303-307 |
| అనుబంధం | 308 |
| ఉపయుక్త గ్రంథ సూచి | 309-315 |

# సంక్షిప్త రూపాలు

# సంకేత వివరణ

# సంకేతాలు

1. • గ్రామ నామ ప్రథమావయవాన్ని వేరుచేయడానికి వాడబడింది.
2. ? సందేహాస్పదం.
3. ~ రూపాంతరం
4. [ ] ఈ రకం కుండలీకరణంలోని రూపాలు శాసన రూపాలు.
5. > < చరిత్ర నిష్పత్తి సూచనకు గుర్తులు.
6. " " ఇతరుల గ్రంథాల నుండి గ్రహించబడిన విషయాన్ని సూచిస్తుంది.

# సంక్షిప్తరూపాలు - వివరణ

0. వ్యా.వృ.ప.కో. : వ్యావసాయిక వృత్తిపదకోశం.
1. నామా : నామాంతరం.
2. పర్యా : పర్యాయపదం.
3. మాం.వృ.పకో : మాండలిక వృత్తిపదకోశం.
4. రూపా : రూపాంతరం.
5. శ.ర : శబ్దరత్నాకరము.
6. సూ.ని : సూర్యరాయాంధ్ర నిఘంటువు.
7. శా.కో : శాసన శబ్దకోశం.
8. శా.రూ : శాసన రూపం.
9. అర : అరబిక్
10. ఇం : ఇంగ్లీషు.
11. ఉ : ఉర్దూ

12. క : కన్నడం.
13. కొడ : కొడుగు
14. కోలా : కోలామి.
15. గోం : గోండి.
16. త : తమిళం.
17. మ : మళ
18. పర్జి : పర్జియన్.
19. ప్రా : ప్రాకృతం.
20. మ : మలయాళం.
21. మరా : మరాఠి
22. సం : సంస్కృతం.
23. హిం : హిందూస్థానీ.

## ఆంగ్లం

23. C.T.S.I — Castes and tribes of South India
24. D.E.D — Dravidian Etymological Dictionary.
25. D.E.D.S — Dravidan Etymological Dictionary supplement.
26 E.I — Epigraphica India.
27. MAMP — Manual of the Administra-tion of the Madras presidency.
28. SII — South Indian Inscriptions.
29. TL — Tamil Lexicon.

# ప్రస్తావన

# 1. గ్రామనామాలు - పరిశోధన.

## 1.1. నామ విజ్ఞానం

తెలుగులో భాషకు సంబంధించిన పరిశోధనలు కేవలం కావ్య, పత్రికా రంగాలలోనే కాక స్థలనామాలు, వ్యక్తి నామాల మీద కూడా జరుగుతున్నాయి. నామ విజ్ఞానాన్ని "ఓనమాస్టిక్స్" అంటారు. ఇది ఓనమా (పేరు) అనే గ్రీకు పదం నుండి ఏర్పడింది. స్థల నామాల మీద జరిగే పరిశోధనను 'టోపోనమీ' అనీ, వ్యక్తి నామాలపై జరిగే పరిశోధనను 'ఆంత్రోపోనమీ' అనీ అంటారు. 'టోపోనమీ' అనేది గ్రీకు పదమే. 'టోపస్' అంటే స్థలం. 'ఓనమా' అంటే పేరు అని అర్థం. స్థల నామాలు అనే పదం విస్తృతార్థాన్ని సూచిస్తుంది. ఇందులో కేవలం గ్రామ నామాలే కాదు. నాడులు, సముద్రాలు, నదులు, సరస్సులు, వంకలు వంటివి, కొండలు, వృక్షాలు, అడవులు, జంతువులు మొదలైన అంశాలు కూడా చోటు చేసుకుంటాయి. స్థలనామాల్లో ఒక విభాగం గ్రామ నామాలు..

గ్రామాల నామకరణానికి అక్కడి భౌగోళిక స్థితిగతులు, రాజవంశాలు, చారిత్రక పురుషులు, గ్రామదేవతలు మొదలైన వాటితో పాటు, సాంఘిక రాజకీయ, మత పరిస్థితులు కూడా దోహదం చేస్తాయి. "స్థలనామాలు వాడుకలో కేవలం గుర్తులు. ఒక చరిత్రకారుడో, భాషాశాస్త్రవేత్తో వాటిని

శాస్త్ర దృక్పథంతో పరిశీలించి వివరిస్తే అవి ఒక సమాజానికి చెందిన భాషను, నాగరికతను, సంస్కృతిని వెలికి తీసే అపూర్వ సాధనాలుగా గోచరిస్తాయి."[97] (విశ్వనాథ రెడ్డి. కేతు ; 1976 : 3) మానవ శాస్త్రజ్ఞులకు స్థలనామ పరిశోధన అత్యంత ప్రయోజనకారి. గ్రామనామాల గూర్చి క్లార్క్, కె.ఎమ్. (1986:18) "place Names are words: But words of special historical, linguistic, anthropolo-gical and ethnological value.... The words indicating place names have a story to tell. Not all of the them in the same way. Some of these words are old, some are recent, some are more significant than others. Some confuse, others throw light. problem is to sort them out and discover the story"[98]. అన్న మాటలు అక్షర సత్యాలు.

స్థలనామాల్లో నిక్షిప్తమై ఉన్నని గూర్చి అంశాలను చారిత్రక నేపథ్యంతో, భాషా విజ్ఞానంతో పరిశీలించి నప్పుడే గ్రామనామాలు ఏర్పడడానికి దోహదం చేసిన హేతువులను శాస్త్రీయంగా గుర్తించగలుగుతాము. గ్రామనామాల ఉద్భవ వికాసాల గురించి చేసే పరిశోధన ఆ సమాజపు చారిత్రక, సాంస్కృతిక, భాషావిశేషాల ను తెలియజేస్తుంది. అందుకే స్థలనామాలను భాషా చరిత్రల నిరాక్షర సామగ్రిగాను, ప్రాచీన భాషను చరిత్రను

సంస్కృతిని నిక్షిప్తం చేసుకున్న శిలాశాసనాలుగాను పరిశోధకులు భావిస్తున్నారు.

0.1.2. గ్రామనామాల పరిశీలన :-

అ) ఒక భాషా సమాజపు పూర్వ చరిత్ర రచనకూ,

ఆ) ఒక సమాజంలోని కులం, మతం, వృత్తులు మొదలైన సాంస్కృతిక, సామాజికాంశాలను తెలుసుకోవడానికి,

ఇ) భాషా చరిత్ర రచనకూ,

ఈ) ఆ ప్రాంతపు భౌగోళిక స్థితి గతులను తెలుసుకోవడానికి,

ఉ) మాండలిక భాషా లక్షణాల వింగడింపులకు తోడ్పడుతుంది.

0.1.3. గ్రామ నామ పరిశోధనా వికాసం :-

ఈనాడు వివిధ దేశాలలో, వివిధ భాషలలో స్థల నామ పరిశోధన జరుగుతూ ఉంది. స్థలనామ సేకరణ, వర్గీకరణ, వివరణలు వైయక్తికంగా, సామూహికంగా ప్రత్యేక సంస్థలు, పత్రికల ద్వారా పెద్దఎత్తున సాగుతున్నది. అట్లే నిఘంటువులు, వ్యాకరణాలు వెలువడుతున్నాయి.

19 వ శతాబ్దిలో స్థలనామ పరిశోధన వివిధ దేశాల్లో ప్రారంభమైనప్పటికీ ప్రధానంగా ఇంగ్లాండు అమెరికాల్లో స్థలనామ పరిశోధన విస్తరిల్లింది. యూరప్-అమెరికా పరిశోధకుల మధ్య స్థలనామ పరిశోధన విధానాల్లో కొంత భేదం ఉంది. యూరప్ స్థలనామ వేత్తలు ప్రధానంగా వ్యుత్పత్తి నిరూపణ

నిరుక్తతలపై దృష్టిని కేంద్రీకరించి పరిశోధన సాగించగా, అమెరికా స్థల నామ వేత్తలు ప్రణాళికా బద్ధంగా పరిశోధన సాగిస్తున్నారు. పై రెండు పద్ధతుల్ని మేళవించి భారతీయ స్థలనామ వేత్తలు అత్యంత ప్రాచీన చరిత్ర గలిగిన భారతీయ స్థలనామాలను. నిర్దిష్టమైన ప్రణాళికల ద్వారా పరిశోధన సాగించుచున్నారు.

1950లో అంతర్జాతీయ నామ సంస్థ ఏర్పడి onoma, Bibliographical and Information Bulletin అనే నామ విజ్ఞాన పత్రికను నడుపుతూ ఉంది.

1960కి పూర్వం భారతదేశంలో జరిగిన స్థలనామ పరిశోధన కేవలం ఔత్సాహిక ప్రయత్నంగా సాగింది. విశ్వవిద్యాలయ స్థాయిలో పూనా దక్కన్ కాలేజీలో ప్రఖ్యాత పురాతత్వ శాస్త్ర వేత్త హెచ్.డి. సంకాలియా పర్యవేక్షణలో సామాజిక భాషా శాస్త్ర దృక్పథంతో స్థలనామాలపై ప్రథమ సిద్ధాంత వ్యాసాన్ని 'ప్రకాష్' కుర్ల్లు. "A Socio-Linguistic study of place Names of Saharanpur District (1965). రచించి డిగ్రీ పొందారు. 1979 లో మైసూరు కేంద్రం గా "భారతీయ స్థలనామ సంఘం" ఏర్పడింది.

గ్రామ నామాలకు సంబంధించి దక్షిణ భారతదేశంలో కృషి చేసిన పాశ్చాత్యులు బ్రౌన్, మెకంజీ, కాల్డ్వెల్ మొదలగు వారు. వీరు 19వ శతాబ్దిలోనే స్థలనామాలకు సంబంధించిన

వ్యాసాలను ప్రచురించినప్పటికీ ఇటీవలి కాలంలోనే ఎక్కువగా పరిశోధనలు జరుగుతున్నాయి.

ఆంధ్రలో గ్రామనామ పరిశోధనా ప్రాధాన్యాన్ని గుర్తించిన వారిలో చిలుకూరి నారాయణరావు గారు మొదటగా నిలుస్తారు. అనంతపురం జిల్లా గ్రామనామాలను గురించి తమ "ఆంధ్ర భాషాచరిత్ర" (1937: 647-667) పరిశీలనాత్మకంగా ఒక వ్యాసం రచించారు. వీరు గ్రామనామాలను అర్థపరంగా, భాషాపరంగా వివరించారు. ఆ జిల్లా గ్రామనామాలను అర్థపరంగా 19 వర్గాలుగా వర్గీకరించి శాస్త్రీయమైన పరిశోధనకు మార్గదర్శకులయ్యారు.

తెలుగు ఊర్ల పేర్లపై ఒక సంగ్రహ వ్యాసం. ప్రసాద భూపాలుడు రచించినది (1938: 250-252) ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో ప్రచురింపబడింది. 1943-1945 సంవత్సరాల మధ్య ఎ.ఎస్. త్యాగరాజు తెలుగు గ్రామనామాల మీద వెలువరించిన వ్యాసాలు ఆంధ్రా హిస్టారికల్ రిసెర్చి సొసైటీ జర్నల్లో ప్రచురింపబడ్డాయి. ఈయన గ్రామనామాల పుట్టుకను ప్రథమ, ద్వితీయ అవయవాలలో జరిగిన మార్పులను గుర్తించారు. మేరు సోమయాజులు వరహాలు (1945) నాయని కృష్ణకుమారి గారు (భారతి - 1957: 43-50) విశ్లేషణాత్మక వ్యాసాలు వెలువరించారు.

శాసనాలలోని భాషాంశాలను పరిశీలించే సందర్భంలో శాసనస్థ గ్రామనామ వ్యుత్పత్తుల్ని గూర్చి డా॥ బూదరాజు రాధాకృష్ణ "ప్రాచీనాంధ్ర శాసనములు" (1964)

లో చర్చించారు. అదే విధంగా శాసనస్థ రూపాల్ని జిల్లాల వారీగా 9 జిల్లాలపై సేకరించి శాసనస్థ గ్రామనామ రూపాలను చారిత్రక నేపథ్యంతో డా॥ పి. విజయ దత్తాత్రేయ శర్మ (1984) వ్యాసాన్ని వెలువరించారు.

డా॥ యస్. యస్. రామచంద్రమూర్తి (1975) "ఆంధ్ర శాసనస్థ స్థలనామాలు - పరిశీలన" అన్న అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని ఆంగ్లంలో రచించి పిహెచ్.డి. డిగ్రీ పొందారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో 1970-75 మధ్య కాలంలో "కడప ఊర్ల పేర్లు" పై కే.వి. విశ్వనాథరెడ్డి సమగ్ర అధ్యయన దృష్టితో సిద్ధాంత వ్యాసం రచించి పిహెచ్.డి ని తెలుగులో మొదటగా పొందారు. ఆ తర్వాత యార్లగడ్డ. బాలగంగాధర రావు (1981) అనంతపురం గ్రామనామాలపై ; డి. చెంగారెడ్డి (1983) చిత్తూరు జిల్లా గ్రామనామాలపై ; ఉగ్రాణం. చంద్రశేఖర రెడ్డి (1989) నెల్లూరు జిల్లా గ్రామనామాలపై ; పరిశోధనలు సాగించి పిహెచ్.డి డిగ్రీలు పొందారు. కర్నూలు జిల్లా, విజయనగరం తాలూకా గుడివాడ తాలూకా, విజయవాడ, దివి తాలూకా, బాపట్ల, రేపల్లె తాలూకాల గ్రామ నామాలపై మరికొన్ని సిద్ధాంత వ్యాసాలు సమర్పించబడ్డాయి. మండల పరిధిని దృష్టిలో ఉంచుకొని ఎం.ఫిల్ పట్టం కొరకు మరికొన్ని పరిశోధనా వ్యాసాలు గ్రామనామాలపై వివిధ విశ్వవిద్యాలయాలకు సమర్పించబడ్డాయి.

సామాజిక భాషా శాస్త్ర దృక్పథంతో విశ్వనాథరెడ్డి చేసిన పరిశోధనలో అర్థ నిరాశ్రయం, రూప నిరాశ్రయం,

సంధి పరిశీలన వంటి భాషాంశాలను, చారిత్రక, సామాజిక కోణాలను పరిశీలించి భావి పరిశోధకులకు మార్గదర్శకులయ్యారు.

భారతీయ స్థలనామ సంఘం ఉపాధ్యక్షులు డా॥ యార్లగడ్డ బాలగంగాధరరావు గారు ఆంధ్ర దేశంలోని కొన్ని గ్రామ నామాల్ని సేకరించి చారిత్రక నేపథ్యంతో వివరణాత్మకంగా "ఊరి కథ" (19.95) శీర్షిక క్రింద వెలువరించారు.

ఈ పరిశోధనల స్ఫూర్తితో కృష్ణా జిల్లా లోని 50 మండలాల్లో ఉన్న మొత్తం గ్రామనామాల్ని పరిశీలించ దలచాను.

## 1.2. పరిశోధన - ప్రణాళిక

ప్రస్తుత పరిశోధనకు మండలవారీ పరిపాలనా విధానాన్ని ప్రామాణికంగా స్వీకరించడం జరిగింది. దీనిని అనుసరించి ఈ జిల్లా 4 రెవిన్యూ డివిజన్లుగాను, ఆ డివిజన్లు మరల 50 మండలాలుగాను విభజింపబడ్డాయి.

మచిలీపట్నం డివిజన్‌లో 12 మండలాలు, గుడివాడ డివిజన్‌లో 9 మండలాలు, విజయవాడ డివిజన్‌లో 15 మండలాలు, నూజివీడు డివిజన్‌లో 14 మండలాలు ఉన్నాయి. వీటిలోని మొత్తం గ్రామాల సంఖ్య 1907. వీటన్నిటిని పరిశోధనకు స్వీకరించడం జరిగింది.

### 1.2.1. సేకరించిన గ్రామనామాల జాబితాలు :-

(అ) కృష్ణా జిల్లా కలెక్టర్ చే కృష్ణా జిల్లా గెజిట్ (1991) లో ప్రచురింపబడిన మండలాలవారీగా ఇవ్వబడిన గ్రామ నామాల పట్టిక.

(ఆ) "మనము - మన మండలాలు" (కృష్ణా జిల్లా సమగ్ర స్వరూపము) - జి. కొండపనాయుడు (1991)

(ఇ) సెన్సస్ హాండ్ బుక్ - 1961.

(ఈ) సెన్సస్ హాండ్ బుక్ - 1981.

(ఉ) తపాలా శాఖ నుండి

(ఊ) వార్తా పత్రికలలో ముద్రితమైన గ్రామనామాలు.

(ఋ) పౌరసంబంధ శాఖవారి మండలాలవారీ గ్రామనామాల జాబితా.

ఈ. కృష్ణా జిల్లా గెజిటీర్.

ఈ 8 అంశాల ఆధారంతో ఈ జిల్లా గ్రామనామాలకు సంబంధించిన నామాంతరాలు, భిన్న వర్ణక్రమాలు, పుట్టు పూర్వోత్తరాలు మొదలైన విషయాలను సేకరించడం జరిగింది.

1.2.2. మ్యాపులు :-

అ. తాలూకా వారి మ్యాపులు (1961, 1981)

ఆ. 1930 నాటి సర్వే పటము.

ఇ. సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ బోర్డ్ ఆఫ్ రెవిన్యూ (1963) వారిచే ముద్రించబడిన పటము.

1.2.3. శాసనాలు :

అ. South Indian Inscription.

ఆ. Epigraphica Indica.

ఇ. భారతీయా ప్రచురితమైన కృష్ణా జిల్లా శాసనాలు.

1.2.4. కైఫీయతులు :

1. తెలుగు విశ్వవిద్యాలయం వారు మెకంజీ సంపుటాల నుండి ఎత్తిరాయించిన కైఫీయత్తులు
2. స్టేట్ ఆర్కైవ్స్ (ఆంధ్రప్రదేశ్) వారు ప్రచురించిన 'ఆగిరిపల్లి' కైఫీయత్తు.

కృష్ణా జిల్లా కలెక్టర్ జిల్లా గెజిటీలో 1991 డిసెంబర్ 5 న ఫైనల్‌గా ప్రకటించి ప్రచురించిన గ్రామనామాల జాబితాను ప్రధాన ఆధారంగా గ్రహించి అందులోని 1907 గ్రామనామాలను

పరిశోధనకు గ్రహించినాను. నిర్దిష్ట ఆకరాల లోని గ్రామనామాల్ని మొదటి దానితో సరిపోల్చుకుని అకారాది గ్రామనామ నిఘంటువు తయారు చేయబడింది. ఒక గ్రామ నామానికి నామాంతరాలున్నప్పుడు ఎక్కువ ఆధారాలు ఉన్నదానిని, ప్రధాన ఆరోపంగా తీసుకుని, మిగతా వాటిని రూపాంతరాలుగా చూపడము జరిగింది. ఉదా:- "జొన్నపాడు" అని. కొన్ని పట్టికల్లో ఉండగా జిల్లాగెజిట్ XX రికార్డుల్లో, మహాలా కాట్ల జాబితాలో వార్తాపత్రికల్లో "జనార్ధనపురం" అని ప్రచురింపబడుటు చేత "జనార్ధనపురం" ను ప్రధాన ఆరోపంగా "జొన్నపాడు" ను రూపాంతరంగా పేర్కొనడం జరిగింది.

ఈ జిల్లా గ్రామ నామాల్లో సంక్షిప్తాక్షరాలతో ఉండే గ్రామ నామ రూపాలు 15 వరకూ ఉన్నాయి. ఉదాహరణకు జి. కొండూరు, ఎ. కొండూరు, ఎస్. ఎన్. గొల్లపాలెం వగైరా. వీటి పూర్తి రూపాలను గడ్డమనుగు కొండూరు, అగ్నిపత్రు కొండూరు, సుల్తాన నగరం గొల్లపాలెం అని మండల రెవిన్యూ అధికారులతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా తెలుసుకోగలిగాను. నిఘంటువులో పూర్తి రూపాలనే చూపించటం జరిగింది.

తెలుగు, ఇంగ్లీషు పట్టికల లోని నామాలకు వర్ణక్రమంలో భేదం కొన్నింటిలో కనిపిస్తుంది. ఎనమదల – అయినమదుల అనే, అలాగే ఇంగ్లీషులో

హ్రస్వ దీర్ఘాది ఉచ్చారణా భేదాన్ని తెలిపే లేఖన చిహ్నాలు లేక పోవడం వల్ల అసలు రూపాల నిర్ణయానికి క్షేత్ర పర్యటన పరిష్కార మార్గాన్ని చూపింది. KURADA ను కురడ అని లిప్యంతరీకరిస్తే ద్వితీయావయవ విభజన చేసినప్పుడు కుర. అడ. అని ఏర్పడుతోంది. ఇది అక్షర పాఠం. పర్యటనలో "కూరాడ" అని తెలుసుకోవడం వల్ల కూర. ఆడ. అనే అర్థవంతమైన విభజనకు వీలు కలిగింది. స్థానికులైన వారి ద్వారా, పర్యటన ద్వారా, రెవిన్యూ అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా "అసలు రూప నిర్ధారణ" కు వీలు కలిగింది.

లభించిన శాసన రూపాలు కొన్ని గ్రామ నామాల పద వ్యుత్పత్తి నిర్ణయానికి, ప్రాచీన, ఆధునిక రూపాల వివరణకు తోడ్పడ్డాయి.

భిన్నార్థాలలో భిన్న భాషలలో ఒకే పదం గ్రామ నామాల్లో కనిపించినప్పుడు - చారిత్రక, స్థానిక నైసర్గిక స్థితి గతుల ఆధారం ఉన్న దానిని ముందిచ్చి మిగిలిన అర్థాల్ని ? (సందేహాస్పదం) గుర్తు పెట్టి ఇవ్వడమైంది. ప్రథమావయవ పద విభజన సరియైనదో కాదో అనే సందేహం కలిగినప్పుడు ? గుర్తు ముందు వాడటం జరిగింది.

## 1.2.5. నిఘంటు నిర్మాణ పద్ధతి :

కృష్ణా జిల్లాలోని 1907 గ్రామ నామాలకు అకారాది నిఘంటువు తయారు చేయబడింది. ఈ గ్రామ నామాల్లో కన్పించే 78 గ్రామ నామ ద్వితీయావయవాలకు అకారాదిగా ప్రత్యేక నిఘంటువు తయారు చేయబడింది.

ప్రథమావయవ నిఘంటువు : నిఘంటు నిర్మాణంలో జిల్లా గెజిటీర్లోని గ్రామనామాల్ని ప్రధాన ఆధారాలుగా గ్రహించి ఇతరపద్ధతుల్లో రూపాంతరాలు ఉన్న వాటిని పర్యాయనామాలుగా ప్రధాన ఆధారాలుగా గ్రామ నామ రూపంలో ప్రథమా ద్వితీయావయవాల్ని వేరు ఇవ్వడం జరిగింది చేయడానికి (.) గుర్తు వాడబడింది. ద్వితీయావయవ నామ బంధమైనప్పుడు ఇందులో ప్రథమావయవానికి వ్యుత్పత్తి చెప్పడం జరిగింది.

జన వ్యవహారంలో సంబంధ, గౌరవ, సర్వనామ సూచకాలైన వాండ్లు, వాళ్లు (వాడు-లు-అ) లేదా వారి (వారు-ఇ) మొదలైన వాటికి, ఏకవచన రూపాలైన వాని (వాడు-ఇ), గాని (గాడు-ఇ) మొదలైన వాటికి, బంధువాచకాలైన అక్క, అమ్మ, అన్న, అప్ప, అబ్బ, అయ్య, తాత మొదలైన వాటికి, దిగ్వాచకాలైన తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఎగువ, దిగువ, నడిమి మొదలగు వాటికి, పూర్వాపర్య సూచకాలైన పాత, కొత్త మొదలైనవాటికి, పరిమాణ పెద్ద, చిన్న పొట్టి, చిట్టి రూపాలకు, నైసర్గిక సూచకాలైన

కొండ, మిట్ట, పల్లం, వాలు మొదలైన వాటికి, కుల నామాలైన కమ్మ, కాపు, గొల్ల, చాకలి, బలిజ, బ్రాహ్మణ మొదలైన వాటికి, కులనామ సంబంధమైన రెడ్డి, రావు, రాజు, నాయుడు, శెట్టి మొదలైన వాటికి నిఘంటువు లాగ వ్యుత్పత్తులు వివరించలేదు. ఉరఫ్ నామాలకు వ్యుత్పత్తి చెప్పక, పునర్నామాల చర్చ క్రింద ఇవ్వడమైంది. వ్యవహారంలో లేని రూపాలకు, ప్రాచీన రూపాలకు, వ్యుత్పత్తి తెలియని రూపాలకు, అర్థ విపరిణామం చెందిన రూపాలకు, అన్యభాషా రూపాలకు మాత్రమే వ్యుత్పత్తులు ఇవ్వబడ్డాయి. అదే వ్యక్తి నామాలకు సంబంధించి వివిధ ఆకరాల ద్వారా, క్షేత్ర పర్యటన ద్వారా లభించిన చరిత్రను వ్యుత్పత్తుల క్రింద ఇవ్వబడింది. అస్పష్ట నామ బంధాలకు 'సూచి' స్థానంలో 'అస్పష్టం' అని పేర్కొనబడింది. పూర్వ పరిశోధనల ప్రణాళికా పద్ధతినే ఈ గ్రామ నామ పరిశీలనలో ఉపయోగించుకోవడం జరిగింది.

గ్రామ నామంలోని ప్రథమ, ద్వితీయావయవాల మధ్య (.) గుర్తు, గ్రామ నామానికి, మండల నామానికి మధ్య (:) గుర్తు, మండల నామానికి, సంబంధార్థ నామబంధ సూచికి మధ్య (;) గుర్తు వాడబడినాయి.

ఉదాహరణకి:-

| క్ర.సం. | గ్రామ నామం. | | మండలం | | సంబంధార్థనామబంధం |
|---|---|---|---|---|---|
| 1. | లక్ష్మీ.పురం | : | బాపులపాడు | ; | వ్యక్తినామ సూచి. |

ప్రధాన ఆధారానికి సంబంధించిన శాసనరూపాన్ని వివరణ క్రింద ఇచ్చి, ప్రక్కన శాసనకాలం, శాసనకర్త పేరు, శాసన సంఖ్య, సంపుటి, పంక్తి సంఖ్య, పేర్కొనబడ్డాయి.

పరిశోధకులు పేర్కొన్న వ్యుత్పత్తి వివరాలు, అభిప్రాయాన్ని "....." మధ్య పేర్కొని దాని ప్రక్కనే రచయిత పేరు, సంవత్సరం, పుట సంఖ్య (....)లో పేర్కొనడం జరిగింది.

ద్వితీయావయవమైన నిఘంటువులో ద్వితీయ అవయవమైన వ్యుత్పత్తి, దానితో జిల్లా గల గ్రామనామాల సంఖ్యను పేర్కొని, అక్షరసూచిని పేర్కొనడం జరిగింది. వ్యుత్పత్తి క్రింద ప్రథమావయవం ఆధారంగా ఆయా సూచుల క్రింద చేరు గ్రామనామాల సంఖ్యను పేర్కొనడమైంది. అస్పష్ట ద్వితీయావయవాన్ని అక్షరసూచి స్థానంలో 'అస్పష్టం' అని పేర్కొనడం జరిగింది.

## 0.2.6. అధ్యాయ విభాగం (సంక్షిప్తం)

I. ప్రస్తావన

అ. గ్రామ నామ పరిశోధన

ఆ. పరిశోధన - ప్రణాళిక.

II. కృష్ణా జిల్లా స్వరూపం.

అ. భౌగోళికం.

ఆ. సాంస్కృతికం.

ఇ. చారిత్రకం.

III. గ్రామ నామాలు - భాషా పరిశీలన.

1. సంధి పరిశీలన
2. రూప నిర్మాణ పరిశీలన
3. నిర్మాణ పరిశీలన
4. అర్థ పరిశీలన.

IV. గ్రామ నామాలు - సామాజిక పరిశీలన.

1. భౌగోళిక (ప్రాకృతిక) విశేషాలు.
2. సాంస్కృతిక విశేషాలు.
3. చారిత్రక విశేషాలు.
4. పునరుక్తి.
5. పునర్నామాలు.
6. లోకనిరుక్తి.

V. గ్రామ నామ ప్రథమావయవ నిఘంటువు.

VI. గ్రామ నామ ద్వితీయావయవ నిఘంటువు.

VII. సారాంశం.

# కృష్ణా జిల్లా

# స్వరూపం

# 2. జిల్లా స్వరూపం

కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి రమారమి మధ్యలో ఉన్నది. ఇది 15°-43' మరియు 17°-10' ఉత్తర అక్షాంశము లు 80° మరియు 81°-33' పూర్వ రేఖాంశముల మధ్య విస్తరించుకొని ఉంది. ఆంధ్రప్రదేశ్ లో గల 23 జిల్లాల్లో వైశాల్యం రీత్యా (8,719.2 చ.కి.మీ) పదవ స్థానంలో ఉంది. ఈ జిల్లాలకు ఉత్తరాన ఖమ్మం జిల్లా, దక్షిణాన బంగాళాఖాతం, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమ గోదావరి జిల్లా, పశ్చిమాన గుంటూరు, నల్లగొండ జిల్లాలు ఎల్లలుగా ఉన్నాయి. (రాజగోపాల్. ఎమ్.వి., 1971:1)

## 2.1. జిల్లా విభాగం ఏర్పాటు :

క్రీ.శ. 1794 లో ఈ జిల్లా పరిపాలన మచిలీపట్టణం కేంద్రంగా కలెక్టర్ అజమాయిషీ లో ఏర్పాటు బడినది. క్రీ.శ. 1859 లో గుంటూరు, మచిలీపట్టణము, రాజమండ్రి జిల్లాలు కృష్ణా, గోదావరి జిల్లాలుగా విభజింపబడినాయి. పాలనా సౌలభ్యం కొరకు కొంత ప్రాంతాన్ని విడదీసి 1904 లో గుంటూరు జిల్లా ఏర్పాటు చేయబడినది. 1925 లో కృష్ణా జిల్లా కొన్ని ప్రాంతాలు విడదీసి పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పాటు చేయబడినది. నాటి నుండి మచిలీపట్నాం, గుడివాడ, నూజివీడు, విజయవాడ అను 4 రెవిన్యూ డివిజన్లుగా 9 తాలూకాలుగా కృష్ణా జిల్లా ఏర్పడింది.

1971 నాటికి కొన్ని మార్పులతో 10 తాలూకాలుగా, 1981 సెన్సస్ నాటికి 18 తాలూకాలుగా కృష్ణా జిల్లా రూపొందించబడింది. 1986 నాటికి తాలూకాలు రద్దు చేయబడి 48 మండలాలు, ఏర్పాటు చేయబడ్డాయి. 1991 నాటికి "వెంటూరు" పునర్విభజింపబడి నందివాడ, పెదపారుపూడి మండలాలుగా, "పామర్రు" పామర్రు, మోపిదేవి మండలాలుగా విభజింపబడుటంలో జిల్లాలో 50 మండలాలు ఏర్పడ్డాయి.

1. జనాభా :-

1991 జనాభా లెక్కల ననుసరించి జిల్లా మొత్తం జనాభా 36,40,508. ఇది రాష్ట్ర జనాభాలో 3.32 శాతము. మొత్తం జిల్లా జనాభాలో పురుషులు - 18,34,303; స్త్రీలు - 18,06,205. చ.కి.మీ. జనసాంద్రత 198. జనసాంద్రత దృష్ట్యా రాష్ట్రంలో 2వ స్థానంలో కృష్ణా జిల్లా ఉంది.

## 2.2. భౌగోళికం:

కృష్ణా జిల్లాను భౌగోళిక స్వరూపాన్ని బట్టి రెండు భాగాలుగా విభజించవచ్చు. 1. అటవీ ప్రాంతం, 2. మైదాన ప్రాంతం. నూజివీడు డివిజన్, విజయవాడ డివిజన్ లో కొంత భాగం కొండలు, అడవులతో నిండి ఉంది. గుడివాడ, మచిలీపట్నం, విజయవాడ డివిజన్ లోని కొంత భాగం ఏరులు, కాలువలు, కృష్ణా నదీ పాయలతో కూడి సారవంతమైన మైదానం సస్యశ్యామలంగా మారింది. పశ్చిమ, తూర్పు

భాగాలుగా మద్రాసు - కలకత్తా జాతీయ రహదారి విభజిస్తున్నది. పశ్చిమ ప్రాంతంలో తిరువూరు వాడు నుండి ఖమ్మం హద్దు వరకు తూర్పు కనుమలు వ్యాపించి ఉన్నాయి.

**వర్ష పాతము :-**

జూన్ మొదటి వారం నుండి వర్ష ఋతువు ప్రారంభమవుతుంది. ఏప్రిల్ నుండి జూన్ వరకు అధిక ఉష్ణోగ్రత ఉంటుంది. నవంబరు, ఫిబ్రవరి నెలల మధ్య కాలంలో శీతోష్ణస్థితి అనుకూలముగా ఉంటుంది. సగటు వర్షపాతము 960 మి.మీ. (1991 లెక్కల ప్రకారం)

**జల వనరులు :-**

ఈ జిల్లాలో కృష్ణానదితో పాటు, మున్నేరు, తమ్మిలేరు, బుడమేరు, రామిలేరు అను చిన్న నదులు కూడా ప్రవహిస్తున్నాయి. వీటి వల్ల జిల్లాలోని అత్యధిక భాగానికి తాగునీటి వసతి, వ్యవసాయ నీటి వసతి కలుగుచున్నది. అయినప్పటికీ నూజివీడు డివిజన్ లో చాలా ప్రాంతం వర్షాధారమైనదే. పెద్ద చెరువుల క్రింద, గొట్టపు బావుల క్రింద ఈ డివిజన్ లో వ్యవసాయము సాగు చేయబడుచున్నది.

**పంటలు :-**

జిల్లాలోని మూడు వంతులకు పైనా ప్రాంతంలో వరి పండుచున్నది. రెండవ పంటగా మినుము, పెసర పండించబడుచున్నాయి. పశ్చిమ కృష్ణా ప్రాంతంలో అక్కడక్కడ వరి, మిగతా చోట్ల చెరకు, వేరుసెనగ, పొగాకు, కంది, మామిడి మొదలగునవి పండించుచున్నారు.

గనులు :-

ఈ జిల్లాలో రాగి, మాంగనీసు, ఇనుము మొదలైన గనుల ద్వారా ఖనిజ సంపద లభ్యమగు చున్నది.

పరిశ్రమలు :-

ఈ జిల్లాలో చెప్పుదగ్గది. చక్కెర పరిశ్రమ. ఆ తరువాత అనేక చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఎక్కువ. ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రధానమైనది.

రోడ్లు, రైలు మార్గాలు :-

ఈ జిల్లా లోని విజయవాడ లో అతి పెద్ద రైల్వే జంక్షన్ కలదు. ఇది కాశ్మీర్ నుండి కన్యాకుమారి ని కలుపుతుంది. విజయవాడ సమీపంలో రైల్వే వేగన్ నిర్మాణ కేంద్రం ఉంది. చెన్నై - కలకత్తా జాతీయ రహదారి, విజయవాడ - హైదరాబాదు జాతీయ రహదారి, జిల్లా గుండా పోతూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతోనే కాక ఇతర రాష్ట్రాలతో కూడా ఈ జిల్లాను కలుపు చున్నాయి.

2.3. చారిత్రకం :

కృష్ణా నదీ తీరస్థమైన ప్రదేశం కావడం వల్ల, కృష్ణా నది ఈ జిల్లా ప్రాంతం గుండా ప్రవహించి సముద్ర సంగమం చేయడం చేత 1925 నుండి ఈ జిల్లాను కృష్ణా జిల్లా అని వ్యవహరించు చున్నారు. ప్రథమాంధ్ర సామ్రాజ్య స్థాపకులైన శాతవాహనులు ఈ జిల్లా ప్రాంతమైన శ్రీకాకుళాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలించారు. క్రీ. పూ. 260 సం॥ అశోకుని దండయాత్ర అనంతరం ఆంధ్ర

రాజులు స్వతంత్రను కోల్పోయి సామంతులయ్యారు. అతని దండయాత్రకు ముందు కొన్ని శతాబ్దాలక్రితం ఈ జిల్లా ప్రాంతం సర్పారాధకులైన నాగులనే ద్రావిడ జాతి రాజుల పాలన క్రింద, యక్షులరాజైన కుబేర రాజు పాలనక్రింద కొనసాగింది-అని చెప్పటానికి ఇటీవల బయల్పడిన కొన్ని శాసనాలు ఆధారభూతమగుచున్నాయి." (తాండవ నాయుడు. గొట్టిపాటి,1985: 10)

శాతవాహనుల అనంతరం ఇక్ష్వాక, పల్లవ, బృహత్పలాయన, శాలంకాయన, చాళుక్య, చోళ రాజ్యాల పాలనలో కొనసాగింది. 13వ శతాబ్దిలో నేటి ఈ జిల్లా ప్రాంతం కాకతీయ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. ఆ తర్వాత ఢిల్లీ సుల్తానుల పాలనలో కొద్ది కాలం కొనసాగింది. అనంతరం కొండవీటి రెడ్డి రాజుల వశమైంది. క్రీ.శ. 1516లో విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు ఈ ప్రాంతాన్ని జయించి విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగం చేశారు. తళ్ళికోట యుద్ధానంతరం (1565) గోల్కొండ నవాబుల వశమై ఈ ప్రాంతం వారి ఏలుబడిలోకి వచ్చింది. ఆ తర్వాత ముందుగా ఫ్రెంచివారు, డచ్చివారు, పోర్చుగీసు వారు, ఈ జిల్లా ప్రాంతంతో పాటు మరికొంత తీరప్రాంతాన్ని వారాక్రమించి స్థావరాలేర్పరచుకొన్నారు. ఫ్రెంచి వారిని ఆంగ్లేయులు చేత తరిమి కొట్టించి, సర్కారు జిల్లాల్ని ఆంగ్లేయులకు నవాబు బహుమానంగా తన రాజ్యాన్ని సుస్థిర పరచుకున్నాడు. ఆంగ్లేయుల పాలనలో ఈ జిల్లా ప్రాంతం క్రీ.శ. 1794లో మచిలీపట్నం కేంద్రం

గా కలెక్టర్ అజమాయిషీలోకి తేబడి మద్రాసు ప్రెసిడెన్సీలో అంతర్భాగం చేయబడింది. ఆ తర్వాత ఈ ప్రాంతానికి కొన్ని ప్రాంతాలు చేర్చబడుతూ, విభజింపబడుతూ 1925 నాటికి ఒక సమగ్రతను సంతరించుకుంది. 1971 నాటికి 10 తాలూకాలుగా గా 1981 నాటికి పునర్విభజింపబడి, 18 తాలూకాలుగా 1986 నాటికి 48 మండలాలుగా 1991 నాటికి 50 మండలాలుగా ఈ ప్రాంతం పాలనా సౌలభ్యం కోసం విభజింపబడుతూ వచ్చింది.

## 2.4. సాంస్కృతికం:-

భాష:- ఈ జిల్లాను తెలుగు భాషా ప్రాంతానికి మధ్య ప్రాంతంగా చెప్పవచ్చు. ఇక్కడి ప్రజల భాష తెలుగు వ్యవసాయం ఆధారంగా ఈ జిల్లా ఆర్థికంగా ముందంజలో ఉంది. విద్యావ్యాప్తి వల్ల సాహిత్య, సాంస్కృతిక వికాసం ఈ జిల్లాలో అధికంగా చూస్తాము.

<u>మతం</u>:- హిందూ సంస్కృతిలో అంతర్భాగమైన వైదికం జిల్లా జనాభాలో 90 శాతం మంది చేత పాటించబడుతూ ప్రధాన మతంగా భాసిస్తోంది. ఇస్లాం, క్రైస్తవ మతాలు రెండవ స్థానాన్ని పొందుచున్నాయి. ఆరాధనా విధానాలలో వ్యత్యాసం కనబడదు. ఆరాధించే దేవతలదే వ్యత్యాసం. హిందూ సంస్కృతికి ఈ జిల్లాలోని మూడు మతాలు పట్టుకొమ్మలని చెప్పవచ్చు. సామూహికమైన ఉత్సవాలు, జాతరలు, తిరునాళ్ళు, అందరూ కలిసిజరుపుకొంటూ మత సహానాన్ని చాటుతున్నారు.

పరిశ్రమలు;

**వృత్తి** :- ఈ జిల్లా ప్రధాన వృత్తి వ్యవసాయం. ఆహార ధాన్యాలైన వరిపంటలు, కంది, పెసర, మినుము వేరుసెనగ మొదలైన పప్పుధాన్యాలు పండించబడుచున్నాయి. ఈ జిల్లాకు పొడవైన నది తీరం ఉండడంవల్లవేలమంది చేపలు పట్టిజీవనం సాగిస్తున్నారు. వివిధ రకాల చేతి వృత్తులు చేపట్టి మరియు కోళ్ళు, పందుల, గొర్రెల మొదలగు వాటి పెంపకం, పాడి పశువుల పోషణల ద్వారా జీవనం సాగించుచున్నారు. మధ్యతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా కొందరికి జీవనోపాధి లభించుచున్నది. ఆర్థిక, సాంకేతిక ప్రగతి మూలంగా ఈజిల్లా పారిశ్రామికంగా ఉన్నత స్థాయిలో ఉన్నట్లు చెప్పుకోవచ్చు.

**గ్రామదేవతలు:-**

మంచాలమ్మ, పేరంటాలమ్మ, తిరుపతమ్మ మొ॥ వారు గ్రామీణులకు ప్రధాన ఆరాధ్య దేవతలు. దానికారణం ఆ గ్రామీణ ప్రాంతాల నుండే వారు ఆవిర్భవించడమే.

**పుణ్యక్షేత్రాలు :-**

విజయవాడ లోని ఇంద్రకీలాద్రి పైన వేంచేసిన కనకదుర్గమ్మ, ఆగిరిపల్లి, వేదాద్రి నృసింహస్వామి ఆలయాలు, శ్రీకాకుళం లోని ఆంధ్ర మహావిష్ణువు ఆలయం, మొవ్వ వేణుగోపాలస్వామి ఆలయం ఉన్న చారిత్రక క్షేత్రాలు, పుణ్యక్షేత్రాలుగా ప్రసిద్ధి వహించాయి. కృష్ణానది తీరంలో అనేక శివాలయాలు వెలవడం ద్వారా శైవమత ప్రాబల్యతను మనం గమనించవచ్చు.

# గ్రామనామాలు
# భాషా పరిశీలన

## 3.1. గ్రామనామాల్లో సంధి స్వరూపం :-

త్వరిత ఉచ్చారణలో అవ్యవహితంగా వచ్చిన శబ్దాల్లో జరిగే ధ్వనుల మార్పిడి సంధి. వ్యవహిత ఉచ్చారణలో పదాల మధ్య సంధి ప్రవర్తించదు. స్వర లోపమూ, దాని ఫలితంగా దగ్గరగా వచ్చిన వర్ణాల్లో సమీకరణాది మార్పులు తెలుగు సంధిలో జరుగుతాయి. పూర్వపద అంత్య వర్ణానికి పరపద ఆది వర్ణానికి సంధి జరుగుతుంది. అచ్చుకు అచ్చు పరమైనప్పుడు (అచ్చు+అచ్చు) గానీ, అచ్చుకు హల్లు పరమైనప్పుడు గానీ (అచ్చు+హల్లు) హల్లుకు అచ్చు పరమైనప్పుడు గానీ. (హల్లు+అచ్చు), హల్లుకి హల్లు పరమైనప్పుడు గానీ సంధిలో మార్పు జరుగుతుంది.

"పూర్వ పర స్వరంబులకుం బర స్వరంబేకాదేశం బగుట సంధి యనంబడు" అన్న చిన్నయసూరి సూత్రం చాలా పరిమిత పరిధిని కలిగి ఉంది.

"కొన్ని అక్షరాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడు వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో లేక చారిత్రక కారణాల వల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి మార్పును, సంధి అంటారు. ఇంగ్లీషులో దీన్ని మార్ఫో ఫోనెమిక్స్ అంటారు." (సుబ్రహ్మణ్యం. పి.ఎస్. 1984 : 75) ఇది భాషలో సంహితా దశలో జరిగే మార్పులను సూచిస్తుంది.

3.1.1. సంస్కృత సంధులు :-

ⓐ సవర్ణదీర్ఘ సంధి : సంధిలో సవర్ణమైన అచ్చులు కలిసినప్పుడు వాటి దీర్ఘాచ్చు ఒక్కటే రావడం

అ + అ = ఆ

ప్రథమావయవంలోని పదాల మధ్య :-

ఉదా:- మల్లిక + అర్జున - పురం = మల్లికార్జున-పురం.

ఇటువంటి సంధి 10 గ్రామనామాల్లో కనిపిస్తుంది.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య:-

ఉదా:- వేద + అద్రి = వేదాద్రి. ఒక్క గ్రామనామమే ఉంది.

అ + ఆ = ఆ

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య :-

ఉదా :- ష + ఆబాద = షాబాద.

ఇటువంటి సంధి 2 గ్రామనామాల్లో కనిపిస్తుంది.

ఉ + ఊ = ఊ.

ప్రథమావయవంలోని పదాల మధ్య:-

ఉదా:- ముల్పు + ఊరి - వారిపాలెం = ముల్పూరి వారిపాలెం

ⓑ గుణ సంధి : సంధిలో అ, ఆ లకు ఇ, ఈ లు పరమైనప్పుడు 'ఏ' ఆదేశంగా వస్తుంది.

ప్రథమావయవంలోని పదాల మధ్య :-

అ + ఇ = ఏ :- ఉదా:- బాహుబల + ఇంద్రుని - గూడెం = బాహుబలేంద్రుని గూడెం.

అ + ఈ = ఏ : ఉదా:- కపిల + ఈశ్వర - పురం = కపిలేశ్వర పురం.

ఇటువంటి సంధి 8 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఆ + ఈ = ఏ : ఉదా:- మహా + ఈశ్వర - పురం = మహేశ్వర పురం.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య :-

ఆ + ఈ = ఏ : ఉదా:- మహా + ఈశ్వరం = మహేశ్వరం.

(ఇ) అనునాసిక సంధి : 'త' కారానికి 'న' పరమైనప్పుడు వర్గానునాసికమైన 'న' ఆదేశంగా వస్తోంది.

ప్రథమావయవంలోని పదాల మధ్య:- ఒక్క గ్రామనామంలో ఉంది.

ఉదా:- జగత్ + నాథ - పురం = జగన్నాథపురం.

(ఈ) విసర్గ సంధి : విసర్గకు చకారం పరమైతే శ కారం ఆదేశంగా వస్తుంది. ఈ సంధి ఒక్క గ్రామనామంలో కనిపిస్తోంది. ప్రథమావయవంలోని పదాల మధ్య:-

ఉదా:- హరిః + చంద్ర - పురం = హరిశ్చంద్రపురం.

3.1.2. తెలుగు సంధులు:

తెలుగులో సాధారణంగా కనిపించే పరరూప సంధే గ్రామనామాల్లో కూడా ఎక్కువగా కనిపిస్తుంది.

(అ) అచ్సంధి :- (అచ్చు + అచ్చు) ప్రథమావయవంలోని పదాల్లో

అ + అ : సీత + అన్న - పల్లి = సీతన్న-పల్లి. ఇటువంటి సంధి 33 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

అ + ఆ : లింగ + ఆల - పాడు = లింగాల - పాడు. ఇటువంటి సంధి 8 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఉ + అ : ముత్యాలు + అమ్మ - పాడు = ముత్యాలమ్మ-పాడు. ఇటువంటి సంధి 6 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య:-

అ + అ : వీర + అంకి = వీరంకి

ఇటువంటి సంధి 9 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఉ + ఆ : కొడు + ఆవి = కొడావి

ఇటువంటి సంధి 3 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఉ + ఊ : కొండు + ఊరు = కొండూరు.

ఇటువంటి సంధి 46 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

అ+ఏ : వెలగల + ఏరు = వెలగలేరు
ఇటువంటి సంధి ౩ గ్రామనామాల్లో కనిపిస్తోంది.

అ+ఓ : పొంగ + ఓలు = పొంగోలు.

ఇ+అ : చిట్టి + అన్న-వరం = చిట్టన్న-వరం.

ఇ+ఆ : పావిచి + ఆల = పావిలాల

ఇటువంటి సంధి ౩ గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఇ+ఇ : ఒంటి + ఇల్లు = ఒంటిల్లు

ఇ+ఊ : అల్లి + ఊరు = అల్లూరు.

ఇటువంటి సంధి 4 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఇ+ఏ : ఇంటి + ఏరు = ఇంటేరు.

ఇటువంటి సంధి 4 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

ఉ+అ : వేము + అండు = వేముండు.

ఉ+ఊ : ఉప్పులు + ఊరు = ఉప్పులూరు.

ఉ+ఏ : తెన్ను + ఏరు = తెన్నేరు.

ఇటువంటి సంధి ౩ గ్రామనామాల్లో కనిపిస్తోంది.

## ఆ హల్సంధి :

అజంతాలైన తెలుగు పదాంశాలకు హలాది రూపాలు పరమైనప్పుడు పూర్వపదాంతంలోని చివరి అచ్చు లోపించడం వల్ల పూర్వరూపం హలంతం అవుతుంది. పూర్వ రూపంలోని చివరి హల్లుకు, పర రూపంలోని మొదటి హల్లుకూ సంహిత ఏర్పడి హల్సంధి కార్యాలు జరుగుతాయి.

డ్లు + ల > డ్ల ఉదా:- ఎడ్లంక ( ఎడ్లు + లు)
అనిగండ్లపాడు (అనిగండు + లు)
ఎడ్లవాని పాలెం (ఎడ్లు + లు)

డ + ల > ళ్ళ : ఉదా: వాళ్ళపాలెం (వాడి+లు)
బళ్ళగూడెం (బండి+లు)

టు + ల > ట్ల : ఉదా: భట్లపెనమర్రు (భట్టు+లు).

ప + ప > ప్ప : ఉదా: రామవరప్పాడు (రామవరపు+పాడు)
నాగవరప్పాడు (నాగవరపు+పాడు)

ర్రి + ల > ర్ల : ఉదా: ముర్లపాలెం (ముర్రి+లు)
గుర్లగొంది (గుర్రు+లు)

ట్టు + ర > ట్రు : ఉదా: చాట్రాయి (చాట్టు+రాయి)

లు + ల > ల్ల : ఉదా: గుర్రాల్లంక (గుర్రాలు+లంక)
సగ్గుల్లంక (సగ్గులు+లంక)

లి + వ > ల్వ : ఉదా: వేల్వాడం (వేలి+వడం)

ండు + రా > డ్రా : ఉదా: గండ్రాయి (గండు+రాయి)

రు + రా > ర్రా : ఉదా: గుర్రాజుపాలెం (గురు+రాజు)

లు + రా > ల్రా : ఉదా: మొగల్రాజపురం (మొగలు+రాజు)

ను + లు > న్ల : ఉదా: భగవాన్లపురం (భగవాను+లు)

i) ద్రుతమధ్యాక్షర లోపం :- వేల్పు < వేలుపు • వేల్పుచర్ల
ఈడ్పు < ఈడుపు • (ఈడ్పుగల్లు)
కాల్వ < కాలువ • (ఉప్పలకాల్వగుంట)
కాట్రేని < కాటురేని • (కాట్రేనిపాడు)

ii) అక్షరలోపం :- (Loss of syllable) ఈ క్రింది గ్రామనామాల్లో పరరూపం లోని ప్రథమాక్షరానికి లోపం కన్పిస్తుంది.

ఉదా: పెంగ + వోలు = పొంగోలు.

iii) అచ్చు లోపం :- ప్రథమ, ద్వితీయ పదాలు ఒకే పదంగా కూడుకున్నప్పుడు మధ్యగాని చివరగాని రంగా ఉంటే పూర్వాచ్చుకు లోపం రావడం జరుగుతుంది

హల్లు పరమైతే: సగ్గులు + లంక > సగ్గుల్లంక.

ఉదా:- పోత్రము + పాడు > పోత్రంపాడు.
గోకినము + పాడు > గోకినంపాడు
వేము + పాడు > వేంపాడు
వజ్రము + పాడు > వజ్రంపాడు.

ఈ విధమైన సంధి 38 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

iv) ద్విత్వ లోపం:- -అక్క; -అన్న; అప్ప; -అమ్మ పదాంశాలు గల గ్రామనామాల్లో ద్విత్వ లోపం వైకల్పికం. -అన్న రూపంలో అజ్లోపం కూడ కన్పిస్తోంది.

ఉదా:- తిప్పనగుంట (తిప్ప + అన్న)
రాయనపాడు (రాయ + అన్న)
వెన్నన పూడి (వెన్న + అన్న)
సత్తెన గూడెం (సత్తె + అన్న)

v) అంత్యాక్షర లోపం:- ప్రథమ, ద్వితీయావయవాలు ఒకచో కూడినపుడు ప్రథమావయవం చివరి అక్షరం లోపిస్తోంది. ఉదా:- పురుషోత్తమ + పట్నం > పురుషోత్తపట్నం.

vi) లోప, దీర్ఘత:- -అయ్య పరమైనప్పుడు తత్పూర్వాక్షరంలో హ్రస్వాచ్చు ఉంటే ద్విత్వ లోపం. పూర్వాచ్చుకు దీర్ఘం రావటం వైకల్పికం.

ఉదా:- సూరయ్య + పాలెం > సూరయ > సూరాయ
సుబ్బయ్య + గూడెం > సుబ్బయ > సుబ్బాయ.
వీరయ్య + పాలెం > వీరయ > వీరాయ.

vii) అంత్యాక్షర లోపం, స్వర దీర్ఘం:- -అయ్య పరమైనప్పుడు అంత్యాక్షరం పూర్తిగా లోపించి, పూర్వస్వరానికి దీర్ఘం వస్తోంది.

ఉదా: నరసయ్య + పురం > నరస > నరసాపురం.

viii) 'వ' కార లోపం:- ప్రథమావయవానికి 'వరం' పరమైనపుడు ఉత్తర పదాది 'వ' కారం లోపిస్తుంది.

ఉదా:- మాధవ + వరం > మాధవ + రం > మాధవరం.
కౌత + వరం > కౌత + రం > కౌతరం.

IX) తాలవ్యాచ్చు మీది వర్ణాలకు లోపం:- కొత్త + పల్లె > కొ+పల్లె

కొత్త + పాక > కొ + పాక ; మూడు + కాళ్లు > మూ + కాళ్లు

కొత్త + వాడ > కొ + వాడ ; మూడు + చెర్ల > మూ + చెర్ల

మూడు + పాళ్ళ > మూ + పాళ. (కొత్త, మూడు పదాల్లోనే ఈ లోపం కనిపిస్తుంది.)

వర్ణలోపం మీది హల్లుకు ద్విత్వం:- కొ + ప్పల్లె > కొప్పల్లె;

కొ + ప్పాక > కొప్పాక ; కొ + వ్వాడ > కొవ్వాడ ;

మూ + క్కాళ్లు ; మూ + చ్చెర్ల ; మూ + ప్పాళ.

ద్విత్వపూర్వ దీర్ఘానికి హ్రస్వం:

మూ + క్కాళ్లు > ముక్కాళ్లు ; మూ + చ్చెర్ల > ముచ్చెర్ల,

మూ + ప్పా(ళ)ల > ముప్పాల.

X) మహాప్రాణం అల్పప్రాణంగా మారడం:- పద మధ్యంలోని మహాప్రాణం అల్పప్రాణంగా మారుతోంది.

ఉదా:- మొఘల్రాజు - పురం > మొగల్రాజు - పురం.

XI) అల్పప్రాణం మహాప్రాణంగా మారడం:- పదమధ్య అల్పప్రాణం మహాప్రాణంగా మారుతోంది.

ఉదా:- మల్లికార్జున-పురం > మల్లిఖార్జున పురం.

(8) ఆగమాలు:- కావ్య భాషలో వలె గ్రామనామాల్లో కూడా క, న, య, వ, లు ఆగమాలుగా కనబడుతున్నాయి.

'క' ఆగమం:- కడప, నెల్లూరు జిల్లా గ్రామనామాల్లో 'క్కు' ఆగమం కాపాడివశం అని చెప్పబడింది. (విశ్వనాథ రెడ్డి. కే. ; 1976 : 93 ; చంద్రశేఖరరెడ్డి. డి. గ్రాకాం ; 1981 : 20) "ఒక ఊరి కథ" లో యార్లగడ్డ బాలగంగాధరరావు గారు 'కు' ఆగమం లేదని 'ఉవకూరు' లాంటి 'కూరు' < కుఱ్ఱు.

నుండి వచ్చిందని అభిప్రాయ పడ్డారు. "కూరు" ద్వితీయ అవయవం కలిగిన గ్రామ నామాలు 7 ఉన్నాయి.

ఉదా:- ఊటుకూరు, అతుకూరు, నిమ్మకూరు మొ||

దీనిని ఉత్పత్తి చూస్తే "మునుకుళ్ళ" అనే గ్రామ నామంలోని 'కు' ని సమర్థించ వలసి ఉంది. ఈ సందర్భం లో 'మును + ఉళ్ళ' అని విడదీస్తే 'కు' ఆగమం. అవుతుంది. ఉత్తర పదం [ఉళ్ళ < ఊళ్ళు < ఊళ్ళు < ఊరు + లు] ఈ విధంగా ఏర్పడిందని భావిస్తే 'కు' ఆగమమని చెప్పవచ్చు. కొల్లికుళ్ళ < కొల్లికుడ్ల (శా.రూ కొల్లికుడ్ల శ్రీ.శ 1225 సం||) కుడ్ల < గుడి+లు నుంచి వచ్చిందని ఎస్.ఎస్.రామచంద్రమూర్తి అభిప్రాయ పడ్డారు. ఇక్కడ పరుషం సరళంగా మారడం సర్వ సాధారణమైన విషయం. అయితే ఇక్కడ గుడి + లు > గుడ్లు > కుడ్ల గా మారడం తెలుగు భాషా లక్షణానికి విరుద్ధంగా భాసించుచున్నది. ఈ జిల్లాలో 'కు' ఆగమంగా భాసించే గ్రామనామాలు రెండు ఉన్నాయి. ఉదా:- మునుకుళ్ళ, కొల్లికుళ్ళ.

<u>'న' ఆగమం:-</u> ఈ జిల్లాలో 'న' ఆగమం తో 4 గ్రామ నామాలున్నాయి.

ఉదా: ఆకు + ఊరు > ఆకునూరు.
మణుగు + ఊరు > మణుగునూరు.
వేక + ఊరు > వేకనూరు.
ముసు + ఊరు > ముసునూరు.

పై నాలుగు గ్రామ నామాల్లో "ఊరు" పరమగుతున్నప్పుడు 'న' ఆగమంగా కనిపిస్తోంది.

'టు' ఆగమం :- ఈ జిల్లా గ్రామనామాల్లో 'టు' ఆగమంగా 10 గ్రామ నామాలున్నాయి. అజంత ప్రథమావయవ విశేషణాలకు "ఊరు" పరమగుచున్నప్పుడు 'టు' ఆగమంగా వస్తోంది.

ఉదా:- ఉరు + టు + ఊరు = ఉరుటూరు మొ॥

'యు' ఆగమం:- ఈ జిల్లా గ్రామనామాల్లో 2 'యు' ఆగమంగా వచ్చిన రూపాలున్నాయి.

ఉదా:- ① పెండి + ఆల > పెండి·యాల > పెండ్యాల

② చిట్టి + ఆల > చిట్టి·యాల > చిట్యాల

అచ్చులోప సంధి: చూ: iii

'వ' ఆగమం:- ఈ జిల్లా గ్రామనామాల్లో 4 చోట్ల ప్రథమ ద్వితీయావయవాల సంయోగంలో, ఒక చోట పదాది 'వ' కారం ఆగమంగా వస్తోంది.

ఉదా:- తీరు + ఊరు > తీరువూరు.

ఛే + ఊరు > ఛేవూరు.

అద్దంకివారి + ఊరు > అద్దంకివారివూరు.

కొత్త + ఊరు > కొత్తవూరు.

పదాదిలో ఉయ్యూరు > వుయ్యూరు.

## (ఈ) ఆదేశాలు :-

పదాది 'య'కారం ఆదేశం :- తెలుగులో పదాదిన 'య'కారం లేదని చిన్నయసూరి చెప్పగా గ్రామనామాల్లో 'య'కారం ఆదిలో కనబడుచున్నది.

ఉదా:- ఎనమదల > యనమదల.

ఎలమర్రు > యలమర్రు.

ఎర్రగడ్డ > యర్రగడ్డ. ఇట్లే 10 గ్రామ

నామాలున్నాయి.

**'ఎ' కారం ఆదేశం:-** ప్రథమ, ద్వితీయావయవాలు ఒకే పదంగా కూడినప్పుడు పూర్వపదాంతాచ్చుకు 'ఎ' కారం ఆదేశంగా వస్తుంది.

ఉదా:- సూర + పల్లి > సూర + ఎ + పల్లి > సూరేపల్లి.
ముదిన + పల్లి > ముదిన + ఎ + పల్లి > ముదినేపల్లి
సైద + పూడి > సైద + ఎ + పూడి > సైదేపూడి.
కత్త + పల్లి > కత్త + ఎ + పల్లి > కత్తేపల్లి.

**దీర్ఘం ఆదేశం:-** ప్రథమ, ద్వితీయావయవాలు ఒకే పదంగా కూడినప్పుడు పూర్వపదాంతాచ్చుకు దీర్ఘం ఆదేశంగా వస్తుంది.

ఉదా:- పర్వత + పురం > పర్వతాపురం.
హనుమంత + పురం > హనుమంతాపురం.

ఇట్టివి మొత్తం 33 గ్రామ నామాలున్నాయి.

**స్వరాదేశం:-** ద్విత్వం లోపించిన పదాంత వర్ణానికి స్వరం (ఇకారం) ఆదేశంగా వస్తోంది.

ఉదా:- వీరాయ + పాలెం > వీరాయ్ + ఇ + పాలెం.
= వీరాయిపాలెం. ఇటువంటి గ్రామ నామం ఒక్కటే ఉంది.

**ఉ వర్ణానికి అత్వం ఆదేశం:-** పూర్వపదాంత ఉవర్ణానికి అత్వం ఆదేశంగా వస్తోంది.

ఉదా:- నక్కలు + పాలెం > నక్కలపాలెం.
భట్లు + పెనుమర్రు > భట్లపెనుమర్రు.

ఇట్టివి 10 గ్రామ నామాలున్నాయి.

**'వ' ఆదేశం:-** పూర్వపదాంత "ము" వర్ణానికి 'వ' ఆదేశంగా వస్తుంది.

ఉదా:- సత్రము + పాలెం > సత్రవ + పాలెం > సత్రవపాలెం.

'పు' ఆదేశం :- కర్మధారయము నందలి 'ము' వర్ణానికి 'పు' ఆదేశంగా వస్తుంది.

ఉదా :- ఇసుము + ఊరు > ఇసుపు + ఊరు > ఇసుపూరు.

రామవరము + మోడి > రామవరపు + మోడి > రామవరపుమోడి.

ఇటువంటి సంధి 14 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

సరళాదేశం :- ద్రుత ప్రకృతికము మీది పరుషము లకు సరళములు ఆదేశముగా వచ్చును.

ఉదా :- పెను + తుర్రు > పెను + దుర్రు.

పెను + కంచిప్రోలు > పెనుగంచిప్రోలు.

ఆదేశ సరళములకు ముందున్న ద్రుతానికి బిందువు వికల్పంగా కన్పిస్తోంది.

బిందుపూర్ణం :
ఉదా : పెందుర్రు, బిందుపూర్ణక 'పెనుగంచిప్రోలు' అని కూడా కనిపించుచున్నది. సరళాదేశము 5 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

గసడదవాదేశం :- ప్రథమ మీది 'కతప'లకు 'గదబ'లు ఆదేశంగా వస్తున్నాయి.

ఉదా :- పెద + కమ్మర్లపాలెం > పెదగమ్మర్లపాలెం.
అయ్య + పల్లి > అయ్యవల్లి.
అంకమ్మ + కుంట > అంకమ్మగుంట.
గుమ్మడి + తుర్రు > గుమ్మడిదుర్రు.
ఆరు + కొలను > ఆరుగొలను

ఇటువంటి సంధి 56 గ్రామనామాల్లో కనిపించుచున్నది. ఆరు + తేగలపాడు అను చోట గసడదవాదేశం రాక పూర్వరూపాన్నే కలిగి ఉన్నది.

6. లోపవిభక్తికాలు :- ఇ, టి, తి వర్ణాలు లోప విభక్తికాలు అని పిలువబడుతాయి.

'టి' చేరినవి - ఉదా :- ఏరు + ఊరు > ఏటూరు
పాడు + గుమ్మి > పాటిగుమ్మి

ఇటువంటి సంధి 8 గ్రామనామాల్లో కనిపిస్తోంది.

'ల' - చేరినవి : ఉదా: నూతలపాడు (నూయి+ల)
వెలుదుర్తిపాడు (వెలుదుర్తి+పాడు)

'ఇ' - చేరినవి : ఉదా:- కొండావారు + ఇ - అగ్రహారం
> కొండావారి అగ్రహారం.

## ఏకవచన, బహువచన రూపాలు :-

ఏకవచన రూపాలు :-

ఉదా:- దూళ్ళవాడు + ఇ + గూడెం > దూళ్ళవాని గూడెం
పోచిగాడు + ఇ + లంక > పోచిగాని లంక.

బహువచన రూపాలు :-

ఉదా:- అడపావారు + ఇ - పాలెం > అడపావారిపాలెం.

ఇటువంటి రూపాలున్న 30 (గ్రామ నామాలున్నా)యి

## 3.2. గ్రామ నామ రూప నిర్మాణ పరిశీలన :-

గ్రామ నామాల్లో కనిపించే నామ వాచకాలను 4 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి
1. తత్సమాలు, 2. తద్భవాలు, 3. దేశ్యాలు, 4. అన్యదేశాలు.

3.2.1. **తత్సమాలు** :- తత్సమ నామ వాచకాలను సంజ్ఞా నామాలని, సామాన్య నామాలని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

సంజ్ఞా నామాలు :- రామా-పురం, పురుషోత్తమ-పట్నం

సామాన్య నామాలు :- ఆగిరిపల్లి, రాజుపేట, అగ్రహారం.

2. **తద్భవాలు** :- తద్భవ నామ వాచకాలను సంజ్ఞా నామాలని, సామాన్య నామాలని రెండు రకాలుగా వర్గీకరించుకోవచ్చు.

సంజ్ఞా నామాలు :- సూరాయపాలెం, నరసింగరాయపాలెం, లచ్చిపాలెం, బాపులపాడు

సామాన్య నామాలు :- ఏటూరు, ఏటిపాగలు.

3. **దేశ్యాలు** :- దేశ్యమైన తెలుగు వాచకాలను సంజ్ఞా నామాలని, సామాన్య నామాలని రెండు రకాలుగా వర్గీకరించుకోవచ్చు.

సంజ్ఞా నామాలు :- బాపకుంట్ల, కొండాయపాలెం.

సామాన్య నామాలు :- వేమవలస, కనుమూరు, చెరుకుపల్లి.

4. **అన్యదేశ్యాలు** :- అన్యదేశ్యాలను సహితం సామాన్య సంజ్ఞా నామాలుగా వర్గీకరించుకోవచ్చు.

సంజ్ఞా నామాలు :- ముస్తాబాద, అనీస్‌పేట, మీర్జాపురం, ఇబ్రహీంపట్నం, మాన్‌సింగ్‌పాలెం.

సామాన్య నామాలు :- అమీనాపురం, కప్తాన్‌పాలెం (Captain) (పదవి సూచి) ఖాజీగూడెం

అబాద్, కాలనీ, వంటివి అన్యదేశ్యాలు ద్వితీయ పదయుగాలలో కనిపిస్తున్న అన్యదేశ్య సామాన్యవాచకాలు. ముస్లిం, ఆంగ్లేయుల పాలనా ప్రభావాన్ని ఈయా అన్యదేశ్య గ్రామనామాలు తెలియజేస్తున్నాయి.

3.2.5. సర్వనామాలు :-

కృష్ణా జిల్లా గ్రామనామాల్లో ఈ క్రింది సంబంధార్థక సర్వనామ రూపాలు కనిపిస్తాయి.

ఏకవచన రూపాలు :- (పుం) – వాని (< వాన్+ఇ) < (వాడు+ఇ)

ఉదా:- నక్కవానిదారి, భూట్లవాని పాలెం.

బహువచన రూపాలు :- వారి (< వారు+ఇ), వాండ్ల (వాండ్లు+అ)

ఉదా:- మూడాల వారిగూడెం; పిల్లి వాండ్లలంక

సర్వనామాలు గ్రామనామాల్లో నామవాచకాలకు బదులుగా వచ్చే అవకాశం లేదు. – వాని, – వారి, – వాండ్ల అను రూపాలు వ్యక్తినామ, కుటుంబనామ, కులనామాలకు అనుబంధంగా వస్తాయి. ఈ విధంగానే – గాని, – గారి, రూపాలు కూడా వ్యక్తి నామాలకు మాత్రం అనుబంధంగా వస్తాయి. ఉదా:- పోచిగాని పాలెం, పుల్లయ్యగారి దిబ్బ.

బహువచన రూపాలు :-

పూర్వాంశాలకు 'లు' చేరిన రూపాలు :- ① గంగులవారి గుంటు, గంటూల వారి పాలెం, చల్లి గుండ్లవారి పాలెం., వేంగళ్ళ వారి పాలెం.,

~~బహువచన రూపాలు – ర నాలు~~ :–

బహువచనానికి అకారం చేరిన రూపాలు : లు+అ=ల నేరెళ్ళ పాలెం, రావిమామలపాడు, పెదపుల్లిపూడి అప్పికట్ల, మొ॥.

* బహువచన ప్రత్యయపరంగా పదాంతమ 'ము' వర్ణానికి లోపం, పూర్వస్వరానికి దీర్ఘం:-

ఉదా : జంగము + లు – గూడెం > జంగాలగూడెం.

### 3.2.6. పరస్థ రూపాలు :

విభక్తి ప్రత్యయాలకు బదులుగా వాటి స్థానంలో ఈ క్రింది పరస్థరూపాలు నామవాచకాలకు చేరి కృష్ణా జిల్లా గ్రామనామాల్లో కనిపిస్తాయి.

ఉదా:- -దరి - వైరిదరి అన్నవరం.
-మీద - పోటుమీద.

### 3.2.7. విశేషణాలు :

కృష్ణా జిల్లా గ్రామనామాల్లో కన్పించే విశేషణాలు 1. కేవల విశేషణాలనీ, 2. సంఖ్యావాచక విశేషణాలనీ, 3. విశేషణ స్థానంలో వచ్చే విశేషణాలనీ 3 రకాలుగా వర్గీకరించుకోవచ్చు.

1. **కేవలవిశేషణాలు :** వీటిని పరిమాణ, పూర్వాపర్య, వర్ణ, దిక్సూచక విశేషణాలుగ పునర్వర్గీకరించుకోవచ్చు.

అ) పరిమాణ సూచకాలు : చిన్న - చిన్నాపురం.
చిట్టి - చిట్టిగూడూరు.
పొట్టి - పొట్టిపాడు
పెను — పెనుగొలను.
పెద్ద — పెద్దపులిపాక.
నిడు — నిడుమోలు.

ఆ) పూర్వాపర్య సూచకాలు:
కొత్త - కొత్తూరు, కొత్తమాజేరు; మును - మునుకుళ్ళ.
పాత - పాతపాడు, పాతకోట, పాతమాజేరు.
ముది - ముదినేపల్లి, ముదునూరు.

ఇ) వర్ణ సూచకాలు :- ఎర్ర - ఎర్రమాడు
వెలు - వెలుదుర్తిపాడు ; తెల్ల - తెల్లగూడెం, తెల్లాకులపాలెం, తెల్లదేవరపల్లి, తెల్లదేవరపాడు.

(ఈ). దిక్సూచకాలు:

తూర్పు – తూర్పు పాకలు, తూర్పు దిగవల్లి, తూర్పుగూడెం.

పడమర – పడమటిపాలెం, పడమటి లంక

దక్షిణం – తెన్నేరు.

మూల – బ్రహ్మయ్యగారి మూల.

నడిమి – నడిమిలంక, నడింతిరువూరు, నడుపూరు.

3.2.7.2. సంఖ్యా వాచక విశేషణాలు:

ఒంటి – ఒంటిమిల్లి

ఆరు – ఆరుగొలను, ఆరుగొలనుపేట

మూడు – ముక్కొల్లు, ముచ్చెర్ల, ముప్పాల, మూడువాళ్ళపాడు
ముక్కొల్లుపాడు.

3.2.7.3. విశేషణ స్థానంలో వచ్చే నామాలు:- విశేషణ స్థానంలో సంజ్ఞా నామాలు, సామాన్య నామాలూ వస్తాయి. ఇవి తత్సమ, తద్భవ, దేశ్య, అన్యదేశ్యాలుగా ఉండవచ్చు.

సంజ్ఞా నామాలు:-

తత్సమాలు – రామవరపురం, కృష్ణవరం.

తద్భవాలు – సూరాయపాలెం, నరసింగరాయపాలెం.

దేశ్యాలు – చాతకుంట్ల, కొండాయపాలెం.

అన్యదేశ్యాలు – ముస్తాబాద, ఇబ్రహీంపట్నం.

సామాన్య నామాలు:-


తత్సమాలు:- ఆగిరిపల్లి, అగ్రహారం.

తద్భవాలు:- ఏటిపొగరు, ఏటూరు.

దేశ్యాలు: పేతవలస, చెరుకుపల్లి.

అన్యదేశ్యాలు: కప్తాన (Captain) పాలెం, ఉమేనాపురం.

# గ్రామ నిర్మాణ పరిశీలన



## 3.3. గ్రామ నామాలు – నిర్మాణ పరిశీలన

అకారాది గ్రామ నామ నిఘంటువులో ఇచ్చిన 1907 గ్రామనామాల్ని నిర్మాణ దృష్ట్యా కొన్ని ముఖ్య రకాలుగా విభజించవచ్చు. ఈ అధ్యాయంలో గ్రామ నామాల్లోని వివిధ పదరూపాల విశ్లేషణ, వాటి పరస్పర సంబంధాన్ని చర్చిస్తూ గ్రామ నిర్మాణాన్ని కొన్ని శాఖా చిత్రాల ద్వారా ప్రదర్శించడమైంది.

3.3.0. నిర్మాణ దృష్ట్యా కృష్ణా జిల్లా గ్రామ నామాలు ప్రధానంగా రెండు రకాలు. అవి.

① అసమస్తాలు ② సమస్తాలు (నామబంధాలు)

3.3.1. <u>అసమస్తాలు</u>:- అసమస్తాలైన గ్రామ నామాలు ఏకైక స్వతంత్ర పదాంశ రూపాలు [Free forms]

<u>ఉదా</u>: కుదప, బలిపె, సెమలి, పోడు; బాడవ. దిండి, చిత్రం, మడక, లోయ, పెడన, సున్న, నలి. ద్వారక, గురజ, ఉరివి, కాజ, అడవి, అయోధ్య, ఖండ్రిక మహేశ్వరం, గండ్రం, కోన, కలగర, కేసర, గరువు, గాబ.

పై వాటిలో 25 గ్రామ నామ సమస్తాల్లో ద్వితీయ అవయవంగా ఒకటి, రెండు కనిపిస్తున్నాయి.

ఉదా:- కుందవారిఖండ్రిక.

పైన పేర్కొన్న అసమస్తాలనే కేవలసంజ్ఞా వాచకాలనే చెప్పుకోవచ్చు.

గరువు, మడక – భూసూచి; కోన, అడవి, కోన – అటవీసూచులు; అయోధ్య, ద్వారక – సాదృశ్య (గ్రామనామ) సూచి; గురజ, కాజ – వృక్ష సూచులు; మహేశ్వరం – దేవతా సూచి.

3.3.2. **సమస్తాలు** [నామబంధాలు]

ఇవి రెండు లేదా రెంటికి మించిన పదాంశాలతో. కూడిన సమస్త రూపాలైన గ్రామ నామాలు. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. అస్పష్ట నామబంధాలు. 2. స్పష్ట నామబంధాలు.

3.3.2.1. అస్పష్ట నామబంధాలు :-

ప్రథమ, ద్వితీయావయవాల్లో ఏదో ఒకదానికి గానీ, రెంటికి గానీ వ్యుత్పత్తి నిర్ణయించడం అసాధ్యమైన వాటిని గ్రామ నామాల్లో అస్పష్ట నామబంధాలుగా పేర్కొనవచ్చు.

ఉదా:- ఛే.పూరు, గండ్రం, అల్లి.పగడ.నరాజెర్ల కాకర్ల, రాంపల్ల.

ఇవి నిరాధారా సంబంధమైన అస్పష్ట నామబంధాలు కావు. వ్యుత్పత్తి సంబంధమైనవి. ఇవి కృష్ణా జిల్లా గ్రామనామాల్లో 53 వరకూ ఉన్నాయి. (వి: చూ: గ్రామనామ నిఘంటువులు.)

3.3.2.2. **స్పష్ట నామబంధాలు** :-

ఇవి నామబంధాల్లోని అవయవాల సంబంధమూ, వాటి అర్థనిర్ణయమూ స్పష్టముగా చెప్పగలిగినవి. ఇవన్నీ గ్రామ నామ ద్వితీయావయవంతో కూడిన రూపాలు. ప్రథమ, ద్వితీయావయవాల మధ్య ఉండే సంబంధాన్ని పురస్కరించుకొని ఈ స్పష్ట నామబంధాలను 3 రకాలుగా విభజించుకోవచ్చు.

అవి (1) సంబంధాత్మక నామబంధాలు (2) స్థలాత్మక నామబంధాలు, (3) విశేషణ సూచక నామబంధాలు.

(౮) సంబంధాత్మక నామబంధాలు : ప్రథమావయవంలో కనిపించే సామాన్య నామ, వృక్ష, జంతు, దేవతా, వ్యక్తినామ (ఇంటిపేరు)కుటుంబ నామ, కుల, భాషావర్గ, మత, గ్రామనామ, స్థలనామ, సంఘటనాత్మక సూచక నామాలను దీనికి ఉదాహరణంగా తీసుకోవచ్చు.

| | | |
|---|---|---|
| సామాన్య నామ సూచి | : | గుడివాడ, గుర్లవల్లేరు, చాత్రాయి. |
| వృక్ష సూచి | : | అత్తిమాని చెరువు, మామిడికొల్లు, |
| జంతు సూచి | : | గుర్రాల్లంక |
| దేవతా నామ సూచి | : | అవివేలు మంగాపురం. |
| వ్యక్తి నామ సూచి | : | జగ్గయ్యపేట. |
| ఇంటిపేరు సూచి | : | అడుసా వారి పాలెం. |
| కుల సూచి | : | గొల్లపల్లి, యానాదికాలనీ. |
| గణ నామ సూచి | : | లంబాడీ తండా. |
| మత సూచి | : | క్రిష్టియన్ పేట. |
| గ్రామ నామ సూచి | : | అప్పుత్తుగడ్డ కొండూరు. |
| స్థల నామ సూచి | : | మెట్ట గూడెం. |
| సంఘటనాత్మక సూచి | : | కౌతరం |

ప్రథమావయవంలోని వ్యక్తి నామాలకు గౌరవార్థకమైన – గారు కొన్ని గ్రామ నామాల్లో చేరుతుంది. మరికొన్ని గ్రామ నామాల్లో చేరదు.

ఉదా:- బ్రహ్మయ్య గారి మూల, రామన్న గూడెం.

గౌరవార్థకమైన – గారు మాత్రమే కాకుండా సమూహ సూచకమైన (పుం, స్త్రీ. బహువచనం) – వారు, వాండ్లు కుటుంబ, కుల నామాలకు చేరతాయి. నిమ్నార్థకమైన – వాడు, – గాడు కూడా వ్యక్తి నామాలకు

చేరతాయి. గౌరవార్థక, నిమ్నార్థక రూపాల మీద సంబంధార్థక ప్రత్యయాల అ, ఇ చేరడం నిత్యం.

కులనామాలు:- కమ్మరవారి పాలెం,

నిమ్నార్థక సూచకాలు:- కంచర్లవానిపురం, చెన్నవానిపురం.

కుటుంబనామాలు:- కనుపూరివారి అగ్రహారం.

కనుమూరివాండ్ల గూడెం.

నామబంధాల్లో కొన్ని విభేదించి విభక్త్యంగ రూపాలు కనిపిస్తాయి.

వెలుదుర్తిపాడు (వెలు. దుర్తి), అని + గండ్ల పాడు, అప్పికట్ల మొదలగునవి.

## సంబంధార్థక నిరూపణ పద్ధతులు (శాఖా చిత్రాల్లో)

① నామం + నామం

నామబంధం. (a వ్యక్తి నామ సూచి)
- పురుషోత్తం
- పట్నం.

② ఇంటిపేరు సూచి:-

నామబంధం
- నామం — అబ్బూరివారి
- నామం. — పాలెం.

③ నామబంధం
- సమస్త నామం — అక్కిరెడ్డి
- నామం. — గూడెం.

④ గ్రామ నామ సూచి:-
- నామం. — కొడు
- నామం — ఊరు
- నామం — పాడు.

⑤ కులసూచి:

నామబంధం
- నామం — గొల్ల / కాపుల
- నామం — పల్లి. / గూడెం.

నామబంధం

⑥ ఇంటిపేరు సూచి:

సంతోష నామ వృత్తిక సూచి :-

- నామబంధం
  - రెడ్డి
  - నాయుడు
  - అగ్రహారం

స్థల నామబంధ సూచి

- నామబంధం
  - నామం మిట్ట
  - నామం గూడెం

## నామబంధాల్లో కారక శ్లేష :-

(అ)

① 
- నామబంధం
  - నామం ఉమ్మడి
  - సమస్తనామం
    - నామం దేవర
    - నామం పల్లి

② 
- నామబంధం
  - సమస్తనామం
    - నామం ఉమ్మడి
    - నామం దేవర
  - నామం పల్లి

(ఆ)

- నామబంధం
  - సమస్తనామం
    - నామం తూర్పు
    - నామం గుంట
  - నామం → పాలెం

- నామబంధం
  - నామం తూర్పు
  - సమస్తనామం
    - నామం గుంట
    - నామం పాలెం

(ఇ)

- నామబంధం
  - నామం అక్కి
  - సమస్తనామం
    - నామం రెడ్డి
    - నామం గూడెం


- నామబంధం
  - సమస్తనామం
    - నామం అక్కి
    - నామం రెడ్డి
  - నామం గూడెం

(ఈ)

- నామబంధం
  - నామం వెల్లిమల్లి
  - సమస్తనామం
    - నామం రుద్ర
    - నామం వరం

- నామబంధం
  - సమస్తనామం
    - నామం వెల్లిమల్లి
    - నామం రుద్ర
  - నామం వరం.


ఉ (1)





3.3.2.2.

ఆ) స్థలార్థక నామబంధాలు:- స్థలార్థక నామబంధాల్లో సాధారణంగా – మీద, – అవతల, – ఇవతల, – క్రింద, – దరి, – లో అన్న పరస్థ రూపాలు రూపాలు ఉంటాయి. ఈ పరస్థ రూపాలను పరసర్గ లంటారు. కృష్ణాజిల్లా గ్రామ నామాల్లో – మీద, – దరి అనే రెండు పరస్థ రూపాలే కనబడుతాయి. ఉదా:- పోటు మీద, పైరిదరి–అన్నవరం.

స్థలార్థక నామబంధాలు: (శాఖా చిత్రాల్లో)




3.3.2.2.

ఇ) విశేషణాపూర్వక నామబంధాలు: విశేషణ సహిత నామబంధాల్లో వర్ణ, సంఖ్య, పౌర్వాపర్య, దిక్, పరిమాణ సూచక విశేషణాలు గ్రామనామ ప్రథమావయవంతో వస్తాయి.

ఉదా:- మెల్లదేవరపల్లి, ఆరుగొలను, కొత్తమల్లవల్లి, పడమటి లంక, పెదగాన్నూరు, పొట్టిపాడు.

## విశేషణాత్మక నామబంధాలు : (శాఖా చిత్రాల్లో)

అ) వర్ణ విశేషణ నామబంధం

- నామం — మెల్ల
- నామం — దేవర
- నామం — పల్లి

ఆ) సంఖ్యా విశేషణ నామబంధు

- నామం — ఆరు
- నామం — గాలను.

ఇ) దిక్సూచక విశేషణం.
నామబంధం

- నామం — పడమటి
- నామం — ఒంక


ఈ) పౌర్వాపర్య విశేషణ నామబంధం

- నామం — క్రొత్త
- నామం — ముల్ల
- నామం — పల్లి.

ఉ) పరిమాణ సూచక విశేషణ
నామబంధం.

- నామం — పెద్ద
- సమస్తనామం — గాన్నారు.

# గ్రామ నామాలు - అర్థ పరిశీలన



## 3.4. గ్రామ నామాలు - అర్థ పరిశీలన

కృష్ణా జిల్లా గ్రామ నామాలను వాటి అర్థాన్ని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. ఈ వర్గీకరణ వల్ల గ్రామ నామాలు పెట్టడానికి కారణమైన భౌగోళిక సాంస్కృతిక విశేషాలు, మత, సాంఘిక, చారిత్రక వివరాలు ప్రజల నాగరికత కొంత వరకు తెలుస్తాయి.

3.4.0. కృష్ణా జిల్లా గ్రామ నామాలను రెండు ప్రధాన వర్గాలుగా విభజించవచ్చు. అవి.

1. సామాన్య నామ సూచక గ్రామాలు. 2. సంజ్ఞా నామ సూచక గ్రామాలు.

3.4.1. **సామాన్య నామ సూచక గ్రామాలు!** ప్రథమావయవంతో సామాన్య నామాల వైవిధ్యాన్ని బట్టి వీటిని మరలా రెండు ముఖ్యమైన రకాలుగా విభజించవచ్చు.

అవి 1. వర్ణనాత్మక నామాలు 2. సంఘటనాత్మక నామాలు.

1. వర్ణనాత్మక నామాలు:- ప్రథమావయవంతో వర్ణనాత్మక విశేష్యం కానీ, విశేషణం కానీ ఉన్న గ్రామ నామాలు. వీటిని మళ్ళీ మూడు రకాలుగా విభజించవచ్చు. అవి (అ) నైసర్గిక నామాలు. (ఆ) సాంస్కృతిక నామాలు (ఇ) విశేషణ సూచక నామాలు.

(అ). నైసర్గిక నామాలు:- విశేషణ స్థానంలో లేదా ప్రథమ అవయవ స్థానంలో ఉండే నైసర్గిక నామాన్ని అర్థాన్ని బట్టి 8 రకాలుగా విభజించవచ్చు. ఇవి.

క). జల సూచకాలు:- ఏటూరు, ఏటిమొగ, కోడూరు చెరువుపల్లి వంటివి 35 గ్రామ నామాలున్నాయి.

ఖ) పర్వత సూచకాలు:- కొండపర్వ, పర్వతాపురం, కొండూరు వంటివి 19 గ్రామ నామాలున్నాయి.

గ). ఉన్నత భూ సూచకాలు:- తిప్పన గుంట, తిప్పమీద, తిప్ప పాలెం వంటివి 6 గ్రామ నామాలున్నాయి.

ఘ) అటవీ సూచకాలు:- అడవి, అడవి నెక్కలం, వంటివి 4 గ్రామ నామాలున్నాయి.

చ) భూ సూచకాలు:- గ్రామాలు వెలసిన ప్రదేశపు నేల తీరు తెన్నులను తెల్పేవి. గరువు, పూరేటి పాడు, ఇసుక రేవుల మాలపల్లి, నేలకుర్రు వంటివి 28 గ్రామ నామాలున్నాయి.

ఛ) వృక్ష సూచకాలు:- వృక్ష, సస్య సూచకాలున్న గ్రామ నామాలన్నీ ఈ వర్గంలో చేరతాయి. ఇట్టివి 280 గ్రామ నామాలున్నాయి.
ఉదా:- మర్రిబంధం, మేడూరు, అత్తిమాని చెరువు, తుమ్మలగూడెం, మొదలగునవి.

జ) జంతు సూచకాలు:- పశు పక్ష్యాదుల, సర్పాల పేర్లున్న గ్రామ నామాలన్నీ ఈ వర్గంలో చేరతాయి.
ఉదా:- డేగల పాలెం, గుర్రాల లంక, ఏనుగు పాలెం వంటివి 20 గ్రామ నామాలున్నాయి.

ఝ) శిల సూచకాలు:- గండ్రాయి, ఛత్రాయి, వంటివి 10 గ్రామ నామాలున్నాయి.

(ఆ). సాంస్కృతిక నామాలు:- విశేషంగా స్థానంలో గల దేవత, శాస్త్ర, మంగళ, సాంస్కృతిక, సాధుశక్తి బోధకాది గ్రామనామాలే వర్గంలోకి వస్తాయి. ఈ గ్రామ నామాలు ప్రజల సంస్కృతి, నాగరికతలు తెలుపుతాయి. ఇవి ఎనిమిది రకాలు.

క) దైవతా సూచకాలు:- వీటిని రెండు రకాలుగా విభజించవచ్చు. (1) పురుష దేవతా వాచకాలు (2) స్త్రీ దేవతా వాచకాలు

క) పురుష దేవతా వాచకాలు:- వెంకటాపురం, రామాపురం, మల్లేశ్వరం, వీరభద్రునిపాలెం. మొ॥ 30 పైనే గ్రామనామాలున్నాయి.

ఖ) స్త్రీ దేవతా వాచకాలు:- రంగమ్మపేట, వైకుంఠ లక్ష్మీపురం, జయలక్ష్మీపురం వంటివి 21 గ్రామనామాలున్నాయి.

గ) వాస్తు సూచకాలు: కోటకవిరెండి, కోటపాడు, కోటిపల్లి వంటివి 10 గ్రామనామాలున్నాయి.

ఘ) మంగళ సూచకాలు:- తిరువూరు, తిరుమలగిరి, శ్రీపూడి వంటివి 6 గ్రామనామాలున్నాయి.

ఙ) సాంస్కృతిక సూచకాలు:- —

చ) సాహిత్య బోధక సూచకాలు:- అయోధ్య, ద్వారక, సింహాచలం వంటివి 5 గ్రామనామాలున్నాయి.

ఛ) బిరుద సూచకాలు:- తెలుగురావుపాలెం ~~అ~~నే గ్రామం ఒకటే ఉంది.

జ) వృత్తి సూచకాలు:- కుమ్మరకుంట్ల, కంచరం వంటివి 6 గ్రామనామాలున్నాయి.

ఝ) పరిపాలనా సూచకాలు:- కట్టుబడిపాలెం, జమీగొల్లపల్లి, జమిదింటకుర్రు, అమీనాపురం, అల్లపగడ మొదలగు 8 గ్రామనామాలున్నాయి.

**౨. విశేషణ సూచక నామాలు:-** వీటిని వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

క) వర్ణ సూచకాలు:- ఎర్రమాడు, తెల్లాకులపాలెం, తెల్లగూడెం, తెల్లదేవరపల్లి వంటివి 10 గ్రామనామాలున్నాయి.

ఖ) సంఖ్యార్థ నామ సూచకాలు:- ముక్కొల్లు, ముచ్చెర్ల వంటివి 8 గ్రామనామాలున్నాయి.

గ) దిక్సూచకాలు:- కేవల దిగ్వాచక విశేషణాల సూచక గ్రామాలు, స్థలార్థక సూచక గ్రామాలు ఇందులో చేరతాయి. ఉదా:- పడమటి లంక, నడిమి లంక, వంటివి 25 వరకు గ్రామనామాలున్నాయి.

ఘ) పూర్వాపర్య సూచకాలు:- కాలగతికి సంబంధించిన విశేషాలను పాత, కొత్త లను చెప్పేవి. ఉదా:- పాతపాడు, కొత్తూరు, పాతతిరువూరు, కొత్తమాజేరు, ముదినేపల్లి, ముదునూరు. వంటివి 46 గ్రామనామాలున్నాయి.

చ) పరిమాణ సూచకాలు:- పెద్ద, చిన్న, పొట్టి, చిరు, చిట్టి, వంటి పరిమాణ సూచక విశేషణాలు కలిగిన గ్రామనామాలు 72 వరకు ఉన్నాయి

2. సంఘటనాత్మకాలు:- ఉదా:- కాంత(వ)రం

3.4.2. సంజ్ఞానామ సూచక గ్రామాలు:-

ఈ సంజ్ఞానామాలను సంబంధార్థక నామాలనవచ్చు. వీటిని ఏడు రకాలుగా విభజించవచ్చును. అవి. (అ) వ్యక్తి నామ సూచకాలు, (ఆ) కుల సూచకాలు (ఇ) ఇంటిపేరు సూచకాలు (ఈ) మత సూచకాలు. (ఉ) భాషావర్గ సూచకాలు (ఊ) గ్రామనామ సూచకాలు. (ఋ) స్థలనామ సూచకాలు.

(అ) వ్యక్తినామ సూచకాలు:- ఇవి సాధారణంగా

ఆ సమాజంలోని వ్యక్తుల ప్రాధాన్యాన్ని బట్టి ఏర్పడినవి. వీటిని పురుష నామవాచకాలు, స్త్రీ నామవాచకాలు అని రెండుగా వర్గీకరించుకోవచ్చు.

i) పురుష నామ సూచకాలు :- అంకన్నగూడెం, ఇబ్రహీంపట్నం, ఎర్రారెడ్డిగూడెం, రామయ్యతోపు, జగ్గయ్యపేట వంటివి 214 గ్రామనామాలు ఉన్నాయి.

ii) స్త్రీ నామ సూచకాలు:- అక్కపాలెం, అచ్చమ్మపాలెం, పెద్దమ్మపాలెం, పున్నమ్మదిబ్బ వంటివి 12 గ్రామ నామాలున్నాయి.

ఆ. <u>కుల సూచకాలు</u> :- కుల సూచకాలు ఆధారంగా ఏర్పడిన గ్రామనామాలు 79 వరకు ఉన్నాయి. ఇందులో కమ్మరి, కాపు, రెడ్డి, గొల్ల, పల్లె (పల్లి), యానాది, గమళ్ల (గౌడ), మాల, హరిజన, దాసరి, పెరిక, ముత్రాసి, ఎరుక, శెట్టి, బ్రాహ్మణ, సాలి. మొదలగు కులనామాలతో వివిధ గ్రామనామాలు కనబడుతున్నాయి.

<u>ఉదా</u>:- కమ్మరివారిపాలెం, కాపులగూడెం, రెడ్డిగూడెం, గొల్లపల్లి, పల్లెపాలెం, యానాది కాలనీ, గౌడ పాలెం, గరువు మాలపల్లి, హరిజనవాడ, పెరిక గూడెం, దాసరి గూడెం, పెరికేడు, గమళ్ళపాలెం, ముత్రాసి పాలెం, ఎరుక పాడు, పిలారిశెట్టిపాలెం, బాపులపాడు, సాలిపేట మొదలగునవి.

ఇ) <u>ఇంటి పేరు సూచకాలు</u>:- అడుపావారి పాలెం, కమ్మెలవారిపాలెం, కుత్తి వారిపాలెం, కొడాలి వారిగూడెం

కూరగంటి వారి ఖండ్రిక వంటివి 125 గ్రామనామాలు ఉన్నాయి.

(ఋ) <u>వంశ సూచకాలు</u>:- నందివాడ, రామానుజ పొత్తిలపల్లి, బుద్ధవరం, క్రిష్టియన్‌పేట వంటివి 7 గ్రామనామాలున్నాయి.

(ౠ) <u>భాషా వర్గ సూచకాలు</u>:- <u>ఉదా</u>:- మురకపాలెం. ఇది ఒక్క గ్రామనామమే ఉంది.

(ఌ) <u>గ్రామనామ సూచకాలు</u>:- అట్లప్రగడ కొండూరు, ఆరుగొలనుపేట, ఉత్తర చిరువోలు లంక, కోడూరు పాడు వంటివి 63 గ్రామనామాలున్నాయి.

(ౡ) <u>స్థలనామ సూచకాలు</u>:- పెరేడు, బిచ్చిపెరయ్యా పోలుమేడ వంటివి. లంకపల్లి అగ్రహారం మొ|| 40 వరకు గ్రామనామాలున్నాయి.

# గ్రామనామాలు–
# భౌగోళిక,
# సాంస్కృతిక,
# చారిత్రక,
# విశేషాలు:

# 4.1. గ్రామనామాలు - భౌగోళిక విశేషాలు

౦. గ్రామనామాల పరిశీలన కేవలం భాషాచరిత్రకు సంబంధించినది మాత్రమే కాదు. సాంఘిక చరిత్రకూ, సామాజిక విజ్ఞానానికి ఉపకరించే విజ్ఞానమిది. గ్రామనామ పరిశీలన వల్ల భాషా విశేషాలే గాక, భాషేతరమైన సామాజికాంశ అంతర్భాగాలైన భౌగోళిక విశేషాలు, సాంస్కృతిక విశేషాలు, చారిత్రక విశేషాలు అనేకం వ్యక్తమవుతాయి. కృష్ణా జిల్లా గ్రామనామాల్ని బట్టి వ్యక్తమయ్యే భౌగోళిక (నైసర్గిక) విశేషాలను ఈ అధ్యాయంలో చర్చించడమైంది. శిల, పర్వత, అటవీ, భూ, ఉన్నత భూ, జల, వృక్ష, సూచక గ్రామనామాల ప్రథమ, ద్వితీయావయవాలు ఈ జిల్లాలోని భౌగోళిక స్థితిగతుల స్వరూపాన్ని వ్యక్తం చేస్తాయి.

కృష్ణా జిల్లాలోని నైసర్గిక నామసూచకాలైన గ్రామనామాల్ని పరిశీలించడం ద్వారా కృష్ణా జిల్లా నైసర్గిక స్వరూపం కొంతవరకు బోధపడుతుంది.

కృష్ణా నది పశ్చిమ కనుమల్లో మహాబలేశ్వరాన గోముఖం నుండి ఒక ఊట కొలనుగా జనించింది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 560 కి.మీ. ప్రయాణించి మహబూబ్ నగర జిల్లా అలంపురం దగ్గర ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశిస్తోంది. అక్కడి నుంచి నల్గొండ, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ప్రవహించి కృష్ణాజిల్లా పులిగడ్డ దగ్గర రెండు పాయలుగా చీలి ఏటిమొగ, ఎదురుమొండిల దగ్గర

సముద్రంలో కలుస్తోంది. కృష్ణా నది రెండు పాయల మధ్య ప్రదేశమే దివిసీమ ప్రాంతం.

కృష్ణా నదితో పాటు అనేక ఏరులు కూడా ఈ జిల్లా భూభాగంలో ప్రవహిస్తున్నాయి. వాటిలో కొన్ని పుల్లేరు, రామిలేరు, తమ్మిలేరు, బుడమేరు మొదలగునవి. కొల్లేరు అనేది మొదట ఒకప్పుడు ఏరుగా ప్రవహించి ఒకానొక పల్లపు ప్రదేశానికి చేరడం వల్ల తర్వాతి కాలంలో మారిందని భావించవలసి ఉంది.

కృష్ణా నదిపై ఆనకట్టలు కట్టాకనే మిగిలిన జిల్లాలతో పాటు ఈ జిల్లాలో కూడా వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది. కృష్ణా నదికి ఉత్తరాన ఆనుకుని ఉన్నదీ జిల్లా. ఆ నది నుండి అనేక కాలువలు త్రవ్వబడి తూర్పు కృష్ణా జిల్లా నంతటినీ సస్యశ్యామలం చేస్తున్నాయి. ఈ జిల్లాను చెన్నై - కలకత్తా జాతీయ రహదారి తూర్పు, పశ్చిమ కృష్ణా జిల్లాలుగా విభజిస్తోంది. తూర్పు ప్రాంతం సారవంతమైన ఒండ్రు మట్టి, నల్లరేగడి భూమిని కలిగి ఉంది. ఈ ప్రాంతంలో అనేక గడ్డి, వృక్ష, జాతులకు చెందిన రకరకాల మొక్కలు పెరుగుతాయి. వాటితో కొన్ని గ్రామ నామాల్లో కూడా చోటు చేసుకున్నాయి. అదే విధంగా నేటి కాలువలు, ఇవి త్రవ్వబడక ముందున్న ఏరులు, ప్రవాహాలు, చెరువులు, కుంటలు కూడా గ్రామ నామాల్లో తగు ప్రాతినిధ్యాన్ని వహిస్తున్నాయి. పశ్చిమ కృష్ణా ప్రాంతం అనేక చిట్టడవులతో తూర్పు కనుమలతో నిండి ఉంది. అందువల్ల ఇక్కడి గ్రామనామాల్లో వృక్ష, జంతు శిల, పర్వత నామాలతో పాటు ఆధునిక నిర్మాణాలు

కావడం వల్ల వ్యక్తి నామాలు అధికంగా కన్పిస్తాయి.

గ్రామనామాల్లోని నైసర్గిక సూచకాలు రెండు విధాలుగా ఉంటాయి. అవి ① నైసర్గిక సూచక గ్రామనామ ద్వితీయావయవాలైన భూ, జల, వృక్ష, జంతు, మొదలగు వాటితో ఏర్పడిన గ్రామాలు. ② నైసర్గికేతర నామాలైన, ఊరు, పల్లె, కండ్రిగ, పురం వంటి జనపద సూచకాలు చేరి ఏర్పడిన గ్రామనామాలుగా విభజించుకోవచ్చు.

పై రెండు రకాల గ్రామ నామాల్ని 4 రకాలుగా విభజించవచ్చు. అవి ① భూవర్గ సూచకాలు ② జలసూచకాలు ③ వృక్ష సూచకాలు ④ జంతు సూచకాలు,

4.1.1. <u>భూవర్గ సూచకాలు</u>:- ఇందులో అటవీ సూచకాలు, పర్వత సూచకాలు, ఉన్నత భూ, శిలా, భూస్థితి సూచకాలు అనే విభాగాలుగా చెప్పుకోవచ్చు.

<u>అటవీ సూచకాలు</u>:- అటవీ సూచక ప్రథమ, ద్వితీయ అవయవాలు గల గ్రామనామాల్ని బట్టి అడవి దగ్గరగా అడవిలో ఏర్పడిన గ్రామాలుగా భావించవచ్చు.

<u>ఉదా</u>:- అడవి, అడవి రావులపాడు, మొ॥. వీటి సంఖ్య ప్రకాశం జిల్లాలో ఇప్పుడు తగ్గింది - గూడెం (ద్వి.అ.) అను సంబంధమున్న గ్రామనామాలు 10, ఉన్నాయి.

<u>పర్వత సూచకాలు</u>:- పర్వత సూచక గ్రామనామ ద్వితీయావయవాలు, గ్రామనామాలు దీని కింద వస్తాయి.

పర్వత సూచక గ్రామనామ ద్వితీయావయవాలు:-

- బండ - చినబండ, (ఈ అనుబంధంతో ఒకే గ్రామనామం ఉంది)
- పర్వ - మద్దులపర్వ (ఈ అనుబంధంతో 5 గ్రామనామాలున్నాయి)
- గిరి - పల్లగిరి, తిరుమలగిరి ( " 2 గ్రామాలున్నాయి)
- కొండ - వేలనకొండ ( ఒక గ్రామనామం ఉంది.) కొండ వృక్ష సూచిగా కూడా ఉంది. <u>ఉదా</u>:- మానికొండ, పోలుకొండ.
- కల్లు/గల్లు - ఉప్పుగల్లు, తాడువట్టికల్లు ( ఆరు గ్రామనామాలున్నాయి)

- అద్రి - పేరాంద్రి 1 గ్రామనామం ఉంది.
పర్వత సూచక గ్రామనామాలు - 13 ఉన్నాయి.
ఉదా:- కొండూరు, కొండపల్లి మొ॥.
భూసూచకాలు:- 52 గ్రామనామాలున్నాయి.
ఉప్పుగుంట, చవుటుపల్లి, ఉప్పులూరు మొ॥
ద్వితీయావయవాలు:-
కొప్పు - 6, వర్రు - 2, మర్రు - 11, పర్రు - 15, ఊర్రు/పర్రు 3, కుర్రు - 4 గ్రామాల్లో కల్గి ఉన్నాయి.

4.1.2. జలవర్గ సూచకాలు:- జలసూచక గ్రామనామాలు 35 వరకు ఉన్నాయి. ఉదా:- కోడూరు, చెరువుపల్లి మొ॥.
- ద్వితీయ అవయవాలు:- ఏరు - 11, కాలువ/కాల్వ - 11, కుంట/కుంట్ల - 5, గుంట/గుంట్ల - 32, కోడు - 2, చెరువు/చెర్ల/ 30, దివి/డివి - 2, మడుగు/మణుగు - 1, లంక - 40, రాల/రేల - 9, సాగరం - 2, పూడి - 85, గుండం - 1, మెండి - 1, పొగరు - 1, మొక - 1 మొదలైనవాటితో కూడి 230 గ్రామనామాలున్నాయి. వీటిలో 150కి పైగా గ్రామనామాలు గుడివాడ, మచిలీపట్నం రెవిన్యూ డివిజన్లలో కనిపిస్తాయి.

4.1.3. వృక్ష వర్గ సూచకాలు:- వృక్ష సూచక గ్రామనామ వర్గంలో రకరకాల పంటలకు, పండ్లకు, వనమూలికలకు సంబంధించిన వృక్ష నామాలే కొత్త గల్గి నామాలు దర్శనమిస్తాయి. 260కి పైగా గ్రామనామాలు ఈ విభాగంలో కనబడ్డాయి.
కూరగాయలు:- 6 గ్రామనామాలున్నాయి. ఉదా:- దోసపాడు, కాకర్ల మొదలగునవి.

మర్రి-5, వేము-10, అత్తి-1, రావి-7, అల్లి-4, ఇసుక (తమలపాకు, వరిసాలు)-3, ఇసుమాలు-3, ఇప-1, ఈదు-6, ఈరల-2, ఉలవ-1, ఉల్లి-1, కడెము-2, కొండంగి-2, ముమ్మిడి-5, గరిక-4, గుమ్మడి-2, గురివింద-2, చింత-10, జీళ్ల-1, జొన్న-4, టేకు-2, తెక్కడ-1, తాటి-12, దిరిశన-1, నిమ్మ-3, నేరేడు-1, నువ్వు-3, ప్రత్తి-1 పెసర-1, బిళ్ల-2, బూరుగ-1, మారేడు-1, మునగ-2, మెంతి-1, మేడి-3, మోదుగ-2, వెదురు-3, వెలగ-2, వడ్లు-4, శనగ-1, చంద్ర-1, కానుగ-1, కంది-2, కంభం-2, కమల-1, కలువ-2, కళ్ళు-1, చందర్లు-1 కొర్రలు-3, బొబ్బర్లు-1, పొన్న-3, పొగాకు-2, ఈంటి-1 వెల్లంకి-1, జిల్లేడు-1, కనుము-2, గాబ-1, పుల్లి-2, బల్లి-2, పల్లేడు-1, కొండ-2, తాబ-1, కేసర-1 కుమ్మరికాయల-1, ఇబ్బుర్ల-1, జయంతి-2, కొయ్యగూర-1 గూడ-2, గొంగళ్ల-1 గోగు-1, పుచ్చ-1, పాలకాయ-1 ప్రత్తి-1, పల్లెరు-1, పదర-1, నాచు-1, తేనె-1, ప్రత్తికల్లి నేలకొండ-1, మూర్కొండ-2 బొడ్డు-1, బొమ్మిరి-2 బిళ్ల-2. ఇటువంటి మరికొన్ని గ్రామనామాలున్నాయి. ఆయా వృక్షాలు పెరిగిన చోటులను, ఆయా ప్రాంతాల పండే పంటలకు ఆయా ఆటపట్టులైన ప్రాంతాలను పరిశీలించి చూస్తే ఆ గ్రామాలు వాటిపైన చోటు అర్థం. కాని కొన్ని ఆయా ఊరి రకాల మొక్క ఉండేవని ఆ తర్వాతి వారికి తెలియదు. ఏ వృక్ష జాతి ఎక్కడెక్కడ పెరిగేదో, వీటి వల్ల ధనోత్పత్తి నకి ఏవేవి కనుమరుగు అయ్యాయో తెలుసుకోవడానికి గ్రామనామాలు ఋజువుగా నిలుస్తాయి.

– చెంద్రు[1], – అల[20]ను వ్యుత్పాదయహాలు వివిధ ప్రత్యయాలకు చేరి కనబడుతున్నాయి – ఇక్కడి 21 గ్రామనామాలు కృష్ణాజిల్లాలో కనపడుతున్నాయి.

4.1.4. జంతువర్గ సూచకాలు:- ఈ జిల్లా గ్రామనామప్రథమ అవయవాలలో కొన్ని జంతునామాల్ని, వృక్షాల్ని, పక్షినామాల్ని, సరీసృపనామాల్ని కలిగి ఉన్నాయి. జంతువులవి-22, పక్షులవి-9, సరీసృపాలవి-4 గ్రామనామాల్లో 35 జంతువర్గానికి చెందినవి ఉన్నాయి.

జంతువులు (నంది)- 4, గుర్రం-1, నక్క-2, లేడెలు-1, తూర్యం-2, భైరవ-1, వరాహం-1, ఏనుగు-1, ఎనుము-2, ఎలుక-4, ఆవు-1, పిల్లి-1, చీమలు-1, కోతి-1

పక్షి:- కోకిలం-2, పాలంకి-1, కాకి-1, పిచ్చుక-1, హంస-1, కోడి-1, కొంగ-1, తొక్కిలి-1

సరీసృపాలు:- మొసలి-1, కప్ప-1, నాగ/పాము-6.

## 4.2. గ్రామ నామాలు - సాంస్కృతిక విశేషాలు :-

కృష్ణా జిల్లా లోని గతాకుల్యమత సూచకాలైన గ్రామ నామాలు భారతదేశ చరిత్రలో సర్వత్రా కన్పించే ఆయా వ్యవస్థల స్వరూపాన్ని తెలియజేస్తాయి. కృష్ణా జిల్లా లోని గ్రామ నామాల్లో కుల సూచక గ్రామ నామాలు 79 వరకూ ఉన్నాయి.

అ) <u>గణ వ్యవస్థ</u> :- గణ వ్యవస్థను వ్యక్తం చేసే ఎరుకల, యానాది గణాలతో ఏర్పడిన గ్రామనామాలు 6 ఉన్నాయి.
ఉదా :- ఎరుక - 5, యానాది - 1, లంబాడీ - 3. ఈ జిల్లా గణాలలో గ్రామనామ పరంగా చూస్తే ఎరుకల్లు, లంబాడీలు, యానాదులు క్రమంగా ప్రాముఖ్యతను కల్గియున్నట్లు తెలియుచున్నది.

ఆ) <u>వర్ణ వ్యవస్థ</u>/<u>కులవ్యవస్థ</u> :- ఈ జిల్లా లో 32 కులాల పేర్లతో గ్రామ నామాలున్నాయి.
క్షత్రి - 4, రెడ్డి - 18, కంసాలి - 1, గౌడ్ల - 10, శెట్టి/కోమటి - 3, మాల/హరిజన - 22, దాసరి - 4, కాపు - 2, పల్లె (బెస్తవాళ్ళు) - 20, నాయుడు - 2, కుమ్మరి - 7, పెరిక - 5, జంగం - 3, జక్కుల - 3, బత్తుల - 2, బ్రాహ్మణులు - 2, ముత్తరాశి - 7, గాజు/గాంచ - 9, సాలి - 2 అనే కుల నామాలు గ్రామనామ వాచకాలలో నిండి ఉన్నాయి. వీటితో పాటు గొల్ల - 8, మేదర - 1, ఉప్పర - 1, డేప్పుర - 1, గాజుల 3 మొత్తం జిల్లాలో 142 గ్రామనామాలున్నాయి.

ఇ) <u>మత వ్యవస్థ</u> :- కొన్ని మతాల పేర్లు కూడా ఈ జిల్లా గ్రామనామాల్లో కనబడుతాయి.
క్రైస్తవ - 2, మహమ్మదీయ - 6, హిందూ - 2.

వ్యక్తి నామాలయొక్క కులసూచకాంశ బంధాలు, కొన్ని ఉన్నాయి. అలాంటి వాటిలో – రెడ్డి-10, శెట్టి-2, రాజు-1, నాయక-1, రావు-6. అనేవి ముఖ్యమైనవి. వీటిని బట్టి కూడా ఆయా కులాల వ్యాప్తిని కొంత వరకు తెలుసుకోవచ్చు.

ఈ జిల్లా గ్రామ నామాలపై ఇతర భాషల ప్రభావం చాలా తక్కువనియే చెప్పవచ్చు. దానికి కారణం ఈ ప్రాంతం కోస్తా జిల్లాల మధ్యలో ఉండటం, భౌగోళికంగా ఇతర రాష్ట్ర సరిహద్దుకు చేరువలో లేకపోవడం కావచ్చు. అయితే పాలనా పరంగా ఉన్న ఉర్దూ, ఇంగ్లీషుల భాషా ప్రభావం కొంత మేరకు కనబడుతుంది.

Contribution:- మతం:- [illegible] పేట, మహా[illegible]పురం మొదలగు (గ్రామ) నామాలు ఆయా మతాల వ్యాప్తిని తెలుపుతున్నాయి.

క్రీ.శ 7. శతాబ్ది నాటికి ఆంధ్రదేశాన్ని సందర్శించిన హుయాన్ త్సాంగ్ ఆనాడే కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట, ఘంటసాలల్లోని ప్రసిద్ధ బౌద్ధారామాల్ని సందర్శించినట్లు తెలుస్తోంది. వాటితో పాటు అనేకమైన దేవాలయాలు నిర్మాణాలున్నట్లు వెల్లడి చేశాడు. వాటికి సాక్ష్యంగా జుజ్జువరం, జుజ్జూరు, అనే గ్రామాలతో పాటు బూదవాడ, బుద్ధవరం, బుద్ధపాడెం అనునవి జిల్లా గ్రామ నామాల్లో కనబడుతాయి. వ్యక్తి నామాల్ని, దేవతా సూచక నామాల్ని గమనిస్తే గానీ కృష్ణా జిల్లాలో హిందూమత ప్రాబల్యం వెల్లడవుతుంది.

వాస్తు విశేషాలు:- వాస్తు, దుర్గ సూచకాలైన గ్రామ నామాలు, జీవితయాపనయన బంధాలు కృష్ణా జిల్లాలోని వాస్తు విశేషాల్ని వ్యక్తపరుస్తాయి.

ఉదా:- కోట తలవిదింప, కోట గిరిలంక, కోటపాడు వగైరా ఇంకా ఈ గ్రామ నామాలు న్నాయి.

సాంఘిక సాంస్కృతిక విశేషాలు:- కొంతవరం.

విశేషాలు:- గ్రామనామాల్లో సాంస్కృతిక విశేషాల పరిశీలన ద్వారా కులవ్యవస్థ, హిందూ మతాధిక్యం తెలుస్తాయి. జైన, బౌద్ధ మతాల వ్యాప్తి ఎంతవరకుందో తెలుస్తుంది. ఈ జిల్లా గ్రామ నామాల్ని ఆధారంగా చేసుకుని జుజ్జూరు, జుజ్జువరం ప్రాంతాల్లో త్రవ్వకాలు జరిపితే జైన బౌద్ధ మతాల విశేషాలు బయటపడవచ్చు.

## 4.3. గ్రామ నామాలు - చారిత్రక విశేషాలు.

దేశ చరిత్ర పాలకుల జీవితములను బట్టి రచించబడుతుంది. కానీ గ్రామనామాల్ని బట్టి చూచినట్లు అయితే పాలకులు మాత్రమే గాకుండా జనులలో పేరు ప్రఖ్యాతులు కలిగి ఉన్న మహానీయులెందరో ఉన్నారని, పాలకుల పేర్ల వలే వారి పేర్లు కూడా గ్రామనామములుగా నిలిచిపోయినాయని తెలుస్తోంది. ఆ కీర్తి పురుషులకే కాక స్త్రీలకు కూడా లభించినట్లు గ్రామనామాల్లోని స్త్రీ నామాలు తెలియజేయుచున్నాయి.

కృష్ణా జిల్లా గ్రామనామాల ప్రథమావయవాల్లో కన్పించే వ్యక్తినామాలను, ఇంటిపేర్లను పరిశీలించినపుడు కొన్ని గ్రామనామాలకు సంబంధించిన ఇతిహాసిక, చారిత్రక విశేషాలుండే శాసన, గ్రంథస్థ సాక్ష్యాలను గమనించినచో స్థానిక చరిత్రలో ఆయా వ్యక్తులు, కుటుంబాలు నెరపిన ప్రభావం కొంత వరకు అర్థమవుతుంది. గ్రామనిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి పేరునో, కుటుంబం పేరనో కొన్ని గ్రామాలు వెలసినాయి.

### 4.3.1. వ్యక్తినామసూచకాలు:-

కృష్ణా జిల్లా గ్రామనామాల్లో వ్యక్తినామసూచకాలు గల గ్రామనామాలు 264 ఉన్నాయి. వీటిలో పురుషనామసూచకాలు 244, స్త్రీనామసూచకాలు 20. కీర్తికాంక్షగల పాలకులు తటాక, గ్రామనిర్మాణం చేసి తమ పేర్లు పెట్టుకున్న గ్రామాలు కొన్ని కనిపిస్తాయి. పరిపాలకుల నుండి గౌరవసూచకంగా గ్రామాలను పొంది తమ పేర్లతో వ్యవహరించుకొన్న కొన్ని గ్రామాలు

కూడా కనిపిస్తాయి. ఉదా:- రంగన్నగూడెం, వీరాయిపాలెం.

4.3.2. కుటుంబనామ (ఇంటిపేరు) సూచకాలు:- కృష్ణా జిల్లా గ్రామనామాల్లో కనిపించే ఇంటిపేర్లవి (కుటుంబనామాలు) 125 ఉన్నాయి. వీటిలో గ్రామ నిర్మాణానికి తోడ్పడిన కుటుంబాలతో ఏర్పడినవి కొన్ని కనిపిస్తాయి. వ్యక్తి నామాలే కుటుంబ నామాలుగా గ్రామ నామాల్లో కనిపిస్తాయి. గ్రామ నామాల్లో కనిపించే ఇంటి పేర్లు గలవాళ్ళు ఇప్పుడా గ్రామంలో లేక పోయినా వారిపేర్లతో గ్రామాలుండటం వారి యశస్సుకు, కుటుంబాల ప్రాముఖ్యతకు తార్కాణం.

ఉదా:- అరుపా వారి పాలెం, కుంచా వారి చంద్రిక, ముట్నూరి వారి పాలెం, అల్లూరి వారి రుద్రవరం; అన్నపనేని వారి గూడెం. మొ॥.

4.3.3. బిరుద సూచకాలు:- గొప్ప పరిపాలకుల పేర్లతో లేక బిరుద సూచకాలతో ఏర్పడిన కొన్ని గ్రామాలు కనిపిస్తాయి. దీని వల్ల ఆ మండలంపై ఆ పరిపాలకుల ప్రభావం తెలుస్తుంది.

ఉదా:- తెలుగు రావు పాలెం. నారయ్యప్పారావు పేట.

4.3.4. జమీందార్ల పేర్లతో ఏర్పడిన గ్రామనామాలు:- కృష్ణా జిల్లా లో వ్యక్తి నామాలతో ఏర్పడిన గ్రామనామాలు ప్రత్యేక పరిశీలనార్హమైనవి. చారిత్రక ఆధారాలు లభ్యమైనంత మేరకు వీటిని వివరించడం జరిగింది. కృష్ణా జిల్లా లో జమీందార్ల పేర్లతో ఏర్పడిన కొన్ని గ్రామ నామాలు కనిపిస్తాయి. ఈ జిల్లాలోని ముఖ్యమైన జమీందారీలు నూజివీడు, చల్లపల్లి మొదలగునవి. ఇరు వంశాల వారు రాజ బిరుదాంకితులే.

నూజివీడు జమిందారుల మూలపురుషులు విప్పర్ల బసవ రాడు నాయుడు కాకతీయుల సేనాధిపతిగా, రాజప్రతినిధిగా నూజివీడులో ప్రవేశించినట్లు నూజివీడు కోటలోని శిలాఫలకము ద్వారా తెలియుచున్నది. కాకతీయ సామ్రాజ్య పతనానంతరము వీరు స్వతంత్రులై పాలించినట్లు గ్రంథస్థ ఆధారాలను బట్టి తెలియుచున్నది." వీరిలో నారయ్యప్పారావు బ్రిటీషు వారిని ఎదిరించి యుద్ధం చేసినట్లు, బ్రిటీషు వారికి కోటను ముట్టడించటానికి రెండు రోజులు పైనే పట్టినట్లు బ్రిటీషు అధికారుల రహస్య లేఖా పత్రాల ద్వారా తెలియుచున్నది." (నూజివీటి అప్పారావులు : 1975 : 8 – 14 పుటలు). వీరి జమిందారుల పేర్లతో కనబడే గ్రామ నామాలు: అప్పాపురం, అప్పకెట్లు, అప్పారావు పేట, నారయ్య అప్పారావు పేట, రంగయ్య అప్పారావు పేట, అశ్వారావు పాలెం, మొంగలగుంట.

నూజివీటి జమిందారుల ఇంటి పేరు తో కనబడే గ్రామ నామాలు:
ఉదా:- మేకావారి తోట, మేకావారి పాలెం.

చల్లపల్లి జమిందారుల పేర్లతో ఏర్పడ్డ గ్రామాలు:-
ఉదా:- శివరామకృష్ణాపురం, శివరామపురం, శివరామ దుర్గాపురం. మొ||

ముక్త్యాల జమిందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పండ్రవేర చేపవోలు > జగ్గయ్యపేటగా వ్యవహరించబడుతోంది.

ఏ రకమైన గ్రంథస్థ సాక్ష్యాలూ, శాసనసాక్ష్యాలూ లభించని గ్రామనామాల్లో వ్యక్తులు ఎప్పటివాళ్ళో, కుటుంబాలు ఎప్పటివో ఊహించడం సాధ్యం కాదు. ఈ ప్రాంతాన్ని శాతవాహనులు క్రీ.శ. ఆరంభంలో పరిపాలించారనీ వారి రాజధాని "శ్రీకాకుళమనీ" తెలియుచున్నది. ఆ తర్వాత వారు కృష్ణానదీ సముద్ర సంగమ ప్రాంతం నుండి పైకి అనగా మహారాష్ట్ర ప్రాంతం వరకు విస్తరించినట్లుగా ప్రతిష్ఠానపురం వగైరా ప్రాంతాల్లో లభ్యమైన నాణెములు, శాసనాలను బట్టి తెలుస్తోంది. శాతవాహనుల పాలన కృష్ణాజిల్లా ప్రాంతంలో ఎక్కువ కాలం సాగించడానికి ఊతమిచ్చే గ్రామనామాలు కొన్ని ఉన్నాయి. ఉదా:- సాతలూరు, సాతులూరు బంగళా! ఆ తర్వాత కాలంలో చోళుల పాలన ఎక్కువ కాలం సాగించడానికి ప్రబల తార్కాణం వేర్వేరు చోట్ల కనబడే 3 చోడవరము(1)లు. అని చెప్పుకోవచ్చు.

4.3.5. <u>సంస్కృతీకరణం</u>:- సంస్కృత భాషా ప్రభావం గ్రామనామాల విషయంలో గణనీయంగా లేకపోయినా తగు మాత్రంగా ఉందని చెప్పవచ్చు. గ్రామనామాల్లోని తత్సమ, తద్భవ పదజాలం ఈ విషయాన్ని ఋజువు పరుస్తుంది. సంస్కృత భాషకున్న సామాజిక ప్రభావాన్ని మరింతగా చూపే సంస్కృతీకరణ ప్రభావం కూడా దేశినామాల విషయంలో కనిపిస్తుంది.

తెలుగు గ్రామనామాల విషయంలో సంస్కృతీకరణ ప్రభావం క్రీ.శ. 3-4 శతాబ్దాల మధ్యకాలం

నుండే కనిపిస్తుంది. సంస్కృతీకరణం

ఉదా:- అవనిగడ్డ > అవనిజపురము. అని సంస్కృతీకరింపబడి శాసనంలో ప్రయోగింపబడింది.

ఆగిరిపల్లి > శోభనాచలము > శోభనాద్రి.

పులిగడ్డ > వుంటాపహారిణి.

పుల్లేరు > వ్యాఘ్రనది.

పెనుగంచిప్రోలు > బృహత్కాంచీపురం - వెం॥

వీటిలో ఏవీ కూడా నిత్య వ్యవహారంలో కనపడవు. గ్రంథస్థరూపములే ఎక్కువ. 'శోభనాద్రి' అన్న, 'శోభనాచలపతి' అనేవి ఈ ప్రాంతములోని వ్యక్తి నామాల్లో కనబడుతున్నాయి.

4.3.6. పునర్నామకరణం:- గ్రామనామాలకు ఏర్పడే నామాంతరాలు వేరు పేర్లు సాధారణంగా ఒక భాషా ప్రాంతం మీద అన్య భాషా ప్రభావాన్ని, ఒక సంస్కృతి మీద అన్య సంస్కృతి ఆధిక్యతను వెల్లడిస్తాయి. ఒక్కొక్కప్పుడు పాలక జాతి ప్రాధాన్యాన్ని చాటుతాయి.

ఆధునిక కాలంలో స్థానిక నామాలను పునరుద్ధరించుకొనే ప్రయత్నాలు సాగుతున్నాయి. దానికి ఉదా.- బొంబాయి > ముంబాయిగాను, మద్రాసు – చెన్నైగాను పునరుద్ధరింపబడ్డాయి.

పునర్నామాలకు ఉదాహరణలు:- (1) 1597లో ఆదిల్ ఖత్ ముల్క్ విజయ చిహ్నంగా కొండపల్లిని 'ముస్తాఫానగర్' అని, బేతవోలు > జగ్గయ్యపేటగా, కొత్తూరు >

శివరామపురంగా, పొట్లూరు > శివభళాపురంగా పునర్నామకరణం పొందినాయి.

దేశీయ ప్రభువులు పునర్నామకరణంలో సంస్కృత భాషా ప్రాబల్యమూ, సాంఘిక ధార్మిక ప్రతిష్ఠాపనా ప్రయత్నమూ, కీర్తి కాంక్ష; మహమ్మదీయ పాలకుల పునర్నామకరణంలో పాలక మనస్తత్వమూ, ఉర్దూ భాషా ప్రభావమూ గమనించదగినవి.

4.3.7. <u>పునరుక్తి</u> :- ఒకే పేరుతో ఒకటికి మించిన గ్రామాలు ఉండటం కూడా గ్రామనామ పరిశీలనలో ప్రత్యేకంగా కనిపించే అంశం. వేర్వేరుగా గుర్తించడానికి వీలుగా చిన్న, పెద్ద, పాత, కొత్త అనే విశేషణాలు చేరతాయి. కొన్ని చోట్ల సమీపంలోని గ్రామనామాల్ని విశేషణంగా జోడించి పలకడం, వేరొక నైసర్గిక అంశాన్ని జోడి వ్యవహరించడం కూడా కనబడుతుంది.

పునరుక్త ఉదా:- కొత్తూరు పేరుతో 10 గ్రామాలున్నాయి. లక్ష్మీపురం పేరుతో 10, రామాపురం పేరుతో 8, రుద్రవరం పేరుతో 3, లక్ష్మీనారాయణపురం పేరుతో 5, లింగాల పేరుతో 3, వెంకటాపురం పేరుతో 9 గ్రామనామాలున్నాయి.

పాత/కొత్తలు చేరినవి - 10 గ్రామనామాలున్నాయి.
కొత్త మాజేరు, పాత మాజేరు.
దిక్సూచి చేరినవి - 1- గ్రామనామం ఉంది. తూర్పు మాధవరం, పశ్చిమ మాధవరం.
నైసర్గిక విశేషణం చేరినది - 1. చెరువు మాధవరం.
సమీప గ్రామం చేరినది —1. గ్రామనామం ఉంది
గడ్డమనుగు కొండూరు (జి. కొండూరు)
~~ఏటు~~ పగడ కొండూరు (... కొండూరు)

4.3.8. లౌకిక నిరుక్తి :- గ్రామనామ పరిశీలనలో అర్థ దృష్ట్యా ఆసక్తికరమైన పరిశీలన కొన్నిచోట్ల లక్ష్యం కాని ఆధారాలను మౌఖికంగా అందించేది లౌకిక నిరుక్తి. ప్రతి భాషలోను, స్థలనామాలకు లౌకిక నిరుక్తి లేదా జన నిరుక్తులు కనిపిస్తాయి. ప్రతి వారు తమ ఊరి పేర్లకు ఏదో ఒక వ్యుత్పత్తిని చెప్పాలని ప్రయత్నించడం, ఆ పేరును ఎవరో ఒక ప్రసిద్ధ వ్యక్తికి ముడిపెడుతూ ఉండటం చేస్తారు. ఈ రకంగా కృత్రిమంగా ఏర్పరచిన వ్యుత్పత్తినే లౌకిక నిరుక్తి అంటారు.

ఉదా:- హంసలదీవి.

① ఇది కృష్ణానది సముద్ర సంగమం చేయుచోట ఉంది. పర్వదినాలలో పరమహంస పరివ్రాజకులు ఇచ్చట పుణ్యస్నానాలాచరించడం ద్వారా ఈ పేరొచ్చిందని చెప్తారు.

② పూర్వ కాలంలో హంసలు ఎక్కువగా ఇక్కడ సంచరించేవని జన నిరుక్తి.

ఆగిరిపల్లి :- ① విష్ణువు వరాహ అవతారంలో ఒక పుష్కరిణిని త్రవ్వెనని అందుచే అది వరాహపుష్కరిణి అని స్వామి నృసింహావతారంలో కొండపై వెలసినట్లుగా జన నిరుక్తి కలదు. కిరి = వరాహము. ఆగిరిపల్లి.
(మెకంజీ కైఫీయత్తు).

# గ్రామనామాలు

# -ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు

# అ. గ్రామనామ ప్రథమావయవ నిఘంటువు.

1. అంకన్న.గూడెం : నందివాడ; వ్యక్తినామసూచి.
అంక.అన్న.ఒక గ్రామదేవత.
అన్న - పురుష సూచి అయిన గౌరవ వాచకం

2. అంకమ్మ.గుంట : పామర్రు; వ్యక్తినామసూచి.
అంక.అమ్మ అంక - చూ. 1

3. అంగలూరు : గుడ్లవల్లేరు; వ్యాపార సూచి.
అంగలు.ఊరు. అంగలు < అంగళ్లు < అంగడి + లు
ముందు సంత, ఆ తర్వాత గృహ నిర్మాణాలు జరిగి గ్రామం ఏర్పడిందని చెప్పవచ్చు. క్రీ.శ 844 సం. మచిలీపట్నం శాసనంలో ఈ గ్రామం ప్రసక్తం.
శా.పూ: "గుడ్రవార, ఉప్పునాటూరు, టెంద్రుపల్లి, అంగలూరు వేల్పూరు - - - - - -" (ప్రాచీనాంధ్రశాసనాలు, రాధాకృష్ణ.బి)

4. అంపా.పురం : బాపులపాడు; జలసూచి
అంపా < అంపాచారము = ధారాపాతము, జల ప్రవాహము(శ.ర)
బుడమేరు ఈ గ్రామ భూభాగాన్నంటి ప్రవహిస్తున్నది.

5. అంబరు.పేట : నందిగామ; సుగంధద్రవ్యసూచి
అంబరు = ఒకరకమైన పరిమళ ద్రవ్యము (తె.ని)
అరబ్బు దేశాల నుండి ముస్లిములు పరిమళ ద్రవ్యాలు, అత్తర్లు తెచ్చి విక్రయించు ప్రదేశానికి ఆపేరు వచ్చిందని భావించవచ్చు.

6. అంబా.పురం : విజయవాడ [పట్టణ]; దేవతాసూచి.
అంబ - తల్లి, పార్వతి; త్రిమూర్తి స్వరూపిణి ఆదిశక్తికి 'అంబ' అని పేరు.

7. అంబాపురం.లంక : మోపిదేవి; గ్రామనామసూచి.
అంబా.పురం ; చూ: 6

8. అంబేద్కర్.నగర్ : నందివాడ; వ్యక్తినామసూచి.
బాబా సాహెబ్. డా॥ భీమ్‌రావు అంబేద్కర్ పేరున వ్యవహరింప బడుతోంది.

9. అక్క.పాలెం : తిరువూరు; గ్రామదేవతా సూచి
"అక్కమ్మ, అక్కన్న, అక్కప్ప, అక్కయ్య, అక్కారెడ్డి, మొదలగు పేర్లు అక్క దేవతల్ని సూచించేవే. వీరినే సప్త కన్యలనీ, ఆకాశ కన్యలనీ కూడా వ్యవహరిస్తారు. వీరు జలాశయాల అధిదేవతలు. వీరు పార్వతికి సద్యోగర్భాన జనియించిన లక్ష్మీదేవి అంశయని ఇతిహాసం." (విశ్వనాథరెడ్డి.కేతు; 1976 : 159)

10. అక్కిరెడ్డి.గూడెం : ముదినేపల్లి; వ్యక్తినామసూచి.

11. అగ్రహారం : పెడన ; జనపద సూచి.
బ్రాహ్మణులకు తక్కువ పన్నుకు గానీ, పన్ను లేకుండా గానీ దానం చేసిన భూమి, ఇచ్చిన ఊరిని అగ్రహారం అంటారు. ఇది బ్రాహ్మణ జనపదం. అగ్రహారం < (సం) అగ్రహారః అ+కర+హారము. అంటే పన్ను లేని భూమి. అకర > అగ్ర గా మారిందని మల్లంపల్లి. సోమశేఖర శర్మగారు పేర్కొన్నట్లు ఒక అభిప్రాయం. (వేంకటరాయ శాస్త్రి. వేదం; 1970: 65)
'అగ్రహారం' అన్న పదం ఈ జిల్లా గ్రామనామాల్లో ద్వితీయ అవయవంగా 10 చోట్ల కనబడుతోంది. ఉదా: కలవపూడి-అగ్రహారం.

12. అగ్ని.పఱ్ఱు: పమిడిముక్కల ; దేవతా సూచి
అగ్ని - నిప్పు; పంచ భూతాల్లో ఒకటి
పఱ్ఱు < పఱ్ఱు - పఱ్ఱునేల ఊసర క్షేత్రము, నిస్సారమగు భూమి,

ఉప్పు పండెడు నేల. ఉప్పునేలలు త్వరగా వేడెక్కుతాయి.

13. అచ్చం. పాలెం : ఘంటసాల ; వ్యక్తినామ సూచి

అచ్చం < అచ్చమ్మ · అచ్చ + అమ్మ. అస్పష్టం.
తమిళంలో అచ్చి (అంటే అవిసెచెట్టు) అనే, కన్నడంలో
అచ్చివళ్లి అనే వ్యవహారం. (D.E.D. 6,46)
అచ్చ < అచ్యుత అని కూడా చెప్పవచ్చు. పార్వతీపరంగా
'అచ్చుతమే' అనే తమిళంలో వ్యవహారం.

14. అచ్చయ్య వారి. పాలెం.: విస్సన్నపేట ; వ్యక్తినామ సూచి

ఇక్కడ ఒకప్పుడు అచ్చయ్య అనే వ్యక్తి వందల ఎకరాల
భూస్వామి. అతడా భూమి పంచి ఇవ్వడం వల్ల అతని
పేరున ఊరిపేరు వ్యవహారం పలుకుతోందని స్థానికుల కథనం.

15. అచ్చు. వరం : కైకలూరు ; వ్యక్తి. నామ సూచి.

అచ్చు – చూ: 13.

16. అట్ల. ప్రగడ : ఎ. కొండూరు ; అస్పష్టం.

ప్రగడ – పదవీ సూచకం.

17. అట్లప్రగడ. కొండూరు : ఎ. కొండూరు ; గ్రామనామ సూచి.

కొండ. ఊరు (పర్వత సూచి)
ఈ గ్రామం కొండ సానువు ప్రదేశంలో ఏర్పడడం చేత
'కొండూరు' అని వ్యవహారంలోకి వచ్చింది. ఇటువంటి గ్రామాలు
దగ్గరలో రెండు ఉండడం చేత ప్రక్కనున్న గ్రామనామాన్ని
చేర్చి వ్యవహరించే సంప్రదాయం ఉంది. ఆ విధంగా ఈ
కొండూరు అట్లప్రగడకు సమీపంలో ఉండడం చేత
'అట్లప్రగడకొండూరు' అయింది.

18. అడుప వారి. పాలెం : చల్లపల్లి ; ఇంటిపేరు సూచి.

'అడుప' – తాంబూలపు భరిణె మోయు సేవకులు (సూ.ని.)

ఈ వృత్తిపై ఆధారపడటం వల్ల ఆయా వృత్తుల వారి ఇంటి పేరుగా వచ్చి ఉంటుంది. ఆ ఇంటి పేరు గల వారు నివాసం ఉండడం చేత ఈ గ్రామ నామం వ్యవహారంలోకి వచ్చింది. క్రీ.శ. 14, 15 శతాబ్దాల్లో వేయబడిన శాసనాలలో "అడప. వేమనంగారు...", "అడపం. పెద్దనం గారు." అని ఇంటి పేరుగా కనబడుతోంది.

19. అడవి. : కొ. కొండూరు. ; స్థలసూచి.
ఒకప్పుడు అటవీ ప్రాంతంలో ఈ గ్రామమేర్పడడం చేత దానిని అడవి అని వ్యవహరిస్తున్నారు.

20. అడవి. నెక్కలం. : ఆగిరిపల్లి ; స్థలసూచి.
అడవి = చూ. 19. నక్కలకు నిలయం అనే అర్థంలో నెక్కలం అని అక్కడ వ్యవహరిస్తారు. అటవీ ప్రాంతంలో నక్కలకు ఆటపట్టు అయిన చోటున ఈ గ్రామం ఉంది.

21. అడవి. రావుల పాడు : నందిగామ. ; భౌగోళిక సూచి.
రావుల. పాడు (వృక్షసూచి) రావి + ఉ + అ.
రావి వృక్షసూచియే గాక భూసూచి అని కూడా మరొక అభిప్రాయం ఉంది. చూ:

22. అడ్డ. పర. : కృత్తివెన్ను ; కొలమాన సూచి.
అడ్డ = కుంచములో సగము. (శ.ర.). భూతాల కొలమానంగా మొదటి పరిచయం. అడ్డ < (సం) హట్టు = సంత జరిగే చోటు
పర < పఱ్ఱ. < పఱ్ఱు.

23. అడ్డాడ : పామర్రు. ; స్థలనిర్దేశసూచి.
అడ్డ. ఆడ ; చూ : 22

24. అత్తిమాని. చెరువు. : ముదినేపల్లి ; వృక్షసూచి.
అత్తి. మాని - అత్తి - ఒక రకం చెట్టు. మాని < మాను - చెట్టు.
అత్తిమాని < అత్తిమాను. = ముడుచు చెట్టు, జువ్వి, అత్తిపత్తి, సిగ్గు గన్నేరు అని కూడా పిలుస్తారు (Mimosa pudica Linn.) [illegible]

25. అద్దంకి వారి.పూరు : నాగాయలంక; ఇంటిపేరు సూచి.
ఈ గ్రామం 1934 నాటి సర్వే పటంలో చూపబడింది.

26. అనంతయ్య.పేట : గూడూరు; వ్యక్తినామ సూచి.
అనంత.అయ్య - విష్ణువుకి గల పేర్లలో ఒకటి

27. అనంత.వరం. : మైలవరం.; వ్యక్తినామసూచి.
చూ: 26.

28. అనంత.సాగరం. : ఆగిరిపల్లి; వ్యక్తినామ.సూచి.
చూ: 26.

29. అనమన.పూడి. : నందివాడ ; వ్యక్తినామసూచి.
అనుమల సీతయ్య అనే వ్యక్తి మొట్టమొదట అక్కడకు వచ్చి స్థిరపడటంతో ఈ ఊరికి 'అనుమలపూడి' అనే పేరు వచ్చింది. అదే క్రమంగా అనమనపూడిగా మారినది.
(ఆంధ్రభూమి వారపత్రిక, 15 9/83 ; పుట.44)

30. అన్నపనేని వారి.గూడెం: ముసునూరు; 'ఇంటిపేరు' సూచి.
ఇది కమ్మకులస్థుల్లో ఇంటిపేరుగా కనబడుతూ ఉంది.

31. అన్న.వరం. : మోపిదేవి ; వ్యక్తినామసూచి.
"కాకతీయ సేనానులలో ఒకరైన ఇందులూరి అన్నయ దేవుల పేర 'అన్నవరం' అనే పేరు వివిధగ్రామాలకు వచ్చి ఉండవచ్చు." (దత్తాత్రేయశర్మ, ఎ.వి; 1988:169)

32. అన్న.వరం. : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.
చూ : 31.

33. అన్న.వరం. : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.
చూ : 31.

34. అన్న.వరం. : నూజివీడు ; వ్యక్తినామసూచి.
చూ: 31

35. అనా.సాగరం. : నందిగామ. ; అస్పష్టం.
సాగరం = సంవత్సరము పొడుగునా నీరుండే చెరువు(మూ.వృ.I)

36. అనిగండ్ల.పాడు: పెనుగంచిప్రోలు. ; సైనిక నివాససూచి.
అనిగండ్ల < అనిగండ + లు + అ = యుద్ధ వీరులు.
అని = యుద్ధము, గండ్ల < గండరులు = వీరులు.
ఇది యుద్ధ వీరులకు నివాస స్థానము అని చెప్పవచ్చు.

37. అనుమంచి.పల్లి: జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.
పొన్నెగ పోతరాజు అనుమంచి అనే బ్రాహ్మణునికి దానమివ్వటం వల్ల 'అనుమంచిపల్లి' అని వ్యవహరింపబడుతోంది(భూగోళ సర్వస్వము - II) దీనికి పూర్వ నామం 'పోతపురం'. త్యాగపోతరాజు కి కేంద్రస్థానం కావటం వల్ల ఆ పేరొచ్చింది. హనుమంతుపల్లి > అనుమంచిపల్లిగా మారిందని మరో ఊహ(కృష్ణా గెజిటీర్: 233)

38. అనుమోలు.లంక : గంపలగూడెం ; జలప్రవాహసూచి.
విసగడప నుండి కనుమూరు వరకు దిగువకి ప్రవహించు కట్లేరు. ఈ మధ్య ప్రాంతంలో రెండుగా చీలి కొంత ముందుకు సాగి మళ్ళీ కలిసిపోయి ముందుకు సాగుతోంది. ఈ సంగమ ప్రాంతంలోని లంక భూమిలో గ్రామం ఏర్పడుటచేత "అనుమోలు లంక" అని వ్యవహరింపబడుచున్నదని చెప్పవచ్చు.[తిరువూరు తాలూకా సర్వేయుటు క్షేత్రం]

39. అన్నారావు.పేట. : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

40. అప్పా.పురం. : మండవల్లి ; వ్యక్తినామసూచి.
నూజివీటి పాలకులైన అప్పారావుల ప్రాబల్యం 17-19 శతాబ్దాల్లో మొత్తం కృష్ణా ప్రాంతంలో ఉంది. వీరిలో ఒకరి పేరున ఏర్పడి ఉండవచ్చు.

41. అప్పారావు.పేట : ముదినేపల్లి; వ్యక్తి నామసూచి
బ్రిటిషు వారి కాలంలో నారయప్పారావు తన రాజ్యాన్ని విస్తరింప చేసిన చివరి ప్రాంతంలో ఏర్పడిన గ్రామానికి ఈ పేరు వచ్చింది. (నూజివీటి. అప్పారాయ చరిత్ర ;. పుట 45)

42. అప్పి.కట్ల : పెదపారుపూడి; వ్యక్తినామ సూచి.
ఇది పూర్వం జమిందారీ గ్రామం. అప్పి < అప్పారావు.
జమిందారీ వంశీకు లెవరి చేతనో ఈ ప్రాంతం గుండా పోయే చంద్రయ్య కాలువ కిరుప్రక్కల ఈ ప్రాంత పరిధిలో కట్టలు పోయించడం చేత ఇక్కడ నివాస యోగ్యమైంది (వరద తాకిడి లేక) అక్కడ ఏర్పడ్డ గ్రామం కనుక 'అప్పికట్ల' అని వ్యవహరింపబడవచ్చు.

43. అబ్జం.పూడి : గన్నవరం; పుష్ప సూచి.
అబ్జం < అబ్జము - తామర పువ్వులు, శంఖము, నీటిపుట్టినది (శ.ర.)
ఈ గ్రామంలోని జలాశయాల్లో తామరలు నేటికీ అధికంగా కన్పడతాయి.

44. అబ్బాయి వారి.పాలెం: చల్లపల్లి; ఇంటిపేరు సూచి.

45. అమరావతి : కలిదిండి-; గ్రామనామసూచి.

46. అమ్మవారి.గూడెం : ఆగిరిపల్లి ; దేవతా సూచి (స్త్రీ).
< అమ్మవారు + ఇ = స్త్రీదేవత, జమిందారిణి.

47. అమ్మవారి.పాలెం ; ముదినేపల్లి ; దేవతా సూచి (స్త్రీ)
అమ్మవారు + ఇ = చూ : 46.

48. అమ్మిరెడ్డి.గూడెం : గంపలగూడెం ; వ్యక్తినామసూచి.
ఇతడు నూజివీటి పాలకుల రాజప్రతినిధి.

49. అమీనా.పురం. : పమిడిముక్కల ; పదవీ సూచి.
అమీన = ఏదైనా ఒక పాలనా ప్రాంతంపై తాత్కాలికంగా నియమింపబడిన అధికారి; రాచకార్యాలపై పంపించబడ్డ అమలుదారుడు, న్యాయాధిపతి.

50. అయ్యాంకి. మొయిన్లా. వృక్ష సూచి.

అయ్య + అంకి. అయ్య < అయ్యగడ్డ = తుంగలాగ పెరిగే కలుపు మొక్క (Fimbristylis Species).

అంకి = నీటిప్రవాహాన్ని నిరోధించువాడు, హద్దు, అడ్డు, అడుగు (శబ్దా)

51. అయ్యన్న పాలెం : సంతమాగులూరు ; వ్యక్తి నామ సూచి.

అయ్య + అన్న. అయ్య = (బ్రాహ్మణులు, యాదవుల బిరుద నామం; వంశనామం, ఒక పేరు. పురుష నామ వాచకాలకు చివర చేరు గౌరవ వాచకము.

అన్న - తండ్రి - అగ్రజుడు, వయస్సులో పెద్దవాడు. గౌరవ వాచక పదాలు రెండు కలిసి ఒక నామ వాచకంగా ఏర్పడుటం ఒక విలక్షణమగా చెప్పవచ్చు.

52. అయ్యవారి రుద్రవరం : మంగళవల్లి ; వ్యక్తి నామ సూచి.

అయ్యవారు + ఇ = (బ్రాహ్మణుడు, గురువు ఉపాధ్యాయుడు. స్త్రీ నామానుబంధం. విజయనగర ప్రాంతంలోని క్షత్రియ స్త్రీలను అయ్యవాళ్లు అని పేర్కొనే ఆచారం ఉందని కుందూరి ఈశ్వర దత్తు అభిప్రాయం. కాసన శక్తి తోకమ., పుట: . నృత్త రత్నావళి కర్త జాయపసేనాని ఈ అయ్య వంశానికి చెందిన వాడే నని చరిత్రలోని శాసనాధారాల మూలంగా తెలియుచున్నది. (బాలగంగాధర రావు. పై; 1995. 13; 14)

53. అయిదే పల్లి : ఘంటసాల. ; అస్పష్టం.

54. అయినం పూడి : పమిడిముక్కల ; భూ సూచి.

అయినం < అయినము = విస్తృతమైన భూమి (సూ.ని.) నీటి ప్రవాహాన్ని అంటి ఉండే భూభాగము.

55. అయినం పూడి : పామర్రు ; భూ సూచి.

చూ: 54.

56. అయోధ్య : మెుప్ప ; గ్రామ నామ సూచి.
పూర్వపు కోసల రాజ్యానికి రాజధాని అయిన అయోధ్య శ్రీరాముని జన్మస్థలం. హిందూ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. దానిపై గల భక్తి భావంతో పిలువబడేదే ఈ గ్రామ నామం. ఇటువంటివే ద్వారక, సింహాచలం, అమరావతి అనే గ్రామ నామాలు ఈ జిల్లాలో కలవు.

57. అయోధ్యా పట్నం : కైకలూరు ; గ్రామ నామ సూచి.
చూ : 56. ఇది రాచపట్నం అనే గ్రామానికి మజరా గ్రామం.

58. అరండల్ పేట : పామర్రు ; వ్యక్తి నామ సూచి.
అరండల్ — దివ్యజ్ఞాన సమాజ స్థాపకుల్లో ఒకరు. 1925-30 సం॥ల మధ్య కాలంలో స్థాపించిన దివ్యజ్ఞాన సమాజమునకు వ్యవస్థాపకులు లెడ్ బిటర్, అరుండేల్, జేమ్స్ హెన్రీ కజిన్స్ అనువారు. ఇందు అతి ముఖ్య కార్యకర్తల్లో అనిబిసెంట్ ఒకరు. పై వ్యవస్థాపకుల్లైన అరుండేల్ పేరున ఈ గ్రామానికా పేరు వచ్చింది. పో. చూ : అరండల్ పేట (గుంటూరు)

59. అరిసె పల్లి : మచిలీపట్నం ; వస్తు సూచి
అరిసె < అవిసె.

60. అర్తమూరు : బంటుమిల్లి ; అస్పష్టం.

61. అర్లపాడు : గంపలగూడెం ; భూ సూచి.
అర + లు + అ = వ్యవసాయ యోగ్యమైన భూమిని అరలు భూమి అంటారు; అర — కాల్వ గుంట, మోటు దోనె నుండి వచ్చిన నీరు నిలిచే చోటు. ఇక్కడ నుండి పొలానికి నీళ్ళుపోయే కాలువ ఉంటుంది. (మాం. వృ. వ్య. పదకోశం).

62. అర్లవంచి కండ్రిక : జి. కొండూరు ; భూ సూచి.

ఆర్ష = చూ: 61. పం.బ.: తుంటురుక్క పాదప్రదేశంలో ఏర్పడ్డ గ్రామం.

63. అగ్గావారి. పాలెం : ముప్పిదేవి ; ఇంటిపేరు సూచి

64. అరిపి. రాల. : నంది వాడ ; జల సూచి.

అరిపి < అరపు + ఇ. క. అర-పు = వడిగలప్రవాహం (క.క.) A rapid of water; -పు: An affix for the formation of Nouns and transitive verbs

ఈ గ్రామం బుడమేరు కు అత్యంత సమీపాన ఉంది చూ. బుగ్గల.

65. అల్లా. పల్లి : మచిలీపట్నం ; దేవతా సూచి.

ముస్లిములు కొందరు ఇక్కడ చేరి నివాసం ఏర్పరచుకొన్నారు. వారి దైవము పేరున ఈ గ్రామం వ్యవహరింపబడుతోంది. ఈ గ్రామంలో నేటికీ ముస్లిముల సంఖ్యాధిక్యత

66. అల్లా. పురం. : గన్నవరం. ; వ్యక్తినామ సూచి.

చూ: 65

67. అలివేలు మంగా. పురం : రెడ్డిగూడెం. ; దేవతా సూచి

వెంకటేశ్వరుని భార్య పేరున అలివేలు మంగతాయారు. ఆలయం ఈ గ్రామంలో ఉంది. ఆమె పేరున ఈ గ్రామానికా పేరువచ్చిందని చెప్పవచ్చు.

68. అల్లి. దొడ్డి. : గుడివాడ ; వృక్ష సూచి.

అల్లి = వృక్ష సూచి. ఒక మొక్క ఇది. కలువ వంటి నీటి పువ్వులు ఎక్కువగా కల పశువుల మేత కుపయోగ పడు గడ్డిజాతి. అవి గల ... ప్రదేశానికి ఈ పేరు వచ్చి ఉంటుంది.

69. అల్లి. నగరం. : మండవల్లి ; వృక్ష సూచి.

చూ: 68.

70. అల్లినాకి. పాలెం : పమిడిముక్కల ; వృక్ష సూచి.
అల్లినాకి : అల్లి వంటి ఒకరకం గడ్డి మొక్క.

71. అల్లూరం. : వీరులపాడు ; వృక్ష సూచి.
అల్లి. ఊరు. నం : 68. ఈ గ్రామం ఎర్రుపాలెం రైల్వే స్టేషనుకి ఉత్తరాన 5 మైళ్ళ దూరాన ఉంది. "ఇది మహమ్మదీయుల పాలనలో 'అల్లాపురం' (భూభౌగోళిక సర్వస్వము-II) అని పిలువబడింది.

72. అల్లూరు. : ముదినేపల్లి ; వృక్ష సూచి.
అల్లి. ఊరు.
ఇదే పేరుతో ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకాలోను, గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలోను, నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకాలోను గ్రామాలున్నాయి.

73. అవని. గడ్డ. : అవనిగడ్డ ; భూ. సూచి.
సీతారాముల వనవాస కాలంలో ఒక ముని ఈ ప్రాంతంలో ధర్మోపదేశం చేశాడు. ఈ గ్రామానికి మొదట 'అవనిజపురము' అని పేరు వచ్చింది. అది కాలక్రమంలో 'అవనిపురము' గాను ప్రస్తుతము 'అవనిగడ్డ'గా వ్యవహరింపబడుతోంది. (భూగోళిక సర్వస్వము - II)
అవని < అయిని ఇందలి 'ని' సంబంధార్థక ప్రత్యయం.
అయి < అయ్ = నీటి ఒడ్డు. మూలద్రావిడభాషలో ఆయ్ > అయి. పోల్చు:- తు. ; మ. ; అతు. ; క. అతివి DED 236.
అంతేగాక 'గడ్డ' ద్వితీయావయవాను బంధంగా కలిగిన మరికొన్ని గ్రామనామాలు కూడా క్షేత్ర పరిశీలనలో కూడా దొరకడం గమనార్హం. స్థానికుల ఉచ్చారణలో కూడా 'అయినిగడ్డ' అని ఉంది. అవనిగడ్డ అనేది కృత్రిమ ప్రామాణిక రూపంగా భావింపవచ్చు. దీనిని ధనదుపురి, ధనదప్రోలు అని శాసనల్లో పేర్కొనబడింది. గుంటూరు జిల్లాలో 'కృష్ణేశ్వరుడు

అంటే అయినవోలు, అనే ఒక గ్రామమూ ఉంది.

74. అవురు . వాడి : పెంపల్లి ; వృక్ష(విశేష)సూచి.

అవురు : జొన్నగడ్డి (సూ.ని.); రెల్లు గడ్డి జాతికి చెందిన మెట్టలో పెరిగే కలుపు మొక్క. (మాం.వ్రై.ప.కో.I) ఈ గడ్డి ఈ గ్రామంలో, పరిసరాలలోనూ ఎక్కువగా ఉండడం చేత. ఈ గ్రామానికా పేరు వచ్చింది.

75. అశ్వారావు . పాలెం : ఆవని గడ్డ. ; వ్యక్తినామ సూచి.

నూజివీటి సంస్థానాధీశులలో ఒకరయిన అశ్వారావు. ఆయన పేరున ఈ గ్రామమేర్పడినది. నూజివీడు కోట ముఖ ద్వారం పైన అశ్వముపై స్వారీ చేస్తున్నట్లున్న ఒక విగ్రహం కూడా ఉంది. ప్రస్తుతం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల కు ఖ్యాతమగు ఒక గ్రామం ఉంది. దీనిని బట్టి నూజివీడు పాలకుల అధికార పరిధి ఎంత వరకు ఉందో తెలుసుకోవచ్చు. అలాగే ఈ గ్రామనామాన్నిబట్టి పూర్వ కస్టేలా వారి అధికార పరిధినికూడా తెలుసుకోవచ్చు.

76. ఆంజనేయ . పురం : తిరువూరు ; వ్యక్తినామ సూచి.

77. ఆకునూరు : ఉయ్యూరు ; వృక్ష సూచి.

ఆకు . ఊరు. (సవిభక్తం). తమలపాకుల తోటలెక్కువగా ఉన్నచోటు ఈ గ్రామస్థులు వాటిని సాగుచేసే దీనికి ఆ పేరు వచ్చినది.

78. ఆకు . మర్రు : గూడూరు ; వృక్ష సూచి

చూ: 77

79. ఆకుల . మన్నాడు : గుంటూరు ; వృక్ష సూచి.

<ఆకులు + ఆ

శా. రూ:- ఆకుల మన్నాడు. రెండవ బుక్కరాయ భీముని

(క్రీ.శ 934-45) బందరు శాసనము. ప్రాచీనాంధ్ర శాసనాలు
పుట 222. మన్నాడు < మన్ననాడు. మన్న అంటే సాగుభూమి
మరుమన్న అంటే బీడు భూమి, బంజరు నేల. నాడు అంటే
ప్రాంతం. ఇతుల మన్నాడు అంటే ఇతులు (తమలపాకులు)
పండే ప్రాంతం. పో.చూ. పడ్డ మన్నాడు

80. ఆగిరి. పల్లి : ఆగిరిపల్లి ; పర్వత సూచి

ఆగిరి < ఆకిరి. మహా విష్ణువు కిరి (వరాహ) రూపము
ను ధరించి ఒక చెరువును త్రవ్వినట. అందుచే ఆ చెరువునకు
వరాహ పుష్కరిణి అనియు ఆ గ్రామమునకు ఆ కిరిపల్లి
అని పేరు కల్గినట. కాలక్రమమున ఆకిరి > ఆగిరిగా
మారినదట. (భూగోళ సర్వస్వము ; 3వ సంపుటం: పుట 55)
అసలు పేరు శోభనగిరి. శుభ్రవతుడను రాజు కృష్ణ
తుంగంలో విష్ణువును గూర్చి ఘోర తపస్సు చేశాడుట.
ఇప్పుడు కొండ మీద విష్ణువు నృసింహస్వామిగా అవతరించి
అతని కోర్కెలు తీర్చినాడని, ఆ స్వామి పేరున కొండ
దిగువ నేర్పడిన గ్రామం శోభనగిరి పల్లిగా పిలువబడు
తోందని ఒక కథ.

81. ఇటుక. పాక ; కైకలూరు ; అస్పష్టం.

82. ఈమాకురు. ; జి. కొండూరు. ; వృక్ష సూచి.

ఈమ. కూరు < ఈతు. కుర్రు. < ఈంతు కుర్రు.

ఈంతు > ఈతు = ఈత చెట్టు. కాగా తమిళము నందు
అది కుర్రు అను పదానికి (Fullness earth) బంకమట్టి లేక
చవిటి నేల అనే అర్థం గలదు. ఈ గ్రామనామం యొక్క 'కుర్రు'
నదీ ప్రవాహ, సహజ ప్రవాహ సమీపాన గల ప్రాంతాన్ని
సూచిస్తుందని ఒక అభిప్రాయం. [బాలగంగాధరరావు వై ; 1995 ; 20]

ఈ జిల్లాలో మూడు ఆత్మకూరులు గలవు. ఇతర జిల్లాల్లో ఆత్మూరు, ఆవర్లకూరు అన్న రూపాలు కనపడుతాయి. ఆవర్లకూరు లన్నీ ఆతుకూరులే. ఇది శబ్దగతంగా గల అశ్లీలార్థాన్ని నివారించే ప్రయత్నంలో కృతక ప్రామాణికం వల్ల జరిగిన ప్రమాదం. (Due to hyper-standardisation) "అంతు > అతు - ఒక రకం గడ్డిమొక్క" - అని మరొక అభిప్రాయం. [బాలగంగాధరరావు. వై., 1995 : 20]

83. ఆత్మూరు : ఉంగుటూరు ; వృక్ష సూచి.
చూ : 82.

84. ఆది. ఆంధ్ర. పల్లి : కైకలూరు ; కుల సూచి.
ఆంధ్ర శబ్దం జాతి వాచకంగాను, కుల వాచకంగాను కనిపిస్తుంది. మన్యప్రాంతాల్లో ఒక తెగవారిని ఆది ఆంధ్రులు అంటారు. వారు ఇక్కడ నివాస మేర్పరచుకోవడం వల్ల ఈ గ్రామానికి 'ఆది ఆంధ్ర పల్లి' అనే పేరు వచ్చినదని స్థానికుల కథనం. ఆది ఆంధ్రులనే పేరొక కులం షెడ్యూల్డ్ కులాల్లో కనిపిస్తుంది.

85. ఆనంద. పురం : మండవల్లి ; వ్యక్తినామ సూచి.
86. ఆనంద. పురం : ఉంగుటూరు ; వ్యక్తినామ సూచి.
87. ఆనంద. పురం : ఉయ్యూరు ; వ్యక్తినామ సూచి.
88. ఆనందరావు. పేట : కైకలూరు ; వ్యక్తినామ సూచి.
89. ఆముదాల. దిబ్బ : కృత్తివెన్ను ; వృక్ష సూచి.
ఈ గ్రామం మెరక ప్రాంతంలో ఉంది. ఇక్కడ ఆముదాలు ఎక్కువగా పండుతాయి. అక్కడ చోటు ఏర్పడిన గ్రామం కావడం చేత 'ఆముదాల దిబ్బ' అని వ్యవహరించబడుతోంది.

90. ఆముదాల . పల్లి : బంటుమిల్లి ; వృక్ష సూచి.
చూ : 89.

91. ఆముదాల . పల్లి : ఉంగుటూరు ; వృక్ష సూచి
చూ : 89.

92. ఆముదాల . లంక : రేపల్లి ; వృక్ష సూచి.
కృష్ణానది సముద్ర సంగమం చేయుటకు ముందు ప్రాంతాన లంకలేర్పడ్డాయి. లంక భూముల్లో ఆముదాలు పండుటం వల్ల అక్కడ నిర్మితమైన గ్రామం 'ఆముదాలలంక' అని పేరొందింది.

93. ఆక్కివారి . పాలెం : బంటుమిల్లి ; 'ఇంటిపేరు' సూచి.

94. ఆర్తి . లంక : అవనిగడ్డ ; సామాన్యనామసూచి.

95. ఆరు . గొలను : బాపులపాడు ; సంఖ్యా సూచి.
కొలను > గొలను - గుంట, చెరువు, సరస్సు.
ఆరు కొలనులు ఈ గ్రామంలోను, చుట్టూ ప్రక్కల ఉండటం చేత దీని ఆరుకొలను అని పేరొచ్చింది. అదే కాలక్రమంలో ఉచ్చారణలో పరుషం (కొ) సరళంగా (గొ) మారి ఆరుగొలను గా వ్యవహరింపబడుతోంది.

96. ఆరుగొలను . పేట : భూత్రాయి ; గ్రామ నామసూచి.
చూ : 95.

97. ఆరు తీగెల . పాడు : కలిదిండి ; వృక్ష సూచి.
ఆరు తీగెలు అనే ఒకరకం ప్రాకే మొక్కలధికంగా గల [illegible]

98. ఆల . పాడు : కైకలూరు ; జంతుసూచి
ఆల మంద < ఆవుల మంద (సమాసంలో) ఆల వ్యస్తంగా కూడా కనబడుతోందని చెప్పవచ్చు.

99. ఆలూరు. పాడు.: వత్సవాయి ; వృక్ష సూచి

అల్లి + ఊరు = అల్లూరు > ఆలూరు

అల్లి - తెలుపు కలువ, అల్లిచెట్టు, తుప్పుగా పెరిగే ఒకరకం కలుపుమొక్క. (సూ.వృ.వ.కో-I)

100. ఆవకూరు : కలిదిండి ; వృక్ష సూచి.

ఆవాలు ఎక్కువగా పండే చోటు కావచ్చు.

ఆవ + ఊరు. (కుగాగమం)

శా.రూ:- ఆవకూరు (ఎపిగ్రాఫియా ఆఫ్ ఇండియా XXIX పుట 57. క్రీ.శ. సుమారు 1045 సం॥.

రాజరాజ నరేంద్రుని (క్రీ.శ.1019-1060) కలిదిండి శాసనం ప్రకారం అతడు 'ఆవకూరు', 'కలిదిండి', 'గ్రుండుపల్లి' అను మూడు గ్రామాల్ని ఏకంచేసి ఒకే గ్రామంగా మార్చి దానికి 'మధురాంతకవల్లూరు' అని కొత్తగా నామకరణం చేసినట్లు తెలుస్తోంది. మధురాంతకుడనే పేరు రాజేంద్ర చోళ చక్రవర్తికి గలదని ప్రస్తుత శాసనమందే చెప్పబడియున్నది.
(వేంకటరమణయ్య, నేలటూరి; 1969 : 398)

101. ఆళ్ళ వారి. పాలెం: తొట్లవల్లూరు, ఇంటిపేరుసూచి

ఆళ్ళ - రెడ్లలో ఇంటిపేరు.

ఆళ్ళు - ధాన్యము (తెం.వా), సస్యవిశేషము (సూ.ని.)

102. ఇంగిలి పాక. లంక: మండవల్లి ; వృక్ష సూచి

ఇంగిలి. పాక - అస్పష్టం.

② ఇంగిలీకము - రాగద్రవ్యవిశేషము, హింగుళము, మత్స్యవిశేషము.
① ఇంగిలాయి - ఒకరకం కలుపు మొక్క (సూ.వృ.వ.కో-I)

పాక = తాటాకులతో నిర్మింపబడిన గృహవిశేషము.

103. ఇంతేరు: కృత్తివెన్ను, జలప్రవాహసూచి.
ఇం(త)+ఏరు; ఇది ఇరుకైన జలప్రవాహానికి గల పేరు.

104. ఇందుగ. పల్లి: వత్సవాయి, వృక్షసూచి.
ఇందుగ – చిల్లకంప.

105. ఇందు. పల్లి: ఉంగుటూరు, వృక్షసూచి.
ఇందు < ఈకిందు
ఈకిందు, ఈదు, ఈత చెట్టు పర్యాయ వాచకాలుగా చెప్ప వచ్చు. Date palm - phoenix sylvestris Roxb.
(విశ్వనాథరెడ్డి. కేతు; 1976:181; చంద్రశేఖరరెడ్డి; 1989:95)

106. ఇగని. పాడు: ఉయ్యూరు; అస్పష్టం.

107. ఇనపూరు: పమిడిముక్కల; లోహసూచి.
ఇనుప+ఊరు. పోల. చూ: ఇనుపయెడ్లు < ఈనప యెడ్లు.
ఇనుప: మేకలు, గొర్రెలు. (సూ.ని.)

108. ఇబ్రహీం. పట్నం: ఇబ్రహీంపట్నం; వ్యక్తినామసూచి
గోల్కొండ నవాబు తన రాజ్య విస్తరణలో భాగంగా 1530-80 లమధ్య కొండపల్లి దుర్గాన్ని జయించి, ముస్తాఫా ఖానుని తన ప్రతినిధిగా నియమించాడు. కృతజ్ఞతా పూర్వకంగా తన ప్రభువు పేర ఇబ్రహీం పట్నాన్ని కట్టించాడు (సంగ్రహాంధ్ర విజ్ఞాన సర్వస్వం: I). కొండపల్లి పాలకునిగా ఉన్నప్పుడు బీజపూర్ సుబేదార్ ఇబ్రహీం చే ఈ పట్టణము కట్టించబడింది. (కృష్ణా గెజిటీర్, పుట 238.)

109. ఇమాన్ని వారి. గూడెం. నందివాడ ఇంటిపేరు..

110. ఇరళ్ళ. కోడూరు వృక్షసూచి
ఇరళ్ళ = రేల చెట్లు.

111. ఇలం. పర్రు: నందివాడ భౌగోళిక సూచి

ఇల - చవిటినేల, ఉప్పునేల.

112. ఇస్మాయిల్ బేగ్.పేట: కొరుకూరు ; వ్యక్తినామసూచి.
ఇస్మాయిల్ - వ్యక్తినామం, బేగ్ = ఆ వ్యక్తి పదవి సూచకం.

113. ఇసుకరేవుల.పాలెం: నాగాయలంక, సముద్రతీరసూచి.
ఇసుక = జలప్రవాహపు గతిలో ఏర్పడిన రాళ్ళపొడి.
(మాం.వృ.ప.కో - I)
రేవు: జలాశయాలు, జలప్రవాహాలు, సముద్రతీరాలలో దిగడానికి, దాటడానికి ~~అనువైన~~ చోటు.

114. ఇసుకరేవుల.మాలపల్లి: నాగాయలంక; సముద్రతీరసూచి.
చూ: 113. మాల.పల్లి (కులసూచి)

115. ఈదు.మూడి: పెడన ; వృక్షసూచి.
ఈదు - ఈత చెట్టు.

116. ఈదుపు.గల్లు : కంకిపాడు ; అస్పష్టం.
శా.సూ.: "[ఇరుపుం గంటి]........" -7,769. SII - IV
ఈడుపు.గల్లు ; గల్లు < కల్లు < కాల్లు < కాలను.

117. ఈడే.పల్లి : ముదినేపల్లి ; వృక్షసూచి.
ఈడే < ఈడె < ఈడు - ఎత్తికిత్తలి (వృక్షవిశేషం)(మాం.వృ.ప.కో - I)

118. ఈదర. ఆగిరిపల్లి స్థలసూచి.
చెరువు నుండి పారే కాలువకు ఈదర అనిపేరు(బాలుగంగాధరరావు.తై: 1995: 26). అట్టి కాలువకు సమీపంలో ఏర్పడిన గ్రామం ఇది.

119. ఈదుగు.పల్లి: వత్సవాయి ; వృక్షసూచి.
చూ: 115 ఈదుగు > ఈదు.

120. ఈదుల.గూడెం: ఆగిరిపల్లి ; వృక్షసూచి.
ఈదు+లు+అ > ఈదుల చూ: 115.

121. ఈదుల . మద్దాలి : పెదపారుపూడి. వృక్షసూచి.
చూ : 120, 115 మద్ది . దివి . (వృక్షసూచి)

122. ఈదినాయి . పాలెం : చల్లపల్లి వ్యక్తినామసూచి
ఈదినాయి < ఈదిన + అయ్య

123. ఈలచెట్లు . దిబ్బ : నాగాయలంక వృక్షసూచి
ఈల < ఈలకూర : ఒక జాతి ఉప్పని కూరాకు. (సూ.ని.)
సముద్ర తీర ప్రాంతములందు నేలనంటి పెరిగెడి ఉప్పని రుచిగల ఒక విధమైన కూరాకు. (తెం.వృ.ప.కో. -I)
సముద్ర తీరంలో ఎక్కువగా పెరిగే ఒకరకం చెట్లు. (తెం.వృ.ప.కో.-I)

124. ఈల . ప్రోలు : ఇబ్రహీంపట్నం భౌగోళికసూచి.
శా.సూ: "యాలప్రోలు ...... 9927, 28 S63, S.I.I-X
ఈ గ్రామం సముద్ర తీరానికి 100 మైళ్ళ దూరంలో ఉంది. కాబట్టి ఈల శబ్దానికి ఆరోపం 9 క్రింద ఇచ్చిన అర్థం పొసగదు. ఈల్కప్రోలు కాక ఇలప్రోలుగా భావిస్తే భూసూచి కావచ్చు.

125. ఉంగుటూరు ఉంగుటూరు అస్పష్టం.
ఉంగుటము < అంగుష్ఠము – బొటనవ్రేలు.

126. ఉంద్రు . పూడి : పామర్రు. వృక్షసూచి.
ఉంద్రు – చంద్ర చెట్టు. ఈ గ్రామం దివి తాలూకాలోని అయినంపూడి డ్రైనేజీలో కలుస్తున్న ప్రవాహం పక్కనే ఉంది.

127. ఉచ్చులవారి . పాలెం : మచిలీపట్నం ఇంటిపేరుసూచి

128. ఉత్తర . చిరువోలు లంక : మోపిదేవి దిక్సూచి.
చిరువోలు . లంక (గ్రామనామసూచి)
చిరువోలు < చిరు . ప్రోలు – చిన్నగ్రామం.

129. ఉత్తర . పాలెం : మోపిదేవి. దిక్సూచి.
ఇది కొక్కిలిగడ్డ శివారుగ్రామం. దానికుత్తర దిక్కున ఏర్పడిన గ్రామం.

130. ఉరుటయ . పురం: ముష్టి ; వ్యక్తినామసూచి

131. ఉనికిలి : మండూవల్లి ; స్థలసూచి.

ఉనికి . ఇలి : – నివాసము, ఉండుట, స్థితి, స్థానము.

ఇలి – అస్పష్టం.

132. ఉప్పర . గూడెం: ముదినేపల్లి ; కులసూచి

ఉప్పర – చెరువులు, బావులు త్రవ్వేడి వృత్తిపని వారు (శ.ర.)

133. ఉప్పల . కాల్వగుంట: పెడన ; కులసూచి.

ఉప్పల < ఉప్పర చూ : 132.

కాల్వ . గుంట (జలప్రవాహసూచి) కాల్వ < కాలువ – ఏదైనా ఒక నదినుండి, జలాశయము నుండి పంట చేలకు నీరు ప్రవహించు మార్గము.

134. ఉప్పలకాల్వగుంట . పాలెం: పెడన ; గ్రామనామసూచి.

చూ : 133.

135. ఉప్పులూరు : కంకిపాడు ; భూసూచి.

ఉప్పులు . ఊరు ; – చవుడు నేలలు, ఉప్పు పఱ్ఱలు.
ఇప్పుడు మరొక అర్థం వ్యాప్తిలో ఉంది. ఉప్పు < ఉప్పి.
ఉప్పి – మెట్టనేలల్లో పెరిగే గడ్డి మొక్క. (శ.ర.)
ఉప్పుగడ్డి – వర్షాకాలంలో వరి కోసిన తర్వాత మొలిచే కలుపు మొక్క. నల్లరేగడి నేలల్లో ఎక్కువగా మొలుస్తుంది.
ఉప్పలూరు, ఉప్పుగుంటపల్లె, ఉప్పుటూరు అనేవి కడప జిల్లాలోను, ఉప్పల్, చౌటుప్పల్ అనేవి తెలంగాణాలోను, ఉప్పుమాగులూరు గుంటూరు జిల్లాలోను, ఉప్పాడ తూర్పుగోదావరి జిల్లాలోను ఉండటం గమనించదగినది.

136. ఉమ్మడి . దేవరపల్లి : గంపలగూడెం. సామాన్యనామసూచి.

ఉమ్మడి – ఇద్దరు వ్యక్తులకు (వేరు) రెండు వంశాలకు సంబంధించినది.
దేవర . పల్లి – దేవర – రాజులు, దేవతలకు సంబంధించినది.

137. ఉమా మహేశ్వర•పురం: బాపులపాడు ; దేవతా సూచి.
ఇక్కడ ఉమామహేశ్వరాలయం ఉంది.

138. ఉయ్యూరు: ఉయ్యూరు. ; సంఘటనా సూచి.
క్రీ.శ 16-19 శతాబ్దాల మధ్య ఉయ్యూరు సంస్థానముగా కనబడుతోంది.
వీరమ్మ అనే రూపవతి పుట్టిల్లు, అత్తిల్లు ఒకే గ్రామంలో ఉన్నాయి.
పుట్టింటి దగ్గర ఒక చెట్టుకి ఉయ్యాల కట్టుకొని ఊగుతుండేది.
ఒకనాడామెను గ్రామపెద్ద ఆమెను మోహించి బలాత్కరించ
బోగా ఆమె తప్పించుకొని ఆత్మాహుతి చేసుకొని వీరమ్మ
తల్లిగా ప్రజలచే ఆరాధింపబడుతోంది. ఆమె ఉయ్యాలవేసు
కొని ఊగిన గ్రామమగుటచే ఉయ్యాల ఊరు అని అదే కాల
క్రమంలో ఉయ్యూరుగా వ్యవహరింపబడుతోంది.
(వేదాంతం. శ్రీరామాచార్యులు; ఉయ్యూరు - కాటూరు
దేవాలయాల చరిత్ర; 50 అముద్రితం)
ఎరుక, మంగ్రాచకులాల్లో ఇంటిపేరు - CTSI - V.

139. ఉర్లగొంది•తిప్ప: కృత్తివెన్ను ; వృక్ష సూచి.
ఉర్లంకి < ఉర్లంక - తీగలాగ పెరిగే గడ్డి (మాం.వృ.ప.కో-I)
ఉర్ల + అంకి. లాగే. ఉర్ల + గొంది.

140. ఉరివి : పెడన ; స్థల సూచి.
ఉరువులు - దేవుని కైంకర్యమునకై ఉపయోగించెడి వస్తు
SII.V, 1175 (శ.1215)
సామగ్రి. (కుందూరి. ఈశ్వరదత్తు; 1967: 46)
'ఉరువులు' కు ఏకవచనం 'ఉరివి'గా చెప్పుకోవచ్చు. ఈ స్థలా
న్ని కూడా ఎవరైనా పాలకులు భగవంతుని కైంకర్యమునకై
ఇచ్చి ఉండవచ్చు.

141. ఉరుటూరు : పామర్రు ; సామాన్యనామ సూచి.
శా.రూ: ఉఱువటూరు ... (ప్రాచీనాంధ్రశాసనాలు; పుట.15)

ఊటువి. ఊరు [కుగాగమం]

142. ఉలవల. పూడి: గుడ్లవల్లేరు., సస్య సూచి.

ఉలవలు – ఒక రకపు కాయ ధాన్యము.

143. ఉల్లి. పాలెం.: కొండూరు., వృక్ష సూచి.

ఉల్లి – వెల్లుల్లి, నీరుల్లి - అని రెండు రకాలు. ఇది నదీ పరివాహక ప్రదేశంలో ఎక్కువగా సాగు చేయబడుతుంది.

144. ఉల్లి. పాలెం: ముదినేపల్లి, వృక్ష సూచి.

చూ: 143.

145. ఉష్టిపల్లి: చందర్లపాడు, వృక్ష సూచి.

ఉష్టి = ఒక చెట్టు (solanum trilobatum Linn.)

146. ఊట. గుండం: కోడూరు, జల సూచి.

ఊట – ఊరెడి నీరు, బుగ్గ. (శ.ర.) గుంటలో ఏర్పడిన నీటిసెలగల చోటు నిర్మాణమైన గ్రామం కావచ్చు.

147. ఊటుకూరు: ముదినేపల్లి, జల సూచి.

చూ: 146. ఊటు. ఊరు (కుగాగమం) అని ఒక అభిప్రాయం.

148. ఊటు. కూరు: గంపలగూడెం, జల సూచి.

చూ: 146. కుర్రు > కూరు గా మారిందని మరొక అభిప్రాయం.

149. ఒబుజు. నాగారం: ముదినేపల్లి; సామాన్యనామసూచి

ఒబుజు – తిన్నగా, నిలువుగా

నాగారం < నాగవరం (జంతుసూచి)

150 ఎండు. కుదురు: ఘంటసాల; వృక్ష సూచి.

ఎండు < ఎండుకాయాకు (కృష్ణా ఉటెక్షేవ, 1987, అముద్రితం)

— బొంతజెముడు లా వుండే కలుపు మొక్క (మూం. వృ. ప. కో-I)

ఫో. మూ:- త: ఎడ్డి – ఒక రకం ముష్టి చెట్టు (T.L.)

151. ఎడ్లంక: అవనిగడ్డ, దిక్సూచి.

ఎడ. లంక : ఎడ - ఎడమ ప్రక్కగా నున్న (శ.ర.) ఇది
పులిగడ్డకి ఎడమ వైపున ఉన్నలంక.

152. ఎదురు. మొండి. నాగాయలంక, దిక్సూచి.
- ముందు; మొండి - మొక్కవోయినది, పట్టినది.

153. ఎనముల. కుదురు. పెనమలూరు వృక్షసూచి.
ఎనములు + అ > ఎనముల; ఎనము < ఎనుము < ఏనుము
ఎనుము = ఒక రకం కలుపు మొక్క (మాం.వృ.ప.కో-I)

154. ఎనికే. పాడు : విజయవాడ(గ్రా) దిక్సూచి
ఎనికే < ఎనిక < వెనుక
వెనుక = దిక్సూచి, పశ్చాద్భాగము, అవతల.
శా. కా: ① వెనికెపాడు. 10, 11. ద.I.I. - X.
① మొట్ట వెనకపాటి వలయు చుట్టును.
ఒకప్పటి బుడమేరు, నేటి రైవస్ కాల్వ ప్రక్కన ఈ గ్రామం కలదు.

155. ఎర్రమాడు తిరువూరు. భూసూచి.
ఎర్ర - వాగువంకలు, గండూపథు, ఎర్రని రంగు.
మాడు - అస్పష్టం

156. ఎర్రవాని. గూడెం: చాట్రాయి. వ్యక్తినామసూచి.
< ఎర్రవాడు + ఇ :

157. ఎర్రారెడ్డి. పాలెం : కోడూరు; వ్యక్తినామసూచి.

158. ఎల. కుర్రు: పామర్రు. వృక్ష సూచి.
ఎల - ఒక రకం కలుపు మొక్క. (ఆకెరువు)(మాం.వృ.ప.కో)
ఎల - గడ్డి జాతి (బాలగంగాధరరావు; 1995: 40.

159. ఎల. ప్రోలు: ఇబ్రహీంపట్నం. వృక్ష సూచి
చూ : 158.

160. ఎల. మర్రు: పెద పారుపూడి; వృక్ష సూచి.
శా. రూ: [యలమర్తి పాడు] దక్షిణానకు కూనాయకుంట్ల ఉత్తరపు గట్టు ......" S.I.I. Vol-I
చూ: 158.

161. ఎల్లా . పురం: ముసునూరు. ; వ్యక్తి నామసూచి.
ఎల్లా < ఎల్లయ్య/ఎల్లమ్మ.

162. ఎలికల . కుదురు: ఘంటసాల ; వృక్ష సూచి.
ఎలిక + లు + అ > ఎలికల. ; ఎలిక, ఎలికచెవి, ఎలుక జెముడు వర్షాల చెమ్మ, నల్లరేగడి నేలల్లో మొలిచే పసుపు పచ్చటి పూలు పూసే పాకు కలుపు మొక్క. ఈ ఆకును కూరగా వండుకుంటారు. Ipomaea reniformis Chois - ఆం. వృ. ప. కో.- Vol-I

163. ఎలిశెట్టి. దిబ్బ: నాగాయలంక; వ్యక్తి నామసూచి.

164. ఎలుక . పాడు: ఉంగుటూరు. ; వృక్ష సూచి.
ఎలుక < ఎలుకజెముడు చూ: 162.

165 ఏటి . పాగరు: కత్తిపెన్ను ; జలసూచి.
ఏరు + ఇ > ఏటి = సహజజలప్రవాహము, నది.
పాగరు: పొంగు, మెండు (శ.ర.) ఏరు ఇరుకు ప్రదేశంలో ప్రవేశించాక పొంగుతుంది.

166. ఏటి . మొండి: కృత్తివెన్ను; జలసూచి.
ఏటి = చూ: 165
మొండి = భిన్నశరీరము, స్తబ్ధుడు, వట్టిది.

167. ఏటి . మొగ: నాగాయలంక , జలసూచి.
< చూ: 165, మొగ - వాకిలి, నది, సముద్రాదుల ముఖము (ఆం.వా) నాగాయలంక సమీపంలో కృష్ణా నది మూడు

పాయలుగా చీలి సముద్రంలో కలుస్తోంది. మత్త చివర దాటాక ఒక పాయ తన దిశను మార్చుకొని ఎడమవైపుకు చీలి అరణ్యం గుండా నేరుగా బంగాళా ఖాతంలో కలుస్తోంది. ఆ రకంగా కలవడానికి ముందు ఏటి ముఖద్వారమున ఏర్పడిన గ్రామం కనుక 'ఏటిమొగ'-అని వ్యవహరింపబడుతోంది.

168. ఏటూరు: చందర్లపాడు జలసూచి.
ఏటి + ఊరు. చూ: 165

169. ఏనుగు.పాలెం: చల్లపల్లి జంతుసూచి.
చల్లపల్లి జమీందారులు ఏనుగుల్ని పోషించారు. వాటికి పేరున ఏర్పడినదే ఈ గ్రామం. ఏనుగు ఇంటి పేరుగా తరుక్ష, కాపు, బ్రాహ్మణులలో ఇంటిపేరుగా కనబడుతోంది. - C.T.S.I - 7.

170. ఐత.వరం: నందిగామ వ్యక్తినామసూచి.
ఐత = సూర్యుడు, ఐతంరాజు.

171. ఐదు.గుళ్ళపల్లి: గూడూరు. సంఖ్యాసూచి.
గుళ్ళ-పల్లి < గుడులు + అ = దేవాలయములు.

172. ఐనపూరు. పమిడిముక్కల. జలసూచి.
ఐనము < అయినము - జలప్రవాహాన్ని అంటివుండే ఎత్తైన భూప్రదేశము, నీటికి మొగదల ఉన్న భూమి.
ఐనము + ఊరు. = (పంటదేశము)

173. ఐలూరు. తోట్లవల్లూరు, లోహసూచి.
ఐల + ఊరు. ఐల = పైడి(బంగారము)
ఐలా - దేవతా సూచిగా, బలిజ కులంలో ఇంటిపేరు.

174. ఒంటిల్లు: పెదపారుపూడి ; సంఖ్యాసూచి.
దీనికి ముఖ్యాలి వారి పాలెం అనే పేరు కూడా కలదు.

ఒంటి + ఇల్లు.

175. ఒడ్డుల. మెరక: నందివాడ ; భౌగోళిక సూచి.
జనవ్యవహారంలోను, రికార్డుల్లోను, ఒడ్డుల మెరక అని ఉండడం చేత, ఈ గ్రామం బుడమేరు ఒడ్డున ఉండడం చేత భౌగోళిక సూచి.

ఒడ్డు + లు + అ > ఒడ్డుల.

ఒడ్డుల మెరకగా భావించు వృక్ష సూచిగా P. రాజేశ్వరి గారు గుడివాడ తాలూకా గ్రామనామాల్లో పేర్కొన్నారు. దీనికి కారణం శబ్దము నందలి (ఒడ్డుల) బహ్వర్థకము వృక్షమునే సూచించు చున్నదని బుడమేరుకు ప్రక్కనుండుటం వల్ల విత్తడియైన మెరకకు సరిపోలు చున్నదన్నారు.

176. ఓంద్రం. పాడు: ఉంగుటూరు. ; అస్పష్టం.

ఒంద్ర - భూ సూచి.
ఓంద్ర < ఆంధ్ర శబ్దభవం. (కళింగదేశ చరిత్ర) అని చెప్పబడింది.
వంద్ర > ఓంద్ర - సరిగా పండని భూమి (తూం.వృ.ప.కో-I)

177 ఓగి.రాల: బాపులపాడు ; స్థలసూచి.
ఓగు + ఇ < వాగు.
వర్షాకాలంలో పొంగి పొర్లుతూ ప్రవహించే ఏరు బుడమేరు. దాని ఒడ్డున ఏర్పడిన గ్రామం ఇది.

178. ఓడరేవు. పాలెం: మచిలీపట్నం ; స్థలసూచి.
ఫ్రెంచి, డచ్చి, ఇంగ్లీషు వారి రాకతో మచిలీపట్నం సమీపంలో సముద్ర తీరం బాగా లోతుగా ఉన్నచోట ఓడలు రాకపోకలు సాగిస్తూ ఓడరేవుగా మారింది.

— అష్టి కోట ఏర్పడిన గ్రామం ఇది.

179. ఓబులాపురం: రెడ్డి గూడెం; వ్యక్తినామసూచి.

ఓబుల < అహోబిల < అహోబల. ఇక్కడున్న నృసింహుడు (దేవతాసూచి)

ఓబుల + ఊ.

180 కంకి. పాడు : కంకిపాడు ; వృక్ష నామ సూచి.
శాసనరూపం .. క్రంకిపాడు - కోలవెన్ను శాసనం
కన్కికొమ్మ - ఒక రకం కలుపు మొక్క. [ మాం. వృ. ప. కో. వాల్యూమ్-1]

181 కంచ. కోడూరు: గూడూరు; పరిమాణ సూచి.
కంచ < కంచి = పెద్ద [శ.ర]
కోడు. ఊరు , [జల సూచి] ఊరి దరి నీటి పల్లము, చిన్న నది
నదియొక్క శాఖ, కొండ కోన.

182 కంచడం: బంటుమిల్లి; జాతి సూచి.
కంచడము < కంచరము - కంచుపని చేసి బ్రతుకువారు
ఇచట కంచు, ఇత్తడి పాత్రల తయారీ గృహ పరిశ్రమగా ఇప్పటికీ
కనబడుతుంది.

183 కంచర్లవాని. పురం : పామర్రు ; జాతి సూచి.
కంచర్లవాని < కంచర్లవాడు + ఇ , చూ. 181

184 కంచాల: నందిగామ; వృక్ష సూచి.
కంచి. ఆల, కంచి < కంచె - బీడునేల, వృక్షసూచి.

185 కంచిక. చర్ల : కంచికచర్ల ; వృక్ష సూచి.
కంచిక - వెదురు.

186 కండ్రిక : పెదపారుపూడి; జనపద సూచి.
కండ్రిక < కండ్రిగ < ఖండ్రిగ < ఖండ్రిక - పన్ను లేకుండా గుత్తకిచ్చిన భూఖండము,
చిన్న పల్లె [శ.ర]

187 కందలం. పాడు : కంకిపాడు; వృక్ష సూచి.
కందలం - కందగడ్డ, కంద దుంప. [శ.ర]
పా. చూ. పెండలం, చందమామలం. [కలుపుమొక్కగా కూడ పేర్కొనబడింది].

188. కందుల. పాడు జి. కొండూరు, సస్య సూచి.

కందులు+అ - కందుల .. పప్పు ధాన్యము.

189. కంభం. పాడు వత్సవాయి, అస్పష్టం.

<కంభము< స్తంభము

190. కంభం. పాడు ఎ. కొండూరు, అస్పష్టం.

చూ.

191. కంసాలి. పాలెం. మచిలీపట్నం, వృత్తిసూచి.

నేటికీ బంగారము, రోల్డ్‌గోల్డ్ వస్తువుల తయారీకి ఈ ప్రాంతం ప్రసిద్ధి. C.T.S.I-3

192. కట్టావాని. పాలెం కలిదిండి, 'ఇంటిపేరు' సూచి.

కట్టావాని < కట్టావాడు+ఇ.

193. కట్వాని. చెరువు. గుడ్లవల్లేరు, వ్యక్తినామ సూచి.

1934 సర్వే పటంలో కట్టావారి చెరువుగా సూచితము.

కట్వాని < కట్టావాని - కట్ట్‌వాని <> కట్ట్‌వని.

194. కట్టుబడి. పాలెం గన్నవరం, భూసూచి.

గుత్తలో ఒక రకానికి కట్టుబడి అని వ్యవహారము. ఒప్పందం ప్రకారం ఇచ్చే భూమి.

కట్టుబడి - భటునకిచ్చెడి మాన్యము. [శ.ర]. ఇది నూజివీడు సంస్థానం లోని గ్రామము.

195. కడవ. కొల్లు ఉయ్యూరు, వృక్షసూచి.

కడవ - ఇది ఒక రకం చెట్టు. ఇట్టిదే కడవకుదురు అనే గ్రామం ప్రకాశం జిల్లాలో ఉంది.

196. కడిమి. పోతవరం జి. కొండూరు, వృక్షసూచి.

కడిమి - నీపము, కడపచెట్టు [సూ.ని]. కదంబవృక్షము

పోత. వరం [వ్యక్తినామసూచి]

197. కడిమి. లంక. మోపిదేవి వృక్షసూచి.

చూ.

198. కత్తులవారి. పాలెం : గూడూరు, 'ఇంటిపేరు' సూచి.

199. కనకతప్ప : గూడూరు, వృక్ష సూచి.

కనకతప్ప< కంకటావ < క్రంకటావ < క్రంకటప్ప

శా.రూ : క్రంకటప్ప > కంకటావ [బందరు తాలూకా] [భూగోళసర్వస్వం. 3వసం. 14

క్రంక < క్రంకి = ఒక రకం మొక్క

200. కనక. వల్లి తోట్లవల్లూరు, వృక్ష సూచి

కనక = బంగారము, ఉమ్మెత్త, సంపెంగ.

201. కనసానపల్లి : ఎగిరిపల్లి, భౌగోళిక సూచి.

కన< కనుమ - కనుమ = కొండల వరుస, కొండల నడుమ ఉండే ఇరుకుదారి

సాన = సమీపము.

202. కనిమెర్ల : గుడివాడ తృణ సూచి

కనిమెర్ల< కనుమెర్ల [శేరిదింటకుర్తి శివారు]

కనుము - మెర్ల < కనుము - పెర్ల < కనుము - పర్ల - కనుము= తృణవిశేషము.

. కనుమ + ఊరు . కనుము= కనుము గడ్డి పశువుల మేతకు ప్రశస్తం.[సూం.వృ.పర్యాయ]

ఇది జంగాల కోడు నుండి చీలవచ్చే కోడూరు ఛానల్ ప్రక్కన ఉంది. శా.రూ[కనుమేరు]

"తూర్పునకు కొలనుగుండు, ఆగ్నేయానకు "కనుమేరు", దక్షిణానకు భీమరథి

...." [అనవేముని ఉప్పుగల్లు శాసనము XIX శ. సం 1293] [రెడ్డిసంచిక అనుబంధం]

203. కనిమెర్ల మైలవరం తృణ సూచి.

చూడు -

204. కనుపూరివారి. అగ్రహారం - ఉయ్యూరు 'ఇంటిపేరు' సూచి.

కనుపూరి. వారి - కనుము + ఊరు+ఇ 'పు' ఆగమం - చూ 202

205. కనుమూరి వాండ్ల. గూడెం - 'ఇంటిపేరు' సూచి

కనుము + ఊరు + ఇ.

౨౦౬. కనుమూరు: పామర్రు, వృక్షనామసూచి.

కనుము.ఊరు - వి. చూ ౨౦౨

శా.రూ. "కనుమెర్ల" - అనపోతారెడ్డి; కోడూరు శాసనము ఎ.ఇం. XXVI, - పుట 137; శ.సం.1280

౨౦౭. కనుమూరు: గంపలగూడెం, వృక్షనామసూచి

చూ ౨౦౨

౨౦౮. కన్నె.వీడు వత్సవాయి భౌగోళికసూచి.

కన్నె = కొండ ప్రాంతంలో కేవలం రాళ్ళుండే ఎత్తైన ప్రదేశం.

విశ్వనాథరెడ్డి, కేతు - 1976 - 213

౨౦౯. కప్తాను.పాలెం: మోపిదేవి పదవీసూచి.

కప్తాను < కపటాను < కపితాను

కప్తాను < కెప్టెన్ (ఇం) (captain) - అధికారి, సేనాపతి, పెద్ద నాయకుడు, సరదారుడు (C.P. బ్రౌన్).

కెప్టెన్ అనే ఇంగ్లీషు పదం పోర్చుగీసు తదితర భాషల్లో "కపితాన్"గా కనిపిస్తోంది.
కపితాన్ అంటే నావికుడు (రేక), నావికా సిబ్బంది అధికారి.

౨10. కప్పల.దొడ్డి: గూడూరు, జలచరసూచి.

కప్ప+లు+అ = కప్పల - జలచరములు

౨11. కప్పలదొడ్డి.పాలెం గూడూరు, గ్రామనామసూచి.

చూ ౨10 ఇది కప్పలదొడ్డి ప్రక్కన ఏర్పడిన మజరా గ్రామం.

౨1౨. కపిలేశ్వర.పురం: పమిడిముక్కల, వ్యక్తినామసూచి.

గజపతులలో ఒకడైన కపిలేశ్వర గజపతి [1435-1468] కృష్ణామండలం వరకు తన రాజ్యాన్ని విస్తరింప చేసి సరిహద్దుగా తనపేర గ్రామము కట్టించినాడని శ్రీరాఘవాచార్యులుగారు వ్రాసిరి.

[రాళ్ళబండి సుబ్బారావు (పం) కళింగదేశ చరిత్ర, రాజమండ్రి, 1930, అనుబంధం పుట-100]

213. కప్పుల.పాలెం: కలిదిండి, జంతునామసూచి.

కపి+లు+అ = కప్పుల.

214. కమలా.పురం: పెడన, వృక్షసూచి.

కమల+ఆ = కమలా = ఫలవృక్షము.

215 కమ్మటూరు ఘాట్రాయి కులసూచి

కమ్మ.ఊరు, 'టు' ఆగమం చూ..

216. కమ్మన.మోలు నాగాయలంక వ్యక్తినామసూచి.

కమ్మన< కంబన < కంపన < కంప+అన్న

పో. చూ. కంపణ (one who carries the royal weapon) - kittle.

217. (కమ్మవారి.చెరువు): మచిలీపట్నం కులసూచి.

218. కమ్మవారి.పాలెం నందిగామ కులసూచి

కమ్మ. వారు+ఇ - సంబంధార్థక ప్రత్యయం.

219. కరకం.పాడు: మొవ్వ జలసూచి.

కరకం< కారకం < కారకమ్మ.

కారు-కమ్మ - కారు= నల్లని; కమ్మ = ఏరు, నది.

పో- చూ:- గుండ్లకమ్మ, పేరకమ్మ.

1934 నాటి సర్వే పటంలో కారకంపూడి గా పేర్కొనబడింది.

ఇది భీమనది - అయినంపూడి మురుగు కాల్వ మధ్యన, నేటి

ఛట్ల పెనుమర్రు, బ్రాంచి ఛానల్ [సహజ ప్రవాహం] ఒడ్డున ఉంది.

220. కర్షక. మాలపల్లి ముదినేపల్లి సూచి

కృషి శబ్ద భవము కర్షక అనగా వ్యవసాయం చేయువాడని అర్థం.

మాల. పల్లి (కులసూచి) = హరిజనులు.

221. కరగ్రహారం	మచిలీపట్నం	సరిహద్దు సూచి.

కర. అగ్రహారం - కర = సరిహద్దు, ఒడ్డు

దాత బ్రాహ్మణులకు తక్కువ పన్నుతోనో, పన్ను లేకుండానో దానం చేసిన భూమీ, నిల్పిన ఊరూ, దానం చేసిన భూమినీ, నిలిపిన ఇండ్లనూ అనుభవించుకొనే బ్రాహ్మణ జనపదం.

222. కరుణా. పురం	ఛాట్రాయి	దేవతాసూచి.

ఇచ్చట క్రైస్తవ మతాంతరీకరణ పొందిన వారు నివాస మేర్పరచుకొనుట చేత క్రీస్తుకు గల గుణములలో ఒకటైన 'కరుణ' పేరున ఈ గ్రామాన్ని వ్యవహరిస్తున్నారని జన నిరుక్తి.

223. కరుణా. పురం	ఎ. కొండూరు	దేవతాసూచి

చూ : 222

224. కరేటు వారి. పాలెం :	చల్లపల్లి	ఇంటిపేరు సూచి

225. కల. గర :	విస్సన్నపేట	శిలాసూచి

కల = శిలావాచి [సె. జి; ఉ. చ. రెడ్డి, 1989, P 107]

పో. చూ :- కలపాడు, కలకుర్తి.

గర < గరువు - మెట్టభూమి

226. కలటూరు	ఆగిరిపల్లి	శిలాసూచి.

కల + ఊరు (టుగాగమం)

227. కలవ. పాముల	ఉయ్యూరు	వృక్షసూచి.

కలవ ~ కలువ [Water Lily (&) Lotus] - జలపుష్పం.

పాముల : అస్పష్టం.

228. కలవపూడి. అగ్రహారం :	గుడివాడ	గ్రామనామసూచి.

చూ: 227

1934 సర్వే పటంలో కలవపూడి(I) అనగా ఈనామంగా చూపబడింది.

229. కలవ. పూడి (వృక్షసూచి)

కలవ = కలగూర. తోటకూరలాగా ఉండే ఒకరకం ఆకుకూర[మాం.వృ.పకో-I]

ఈ గ్రామం గురజ జమీందారులచేత శ్రీ చెరువు నారాయణశాస్త్రికి దానంగా ఇవ్వబడింది. Fairs & festivals Krishna (D.T) A.P. Census of India; 1961 vol-2

శా.రూ: కలవపూడి ప్ర.రూ కలవపూడి [గు.తా]

[ప్రాచీనాంధ్ర చారిత్రక. భూగోళము- పుట 257-258]

230 కలాయి. గుంట (శా) మొవ్వ వృక్షసూచి.

1934 నాటి సర్వే పటంలో సూచింపబడింది.

"కలాయి< కళాయి < కళివె.

కళివె= పొదగా పెరిగే ముళ్ళ కంచె మొక్క. నల్లటి కాయలు కాస్తుంది. పళ్ళు తింటారు. దీని కొయ్యతో దువ్వెనలు, గరిటెలు చేస్తారు.

(Carissa Carandas Linn) (మాం. వృ. ప. కో వాల్యూం.I)"

(కృష్ణా డిటెక్టివ్, ది. తా, గ్రా. నా. అముద్రితం)

231. కలి. దిండి: కలిదిండి, వృక్షసూచి

కలి = కలే చెట్టు, కలిమిచెట్టు, చిన్న ముండ్ల పండ్ల చెట్టు.

(Carissa Carandas Linn)

232. కరెం వారి. పాలెం : తోట్లవల్లూరు, 'ఇంటిపేరు' సూచి

కలెం< కళ్ళం - కళ్లం = ధాన్యం నూర్పిడి చేసే చోటు. రెడ్లలో ఇంటిపేరు.

233. కవి. పురం : పెడన, వ్యక్తినామసూచి.

కవి< కవ్వుల< కవాలం = ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే మొక్క, పశువుల మేతకు ప్రశస్తం.

234. కవ్వులూరు : టి. కొండూరు, వృక్షసూచి.

కవ్వులు. ఊరు.

శా.రూ: కవ్వురురు.... SII V - 743

కవ్వులు< కవ్వులరు < కవల

కవాలగడ్డి : ఎర్ర నేలల్లో ఎక్కువగా మొలచే కలుపు మొక్క - పశువుల మేతకు ప్రశస్తం.

235. కళ్ళ. పాలెం : కలిదిండి స్థలసూచి.

కళ్ళ< కళ్ళం. కళ్ళం = ధాన్యం నూర్పిడి చోటు.

236. కళింగ. పురం: మండవల్లి, పక్షినామసూచి.

కళింగ : కూకటి మూగ యనెడు పక్షి, నెమలి యడుగు.

237. కాంగ్రెస్. పేట మండవల్లి సామాన్యనామసూచి.

స్వాతంత్ర్యోద్యమంలో ఈ ప్రాంత ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. అక్కడేర్పడిన గ్రామానికి "కాంగ్రెస్‌పేట" అని పేరు పెట్టుకొన్నారు. [V. సుబ్బయ్యగారి స్థానిక కథనం]

238. కాండ్ర. పాడు : చందర్లపాడు తృణనామసూచి.

కాండ్ర = మెట్ట ప్రాంతాల్లో పెరిగే గడ్డి.

239. కాంప్‌బెల్. పేట: మచిలీపట్నం వ్యక్తినామసూచి.

కాంఫెర [కాంప్‌బెల్] అను ఆంగ్లేయ రెవిన్యూ అధికారికి మచిలీపట్టణమున నివాసార్థము ఒక కచేరి నిర్మింపబడినది. ఆ తర్వాత అదే జనావాసంగా మారింది.

240. కాకతీయ. నగర్: మండపల్లి రాజవంశసూచి.

కాకతీయుల నాటికి 'నగర్' వాడుకలో లేదు. వారి పేరున అభిమానము కొద్దీ ఫూలపర్రు సమీపంలో క్రొత్తగా ఏర్పడిన గ్రామాన్ని కాకతీయ నగర్ అని వ్యవహరించుచుండిరి.

241. కాకర. వాడ ముదినేపల్లి వృక్షసూచి.

కాకర :- ఒక తీగ చెట్టు [Mordica Charantia Linn.

కమ్మ, మూకదార కులాల్లో ఇంటిపేరు. C.T.S.I -③

242. కాకర. వాయి: వత్సవాయి వృక్షసూచి.

కాకర - చూ: 241

243. కాకర్ల: తిరువూరు వృక్షసూచి.

కాకర + లు + అ = చూ: [Castes and tribes of south India]

244. కాకర్ల.మూడి: పెడన వృక్షసూచి.

చూ: 241

245. కాకుల. పాడు : చాప్రలపాడు , వృక్షసూచి

కాకు = ఒక రకమైన రేల చెట్టు - కాకులు + అ.

246. కాకుల. పొన్నవరం: పెనుగంచిప్రోలు వృక్షసూచి.

కాకుల - చూ: 245

పొన్న. వరం - పొన్న = వృక్షవాచకం.

247. కాచ. వరం : ఇబ్రహీంపట్నం , వ్యక్తినామసూచి.

"పా. చూ :- కాచన మంత్రి, కాచవిభుడు, కాచారెడ్డి.

ఈ గ్రామం నల్గొండ జిల్లాలోని ప్రముఖులైన రేచెర్ల నాగిరెడ్డి తల్లి కాచాంబిక పేరు మీదుగా వచ్చియుండవచ్చునని విజయదత్ గారి ఊహ"

[ఆంధ్ర జిల్లాల గ్రామ నామములు : 1988 :

248. కాజ: మొవ్వ, వృక్షసూచి.

కాజ = కాంటకము, కలి, పెద్ద తుమ్మ చెట్లు, ఒకానాక చెట్టు [సూ.ని]

ఒకరకం కలుపు మొక్క [మాం. వృ. ప. కో. వాల్యూం-I].

శా. రూ :- క్రాంజి - సంక్రాంతిని మిత్త్యమున క్రాంజ, శ్రీ నరేంద్రేశ్వరమహాదేవరకు.

శ. [ శ్రీకాకుళం. ది. తా. కృ.జ. 991. SII - IV

శాసనముల వరుససంఖ్య 933 లైన్-5 ; 994 లైన్-3 ; 996 లైన్-11-లలో

క్రాంజ కన్పిస్తోంది.

249. కాగిత. రామచంద్రాపురం: గంపలగూడెం. ఇంటిపేరు సూచి

రామచంద్రా. పురం (వ్యక్తి నామసూచి).

ఇంటి పేరుతో సహా వ్యక్తి పేరున ఏర్పడిన గ్రామమిది. ఇందలి కాగిత శబ్దం

మనం వాడే కాగితం నుండి వచ్చిందికాదు. ఇది ఒక చెట్టుపేరు. ఒక గ్రామదేవత

కాగితమ్మ కాకతమ్మ అయి కాకతీయ రాజ వంశానికి నామమైంది. ఇదేపేరుతో

విశాఖపట్నం జిల్లా సర్వసిద్ధి తాలూకాలో ఒక గ్రామం ఉంది.

[యా. బా. గం. రావు - 1995 పేజి. 41]

259. కాటూరు : ఉయ్యూరు, గ్రామదేవతలపేర్లసూచి.

కాట + ఊరు.

కాటమ < కాటమ్మ = అడవిలో పశువుల కాపరులు ప్రతిష్ఠించి ఆరాధించే

ప్రకృతి దేవత. పో.చూ: కాటయ్య, కాటమరాజు, వగైరా.

260. కాట్రేని. పల్లి : చందర్లపాడు దేవతాసూచి.

కాట - చూ : 259

ఱేని < రేని = రాజు (గ్రామదేవతలకు)

కాట + ఱేని < కాడు - ఱేడు = శివుడు.

261. కాట్రేని. పాడు : ముసునూరు దేవతాసూచి.

చూ: 259

262. కాను. కొల్లు : మండవల్లి వృక్ష సూచి.

కాను< కానుగు = గానుగ చెట్టు

కొల్లు< కొలను

263. కాను. వేరాలు : చాప్రలపాడు వృక్ష సూచి.

చూ: 262 - గుంటూరు జిల్లా మాండలికం.

మకార ఆగమం మాండలిక విశేషం.

264. కానూరు : పెనమలూరు వృక్షసూచి

కాను-ఊరు. చూ: 262

265. కాప. వరం : పామర్రు వ్యక్తినామసూచి

శా. రూ:- కాపవరము. ప్ర.రూ: కాపవరం (గు.తా)

(రెడ్డి సంచిక; అనుబంధం, పుట 30)

కాప< కాపయ

ముసునూరి వంశీకుడైన కాపయ నాయకుని పేరున కాపవరం

ఏర్పడిందని భావించవచ్చు.

266. కాపుల. గూడెం : గుడివాడ కులసూచి.

కాపు+లు+అ

267. కామయ్య. తోపు పెనమలూరు వ్యక్తినామసూచి.

కామయ్య ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అరటిసాగు చేశాడు.

తోపు< తోట.

268. కాల్పట్నం గూడూరు దిక్పాలక సూచి.

కలపటం < కాల్పట్నం < కాలపట్నం

కాల-పట్నం. కల. పటం - కల - వృక్షసూచి.

కాలుడు = యమధర్మరాజు[దక్షిణ దిక్పాలకుడు]. పటం< పట్టణం - శ్రీనాథుని ప్రయోగం.

269. కాశి. గూడెం : గుడ్లవల్లేరు కులసూచి.

కాశి < కాసె . ఱాయి తొలుచు పనివారు - వృత్తినుండి వచ్చినదే ఈ కులం.

270. కాసన. నగర్ : మోపిదేవి వ్యక్తినామ సూచి.

కాసన < కాసన్న - కాస + అన్న

271. కాసరనేనివారి. పాలెం : కంకిపాలెం 'ఇంటిపేరు' సూచి.

కాసరనేని < కాసర నాయని < కాసర నాయడు + ఇ

272. కాసర . బాద : చందర్లపాడు ; వ్యక్తి నామ సూచి.

బాద < ఆబాదు (సంధిలో 'ఆ' లోపించింది).

273. కాసి . ఫ్రాడి : గుడివాడ, కులసూచి.

కాసి < కాసె

కాసె = ఱాతిపని చేయువారు

చంద్రయ్య కాలువ ప్రక్కన గలదీ గ్రామం.

274. కిదరాబాదు: ఇబ్రహీం పట్నం, వ్యక్తి నామ సూచి.

క్రీ.శ 1535 లో కులీకుతుబ్ షా ఇక్కడ సత్రం కట్టించి దీని పేరును

మలాక్‌పురంగా మార్చాడు. మలక - తురక (శ.ర)

275. క్రిస్టియన్.పేట : కంకిపాడు, మత సూచి.

క్రైస్తవ మత ప్రచారకులు వివిధ కులాల వారిని మతాంతరీకరణ చేసి ప్రత్యేకంగా

నివాసమేర్పరచుటచే క్రిస్టియన్. పేట అని వ్యవహరింపబడుతోంది.

276. కీర్తిరాయని. గూడెం మైలవరం వ్యక్తినామ సూచి.

'కీర్తిరాయడు' నే జమీందారు పేద లంకల నిర్మాణం కావించుకోడానికి

స్థల దానం చేశాడు. (కృష్ణాగెజ)

277. కీసర : కంచికచర్ల వృక్ష సూచి.

కీసర = చెట్టు కీసర

278. కుంట. ముక్కిల : జి. కొండూరు జలసూచి.

కుంట = చిన్న నీటి గుంట.

279. కుందవారి. ఖండ్రిక : విజయవాడ 'ఇంటిపేరు' సూచి.

280. కుందేరు : కంకిపాడు వృక్షసూచి

కుంద + ఏరు

కుందం = గుండ్రంగా వేసిన గడ్డి కుప్ప - మెట్ట, మాగాణి భూముల్లో ఏటా మొలిచే ఒక విధమైన తీగగడ్డి (కుంద). కాన ఇది వృక్షజాతి అనియే భావించవలసి ఉంది.

2. కాకతీయుల రాజ్యంలోని పాలకుల్లో కుందమాంబ ఒకరు. రాజ్యవిస్తరణ వల్లగాని, ఈ ప్రాంతాన పారే ఏటిని బట్టిగాని ఈ పేరు వచ్చిందని చెప్పవచ్చు.

281. కుచ్చుకాయల. ఫ్రాడి : గుడ్లవల్లేరు వృక్షసూచి.

కుచ్చికాయలు = కుచ్చిచెట్టుకాయలు

బాలింత్రిడలలో ఉపయోగించే వస్తువిశేషం.

282. కుదప : రెడ్డిగూడెం భూసూచి

1. ఎర్రమన్ను నేలల్లో పంటలకను గుణ్యంగా తీర్చిదిద్దుటకు నీటితో తడిపి నానబెట్టి దున్నుటను "కుదప" అందురు. తద్వారా ఆ పేరు వ్యవహారంలో ఉందని స్థానికులకథనం.

2. "గోల్కొండ సుల్తాన్ కుతుబ్‌షా (1512-43) పేర నిర్మింపబడి "కుతుబా" అని పిలువబడుతూ, క్రమంగా జనవ్యవహారంలో కుడప/కుదప గా వాడబడుతోంది. (కృష్ణా గెజిటీర్, పుట 237)

283. కుదర. వల్లి గుడివాడ భౌగోళిక సూచి.

కుదర < కుదురు.

కుదురు - రెండు ప్రవాహములు కలసి నీరు స్థిరత్వమును పొందు చోటు. ఉదా మేరు,

దోసపాడు ఛానెల్ కూడలి స్థానమునకెగువన గల మెరకపై గలదు.

వల్లి < పల్లి.

284. కునికినపాడు : కంచికచెర్ల అస్పష్టం.

285. కుమ్మర. కుంట్లు : ఎ. కొండూరు వృత్తిసూచి

కుమ్మర - మట్టిపాత్రలు తయారుచేయువారు.

కుంట + లు + అ > కుంట్లు.

286. కుమ్మరగూడెం మండవల్లి వృత్తిసూచి.

చూ : 285

287. కుమ్మర - పాలెం చల్లపల్లి వృత్తిసూచి

చూ : 285

288. కుమ్మరి - గుంట పెడన వృత్తిసూచి

చూ : 285

289. కుమ్మరి - పాలెం గూడూరు కులసూచి.

చూ : 285

290. కుమ్మరి - పాలెం కోడూరు వృత్తిసూచి.

చూ : 285

291. కుముదుల - మాలపల్లె నందివాడ కులసూచి.

కుముదు + లు + అ = ఎర్రతామర, తెల్లకలువ

292. కురిపి - రాల చాప్రలపాడు జలసూచి

కురిపి - జల ప్రవాహము.

293. కురు - మద్దాలి పామర్రు పరిమాణసూచి

మద్ది - ఆలి - వృక్షసూచి.

294. కూచి. పూడి : మొవ్వ పరిమాణ సూచి

కూచి = చిన్న [సూ. ని]

తెలుగులో గారాల కూచి అని ముద్దుగా చిన్న అనే వ్యవహరించబడుతోంది.

శా.రూ:- కూచిపూండి, కూచిపూండి తె(చే)రువు - 22, 24 (S.I.I - X

295. కూడేరు : పెడన స్థలసూచి.

కూడు. ఏరు

కూడు. ఏరు ప్రవహించే చోటు వరి మొ|| పంటలు పండుటచే ఆ ప్రాంతానికి ఆ పేరు స్థిరపడినది.

296. కూనపరాజు. పర్వ: రెడ్డిగూడెం వ్యక్తినామ సూచి.

297. కూరగంటి వారి. ఖండ్రిక: నందిగామ 'ఇంటిపేరు' సూచి.

కూరగంటి = గంటి ధాన్యంలో ఒక రకం.

298. కూరాడ : గుడ్లవల్లేరు, అస్పష్టం.

కూర. అడ - అడ < ఆడ

299. కూరేటి వారి. పాలెం 'ఇంటిపేరు' సూచి.

కూరేటి < కూరేడు + ఇ (ఔపవిభక్తికం), వారు + ఇ

300. కూర్మ. గూడెం : విస్సన్నపేట జలచర సూచి

ఇచ్చట దారువుల్లో తాబేళ్లు అధికంగా ఉండుటచే దీనికి ఆ పేరు స్థిరపడినది.

301. కూర్మా. పురం పామర్రు జలచరసూచి.

చూ :

302. కృత్తివారి. పాలెం మోపిదేవి 'ఇంటిపేరు' సూచి.

303. కృత్తి. వెన్ను కృత్తివెన్ను అస్పష్టం.

కృత్తి < కర్త : అస్పష్టం.

వెన్ను < వెన్న < ఎన్న - వీటికి అర్థాలు తెలుగులో కనిపించవు. అయితే తమిళంలో వెణ్ణిలకు అంటే బంజరు, ఇసుక నేల అని అర్థం.

304. కృష్ణవరం : తిగిరిపల్లి వ్యక్తినామసూచి.

305. కృష్ణా. నగర్ : మచిలీపట్నం వ్యక్తినామసూచి

306. కృష్ణా. పురం : నాగాయలంక వ్యక్తినామసూచి

307. కృష్ణా. పురం : పమిడిముక్కల వ్యక్తినామసూచి

308. కృష్ణా. పురం : కోడూరు వ్యక్తినామసూచి

309. కృష్ణా. పురం : పెడన వ్యక్తినామసూచి

310. కృష్ణారావు. పాలెం: ఎ. కొండూరు వ్యక్తినామసూచి

311. కృష్ణారావు. పాలెం. ఛాట్రాయి వ్యక్తినామసూచి

312. కృష్ణారావు. పేట మచిలీపట్నం వ్యక్తినామసూచి

313. కృష్ణా. హేవలాక్. పాయింట్ నాగాయలంక సామాన్యసూచి.

కృష్ణా = నదీ సూచి.

- హేవలాక్ < జనరల్ హేవలాక్ - ఒక ఇంగ్లీషు దొరపేరు.
- పాయింట్ = A particular place. ఇక్కడ లైట్ హౌస్ ఉంది.

Light house - స్థలసంకేతం.

314. కేతన. కొండ : ఇబ్రహీంపట్నం వ్యక్తినామసూచి.

కేతన < కేతన్న ; కేతన్న = కేత + అన్న

315. కేతవీరుని. పాడు నందిగామ వ్యక్తినామసూచి.

316. కేసర. పల్లి గన్నవరం వృక్షసూచి.

కేసర < కేసరము = పొగడ/పొన్న.

317. కైకలూరు: కైకలూరు వృత్తిసూచి.

వైక + లు + ఊరు.

కైకల అనేది చేనేత వృత్తిగా గలవారిలో ఏర్పడిన ఒక తెగపేరు. అట్టివారున్న ప్రదేశం నివాసం కైకలూరు అయింది. కైకాల ఇంటిపేర్లు కూడా ఉంది. కైకల శబ్దంతో ఆరంభమయ్యే గ్రామ నామం పశ్చిమగోదావరి జిల్లాలో ఉంది.

318. కొంకేపూడి పెడన స్థలసూచి.

తమలపాకుల ప్రాకటానికి ఆధారంగా కొంకెలను వాడతారు. వాటిని ఎక్కువగా తయారు చేసే ప్రాంతం.

319. కొంగం. చర్ల పెడన వ్యక్తినామ సూచి.

కొంగ + అమ్మ > కొంగమ్మ > కొంగమ.

320. కొండంగి కలిదిండి వృక్షసూచి

కొండ + అంగి : కొండ. వృక్ష సూచి.

కొండలం అనే పేరు గల కలుపు మొక్క

మైదాన ప్రాంతాలలో కొండలు ఉండవు. కాబట్టి ఈ గ్రామాన్ని వృక్ష సూచిగా గ్రహించబడింది.

321. కొండల. గూడెం: నందివాడ వృక్షసూచి.

కొండ. లు+అ. కొండల. వృక్షసూచి — చూ॥

322. కొండం. గుంట: నూజివీడు వ్యక్తినామసూచి

కొండం < కొండమ్మ < కొండ. అమ్మ.

323. కొండ. పర్వ విస్సన్నపేట పర్వతసూచి

324. కొండ. పల్లి ఇబ్రహీంపట్నం పర్వతసూచి

దీనికి ముస్తాఫా నగరమని పేరు. దుర్గాధిపతిగా వ్యవహరించేవారు. అతని పేరునే వ్యవహారంలోకి వచ్చింది.

325. కొండపావులూరు గన్నవరం వృక్షసూచి

కొండపావలి. ఊరు.

కొండపావలి = కొండ ప్రాంతాల్లో పెరిగే గోళికూరాకు.

326. కొండ • పేట: చందర్లపాడు పర్వతసూచి.

327. కొండ• వరం: మైలవరం? వృక్షసూచి

కొండ = చూ: 320

328. కొండాయ • పాలెం పెడన వ్యక్తినామసూచి

కొండాయ < కొండయ్య = కొండ + అయ్య.

329. కొండి•పర్రు పామర్రు వృక్షసూచి.

దూలగొండి, తేలుగొండి అనే మొక్కల నామాలలో కొండి అనేది

వృక్షజాతి వాచకంగా కనిపిస్తోంది.

శా.రూ: కొండిపత్తి దారపరెడ్డి, కొండ్కరె పోతిరెడ్డి

1085; S.I.I: ∩

330. కొండి•పాలెం: గుడ్లవల్లేరు వృక్షసూచి.

చూ: 329

331. కొండూరు: కలిదిండి వృక్షసూచి

కొండ • ఊరు – కొండ చూ:

332. కొండూరు: జి. కొండూరు పర్వతసూచి.

కొండ• ఊరు.

333. కొండూరు: నందిగామ పర్వతసూచి.

చూ: 332

334. కొక్కిలి• గడ్డ పెనుపడేవి? వృక్షసూచి.

కొక్కిలి < కొక్కెస = ఒకరకం చెట్టు (శ.ర.)

తెలుగు అకాడమీ వారి అనే గ్రంథంలో ఇది

వృక్ష వాచకంగా కనిపిస్తోంది. కొక్కెర = తగరపుమొక్క. [చా.గం.రావు 1993;49]

335. కొక్కిలిగడ్డ . కొత్తపాలెం : మోపిదేవి గ్రామనామ సూచి.

కొక్కిలి గడ్డ . చూ:

కొత్త . పాలెం : పౌర్వాపర్యసూచి.

336. కొక్కిలిగడ్డ . మాలపల్లి : మోపిదేవి గ్రామనామసూచి.

కొక్కిలిగడ్డ . చూ:

మాల . పల్లి - కులసూచి.

337. కొచ్చెర్ల కలిదిండి. పౌర్వాపర్య సూచి.

కొచ్చెర్ల = కొత్త + చర్ల

338. కొట్వాడ : కైకలూరు వృక్షసూచి.

కొట్టు . ఆడ — కొట్టు = ఒక చెట్టు (సూ.ని)

339. కొటికల . ఫ్రాడి ఇబ్రహీం పట్నం వృక్షసూచి.

కొటికె + లు + అ

కొటిక = గాటికె చెట్టు [ఆం.వా. కే.వి.రెడ్డి. 1976; P.233]

340. కొడప : పెడన అస్పష్టం.

341. కొడవటి . కల్లు చందర్లపాడు శిలాసూచి

కొడవటి = శిలావిశేషము.

342. కొడాలి : ఘంటసాల వృక్షసూచి.

కొడ . ఆలి

కొడ : ఒక రకము గడ్డి మొక్క; శా.రూ: కోడాలి.

343. కొడాలివారి . గూడెం పామర్రు 'ఇంటిపేరు' సూచి.

కొండిపర్రు శివారు గ్రామంగా 1934 నాటి సర్వే పటంలో చూపబడింది.

కొడాలి గృహ నామంగా ఉంది.

344. కొణకంచి : పెనుగంచిప్రోలు పర్వతసూచి.

కొణ < కొణ్డ.

ఆ గ్రామంలోని హనుమదాలయం లోని శాసనము నందు కొండ కంచి అని ఉంది.

శా. రూ :- ఐతేర్క్క ఖేండు గణిసే శ్రీ కొండకంచి శ్రీ కంఠాయ (శ. సం. 1068)

కొండ. పర్వతము ;

కంచి - మెట్ట నేలల్లో మొలిచే ఒకరకం కలుపు మొక్క. [మాం. వృ. ప. కో. - I]

ముష్టి చెట్టును తమిళంలో కంజరై, కంజరమ్ అంటారు.

345. కొణాతం. ఆత్కూరు. నందిగామ సామాన్యసూచి

తెలుగు వారిలో ఇంటిపేరుగా కనిపిస్తుంది.

కొణాతము = మల్లసాధన విశేషము.

ఆత్కూరు - చూ:

346. కొణాతల. పల్లి వీరులపాడు సామాన్యసూచి.

కొణాత + లు + అ

కొణాత - మల్లసాధన విశేషము.

347. కొణాతలపాడు కంకిపాడు సామాన్యసూచి.

348. కొణి. జర్ల ఎ. కొండూరు అస్పష్టం.

349. కొత్త. ఆర్ల. పాడు గంపలగూడెం పౌర్వాపర్యసూచి.

ఆర + లు + అ - ఆర్ల. ఆర్ల. పాడు.

అర - ఒకానొక వృక్ష విశేషము.

350. కొత్త. ఉపకాలి : పౌర్వాపర్యసూచి.

1934 నాటి పటములో ఈ గ్రామం 'ఉప్పుగాలి'గా సూచింపబడింది.

భౌతికంగా ఈ గ్రామము సముద్రానికి అతి చేరువలో ఉంది.

ఉపకాలి < ఉప్పుకాలి < ఉప్పంకళి — సముద్రపు కయ్య backwater [T.L]

351. కొత్త. ఎడ్లంక : అవనిగడ్డ పౌర్వాపర్యసూచి.

ఎడ్లంక , చూ :

352. కొత్త. కొండూరు: ఎ. కొండూరు పౌర్వాపర్యసూచి.

కొండ. ఊరు : చూ:

353. కొత్త. కోకిలంపాడు: తిరువూరు పౌర్వాపర్యసూచి.

కోకిలం. పాడు : చూ: కో/

354. కొత్త. గూడెం మైలవరం పౌర్వాపర్యసూచి.

355. కొత్త. గూడెం ఘాట్రాయి పౌర్వాపర్యసూచి.

356. కొత్త. గూడెం గన్నవరం పౌర్వాపర్యసూచి.

357. కొత్త. చౌటపల్లి గుడివాడ పౌర్వాపర్యసూచి.

చౌట. పల్లి , చౌటి భూములు.

358. కొత్త. తుమ్మలపల్లి నందివాడ పౌర్వాపర్యసూచి.

తుమ్మల. పల్లి : చూ : తు/

359. కొత్త. తుమ్మలపాలెం : మచిలీపట్నం. పౌర్వాపర్యసూచి.

తుమ్మల. పాలెం. చూ: తు/

360. కొత్త. నిమ్మకూరు : పామర్రు పౌర్వాపర్యసూచి.

నిమ్మకూరు < నెమ్మికూరు : చూ : ని/

361. కొత్త. పల్లి : ఘంటసాల పౌర్వాపర్యసూచి

362. కొత్త. పల్లి : పెడన " "

363. కొత్త. పల్లి : చాపులపాడు " "

364. కొత్త. పల్లి : గంపలగూడెం " "

365. కొత్త. పల్లి : మోపిదేవి " "

366. కొత్త. పల్లి : ముదినేపల్లి " "

క్రమానుగతమైన అభివృద్ధి సాధించడం వల్ల పై 6 కొత్త పల్లెల్లో 3 రెవిన్యూ-
-గ్రామాలుగాను, 3 మజరా గ్రామాలు గాను ప్రస్తుతం ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| 367. | కొత్త. పాలెం : | గన్నవరం | పౌర్వాపర్య సూచి. |
| 368. | కొత్త. పాలెం : | మోపిదేవి | పౌర్వాపర్య సూచి. |

ఇది కొక్కిలిగడ్డ కొత్తపాలెంకు శివారు గ్రామం.

| | | | |
|---|---|---|---|
| 369. | కొత్త. పూడి : | మచిలీపట్నం | పౌర్వాపర్య సూచి. |
| 370. | కొత్త. పెదమద్దాలి : | పామర్రు | పౌర్వాపర్యసూచి. |
| 371. | కొత్త. పేట : | అవనిగడ్డ | పౌర్వాపర్య సూచి |
| 372. | కొత్త. పేట : | గూడూరు | " " |
| 373. | కొత్త. పేట : | కంచికచెర్ల | " " |
| 374. | కొత్త. బెల్లంకొండవారిపాలెం : | నందిగామ | " " |

బెల్లంకొండ వారి. పాలెం: 'ఇంటిపేరు' సూచి.

| | | | |
|---|---|---|---|
| 375. | కొత్త. మంగాపురం: | మైలవరం | " " |

మంగా. పురం - వ్యక్తినామ సూచి.

| | | | |
|---|---|---|---|
| 376. | కొత్త. మల్లవల్లి : | చాపులపాడు | " " |

మల్ల. వల్లి - వ్యక్తినామ సూచి

| | | | |
|---|---|---|---|
| 377. | కొత్త. మాజేరు: | చల్లపల్లి | " " |

మాజేరు : చూ =

| | | | |
|---|---|---|---|
| 378. | కొత్త. మాలపల్లి : | ముదినేపల్లి | " " |

మాల. పల్లి - కులసూచి.

| | | | |
|---|---|---|---|
| 379. | కొత్త. రెడ్డిగూడెం : | రెడ్డిగూడెం | " " |

రెడ్డి. గూడెం - కులసూచి.

'కొండరెడ్డి' అనేది షెడ్యూల్ తెగలలో ఒకదానికి పేరు.

380. కొత్త. రేపూడి: ఎ. కొండూరు పౌర్వాపర్యసూచి.

381. కొత్త. రేమల్లె: చాపులపాడు " "

382. కొత్త. పూరు: పామర్రు " "

383. కొత్త. వేలేరు: చాపులపాడు " "

వేలేరు పేరుతో ఆ గ్రామాన్ని ఆనుకొని ఒక వాగు ప్రవహిస్తోంది.

384. కొత్త. సూరవరం: ఆగిరిపల్లి " "

సూర. వరం - వ్యక్తివాచకం.

385. కొత్త. హరిజనవాడ కలిదిండి " "

హరిజన. వాడ - కులవాచకం

386. కొత్తూరు విజయవాడ " "

కొత్త. ఊరు.

387. కొత్తూరు గూడూరు " "

388. కొత్తూరు గూడూరు " "

389. కొత్తూరు నూజివీడు " "

390. కొత్తూరు తిరువూరు " "

391. కొత్తూరు " " " "

392. కొత్తూరు " " " "

393. కొత్తూరు ఎ. కొండూరు " "

394. కొత్తూరు వారి. పాలెం నాగాయలంక 'ఇంటిపేరు' సూచి.

395. కొప్పల్లె పెడన పౌర్వాపర్యసూచి.

కొత్త. పల్లె - చూ.

396. కొమర.వోలు పామర్రు వ్యక్తినామసూచి.

కొమరగిరి పట్నము, కొమరగిరి అనే గ్రామాల సామ్యంతో పోల్చినప్పుడు.

ఇది కొమురగిరిరెడ్డి [రెడ్డిరాజుల్లో ప్రసిద్ధుడు, కాటయవేమారెడ్డి చావి] పేరుమీదుగా వచ్చి ఉండవచ్చును.

కొమరగిరి< కుమారగిరి

కొమరప్రోలు > కొమర+పోలు > కొమరవోలు అని రూప మేర్పడి ఉండవచ్చు.

[దత్తాత్రేయ శర్మ -1984: ]

397. కొమ్మమూరు: తోట్లవల్లూరు దేవతాసూచి.

కొమ్మ + ఊరు = ముగాగమం - చూ.

398. కొమ్మర. గూడెం: మండవల్లి కులసూచి.

కొమ్మర< కుమ్మర.

399. కొమ్మల. ఫ్రాడి మండవల్లి గ్రామదేవతాసూచి

కొమ్మలు+అ = స్త్రీ దేవతలు [ఉ.చే.రెడ్డి-1989. P. 118]

400. కొమ్మరెడ్డి. పల్లి : తిరువూరు వ్యక్తినామసూచి.

401. కొమ్ముల. గూడెం: కలిదిండి 'ఇంటిపేరు' సూచి.

కొమ్ములు+అ = కొమ్ముల

కొమ్ముల - కమ్మ, మాలల్లో ఇంటిపేరు (C.T.S.I-3)

402. కొమ్మూరు: ఆగిరిపల్లి వృక్షసూచి.

కొమ్మి. ఊరు కొమ్మి = మైదానాల్లోని అడవుల్లో పొదగా పెరిగే ఒక చెట్టు. [దూం. వృ. ప. కో. IV]

403. కొయ్యగూర. పాడు ఉంగుటూరు వృక్షసూచి.

కొయ్యగూర < కొయ్యకూర

తోటకూరల్లో ఒక రకం [కొయ్య తోటకూర, పెరుగుతోటకూర]

404. కొయ్యూరు : చాట్రలపాడు వృక్షసూచి.

కొయ్య. ఊరు - చూ.

405. కొయ్యూరు : ఆగిరిపల్లి వృక్షసూచి.

చూ :

406. కొర్ర. గుంటపాలెం : ముదినేపల్లి సస్యసూచి.

గుంట.పాలెం - చిన్న చెరువు.

407. కొర్ల . గుంట : ముసునూరు సస్యసూచి.

చూ :

408. కొర్ల.మండ : విస్సన్నపేట సస్యసూచి.

409. కొరి. మెర్ల : పామర్రు సస్యసూచి.

ఇది మలాపహారిణి అనే సహజ ప్రవాహం దగ్గర ఉన్న గ్రామం.

కొరి < కొర్ర - తామరల మాదిరిగా ఉండే ధాన్యం

(The Itallian millet) మాం. వ్య. ప. కో-I

410. కొర్ని . పాడు: పెదపారుపూడి భూసూచి.

పూర్వం ఇది ఈనాము గ్రామం. దోసపాడు ఛానెల్ అనే ఈ గ్రామ భూ భాగం మధ్యగా ప్రవహిస్తోంది.

కొర్ని (మాం. వ్య. ప. కో )

411. కొల్లా. పాలెం: మొవ్వ జలసూచి.

కొల్ల < కొల్లు < కొలను.

412. కొల్లి . కుల్ల పెనుగంచిప్రోలు వృక్షసూచి.

కొల్లి : ఒకానొక రకం చెట్టు.

కుల్ల < కూళ్ల - అస్పష్టం.

413. కొల్లేటి. కోట: కైకలూరు జలసూచి.

కొల్లేటి ఒడ్డున నాటి జమీందారులు కోటను నిర్మించుకోవడం వల్ల అక్కడేర్పడిన గ్రామం "కొల్లేటి కోట" అని వ్యవహరింప బడుతోంది.

414. కొవ్వాడ . లంక మండపల్లి గ్రామ నామ సూచి.

కొవ్వు + ఆడ

- కొత్త + వాడ > కొవ్వాడ అని కూడా కావచ్చు.

415. కోక నారాయణ. పాలెం గూడూరు వ్యక్తి నామ సూచి.

416. కోకిలం . పాడు తిరువూరు పక్షి సూచి.

కోకిలపక్షి - ఈ ప్రాంతమున ఉన్న గున్న మామిళ్ళపై కోకిలలు చేరడం వల్ల అక్కడేర్పడిన గ్రామం "కోకిలం పాడు" అని వ్యవహారం లోకి వచ్చి ఉంటుంది.

417. కోట . కలిదిండి: కలిదిండి, రాజప్రాసాద సూచి.

కోట : దుర్గము యొక్క ప్రాకారము . రాజధాని చుట్టూ ఉండెడి ప్రహరీగోడ

కలిదిండి - చూ:

418. కోటగిరి . లంక అవనిగడ్డ 'ఇంటిపేరు' సూచి.

వెలమ వారి ఇంటిపేరు.

419. కోట. పాడు ఛాట్రాయి - రాజప్రాసాద సూచి.

తమ్మిలేరు ఒడ్డున జమీందారులు చిన్న కోటను నిర్మాణం చేసుకొన్న చోటున ఏర్పడ్డ గ్రామం.

420. కోటారు వారి. పాలెం: మోపిదేవి 'ఇంటిపేరు' సూచి.

కోటారు.వారు+ఇ = వారి

కోటారు = ధాన్యాది రాసులుండెడి చోటు (శ.ర)

కుప్పలు నూర్చే చోటు, ధాన్యం నిలువ చేసుకొనే పెద్దబాన [మాం.వృ.ప.కో-I]

421. కోటారెడ్డి . పాలెం: మచిలీపట్నం వ్యక్తి నామ సూచి.

422. కోట. పల్లి విస్సన్నపేట సామాన్య నామ సూచి.

వింట = వింటి కొప్పు (శ.ర)

423. కోడూరు : ఎ. కొండూరు జలసూచి.

కోడు . ఊరు చూ.

424. కోడూరు : జి. కొండూరు జలసూచి

కోడు: ఊరి దరి నీటి పల్లం : వాగు, నది (శ.ర)

కోడూరు (శా.రూ) కోడూరు (ప్ర.రూ) గు.తా.

కృష్ణా జిల్లా [ ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము - పుట 257-58]

425. కోడూరు : ముదినేపల్లి జలసూచి.

426. కోడూరు: కోడూరు (గు.తా) " "

శ.సం॥ 1280 లో అనపోతారెడ్డి క్రీ.శ 1353-64

కోడూరు (గు.తా)కు 'అనపోతపురము' అని పేరు పెట్టి

దానమిచ్చాడు. (రెడ్డి సంచిక, అనుబంధము - P.45-46)

427. కోడూరు. పాడు: చాపులపాడు గ్రామనామసూచి.

కోడూరు - కోడు + ఊరు.

428. కోన : మచిలీపట్నం దిక్సూచి.

మూరు మూలన ఉన్న గ్రామం.

429. కోనాయ. పాలెం : చందర్లపాడు వ్యక్తినామసూచి.

కోన + అయ్య.

430. కోమటి గుంట : కంకిపాడు కులసూచి.

431. కోమర్రు ముదినేపల్లి సామాన్యనామసూచి.

కోమ . అర్రు.

కోమ = గోపురము వలె పెరిగిన పుట్ట. (శ.ర)

432. కోమల్ల. పూడి కృత్తివెన్ను అస్పష్టం.

433. కోర్ల. పాడు బంటుమిల్లి అస్పష్టం

కోరు - వృక్షసూచి Ref. బాలగంగాధరరావు.

434. కొర్లపాడు : మండవల్లి అస్పష్టం.

435. కోరు. కొల్లు : కలిదిండి వృక్షసూచి.

కోరు = ధనేతరమైన వస్తురూప కప్పము.. (శ.ర)

436. కోరు ముక్కల వారి. పాలెం : పామర్రు 'ఇంటిపేరు' సూచి.

కోరముక్కి :- హరిజనుల్లో ఇంటిపేరు.

437. కోల. పెన్ను కంకిపాడు. వృక్షసూచి.

పిప్పలితీగను కోల అంటారు.

కోల పొన్న. ఆకపొన్న. నేలపొన్న

కోల వేణ్ణి > కోలపెన్నుగా మారి ఉంటుంది.

కోలపాల చెట్టు - వృక్షవిశేషము. (శేషాచార్యులు. వి. 1982. 65.67) సంస్కృతాంధ్ర పదార్థవము.

తమిళంలో పెణ్ణై అంటే బంజరు, ఇసుకనేల అని అర్థము.

438. కోసూరి వారి. పాలెం మోపిదేవి, 'ఇంటిపేరు'సూచి.

439. కోసూరు మొవ్వ గ్రామ భూప్రమాణసూచి.

రెండవేల ఇళ్ళు పట్టు భూమి కలిగిన గ్రామ మగుటచే కోసూరు అని వ్యవహారంలోకి వచ్చిఉండవచ్చు.

(శా.రూ) క్రోసూరు. ప్ర.రూ. క్రోసూరు నుంచెల్లి వచ్చిన కంబ్బాల దొడ్డింన్ని (                )

440. కోళ్ళ. పాలెం. అవనిగడ్డ పక్షిసూచి.

కోడి - కోళ్ళు - అ = కోళ్ళ.

441. కౌత. వరం గుడ్లవల్లేరు సంఘటనాసూచి.

"కవ్వు = కబళించు ; అపహరించు-

కేవృతే < కవృతి

కవృత: ఆక్రమింపబడిన ప్రాంతము, కబళింపబడిన లేదా జయింప-బడిన చోటు.

① 'కవృతరం చరిత్ర' లో తాళ్ళూరి మంగపతిరావుగారు దీని అసలురూపం కేతవరమని, ఇది గౌతమ వరం నుండి నిష్పన్నమైనదని చెప్పారు. గౌతమఋషి ద్వారా గాని లేదా ఊరిలోని గౌతమేశ్వర స్వామి ద్వారా గాని గ్రామానికి ఆ పేరు వచ్చిందని వారి ఊహ. ఈ గ్రామం 7వ శతాబ్ది నాటిదని వారు ఊహ చేశారు. దైవం పేరున వ్యవహరింపబడితే, 13వ శతాబ్దిలో రెడ్డిరాజులు గౌతమేశ్వరుని ప్రతిష్ఠించినట్లు శాసనాధారాలున్నాయి. అట్లే స్వాములు క్రీ.శ. 1477 లో ఈయబడినట్లు 'ఓక్స్' ఈనాము రిజిస్టర్' వల్ల తెలుస్తోంది. అయితే స్వామి ప్రతిష్ఠింప-బడటానికి పూర్వం ఆ ఊరి పేరేమిటన్నది ప్రశ్నార్థకమే.

② నాదధ్వని 'గ', శ్వాసధ్వని 'క', గా మారడం అసంభవం. దీని నిజనామం 'కేవృతే' వరం అని భావించాలి. సముద్రగుప్తుని అలహాబాద్ శాసనంలో కేతవరమే కేటూరకగా పేర్కొనబడిందని టి. మంగపతిరావుగారు చెప్పారు. అలహాబాద్ శాసన ప్రశంసలో కొండ ఉంది. అది ప్రస్తుతం కౌతవరంలో లేకపోవడం వలన కేటూరం కౌతర అని భావించడం అసమంజసం అని వారే మండ రామారావు పేర్కొన్నారు.

③ కంబోడియాలోని 'కౌథర' ఈ కౌతరానికి ప్రతిబింబమే-నని అందరూ అంగీకరించారు.

④ వెనుకటి జమీందారులు 'కౌతరం చాలవెన్ను' అని పేర్కొన్నారు. అక్కడ రెడ్లు కాపురముండేవారని కౌతరం చరిత్ర చెబుతోంది.

ఒకే పేరుతో రెండు గ్రామాలున్నప్పుడు సమీప గ్రామాన్ని విశేషణంగా చేర్చి పలకడం రివాజయింది. అయితే ఈ జిల్లాలో మరొక చాలవెన్ను లేదు. అంతేగాక చాలవెన్ను ప్రాముఖ్యతను కోల్పోయి కౌతరం మిగిలింది.

కౌత శబ్దం కవుత గా గానీ, కవుత కౌత గా గానీ మారేందుకు కవు - కౌ ల పర్యాయతయే కారణమని శబ్దరత్నాకరం లోని కవుగిలి - కౌగిలి, పదాల మధ్య పర్యాయత తెలుపుతోంది. దీనిని బట్టి సముద్రగుప్తుని దండయాత్రకు ముందు ఈ గ్రామనామం చాలవెన్ను అనీ, దండయాత్ర అనంతరం (ఈ గ్రామ సంహద్దుల్లో యుద్ధం జరగడం వల్ల) కౌతరం చాలవెన్ను అని వ్యవహరింప బడి ఉండొచ్చు. కాలక్రమేణా జనవ్యవహారంలో చాలవెన్ను లోపించి, కౌతరం మాత్రమే జనవ్యవహారంలో మిగిలిందని భావించవలసి ఉంటుంది.

442. కౌతేవారి. అగ్రహారం — జగ్గయ్యపేట. 'గ్రామపేరు' సూచి.

443. ఖండ్రిక : — గడ్డమణుగుకొండూరు, జనపద సూచి.

ఖండ్రిక = చిన్నపల్లె, పన్ను లేకుండా సుత్తకిచ్చిన భూఖండము.

444. గంగదేవి • పాడు: గంపలగూడెం, వ్యక్తినామసూచి.

445. గంగమ్మ వారి • పాలెం: గూడూరు , 'ఇంటిపేరు' సూచి.

446. గంగ • పల్లి : పమిడిముక్కల , వృక్ష సూచి.

గంగ — ఒకానొక రకం మొక్క (మాం.వృ.ప.కో-I)

447. గంగాధర • పురం: గుడివాడ , వ్యక్తినామసూచి.

448. గంగా • పురం : ముదినేపల్లి , వృక్ష సూచి.

చూ: 446 గంగ + ఆ > గంగా.

449. గంగినేని • పాలెం: జి. కొండూరు , వ్యక్తి నామసూచి.

గంగినేని < గంగి నాయుని < గంగి నాయుడు + ఇ

గంగినేని ఆ ప్రాంతానికి నూజివీడు పాలకుల ప్రతినిధి.

(నూజివీటి-అప్పరాయచరిత్ర; 48)

450. గంగివాని • మాలపల్లి: అవనిగడ్డ , వ్యక్తినామసూచి.

గంగివాని < గంగివాడు + ఇ (వ్యక్తినామం)

మాల • పల్లి (కులసూచి)

451. గంగులపాడి • పాలెం: చల్లపల్లి , వ్యక్తినామసూచి.

గంగులవాడు + ఇ.

452. గంగులవారి • గుంట: కైకలూరు, 'ఇంటిపేరు' సూచి.

గంగులవారు + ఇ.

453. గంగూరు: పెనమలూరు, వృక్ష సూచి.

గంగ + ఊరు; ఈ ఊరికి గల మరో పేరు లంజలంక.

లంజ – ప్రవాహము.

454. గంజివాని • మాలపల్లి: మోపిదేవి , వ్యక్తినామసూచి.

గంజివాని < గంజివాడు + ఇ (వ్యక్తినామం)

మాల • పల్లి (కులసూచి)

455. గంటాలమ్మ • పాలెం: మచిలీపట్నం , గ్రామదేవతాసూచి.

గంటాలు + అమ్మ.

456. గంటాలమ్మ. పాలెం: గూడూరు, గ్రామదేవతా సూచి.

గంటాలు + అమ్మ.

457. గంటాలవారి. పాలెం: మచిలీపట్నం, 'ఇంటిపేరు' సూచి.

458. గంటాలవారి. పాలెం: నందివాడ, 'ఇంటిపేరు' సూచి.

459. గండ్రం. : గూడూరు, సైనిక సూచి.

గండ్రం < గండ. వరం; గండ < గండడు = శూరుడు, సైనికుడు

460. గండ్రాయి : జగ్గయ్యపేట, పరిమాణ సూచి.

గండు - పెద్ద, పర్వతము.

గండు + రాయి > గండ్రాయి - పెద్ద శిల.

461. గండి. కుంట : ఉయ్యూరు, జలమార్గ సూచి.

గండి: సందు, కొండల నడుమ రంధ్రము, బిలము, నీళ్ళు అధికముగా వచ్చుటచేత తెగిన చెరువు కట్ట.

462. గండే. పల్లి: కంచికచర్ల, పరిమాణ సూచి.

గండు + ఎ చూ: 460

463. గండే. పూడి : నందివాడ, పరిమాణ సూచి.

గండే - చూ: 462

464. గండే. పూండి : నందిగామ, పరిమాణ సూచి.

గండే - చూ: 462

465. గంధి వారి. పాలెం : జి. కొండూరు, 'ఇంటిపేరు' సూచి.

466. గంపల. గూడెం : గంపలగూడెం, వృక్ష సూచి.

గంపల అనేది గంపపై బహువచనం కాదు. శల్లమే గంపల, విస్తళ్ళ, కంచల అనే గ్రామాలున్నాయి. ఇందలి 'అల' ప్రాకే గడ్డికి సంకేతం కావచ్చును. గంప: ఒకరకం మొక్క

(బాలగంగాధరరావు. వై.; 1995: 61)

467. గడ్డి. మణుగు: జి. కొండూరు. భూ సూచి.

గడ్డ - ఎత్తైన భూమి. జలప్రవాహాలకు ఆనుకుని ఉన్న ఎత్తైన భూమికి కూడా 'గడ్డ' పేరై గడ్డ అని వ్యవహారం. (మూ.వృష్టక)
మరుగు < మడుగు = పల్లపు నీటి ప్రదేశము.

468. గడ్డమరుగు. కొండూరు: జి. కొండూరు, గ్రామనామసూచి.
గడ్డమఱుగు - చూ: 467
కొండ. ఊరు. (పర్వత సూచి).

469. గణపవరం : పైలవరం , వ్యక్తి నామసూచి.
కాకతీయ గణపతిదేవుని పేరున వెలసి ఉండవచ్చును. విజయ యాత్రా చిహ్నాలుగా గ్రామాలు నిర్మించి, పాత గ్రామాలకు తమ పేర్లు పెట్టుట, వాటిని తమ రాజ్య సరిహద్దులుగా పరిగణించటం మనకు కనబడుతుంది. వీరి పాలనా కాలంలోనే ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది.

470. గణపేశ్వరము : నాగాయలంక , వ్యక్తినామ సూచి.
పెదదీవిపురము దీనికి నామాంతరము. కాకతీయుల కాలంలో నెలకొల్పబడిన గణపేశ్వర స్వామి ఆలయము వలన ఈ గ్రామమునకా పేరు వచ్చినదని ఊహించుటకు పై పూర్వనామమే ఆధారము. (కృష్ణా గెజిటీర్- పుట: 229)
శా.రూ:-1 "కృష్ణాబ్ధి సంగమమునందు పొడవైన పెదదీవి పురమునందు గణపతీశ్వర దేవునకు - - - - -"...
గణపేశ్వరం. — దక్షి.భా. కృష్ణాజిల్లా: 952, S.I.I- IV

471. గన్నవరం : మండవల్లి , వ్యక్తినామ సూచి.
కాకతీయ మంత్రి, సేనానుల్లో పేరెన్నికగన్న పెద్ద గన్నయమంత్రి కొలని సోమప్రధాని కుమారుడు మనుమ గన్నయల పేరున గన్నవరం వచ్చి ఉండవచ్చు. (దత్తాత్రేయశర్మ. ఎ.ఏ.; 1988: 169)

472. గన్నవరం : గన్నవరం. , వ్యక్తినామసూచి.

చూ: 28.

ఇది గన్నవరం కాదు, గనివారం అని మరొక అభిప్రాయము. ఏదైనా చెరువు నుండి తీయబడిన కాలువను గనిమ అంటారు. దాని కింద సాగు అయ్యే భూమిని గనివారం అంటారు. పురుషోత్తమ పట్నం చెరువు నుండి నరసింహపురంకు తీయబడిన కాలువ కింద సాగు అయ్యే భూమిని కలిగి ఉండడం వల్ల గనివారం అయింది. బాలగంగాధరరావు. పై; 1995 : 60.

473 గని ఆత్మకూరు. : కంచికచర్ల, జలప్రవాహసూచి.

గని < గనిమ. చూ: 472

ఆత్మూకూరు < ఆత్మకూరు : చూ: 82.

474. గమళ్ళ. పాలెం : పామర్రు, కులసూచి.

గమళ్ళ < గవళ్ళు < గవండ్లు – కల్లు తీయుట వృత్తిగా కలవారు. [సూ.ని.]

475. గరిక. పర్రు. : తోట్లవల్లూరు, తృణనామసూచి.

గరిక – ఒక రకం గడ్డి మొక్క, నేలబారున అల్లుకు పోతుంది. Cynodon, dactlonpers.

476. గరికపాటివారి. కండ్రిక : అగిరిపల్లి, 'ఇంటిపేరు'సూచి.

'గరికపాటి' ఇంటి పేరు గల కుటుంబానికి ఈ గ్రామం ఏ పన్ను లేకుండా అగ్రహారంగా సర్వహక్కులతో నూజివీటి ప్రభువులచేత దానమీయబడినదని స్థానికుల కథనం.

477. గరిక. పాడు : జగ్గయ్యపేట, తృణనామసూచి

చూ: 475

478. గరిసె. పూడి. : కృత్తివెన్ను, సామాన్యనామసూచి.

గరిసెలు – గాదెలు, పాతాకలు.

గరిసె – గాదె, ఒకానొక ధాన్యపు కొలత, ఇరువందల కుంచముల పరిమాణము(సం) గంజికః (శరు)

479. గరువు. : గూడూరు, భూసూచి.
గరువు. = సువర్ణని గులక వేక ఇసుక కలసిన నేల (మాం.వృ.కో.)

480. గరువు. మాలపల్లి: నాగాయలంక, భూసూచి.
గరువు - చూ: 479; మాల. పల్లి (కుల సూచి)

481. గవళ్ళు. గూడెం (ఘంటసాల-వారు) ఘంటసాల, కులసూచి.
చూ: 474

482. గవళ్ళు. గూడెం (బార్లపూడి-వారు) ఘంటసాల, కులసూచి.

483. గవళ్ళు. గూడెం : డింపిడేవి, కులసూచి.

484. గవళ్ళు. పాలెం : పెదపారుపూడి, కులసూచి.

485. గవళ్ళు. పాలెం. : పామర్రు, కులసూచి.

486. గవళ్ళు. పాలెం : నాగాయలంక, కులసూచి.

487. గవళ్ళు. పాలెం : చల్లపల్లి, కులసూచి.

488. గవళ్ళు. పాలెం. : మచిలీపట్నం, కులసూచి.

489. గాంధీ. క్షేత్రం : పామర్రు, వ్యక్తినామసూచి.
ఇది గాంధీ ఆశయాలకను గుణంగా శ్రీ ఎర్నేని. సుబ్రహ్మణ్యం గారిచే (సాధు సుబ్రహ్మణ్యం) సత్యాగ్రహ ఆశ్రమంగా 1930 ప్రాంతాల్లో నెలకొల్పబడింది. స్వాతంత్ర్యానంతరం గాంధేయ పద్ధతుల్లో ఉపాధ్యాయ-శిక్షణా పాఠశాలగా కొన్నాళ్ళు నడుపబడింది. దీనినే గాంధీ ఆశ్రమం-అంటారు.

490. గాంధీ. నగరం : గూడూరు, వ్యక్తి నామసూచి.
ఈ ఊరిని గాంధీ ఆశ్రమం అని కూడా వ్యవహరిస్తారు.

491. గాది. పూడి : గుళ్లపల్లేరు, సామాన్యనామసూచి.
గాది - ధాన్యాన్ని నిలువ చేసే కొట్టు.

492. గాజుల. తాళ్ళపాలెం : అవనిగడ్డ, వృత్తి సూచి.
గాజులు తయారు చేసే వృత్తి వారున్నారు. 'గాజుల [illegible]రిపాలెంకు

కివారు గ్రామం.

493. గాజుల. పాడు : ఉంగుటూరు , వృత్తి సూచి.

గాజులు తయారు చేసే వృత్తి వారు ఎక్కువగా ఉన్న గ్రామం.

494. గాజుల వారి. పాలెం : అవనిగడ్డ , 'ఇంటిపేరు' సూచి.

ఇది వేకనూరు శివారు. గాజుల తయారీ దారులకు వృత్తి నామమే ఇంటి పేరుగా వ్యవహరించబడుతోంది.

495. గాదె వారి. గూడెం : గంపలగూడెం , 'ఇంటిపేరు' సూచి.

496. గానుగ. పాడు : తిరువూరు , వృక్ష సూచి.

గానుగ — ఇది ఒక రకపు మొక్క. దీనిపప్పును వైద్యానికి ఉపయోగిస్తారు.

497. గాబు = : కోడూరు , తృణ నామ సూచి.

ఇది తృణ విశేషము. ఇది నల్లరేగడి నేలల్లోను, మాగాణి లోని గట్ల మీద ఎక్కువగా పెంపొందుతుంది. భూమిలో తల్లుకు పోయి, కణుపుల దగ్గర పైకి ఎత్తుగా లేగగా ఉంటుంది. మోకాటి ఎత్తు వరకు పెరుగుతుంది. (మాం.వృ.ప.కో-I)

498. గాయం. పాడు : పెడన , అస్పష్టం.

499. గార . పాడు : ఉంగుటూరు , వృక్ష సూచి.

గార = ఒక రకం చెట్టు. నల్ల రేగడి నేలలో 20 అడుగుల ఎత్తు వరకు ఎదిగే కంచె మొక్క.

Balanites aegyptica (మాం.వృ.ప.కో-I)

500. గార్ల. గుంట : బంటుమిల్లి , వృక్ష సూచి.

గార్ + లు + అ > గార్ల · చూ · 499

ప్రాచీనాంధ్ర శాసనాలలో 'గారలగుట్ట' అనే శాసన రూపానికి 'గార అంటే ఒక రకం చెట్టు' అని బూదరాజు రాధాకృష్ణ వివరించారు.

501. గాజ్జ. దిబ్బ : మచిలీపట్నం , వృక్ష సూచి.
గాజ్జ - చూ: 499, 500

502. గిరి. పురం : మచిలీపట్నం , వృక్ష సూచి.
గిరి - కొండ, అచ్చనగాయలు (శ.ర.)
అచ్చనగాయల వృక్షాలు విరివిగా పెరిగే ప్రదేశంలో ఈ గ్రామం ఏర్పడింది.

503. గిలకల. గండి : ఘంటసాల , సామాన్యనామసూచి.
గిలకలు + అ > గిలకల. = నీరు తోడుటకు ఉపయోగించుసాధనం.

504. గుంటు. కోడూరు : గుడివాడ , జలసూచి.
గుంటు - జలాశయము, జారుడు (సూ.ని)
పూర్వం ఈ నాడు గ్రామం. పాదిమోటూరు భాగానికి ప్రక్కన గలగ్రామం.
కోడు + ఊరు (ఉదాహృత సూచి)

505. గుంటూరు . పల్లి : ఇబ్రహీంపట్నం , జలసూచి.
గుంటూరు < గుంటు + ఊరు చూ: 504

506. గుండు. పాలెం : మచిలీపట్నం , సామాన్యనామసూచి.
ఈ ప్రాంతంలో బ్రిటీషు వారు తమ పాలనాకాలంలో పెద్ద శిలలను దళ స్థావరాన్ని ఏర్పరచడం వల్ల గుండు పాలెం అని వ్యవహరింపబడుతోంది.

507. గుండుబోయిన. పాలెం : జగ్గయ్యపేట , వ్యక్తి నామసూచి.
<గుండు బోయుడు + ఇ ; బోయుడు మొదట అధికార/పదవి సూచిగా ఉండి తర్వాతి కాలంలో వ్యక్తి నామాంత్యంగా కులనామాంత్యంగా వ్యవహారంలో కనబడుతోంది.

508. గుర్రాజు. పాలెం : జి. కొండూరు , వ్యక్తి నామసూచి.
గురు + రాజు > గుర్రాజు.

509. గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ,

గుడ్ల < గూళ్ల < గూడు + లు + అ = ఆకు గుడిసె, పక్షిగూడు 'గూళ్ల వల్లూరు' - అని పూర్వం వ్యవహరించే వారని ప్రజలు చెప్తారు. రైల్వే స్టేషన్ లోని ఉత్తరపు వైపున గల బోర్డు మీద గూళ్ళ వల్లూరు అని స్పష్టా స్పష్టంగా కనిపిస్తున్నది. దానిపై గుడ్లవల్లేరు అని వ్రాయబడి ఉంది. దీన్నిబట్టి గూళ్ళ వల్లూరు, గుళ్ళ వల్లూరు అనేవి పర్యాయ నామాలని తెలుస్తోంది. చుట్టు పక్కల 'వల్లేరు' అంతంగా మరో గ్రామం కనబడదు. కృష్ణా నదీ తీరంలో (ఉయ్యూరు సమీపంలో) వల్లూరు, కోట వల్లూరు సామ్యం వల్ల ఏర్పడ్డ కారణం గూళ్ళ/వల్లూరని వ్యవహారంలోకి వచ్చింది. 'వల్లూరు' జన వ్యవహారంలో 'వల్లేరు'గా మారింది.

510. గుడ్లవల్లేరు. లాకు. గుడ్లవల్లేరు గ్రామనామ సూచి.

గుడ్లవల్లేరు సానుకొని వెళ్ళే పెద్ద పంట కాలువపై ఉన్న లాకుకి రెండు వైపులా విస్తృత జనావాసానికి ఈ పేరు వచ్చింది.

511. గుడి.పాలెం: నాట్రాయి : నివాస సూచి.

గుడి = దేవాలయం, ఇల్లు, గుడిసె, గ్రామ చావడి.
గుడి గ్రామనామ ద్వితీయావయవంగా కూడా వ్యవహారం.
ఉదా:- బోరగుడి వగైరా ప్రథమ, ద్వితీయావయవాల్లో 'గుడి' కడప జిల్లా గ్రామనామాల్లో కనబడుతోంది.

512. గుడి.మెట్ల: చందర్లపాడు నివాస సూచి.

గుడి - చూ: 511.

513. గుడిమెట్ల.పాలెం. చందర్లపాడు గ్రామనామ సూచి.

గుడిమెట్ల (నివాస సూచి) చూ: 68.

514. గుడివాక వారి.పాలెం : అవనిగడ్డ , 'పింగళిపేట' సూచి

515. గుడి.వాడు : గుడివాడు , సహజప్రవాహసూచి.

గుడి < గుత్తి < గుద్ర < గుద్రు < గుద్రు < కుద్రి.

గుద్రు < కుద్రి (కన్నడ) < కుదిర.

— Settlement, (పట్టణవాసం.)

— Low land, (పల్లపు భూమి.)

— The bad of stream, (సహజ ప్రవాహం)

Kittle — D.E.D.

ఈ ప్రాంతంలో సహజ ప్రవాహాలయిన పుల్లేరు, రామితేరు బుడమేరు, గండికోడు, చంద్ర కాలువలు ఉన్నాయి.

శాసనాధారాలు!—

① గుద్రవాటి, 17 ఉప్పటూరు, 19 లుక్కాపల్లి, 28 అంగలూరు, వెలచ్చూరు, బవిరిపలు, 29 " (శ.సం 844-88 ; 40 ఇందులో ప్రాచీనాంధ్ర శాసనాలు)

② " గుద్దవాది వాస్తవ్య ------ (ద్రాక్షారామం. యూర్పు గోదావరి జిల్లా (శ.సం 1098)

③ గుద్రాకముననకు వెలనాంటికి సధికారిగ్గాన్న గుడివాడమత్స్య భోగియలుండు ------ 26,27 of గుడివాడ " 211, శా.శ. (శ.సం. 1158) 29 పంక్తి గుడివాడ సోమేశ్వర ధర్మపురి S.I.I. — VoL-V.

④ పల్లి స్థలవాసానికి భమ్యుర్వేగాను, గుడివాడ కుంభేశ్వర శ్రీ మహాదేవరకు 6,7 of 216 of గుడివాడ — (శ.సం 1162) శా.శ. of S.II. — V.

ఈ ప్రాంతంలో గుడు వెక్కువ కావటం వల్ల గుడివాడ అని వ్యవహరింపబడుతోందని ఊహ.

శిథిలావస్థకు చేరిన బౌద్ధమత ఆరామాలపై గుడుల నిర్మాణం సాగించినందువల్ల గుడివాడ ఏర్పడిందని ఒక ఊహ.

బౌద్ధ మతంలో స్త్రీల ప్రవేశంతో భోగలాలసత్వం పెరిగి బౌద్ధారామాలు, వ్యభిచార గృహాలుగా మారినాయి. అందువల్ల ఇది లింగవాడ అని పిలువబడేదని స్థానికుల

కథనం. నేటికీ పాటి దిబ్బలు (బౌద్ధారామాల ప్రాంతం) ఉన్న
చోటుని 'లంజదిబ్బ'లని స్థానికంగా వ్యవహారముంది.
పై ఆధారాలు, శాసన సాక్ష్యాలను బట్టి చూస్తే ఇది
మొదట బౌద్ధ భిక్షుకాధారంగా గుడ్రవారా, గుధ్రవాడ్రి గుడ్ర
వాడి అని పిలువబడి భాషలోని పదాలకు జన వ్యవహా
రంలో వచ్చే అర్థసంకోచ, వ్యాకోచాల వల్ల నీచార్థం
గా భావించి 'గుడివాడు'గా మార్పు ఉండవచ్చునని భావించ
వచ్చు. అనంతర కాలంలో వైదిక మత ప్రాబల్య దశలో
గుడుల నిర్మాణాల తోడూ ఎక్కువగా సాగి ఉంటుందని ఊహ.

516 గుణదల : విజయవాడ (పట్టణం) వృక్షసూచి.
శా.రూ:- గుఁడుందల--24, 773 ; S.I.I- IV
పో.చూ:- ఇబ్బందల, ఎనమదల, గుమ్మడిదల మొ॥ వాటితో
పోల్చి చూసినప్పుడు ఇది వృక్షసూచిగా బోధపడుతుంది.
గుణదల పూర్వరూపం గుణ్ణుందల. శాసనంలో
అనుస్వారానికి పూర్వం 'డ' కారం ఉండగా డ/ణల
పర్యాయంవల్ల (గుణ్ణుందల) డకార స్థానంలో 'ణ'
కారం వచ్చింది. (బాలగంగాధరరావు.వై ; 1995 : 62); (దీపిక
-అచ్చుతవియు వర్ణ పరిచ్ఛేద వివరణ ; డా॥ N.శాస్త్రి ; 1997: 92)

517. గుణ్ణారాం. పాలెం : చందర్లపాడు , 'ఇంటిపేరు'సూచి

518 గున్న చింతల. పాడు : ఎ. కొండూరు , వృక్షసూచి.
గున్న. చింతల
గున్న - గుబురుగా పెరిగిన లేత మొక్క.
చింతల < చింత + లు + అ - చింతచెట్లు.

519. గున్న. మాలపల్లి : నాగాయలంక , పరిమాణసూచి.
గున్న + డు > గున్ని - చిన్నది ? మాల.పల్లి (కులసూచి)

520. గుమ్మడి·దుర్రు : పెనుగంచిప్రోలు, వృక్షసూచి.
గుమ్మడి – పెరటి దొడ్లలో, మెట్టు పొలాల్లోను నేలను అనుకొని పొడుగా పెరిగే తీగ పైరు. (మాం·వృ·ప·కో–I)
'చాతకవి' వాళ్ళలా ఇంటి పేరుగా ఉంది. C.T.S.I–2.

521. గుమ్మన·పూడి : మండవల్లి, అస్పష్టం.

522. గుమ్మల·పాడు : పామర్రు, సామాన్యనామసూచి
గుమ్మ+లు+అ > గుమ్మల ; గుమ్మ – గాదె. (శ·ర·)

523. గురజ : ముదినేపల్లి, వృక్షసూచి.
గురిజ – గురిజచెట్టు, గురివింద.
గురుజ – ఒక రకపు తురాయి చెట్టు (ఊత్తుండి) (శ·ర·)
గురజ < గురుజ.
శా·రూ:- గురుంజ ; తెల్గు·సంచిక – పుట 45.

524. గురజాడ : పమిడిముక్కల, వృక్షసూచి.
గురజ·ఆడ చూ: 523

525. గురవాయి·పాలెం : కవిడింటి, వ్యక్తినామసూచి.
< గురవాయి < గురవయ్య < గురువు+అయ్య.

526. గుర్రాల్లంక : పమిడిముక్కల, జంతుసూచి.
గుర్రాల·లంక < గుర్రాలు+అ.

527. గురిజే·పల్లి : గూడూరు, వృక్షసూచి.
గురిజ : 523

528. గురివింద·గుంట : పెడన, వృక్షసూచి.
చూ: 523

529. గురివింద·గుంట : పెదపారుపూడి, వృక్షసూచి.
చూ: 523

530. గురివింద·పల్లి : లోట్లపల్లూరు, వృక్షసూచి
చూ: 52

531. గురువిష్ణు.పేట : విజయవాడ(పట్టణం) వ్యక్తినామ సూచి.

532. గుళ్ళల.మోద : నాగాయలంక, సామాన్యనామసూచి.

ఇది సముద్ర తీరం వెంబడి గ్రామం. సముద్రంలోని నత్తలు, పీతలు వగైరా జలచరాల గుల్లే కవచం. ఇవి అలలు పోటులకు ఒడ్డుకు చేరతాయి. అవి ఎక్కువగా గల చోటు ఏర్పడిన గ్రామం కావచ్చు.

మోద : గుంపు, సమూహము. ఇదినేటికి ఈ ప్రాంతంలో పూలు, తమలపాకుల లెక్కింపులో వాడబడుతోంది.

533. గుళ్ళ.పూడి : ముసునూరు , దేవాలయ సూచి.

గుడి + లు + అ > గుళ్ళ.

534. గూడు.పాడు : మొవ్వ , వృక్ష సూచి.

గూడ < గూడపాల = మామేన వారిబ(ఒకరకంచెట్టు)

తె.ర. (పోలూరాణి. తా.ప.; 1988 : 98)
అముద్రితం.

535. గూడ.వల్లి : విజయవాడ (గ్రామీణ) వృక్ష సూచి.

చూ : 534

536. గూడూరు : గూడూరు ; వృక్ష సూచి.

గూడ.ఊరు - చూ : 534

537. గూడూరు.పాడు : కలిదిండి , గ్రామ నామ సూచి.

గూడ.ఊరు : చూ : 534

538. గూడూరు.పాడు : ఇబ్రహీంపట్నం ; గ్రామనామ సూచి.

చూ : 537

539. గూడెం.మాధవ వరం : వీరులపాడు జనపద సూచి.

గూడెం : కొండ జాతి ప్రజలుండే ఏర్పడిన బోయ పల్లె ; మాధవ.వరం (వ్యక్తినామసూచి)

ఇందు గూడెం విశేష్యను తెలిపేది. మరొకటి చెరువు మాధవవరం.

540. గూడెం. మాధవవరం : జి. కొండూరు, జనపదసూచి.
చూ. 539

541. గొంగళ్ళ. ములాజి : నందివాడ, వృక్షసూచి.
గొంగలు + అ > గొంగళ్ళ > గొంగళ్ళ.
గొంగి – ఒక రకం ఆకెరువు – మాం. వృ. ప. కో-I.
గొంగడికాడు – పక్షి విశేషము (సూచి.; శ.ర.)
ఇది కొల్లేరు సరస్సుకు దగ్గరలోనున్న ప్రాంతం. వేసవి అనేక ఖండాల నుండి అనేక పక్షి జాతులు కొల్లేరు పరిసర ప్రాంతాలకు వలస రావడం, కొన్ని ఇక్కడనే స్థిరపడటం మనం చూడవచ్చు. అలా స్థిరపడ్డ గొంగడికాడు పక్షుల వలన ఈ గ్రామానికి ఆ పేరు వచ్చిందని ఊహించవచ్చు.

542. గొట్టు. ముక్కల : కంచికచర్ల, వృక్షసూచి.
గొట్టి – ఒక దినుసు గడ్డి, తవేరుతము (శాసనరూప సామ్యం చేత) గొట్టి + ఉ > గొట్టు. సంధి;
శా. రూ: గొట్టిప్రోలు (నందిగామ తాలూకా) మొదటి అమ్మరాజు (క్రీ. శ 922-35). మచిలీపట్నం శాసనం.
ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళం-I. 185)
ముక్కల – మునక, ఖండము.

543. గొడు. వత్రు : కంకిపాడు, వృక్షసూచి.
గొడు < గొడుతిచిప్ప – చిన్న కంచె మొక్క } మాం. వృ. ప. కో-I
గొండెలలం – ఒకరకపు కలుపు మొక్క
గొడసాల – దేవగంధ; గొడుగు గడ్డి ; గడ్డికామంచి. (ఆం.వా.)

544. గొడుగువారి. గూడెం : నూజివీడు, ఇంటిపేరు సూచి.

545. గొడుగు. పేట : మచిలీపట్నం, సంఘటనా సూచి.
మచిలీపట్నంలోని రాజుపేటకు దగ్గరలో ఒకప్పుడు ధరణికోట త్రిభువన త్రిలోచన పల్లవునకు గౌరవ సూచకంగా

పెచ్చుటుకు వచ్చినప్పుడు గొడుగులు పట్టినారని అందుచే ఆ ప్రదేశమునకు గొడుగుపేట' అను పేరు కలిగెననియు చెప్పుదురు. — దత్తాత్రేయశర్మ. వి.వి ; 1988 ; 174)

546. గొల్ల. గూడెం — మచిలీపట్నం , కులసూచి.

గొల్ల < గొర్రెల కాపరులు, గోపాలకులు (గొల్లవారు.

ప్రాకృతం ..గోలల, (సం): గోపాల — C.D.I.L- 4293.

547. గొల్ల. గూడెం : పెడన , కులసూచి

548. గొల్ల. గూడెం : గుడివాడ , కులసూచి.

549. గొల్ల. గూడెం : కృత్తివెన్ను , కులసూచి.

550. గొల్ల. గూడెం (భాట్లపెనుమర్రు) భాట్రాజు , కులసూచి.

551. గొల్ల. గూడెం (పర్వతాపురంశివారు) భాట్రాజు , " "

552. గొల్ల. గూడెం : ముదినేపల్లి , " "

553. గొల్ల. గూడెం : మండవల్లి , " "

554. గొల్ల. గూడెం : పామర్రు , " "

పామర్రు మండల గ్రామాన్ని "ఉరందవ దిబ్బ" అని కూడా అంటారు.

555. గొల్లన. పల్లి : గన్నవరం , వ్యక్తినామసూచి.

గొల్లన < గొల్ల+అన్న+అ చూ : 103.

556 గొల్ల. పల్లి : నూజివీడు , కులసూచి-

ఈ గ్రామము శిలాశాసనోక్తమైన "యదుపురము' నేడు "గొల్లపల్లి' గా (నూజివీడు తాలూకా) వ్యవహరింపబడుతోంది. — కృష్ణా గెజిటీర్ - 237.

చూ : 103.

557. గొల్ల. పాలెం (శి.గ్రా చిన్నపురం) మచిలీపట్నం , కులసూచి

558 గొల్ల. పాలెం (శి.గ్రా తరకటూరు) మచిలీపట్నం , " "

559. గొల్ల - పాలెం (భైరవపట్నం) మండవల్లి కులసూచి
560. గొల్ల - పాలెం (పులపర్రు) మండవల్లి " "
561. గొల్ల - పాలెం : పెనుపిడేవి " "
562. గొల్ల - పాలెం : నాగాయలంక " "
563. గొల్ల - పాలెం : కోడూరు " "
564. గొల్ల - పాలెం : చల్లపల్లి " "
565. గొల్ల - పాలెం : ఘంటసాల " "
566. గొల్ల - పాలెం : పామర్రు " "
567. గొల్ల - పాలెం : గుడివాడ " "
568. గొల్ల - పూడి : విజయవాడ (గ్రామీణ) " "
చూ : 546
569. గొల్ల - మండల : ఎ. కొండూరు " "
570. గొల్ల - మండల : నాగాయలంక " "
చూ : 546
గొల్లలు పశువుల మందను కట్టిన చోటు కావచ్చు.
571. గొల్ల - మూడి : నందిగామ , కులసూచి
చూ : 546
572. గోకర్ణ(ము)ం : కైకలూరు , వ్యక్తినామసూచి.
వెలనాటి గొంక రాజులలో ఎవరైనా గోకర్ణపురం నామ కారకులై ఉండవచ్చని ఒక అభిప్రాయము.
— దత్తాత్రేయ శర్మ. ఐ.వి.; 1988 : 168)
గోకర్ణము - ప్రమథగణం, అడవిపంది (చంద్రశేఖరరెడ్డి
— (ఉగ్రాణం ; 1989 : 130)
573. గోకరాజు - పల్లి : వీరులపాడు , వ్యక్తినామసూచి.
చూ : 129. గోక < గొంక
574. గోక - వరం : మచిలీపట్నం , వ్యక్తినామసూచి.
గోక ÷ చూ : 573

575. గోకినం. పాడు : ముంజనేపల్లి, వ్యక్తినామసూచి.
గోక + ఇనం చూ: 130

576. గొగినేని. పాలెం : ఘంటసాల, వ్యక్తినామసూచి.
గొగినేని < గొగినాయని < గొగినాయుడు+ఇ.

577. గోగులం. పాడు : మంగునూరు, వృక్షసూచి.
గోగులం < గోగులము - ఎర్రని నేలల్లో మొలిచే కలుపు మొక్క (Chrysopogon montanus trin)

578. గోనె. పాడు : కైకలూరు, వృక్షసూచి.
< గోను + ఎ . > గోగు చెట్టు.

579. గోప. వరం : కైకలూరు, కులసూచి.
గోప < గోపాల (వేద) గోప < గోపి.
గోపాలకులనగా గొల్లలు. చూ: 546

580. గోప. వరం : మంగునూరు, కులసూచి.
చూ: 546, 579

581. గోపవరపు. గూడెం : గన్నవరం, గ్రామనామసూచి.
గోపవరము + గూడెం: (పుంపాళ్లిదేశము) చూ: 579

582. గోపాల. పురం : కలిదిండి, వృత్తిసూచి.
చూ: 579 గోపోషకులను గోపాలకులందురు

583. గోపాల. పురం : నందివాడ, వృత్తిసూచి.

584. గోపాల. పురం : ఆగిరిపల్లి, " "

585. గోపాల. పురం : ఉయ్యూరు, " "

586. గోపాల. పురం : ఎ. కొండూరు, " "

587. గోపినేని. పాలెం : వత్సవాయి, వ్యక్తినామసూచి
గోపినేని < గోపినాయని < గోపినాయుడు+ఇ

588. గోపువాని. పాలెం : పమిడిముక్కల, వ్యక్తినామసూచి.

గోపువాని < గోపువాడు + ఇ.
గోపుడు = గొల్లవాడు, రాజు, గోవుల కధిపతి, అనేక
గ్రామముల కధిపతి. (శ.ర.)

589. గోపువాని. పాలెం : మచిలీపట్నం, వ్యక్తినామసూచి.
చూ : 588

590. గోస. వీడు : గంపలగూడెం, సామాన్యనామసూచి.
గోస < గోసన - చాటించుట, గోల కలకలము,
జమీందారుల ప్రతినిధికి స్థావరము కావచ్చు.

591. గోసాల. : పెనమలూరు, సామాన్యనామసూచి.
గోసాల < గోశాల; శ.స. లో 12వ శతాబ్ది నుండి
ఈ దాన్ని కొల్లాయి పర్యాయపదను కలిగి ఉన్నాయి.
— శ్రీరామరాజు. నడుపల్లి : 1997. 130.

592. గౌడ. పాలెం : మచిలీపట్నం, కులసూచి.
గౌడ = కల్లు తీయుటం వృత్తిగా కలిగిన వారు.

593. గౌడ. పాలెం : పెడన, కులసూచి.
చూ : 592

594. గౌడు. పాలెం : చల్లపల్లి, కులసూచి.
చూ : 592

595. గౌర. పాలెం : విస్సన్నపేట, వృత్తిసూచి.
గౌర - బేహారి, వర్తకుడు.

596. గౌర. వరం : జగ్గయ్యపేట, వృత్తిసూచి.
చూ : 595

597. ఘంటా వాని. పాలెం : నందివాడ, ఇంటిపేరుసూచి
ఘంటా వాని < ఘంటా వాడు + ఇ.

598. ఘంటసాల : ఘంటసాల, మతసూచి

ప్రాకృత శాసనాలలో:- ① కంటుక సెల, కంటుకసాల.

ఇది కంటకశైలకు మారు రూపం. అంటే గాక నేటి ఘంటసాలకు మూల రూపంగా భావించవచ్చు. ఈ గ్రామాన్ని చేరి ఉన్న కొంత ప్రదేశానికి ఘంటకమైన పేరు ఇప్పటికీ వ్యవహారంలో వుంది." (బాలగంగాధరరావు.వై.; 1995 : 68)

② "... మనకు ధర్మువుగా ఘంటశాల యయ్య చోడ పాండ్య పురమున ........" (115, S.I.I.-Vol-IV)

③ "స్వస్తి సక వర్షంబులు 1079 సెంటి కార్తిక బహుల పంచాదశియు గురువారమున ఘంటశాలయైన చోడ పాండ్య పురమున శ్రీమదు విశ్వేశ్వర - ......"
(140, S.I.I. Vol-IV)

పై రెండు శాసనాధారాల్ని బట్టి కంటకసాల, ఘంటశాలగాను అలర్నాటి చోడ(ళ) పాండ్యపురముగాను నామాంతరము చెందినట్లు తెలియుచున్నది.

④ "స్వస్తిశ్రీ రాజ రాజ సంవత్సరములు 14 శాకా శక వర్షములు 1081 ......... ఘంటశాల యైన చోడ పాండ్య పురమున శ్రీ జలధీశ్వర మహాదేవరకు ........" 145, S.I.I.-Vol-IV.

ఇక్కడ జలధీశ్వరాలయముంది. జలధి-అంటే సముద్రం. పూర్వం సముద్రం ఇక్కడ వరకూ వుండేదని తెలుస్తోంది. కనుకనే జలధీశ్వరాలయం నిర్మింపబడింది. గుండేరు అనే పేరుతో ఒక ప్రవాహం దీని సంటే ప్రవహిస్తోంది. ఈ రెండువది భీమనది లేక భీమేరు పేరుతో సమతంలోనే ప్రవహిస్తోంది. కృష్ణ ప్రవాహ భాగాలైన ఈ రెండూ నేటి బందరు దగ్గర సముద్రంలో కలిసే వి. పిరపదన్ధానికి

కృష్ణానది ముఖద్వారం మారింది." (బాలగంగాధరరావు పై, 1995: 69)

క్రీ.శ. 13వ శతాబ్ది వరకు ఈ గ్రామం రేవుపట్టణంగా (ఓడరేవు) ఉండేదన్న విషయం, ఇక్కడ నుండి, గూడూరు రేవు నుండి బౌద్ధ ... నాగరికత విదేశాలలో వ్యాపించేదని సుప్రసిద్ధ ఫ్రెంచి చరిత్రకారుడు 'డూయాబ్రెయిల్' తన దక్కను పూర్వ చరిత్రలో వ్రాసిన రాతల్ని బట్టి తెలుస్తోంది.

సంస్కృతమున ఘంటకమనగా అశ్వమనియు, ఈ సందర్భమున సిద్ధార్థుని అశ్వమైన కంటకమును బోధించుచున్నదనియు ఆవిధముగా ఈ బౌద్ధక్షేత్రము సిద్ధార్థుని అశ్వము పేర వెలసినది. గా వచ్చునని ఒక అభిప్రాయము. (శాస్త్రి,మాటీటి. వెంకట సుబ్బయ్య: ఘంటసాల చరిత్ర ఎపిగ్రాఫియా ఇండికా వాల్యూం-II 1974: 112)

599. ఘంటసాల.పాలెం: ఘంటసాల , గ్రామనామ సూచి.
చూ: 598

600. చంద్ర.గూడెం: నైపులవరం , వృక్షసూచి.
చంద్ర = ఒక రకం గట్టి చెట్టు. ఇంటికి స్తంభాలుగా అడ్డదూలాలుగా ఉపయోగిస్తారు

601. చంద్ర.పల్లె : ఇస్సన్నపేట , వృక్షసూచి.
చూ: 600

602. చందర్ల.పాడు : చందర్లపాడు , సస్యసూచి.
చందరలు+అ = ఒక రకం పప్పు ధాన్యం.

603. చందో.పురం : నందిగామ , అస్పష్టం.

604. చంద్రాల : కృత్తివెన్ను , వృక్షసూచి.
చంద్రాల < చంద్రోలం < చందమామలం.

చందమామలం: చిన్నచిన్న మొగ్గలుగల మొక్కల్లో వెలిచి తీగల్లా పాకే చిన్న ఆకులు గల కలుపు మొక్క. -(మాం.వే.వ.కో-Vol-I)

605. చంద్రాల : గుడ్లవల్లేరు , వృక్ష సూచి.
చూ: 604

606. చంద్రాల : కైలవరం , వృక్ష సూచి.
చూ: 604

607. చలుకాయ : కైకలూరు , అస్పష్టం.

608. చిటూరు. పాలెం : గూడూరు , పార్శ్వపర్య సూచి.
చిటూరు > చేటూరు : సముద్ర తీరంలోని గ్రామాలలో చివరిది కావడం వల్ల "చిటూరు పాలెం" అని వ్యవహరింపబడుతోంది.

609. చట్టన్నవరం : వీరులపాడు , శిలా సూచి.
చట్టు + అన్నవరం. చట్టు - రాయి (ఒకరకపు బండ)
సుడికారం:- కీలి నీచడుపు చట్టు బండలు గాను.
అన్న. వరం (వ్యక్తి నామ సూచి) ఇక్కడ "చట్టు అన్నవరం" కు ఒనోగ్గొ శక్తి పరమైన విశేషణంగా చెప్పుకోవచ్చు.

610. చినుపల్లి పాలెం. గూడెం: గన్నవరం, 'ఇంటిపేరు' సూచి

611. చవను. బండ : కొమ్రాయి. శిలా సూచి.
చవను = సున్నమైన: ఇది బండ లేక రాతికి విశేషణంగా చెప్పుకోవచ్చు. ఇది యమునా ప్రదేశమున ఏర్పడిన గ్రామం. ఇది క్షేత్ర పర్యటనలో రుజువైన విషయం.

"ఇది వృక్ష సూచి యని మరొక అభిప్రాయము.
'చవను' లోని 'చ' దంత్యోచ్చారణ కలది. వృక్ష సంబంధి. చనువాల విత్తుల చెట్లు అంటే తెలియవచ్చు. చనుపాల, కొడిశపాల చెట్లకు ఆయుర్వేద వైద్యంలో మంచి ప్రసక్తి ఉంది. వీని విత్తులు నల్లగా, ఉలవలను పోలి ఉంటాయి."

— (బాలగంగాధర రావు. వై: 1995: 69)

612. చల్లగుండ్ల వారి. పాలెం : గంపలగూడెం, 'ఇంటిపేరు' సూచి.
చల్లగుండ్ల + అ > ఒక రకమైన శిలా విశేషం.

613. చల్లి. పల్లి : చేవపల్లి , వృక్ష సూచి.
చల్లి - ఒక రకం చెట్టు. శిసపూర్వా నామం దేవర తోట.
శాతవాహన, పల్లవుల కాలం నాటి శాసనముల, దేవర తోట
రాజధానులుగా విలసిల్లినాయి.

614. చవివేంద్రు. పాలెం : కంకిపాడు , సంఘటనా సూచి.
చవివేంద్ర < చలివేంద్రము = సంఘటనా రూపాలు.
కడప జిల్లా గ్రామనామాలు: 275

615. చవుటు. పల్లి : గుడివాడ , భూసూచి.
చవుట < చవుడు – సారములేని భూమి. (శ.ర.)
క్షార గుణము ఎక్కువ గల భూమి.
<u>శా.రూ</u>:- చవుటుపల్లి ; 218 (శ.సం: 1165)

616. చవుటు. పల్లి : వీరులపాడు , భూసూచి.
చూ: 615

617. చాకలి. పాలెం : పెదపారుపూడి, కులసూచి.
చాకలి – వస్త్రములు ఉతికి జీవించు వృత్తి యొక్క జాతి.

618. చాకలి. పాలెం : పామర్రు , కులసూచి.
చూ: 617

619. చాగంటి. పాడు : తోట్లవల్లూరు , వృక్ష సూచి.
చాగ – కదంబ వృక్షము.
చాగకన్న్ + లు

620. చాగంటి. పాడు : ఉంగుటూరు , వృక్ష సూచి.
చూ: 619

621. చాట్లవాని. పురం : పామర్రు , వ్యక్తి నామ సూచి.

622. చింత. కొల్లి : కొడూరు , వృక్ష సూచి.
కొలను > కొల్లు < కొల్లి – జలాశయము.

623. చింత · దిబ్బ: తోకూరు , వృక్ష సూచి.
624. చింతల · గుంట : గుడ్లవల్లేరు , వృక్ష సూచి.
చింత లు + అ > చింతల.
625. చింతల · పాడు : చండన్నపాడు , వృక్ష సూచి.
626. చింతల · పాడు : మరుపూరు , వృక్ష సూచి.
627. చింతల · పూడి : ముండ్లపల్లి , వృక్ష సూచి.
628. చింతల · చర్వు : గండుల గూడెం , వృక్ష సూచి.
629. దీనికి చింతల మూరక అను నామాంతరము కలదు.
630. చింతల · మర్రు : కలిదిండి , వృక్ష సూచి.
631. చింతల · మూరు : చల్లపల్లి , వృక్ష సూచి.
632. చింతల · మాలపల్లి : పెదపారుపూడి , వృక్ష సూచి.
మాల · పల్లి (కుల సూచి)
633. చింతల · పల్లి : ముసునూరు , వృక్ష సూచి.
634. చిక్కు · వరం : గన్నవరం , వృక్ష సూచి.
చిక్కు - ఒక చెట్టు , చిక్కనపు వక్క.
635. చికినాల : ఉంగుటూరు , వృక్ష సూచి
చికిన · ఆల -, చికిన = చికిని వక్కల మొక్క.
636. చికుళ్ళ · గూడెం : తిరువూరు , వృక్ష సూచి.
చిక్కుడు + లు + అ - ఒక రకపు తీగ మొక్క.
637. చిగురు · కోట : ముదినేపల్లి , భూ సూచి.
చిగురు - ఒక రకం మట్టి. [చిగురుమట్టి-అని వ్యవహారం]
చిగిరింత లేదా చికిలింత - ఒక రకం మొక్క (Setaria verticillata)
638. చిగురుటూరి వారి.పాలెం: గూడూరు , ఇంటి పేరు సూచి.
639. చిట్టి · పాడు : ఘాత్రాయి , పరిమాణ సూచి
<చిట్టి + అ - చిన్న
640. చిట్యాల : వత్సవాయి , పరిమాణ సూచి.
చిట్టి + ఆల + చూ: 639

ఆల < ఏల = మర్రిచెట్టు, కొండమర్రిచెట్టు.

641 చిట్టి.గూడూరు : గూడూరు , పరిమాణసూచి.

చిట్టి - చూ: 639

గూడ.ఊరు : (వృక్షసూచి)

642. చిట్టి.పాలెం : మచిలీపట్నం , పరిమాణసూచి.

643. చిట్టురుపు : ఘంటసాల , పరిమాణసూచి.

చిట్టి + ఉరుపు; ఊరుపు - ఇంటిపై కప్పునుంచి వాన నీరు కారుట, ఊరియుట. బహుశా ఇది జలసంబంధి కావచ్చు. "ఉరుపు < ఊరుపు అని భావించి ఊరు శబ్దము మీద పకారము చేరినది. ఇది ఇంగ్లీషు వారు తపాలా శాఖ వారి సౌలభ్యము కొరకు చేర్చిరని, ఈ తాలూకాలో ఇదే పేరుతో మరొక గ్రామము ఉండుట కారణమని తెలియుచున్నది."
(కృష్ణా డిస్ట్రిక్ట్ 1988:135 అముద్రితం)

644. చిట్టూరు : ఘంటసాల , పరిమాణసూచి.

చిట్టి + ఊరు. ;చూ: సంధి- . దివికిమల్లాయిచిట్టూరు అని నామాంతరము ఉంది.

645. చిత్రం : గుడ్లవల్లేరు , వృక్షసూచి.

చిత్రం < చిత్రము - గుమ్మడి, బుడమ, ఎలుకజెముడు, గుమ్మి, చిన్న పాపర (శ.ర.) చిత్రక అనేది కన్నడంలో ఒక రకం మొక్క (plumbaga zeylanica Linn)

646. చిత్తపూరు : భూత్రాయి , అస్పష్టము.

చిత్తము + ఊరు

647. చిన.కమ్మవారిపాలెం: నాగాయలంక, పరిమాణసూచి.

కమ్మవారి.పాలెం, కమ్మవారు+ఇ (కులసూచి)

648. చిన.కొామిర : గంపలగూడెం పరిమాణసూచి.

కామిర - అస్పష్టం.

649. చిన. కోటవారిపాలెం : విసన్నపేట , పరిమాణ సూచి.
కోటవారి. పాలెం (ఇంటిపేరు సూచి)

650. చిన. కోమర్రు : ముదినేపల్లి , పరిమాణ సూచి.
కోమ. అర్రు ; కోమ - గోపురము వలె పెరిగిన పుట్ట, అర్రు - సమీపము.

651. చిన. ప్రత్తిపాడు : ముదినేపల్లి , పరిమాణ సూచి.
ప్రత్తి. పాడు (వృక్ష సూచి)

652. చిన. పాలపర్రు : ముదినేపల్లి , పరిమాణ సూచి.
పాల. పర్రు (వృక్ష సూచి) పాల - ఒక రకం కంచె మొక్క.
పాలాకు - చల్ల నేలల్లో ఎక్కువగా పెరిగే గడ్డి మొక్క.
(మాం. వృ. వ. కో - I)

653. చిన. వింగాల : నందివాడ , పరిమాణ సూచి.
వింగ. ఆల (దేవతా సూచి)- పానవట్టము లేని శివమూర్తి.

654. చిన. విరివాడ : నందివాడ , పరిమాణ సూచి.
విరి. వాడ (పుష్ప సూచి) విరి - మల్లె, జాజి, పుష్పము.
ఇక్కడ పూలతోటలధికం.

655. చిన్న. ఆగిరిపల్లి : ఆగిరిపల్లి , పరిమాణ సూచి.
ఆగిరి. పల్లి (పర్వత సూచి)

656. చిన్న. ఆవుటపల్లి : గన్నవరం , పరిమాణ సూచి.
ఆవుట. పల్లి. (అస్పష్టం)

657. చిన్న. ఎరుకపాడు : గుడివాడ , పరిమాణ సూచి.
ఎరుక. పాడు (కుల సూచి)

658. చిన్న. ఏదుమూడి : కోడూరు , పరిమాణ సూచి.
ఏదు. మూడి ; ఏదు - ఒకానొక చెట్టు (ఆం. వా.)

659. చిన్న. కళ్ళేపల్లి : ఘంటసాల , పరిమాణ సూచి.
కళ్ళే. పల్లి (సముద్ర సూచి)

కడలి + లు > కడళ్ళు > కళ్ళు + ఏ + పల్లి > కళ్ళేపల్లి.
కడలి - సముద్రము; శాసనరూపాల్లో కడలుపల్లి అని ఉంది.

660\. చిన్న. కరగ్రహారం : మచిలీపట్నం, పరిమాణసూచి.
కర + అగ్రహారం (సరిహద్దుసూచి లేదా స్థలసూచి)

661\. చిన్న. కామనపూడి : ముదినేపల్లి, పరిమాణసూచి
కామన. పూడి (వ్యక్తినామసూచి)

662\. చిన. గుడిమోటు : కోడూరు, పరిమాణసూచి.
గుడి. మోటు (నివాససూచి)

663\. చిన. గాన్నూరు : గుడ్లవల్లేరు, పరిమాణసూచి.
గాన్న. ఊరు (అస్పష్టం)

664\. చిన. గొల్లపాలెం : కృత్తివెన్ను, పరిమాణసూచి
గొల్ల. పాలెం (కులసూచి)

665\. చిన. పారుపూడి : పెదపారుపూడి, పరిమాణసూచి.
పారు. పూడి (ప్రవాహసూచి) పారు - ప్రవహించు, పరుగెత్తు.
ఈ గ్రామం చంద్రయ్య కాలువను ఆనుకొని ఉంది.

666\. చిన. పుల్లపూడి : కలిదిండి, పరిమాణసూచి.
పుల్ల. పూడి (భూకొలమానసూచి) పుట్టి + లు + అ > పుల్ల
పుట్టి - 10 బస్తాల ధాన్యము పండు భూమి.

667\. చిన. పువిపాక : తోట్లవల్లూరు, పరిమాణసూచి.
పువి. పాక (వృక్షసూచి) ఒకరకం కంచెమొక్క(మాం.వృ.వ.కో)

668\. చిన్నం. పేట : చాత్రాయి, వ్యక్తినామసూచి.
చిన్నం < చిన్నమ్మ.

669\. చిన్న. మాచవరం : కోడూరు, పరిమాణసూచి.
మాచ. వరం. (వ్యక్తినామసూచి) మాచ < మాచల్దేవి.
కాకతీయ ప్రభువు ప్రతాపరుద్రుని ఉంపుడుకత్తె మాచల్దేవి పేరున ఏర్పడి ఉండవచ్చు.

670. చిన. మాలపల్లి : చల్లపల్లి , పరిమాణ సూచి.
మాల. పల్లి (కుల సూచి)

671. చిన. ముత్తేవి : మొవ్వ , పరిమాణ సూచి.
ముత్తేవి < ముక్తేవి < ముక్తి. దీవి - ముక్తి నిచ్చు దీవి అని జన నిరుక్తి. కృష్ణానది సముద్రంలో కలియు ప్రదేశాన నున్న ఈ దీవిలో ప్రాచీన కాలంలో అనేకమంది సాధు సంఘములు తపమాచరించి ముక్తిని పొందియున్నారని జన నిరుక్తి. అందు ఇది 'ముక్తి దీవి' అని పిలువబడేదని కాల క్రమంలో ముక్తేవి > ముత్తేవి గా వ్యవహరించబడుతోందని తెలియుచున్నది.

672. చిన. మోదుగు పల్లి. : ఘంటసాల , పరిమాణ సూచి.
మోదుగు. పల్లి (వృక్ష సూచి) - ఒక రకం చెట్టు.

673. చిన. యాదర : నాగాయలంక , పరిమాణ సూచి.
యాదర (సముద్ర తీర సూచి) ఇది సముద్రమునంటి ఉయున్న గ్రామం.

674. చిన. వాడుపల్లి : ముదినేపల్లి , పరిమాణ సూచి.
వాడు. పల్లి (జనపద సూచి) వాడ - ఇండ్ల వరుస, వీధి.

675. చిన్నవాని. గూడెం : గుడివాడ , వ్యక్తినామ సూచి
చిన్న వాడు + ఇ > చిన్నవాని.

676. చిన్నా. పురం : మచిలీపట్నం , పరిమాణ సూచి.
చిన్న + ఆ + పురం. > చిన్నాపురం.

677. చిరి. చింతల : గుడివాడ , పరిమాణ సూచి.
చింతల < చింత + లు + అ. (వృక్ష సూచి) మన వాడుక లోని చింత కాక మరొక రకమైన చింత కావచ్చు.
గొడుగు చింత, పులి చింత, మూగ చింత వంటిదే ఈ చిరిచింతగా భావించవచ్చు.

678. చిరి.వాడ : బాపులపాడు , పరిమాణ సూచి.
చిరు+ఇ > చిరి – చిన్న.

679. చిరు.వెళ్ల పాలెం : మచిలీపట్నం , పరిమాణ సూచి.
వెళ్ల.పాలం : (అస్పష్టం)

680. చిరు.వోలు : మోపిదేవి , పరిమాణ సూచి.
వోలు < ప్రోలు < పురం. (జనపద సూచి)

681. చిరు వోలు.లంక : మోపిదేవి , గ్రామనామ సూచి.

682. చిలక.మూడి : గుడివాడ , వృక్ష సూచి.
చిలకతోటకూరలో ఒక రకం, చిలకముక్కు పూల మొక్క.

683. చిలకల.పూడి : మచిలీపట్నం , వృక్ష సూచి.
చిలక+లు+అ > చిలకల – చూ: 682

684. చిలకల.పూడి : ఘంటసాల , వృక్ష సూచి.
చూ : 683

685. చిలకల.మూడి : ఘంటసాల , వృక్ష సూచి.
చూ : చిలక+లు+అ > చిలకల – చూ: 682

686. చిల్ల.కల్లు : జగ్గయ్యపేట , వృక్ష సూచి.
చిల్ల – కతకము అను వృక్ష విశేషము (శ.ర) చిల్లచెట్టు.

687. చిల్లబోయిన.పల్లి : ముసునూరు , వ్యక్తినామ సూచి.
చిల్లబోయుడు + ఇ > చిల్లబోయున > చిల్లబోయిన.

688. చిలుకూరి వారి.గూడెం : మైలవరం , ఇంటిపేరు సూచి.

689. చిలుకూరు : ఇబ్రహీంపట్నం, వృక్ష సూచి.
చిలుక – ఊరు ; చిలుక (వృక్ష సూచి) చూ: 682

690. చీకటి వాని.పాలెం : మచిలీపట్నం , వ్యక్తినామ సూచి.

691. చీపురు.గూడెం : చాట్రాయి , వృక్ష సూచి.
చీపురు – పూచికగడ్డి (పారకట్టు, సమ్మార్జని)

692. చీపురు వాని . పాలెం : విస్సన్నపేట, వ్యక్తి నామ సూచి
693. చీమల . పాడు : ఎ. కొండూరు, కీటక సూచి.
బూకటి, ఒకోయకు లాళ్లో ఇంటిపేరుగా కనిపిస్తోంది.
694. చెక్క . పల్లి : ముసునూరు, వృక్ష(భాగ) సూచి.
చెక్క – దారు భేదము, చెక్క, గడు, మాను నుండి తీసిన పలుచటి ముక్క.
695. చెన్నారావు . పాలెం : వీరులపాడు, వ్యక్తినామ సూచి.
696. చెన్నువాని . పురం : పామర్రు, వ్యక్తినామ సూచి.
697. చెన్ను . వరం. : గంపలగూడెం, వ్యక్తినామ సూచి.
చెన్ను > చెన్న + ఉ.
పో. చూ:- చెన్నుపల్లె, చెన్నూరు, చెన్నవరం – (కడప జిల్లా గ్రా.నా.)
698. చెన్నూరి వారి . పాలెం : పమిడిముక్కల, ఇంటిపేరు సూచి.
699. చెన్నూరు (చెన్ను . ఊరు.) : పెడన, వ్యక్తినామ సూచి
700. చెరుకు . మిల్లి : కృత్తివెన్ను, వృక్ష సూచి.
701. చెరువుకొమ్ము . పాలెం : నందిగామ, జల సూచి.
702. చెరువు . పల్లి : గుడ్లవల్లేరు, జల సూచి.
703. చెరువు . మాధవవరం : జి. కొండూరు, జల సూచి.
704. మాధవ . వరం (వ్యక్తి నామ సూచి)
చెవిటి . కల్లు : కంచికచర్ల, వృక్ష సూచి.
చెవిటి < చెవుడు + ఇ < చెముడు < జెముడు – ఒక వృక్ష విశేషము – సింహుండము దీని భేదములు ముళ్ళజెముడు.
705. చెవుటూరు : జి. కొండూరు, వృక్ష సూచి.
చెవిటి + ఊరు చూ: 704
706. చేవవాండ్ల . గూడెం : ఘంటసాల, ఇంటిపేరు సూచి.
707. చైతన్య . పురం : కలిదిండి, వ్యక్తినామ సూచి.

708. చాప్పర. మెట్ల : అగిరిపల్లి , వృక్ష సూచి.
చాప్పర < చొప్ప - జొన్న లోనగు వాని దంటు (గడ్డి) పశువుల మేత.

709. చోడ. వరం : పెడన , రాజవంశ సూచి.
చోళుల ప్రభావాన్ని తెలుపుతోంది. చోళవంశం పేరులో ఏర్పడింది.

710. చోడ. వరం : నాగాయలంక, రాజవంశ సూచి.
చూ : 709

711. చోడ. వరం : పెనమలూరు, రాజవంశ సూచి.
చూ : 709

712. చోరం. పూడి : బంటుమిల్లి, వ్యక్తి నామ సూచి.
చోరం < చోరమ్మ.

713. చోర. గుడి : పమిడిముక్కల, రాజవంశ సూచి.
చోర < చోడ < చోళ శబ్ద భవం.

714. చౌటు. పల్లి : తిరువూరు , భూసూచి.
చౌటు < చవుటు : చూ - 172

715. ఛాత్రాయి : ఛాత్రాయి , శిలా సూచి.
చాటు. రాయి ; ఛాటు < చాటు < చట్టు - చాపరాయి

716. ఛావలి. పాడు : మండవల్లి , స్థల సూచి.
ఛావలి < ఛావడి - కొలువుకూటము, మండపము.

717. ఛేగిరెడ్డి. పాడు : జి. కొండూరు , వ్యక్తినామ సూచి.

718. ఛేదుర్తి. పాడు : నందివాడ , అస్పష్టం.
ఛేదిక మర్రు > ఛేదుర్తి ; దుర్తి = త్రోవ, తెరువు (ప్రాచీనాంధ్ర శాసనాలు - బూదరాజు. రాధాకృష్ణ. ఛేది < చేది < చేడి.
ఛేడిం ఫా ఒకానొక వృక్ష విశేషము. (మామిడి లో ఇదొక రకం)

719. ఛేపూరు. పాలెం : ముదినేపల్లి , గ్రామనామ సూచి.

720. చేపూరు : ముదినేపల్లి , వృక్ష సూచి.
చేది. ఊరు ; చేది – చూ: 274.

721. జంగం. గూడెం. : నూజివీడు , మత సూచి.
జంగం < జంగమము – లింగధారులైనవాడు, శివుని పూజించు ఒక జాతివాడు. బసవ మహాను యాయులు – CTSI-II

722. జంగం. పాడు : పామర్రు , మత సూచి.
చూ: 721

723. జంగాల. పల్లి : మైలవరం , మత సూచి.
జంగము + లు > జంగములు > జంగాలు + అ > జంగాల.
చూ: 721

724. జంగాల. పాలెం : పెదపారుపూడి , మత సూచి
చూ: 721, 723

725. జక్కం. చర్ల : గూడూరు , వ్యక్తి నామ సూచి.
జక్కం < జక్కమ్మ < జక్క + అమ్మ < యక్ష (సం)
జక్కమ్మ – ఒక (గ్రామదేవత కావచ్చు).

726. జక్కం. పూడి : విజయవాడ (గ్రామీణ), వ్యక్తి నామ సూచి.
జక్కం – చూ: 725

727. జక్కుల. నెక్కలం : గన్నవరం. , కుల సూచి.
జక్కు + లు + అ – ఒక కులవారు, సంచార జీవనులు.
నెక్కలం . చూ: నక్కలకు ఆటపట్టైన ప్రదేశం.

728. జగన్నాథ. పురం : వీరులపాడు , వ్యక్తి నామ సూచి.

729. జగన్నాథ. పురం : కంకిపాడు , వ్యక్తి నామ సూచి.

730. జగన్నాథ. పురం : చాట్రాయి , వ్యక్తి నామ సూచి.

731. జగ్గయ్య. పేట : జగ్గయ్యపేట , వ్యక్తి నామ సూచి.
నేటి గుంటూరు జిల్లాలోని అమరావతి సంస్థానాధీశులలో అతి ప్రసిద్ధుడైన రాజా వాసిరెడ్డి.

వెంకటాద్రి నాయుడు తన తండ్రి పేర 'బేతవోలు'ను
'జగ్గయ్యపేట'గా మార్చినారు. అంతకు ముందు 1935
వరకు ఈ గ్రామం రెవిన్యూ రికార్డుల్లో 'బేతవోలు' అని
ఉంది. (సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం, 4వ సంపుటం, 1964:40.

732. జనార్థన . పురం : మైలవరం , వ్యక్తి నామసూచి.
జనార్థనుడు – విష్ణువుకి గల పేర్లలో ఒకటి.

733. జనార్థన . పురం : తిరువూరు , వ్యక్తి నామసూచి.

734. జనార్థన . పురం : నందివాడ , వ్యక్తి నామసూచి.
దీనికే "జొన్నపాడు" అని మరొక పేరు వ్యవహారంలో ఉంది.
ఇక్కడ విష్ణ్వాలయం లేదు. మునేటి ఒడ్డు మీద అనాది కాలం
నాటి శివాలయం ఒకటి ఉంది. ఈ ప్రాంతాన కాలువ
రాక పూర్వం వరి పండేది కాదని కొర్రలు జొన్నలు, ఎర్ర
జొన్నలు పండేవని గ్రామస్థులు చెపుతారు. వాటి పేరున
'జొన్నపాడు' వ్యవహరింపబడుతోంది.

735. జనార్థన . వరం : చాట్రాయి , వ్యక్తి నామసూచి.

736. జబ్బర్ల . పూడి : ఉయ్యూరు , వృక్ష సూచి.
జబ్బర్ల < జొబ్బర్ల

737. జమ్మి . వరం : వీరులపాడు , వృక్ష సూచి.
జమ్మి – ఒక వృక్ష విశేషము ఇంటి పైకప్పుకై
ఉపయోగిస్తారు.

738. జమీ . గొల్వేపల్లి : పామర్రు , పరిమాణసూచి.
గొలివే , గాలవె కద్దె (అం.వా). ఇదే తాలూకాలో
మరో గొలివే పల్లి కలదు. ఇది పైకి లేచిన స్థానంలో ఉండడం
వల్ల "మేడి గొల్వేపల్లి" అని వ్యవహరింపబడుతోంది.
జమీ < జమినే దారు – కొన్ని గ్రామములపై రాబడి

గల యధికారి. రాజునకు శిస్తు చెల్లించు ఒకానొక యధిపతి.
(ఆం.వా.) గొరిమె - ఒకరకం కంచెమొక్క (మాం.వృ.ప.కో)

గొరిపె < గొరిమె.

గొరిపె - తృణ ధాన్య విశేషము. (శ.ర.).

739. జమీ. దగ్గుమిల్లి : పామూరు, పరిపాలనాసూచి.

దగ్గు. మిల్లి - అస్పష్టం

దగ్గు < తగ్గు - కుంచించు. Low ground state of being Low.

740. జమీ. దింటకుర్రు : పెదపారుపూడి, పరిపాలనాసూచి.

దింట. కుర్రు - వృక్షసూచి.

దింట < దిండు - ఒకరకం చెట్టు పో.చూ:- దింటెన, గరికల్లి.

741. జమీ. నవేపోతవరం: ఇబ్రహీంపట్నం, పరిపాలనాసూచి.
నవ.పోత. వరం. కొత్త పోతురాజు పేరున ఏర్పడి యుండవచ్చు.

742. జమీ. మాచవరం : ఇబ్రహీంపట్నం, పరిపాలనాసూచి.
మాచ. వరం. - వ్యక్తినామసూచి.

743. జయంతి : వీరులపాడు, వృక్షసూచి.
జయంతి - తక్కలి మొక్క,

744. జయంతి. పురం : జగ్గయ్యపేట, వృక్షసూచి.

745. జయ. పురం : కోడూరు, వృక్షసూచి.
జయ = కలక, తక్కిలి, నెల్లి మొక్కలు (శ.ర.)

746. జయ. పురం. : భాట్రాయి, వృక్షసూచి.
చూ: 745

747. జయలక్ష్మీ. పురం : తిరువూరు, వ్యక్తినామసూచి.
అష్టలక్ష్మి దేవుల ఒకరి పేరు.

748 జిరుగు వారి. పాలెం : కోడూరు, 'ఇంటి పేరు' సూచి.

749 జాగరు. పాలెం : తోట్లవల్లూరు, 'ఇంటిపేరు' సూచి.

జాగర < జాగరము ; తెలుగు నాట ఒక ఇంటిపేరు.

జాగర + ఉ > జాగరు.

750. జాగీరు. పాలెం : కంకిపాడు, సామాన్య నామ సూచి.

జాగీరు – రాజులు బహుమానముగా ఇచ్చిన భూమి. దీనికే 'ఈనాం పాలెం' అనే నామాంతరముతో వ్యవహరిస్తారు. ఇది ప్రస్తుత నామానికంటే ముందే వ్యవహారంలో ఉంది.

751. జాన. పేట : కైకలూరు, వ్యక్తి నామ సూచి.

752. జానకీ. గూడెం : ముదినేపల్లి, వ్యక్తి నామ సూచి.

753. జార్జి. పేట : తొరగూరు, వ్యక్తి నామ సూచి.

జాన, జార్జిలు క్రైస్తవులలో వ్యక్తి నామాలుగా వ్యవహారంలో ఉంది.

754. జింక. పాలెం : నాగాయలంక, జంతు సూచి.

జింక – ఒక జాతి లేడి.

755. జింకల వారి. పాలెం : గంపలగూడెం, 'ఇంటి పేరు' సూచి.

756. జిల్లేరు : పెడన, వృక్ష సూచి.

757. జీల్గు. గుంట : జి. కొండూరు, వృక్ష సూచి.

జీల్గు < జీలు + లు + ఉ - తాటిజాతిలో ఒకరకం.

758. జువ్వి. వరం : పామర్రు, వృక్ష సూచి.

జొజ్జ < జొజ్జిగు = గుబురు (వృక్ష విశేషము)

బౌద్ధ > బౌద్ధ > బొద్ధ > జొజ్జ > జొజ్జి. శ. సం 1213లో గుడివాడ తాలూకాలోని జొజ్జవరము (బుద్ధవరము) నాగదేవుడు అనవేమపురమని పేరుంచి దానం చేశాడు.

(దత్తాత్రేయ శర్మ, పి.వి ; 1988 : 164)

జొజ్జేరు : వీరులపాడు వృక్ష సూచి.

[illegible]

జొజ్జు - చూ: 314

శా. రూ: (జు)జ్జూరు > జుజ్జూరు. దీని ప్రస్తావన మొదట అమ్మరాజు క్రీ.శ. 722-35 సం॥ల మధ్య వేయించిన మచిలీపట్నం శాసనములో ఉంది. (దత్తాత్రేయ శర్మ. పి.వి; 1988: 165)

759. జువ్వన. పూడి : పెదపారుపూడి, వృక్షసూచి.

పో. చూ: దిరిశెన, దింటెన.

జువ్వన నిఘంటువులలో కానరాదు. 'దుష్వెన కాయ చెట్టు' ఆంధ్రప్రదేశ్‌లో మందు మొక్కలు' అనే (గ్రంథంలో) పేర్కొబడ్డాయి. దీనినే తుత్తురు బెండ, పాపిడి కాయ (సం), అతిబాలా అని కూడా అంటారు. బహుశా ఇది జువ్వి చెట్టు కావచ్చు. జువ్వన < జువ్వెన < దుష్వెన. రావి, జువ్వి హోమ ద్రవ్యవిశేషాలు.

760. జువ్వినపూడి వారి. గూడెం : పామర్రు, 'ఇంటిపేరు' సూచి.

జువ్వన. పూడి (గ్రామనామ సూచి) జువ్వెన - చూ: 316

761. జువ్వల. పాలెం : పమిడిముక్కల, వృక్షసూచి.

జువ్వి + లు + అ > జువ్వల. చూ: 316

762. జూ. పూడి : ఇబ్రహీంపట్నం, వృక్షసూచి.

జూ < జువ్వ < జువ్వి.

గుంటూరు జిల్లా లోని 'జూలకల్లు', అనంతపురం జిల్లా 'జూలకంటి' వృక్షసూచులుగా పేర్కొబడ్డాయి కనుక వాటితో పోల్చి చూసినపుడు దీనిని వృక్షసూచిగా భావించవలసి ఉంది.

763. జేమ్స్. పేట : గుడ్లవల్లేరు, వ్యక్తినామసూచి.

క్రైస్తవుల్లో 'జేమ్స్' వ్యక్తి నామంగా కనబడుతోంది.

764. జొన్నల. గడ్డ : నందిగామ, వృక్షసూచి.

జొన్నల < జొన్నలు + అ - ఒక రకపు కంకి ధాన్యము.

765. జొన్నలవారి. పాలెం : మచిలీపట్నం, ఇంటిపేరుసూచి.

766. జొన్నలవారి. మోడు : గుడివాడ , ఇంటిపేరు సూచి.

767. జోగు. గూడెం : ఘంటసాల , కుల సూచి.

జోగు — ఒక కులం, జాతి, తెగ.

768. టెలిఫోన. నగర్ : నందివాడ , స్థల సూచి.

గుడివాడ శివారు ప్రాంతంలో టెలిఫోన్ శాఖవారు వస్తు సామగ్రి కోష్ఠాల్ని నిర్మించారు. అక్కడే మైక్రోవేవ్ స్టేషన ఉన్నది కాని ముఖ్య గృహ నిర్మాణాలు జరగడం వల్ల టెలిఫోన నగర అని వ్యవహరిస్తున్నారు.

769. టేకు. పల్లి : పామిడిదేవి , వృక్ష సూచి.

టేకు - టేకు చెట్టు (Tectona grandis) వస్తు సామగ్రి తయారీకి, గృహోపకరణాల తయారీకి ఈ వృక్షాలు ఉపయోగంలో ఉన్నాయి.

770. టేకుల. పల్లి : తిరువూరు , వృక్ష సూచి.

టేకులు + అ > టేకుల - సూ: 326.

771. డేగల. పాలెం : నాగాయలంక , పక్షి సూచి.

డేగలు + అ > డేగల ; డేగ — గద్దలలో ఒక రకం. సాధారణ పక్షుల్ని, తొండలు వంటి చిన్న జంతువుల్ని వేటాడే పక్షి. ఇది ఇంటిపేరుగా కూడా కనబడుతోంది.

<u>శా. రూ</u> :- డేంగల వేతపూడి.

772. తోకి. పర్రు : గుడ్లవల్లేరు , స్థల సూచి.

తొంకు - ఎండు, ఇంకు (శ.ర.) మాపిళ్ళ కోడు, పుల్లేరుల మధ్య భూభాగంలో ఈ గ్రామం ఏర్పడింది.

<u>శా. రూ</u> :- తొంకపర్రు. - 501; S.I.I. - X

తోకపర్రు, తోగపర్రు అను రూపాలలో ఇంటిపేరుగా ఉంది.

773. తంబలం.పాడు : పెదపారుపూడి , వృత్తి సూచి.
తమ్మలం < తంబలం
తమ్మళి < తమ్మలం - శివార్చన చేసి జీవించు వారు.

వి.చూ:- తంబళ్ళ. ఈనాం. శైవపూజార్చక కిచ్చిన ఈనాం.
ఈ ప్రాంతాన్ని బౌద్ధ, జైనులపై తిరుగుబాటు చేసిన వీర శైవుల నివాస కేంద్రంగా భావించవచ్చు.

774. తక్కెళ్ళ.పాడు : జగ్గయ్యపేట , వృక్ష సూచి.
తక్కెళ్ళ+అ < తక్కెలి+లు
తక్కెలి ఒక తక్కలి. [premaintegrifolia Linn]

775. తాటి.పర్రు : గుడివాడ , జలసూచి
తటి - ఏటి ఒడ్డు, ప్రదేశము (సూ.ని.)
వి.చూ:- తటిని, తటాకము, నది, ఏరు,
శా.రూ:- 'త్రుణ్డ.పఱ్రు(ఱ్ఱు)' (గుడివాడ తాలూకా) బందరు శాసనం,
- వేంగీరాజ విజయాదిత్యుని ద(తే.శా. 44 - 883)
పై శాసనంలోని 'త్రుండపఱ్రు'ను నేటి 'తాటిపర్రు'గా కుందూరి ఈశ్వర దత్తు గారు గుర్తించిరి. శాసనంలోని పేర్లను (గ్రామ సరిహద్దుల్ని) బట్టి 'నేటి దింటకుర్రు'గా P. రాజశేఖర్ గుడివాడ తాలూకా (గ్రామ నామాలలో) పేర్కొన్నారు. అయితే శాసనంలోని 'త్రుండపఱ్రు' కి 'తాటిపర్రు' కి గల సామ్యాన్ని బట్టి చూస్తే ఈశ్వర దత్తు గారి అభిప్రాయమే సమంజసమని తోచుచున్నది. 'త్రుండపఱ్రు' కి 'దింటకుర్రు' కు ఏ సామ్యం లేదు. త్రుండ > తాటిగా > తటి గా మారవచ్చు. అట్లే 'పఱ్రు' 'పర్రు' గా మారిన రూపాలనేకం ఉన్నాయి.

776. తమిరిశ. : నందివాడ , వృక్షసూచి.
తమిరిశ < తవిరిశ < తగరిస లేక తగిరిసె.

తగిరిస = పల్లె మంచి, పొదగా పెరిగే మొక్క.
Cassiatara (or) Aluta Linn (మాం.వృ.వ.కో-I)

పో. న్మా:- ఆవిసె . తగిరిస [illegible] (తంగెడు), పుష్పవృక్షము (వృ.వి)

ఉ:- "గురుగుం జెంచలి (దుమ్ముడు తేదగరిసాకుల్ దింత్రింతో
పల్లపో, తర్కరీమం గూడు (టారంటి నూ౦డ్యోతో" గట్టావి
కుట్టారు గోగిరమంపెద్దిరక్కి ------"

— ఆముక్తమాల్యద. 4.134. -ఆను పద్యము నందలి 'తగిరిస' (గ్రామనామంలో వృక్ష సూచకమా భావించిన 'తగిరిస' కు ఉపబలకంగా ఉంది. దీనిని బట్టి 15వ శతాబ్ది కే ఈ వృక్షం బహుళ ప్రచారంలో ఉందని తెలియుచున్నది.

777 తరకటూరు : గూడూరు , సామాన్యనామసూచి.

తరకట. ఊరు తరకట = ప్రక్షము,

బహుశా వ్యవసాయానికి ఉపయోగ పడని భూమిలో ఏర్పడ్డ గ్రామం కాబట్టి "తరకటూరు" అని వ్యవహరింప బడి వచ్చు.

778 తరకటూరు.పాలెం : గూడూరు , గ్రామనామసూచి.

779 తరి.గొప్పుల : ఉంగుటూరు , —అప్పటం.
గొప్పు.కొప్పుల — ఓ కొలత(గ్రామం, పద్దెన ; తరి — (క) ఒకరకమైన [illegible] మొక్క. (?)

780 తరిగొప్పుల.ఇందిర్క : ఉంగుటూరు , గ్రామనామసూచి.

781 తలగడ.దీవి (చూ: 336.) : నాగాయలంక , జిల సూచి.

తల.గడ ; తల - [illegible] (సూచి) గడక - పడవ కట్టు.

పై అర్థాలను బట్టి జిల్లాగంది సమీపంలో పడవలు ఆగే రేవుకు సమీపంలోని కలదీవిగా బోధపడుతోంది. ఇంతకు ముందు కృష్ణానది (ఒడ్డున రేవు) దానికి గల ఒక పాయ దరిని ఉన్నట్లుగా ఈ గ్రామాన్ని భావింపవచ్చును. చిత్తూరు జిల్లాలోని తలకడ, గంజాం జిల్లాలోని మరకడ ఈ తలగడ వంటివే.

782. మలగరుదేవి. కొత్తపాలెం : నాగులవంక , (గ్రా) మునామసూచి.
కొత్త . పాలెం - (పూర్వపదసూచి)

783. తవిసి. పూడి : మాచిరేకుపల్లం , వృక్షసూచి.
తవిస - రాగిపైరు తవిస < తవిడు.

784. లాటవ. గుమ్మి : [illegible] పాలెం , వృక్షసూచి.
గుమ్మి < గుమి - పోగు (తె. సి.) గుమ్మి - ఋరదనేల (గ్రామచరిత్ర: 1985)
శా. సూ: లాటకు గుమ్మి. ఇది మొదటి అమ్మరాజు [illegible]
(1222-135? సం॥ల మాట్లే) పొందించిన మాచిరేకుపల్లం.
శాసనం ఉన్నది.

785. లాటవ . గూడెం : రెడ్డిగూడెం , వృక్షసూచి.

786. లాడంకి : [illegible] , వృక్షసూచి.

787. లాడు + అంకి అంకి = గరుపొద్దు.

788. లాడు. గరువ : పెనుమాక , వృక్షసూచి.
గరువ < కరువ = కడుంబము (చెట్టు)

789. లాడు. చెర్ల : గుర్రప్పట్టేరు , వృక్షసూచి.
చెర్ల < చెరువు + లు + అ - జలాశయములు.

790. లాడు. నారు : కలిదిండి , వృక్షసూచి
పో. ఉదా:- కాకినాడ మద్రాసు; నాడు < నాడు - దేశము గ్రామము.

791. లాడు . వెన్న : కృత్తివెన్ను , వృక్షసూచి.
వెన్ను - పేరు, వరి మొదలగు వాని వెన్ను, ఇంటికి నడికొప్పు.

792. లాడే . పల్లి : నిడమానూరు (గ్రామీణ) వృక్షసూచి.
లాడు + ఎ + పల్లి.

793. లాడే . పల్లి : ఘంటసాల , వృక్షసూచి.

794. లోలత . కుంట్ల : విస్సన్నపేట , వ్యక్తినామసూచి.
పో. ఉదా:- తేలేతమ్మ, లాలారావు. కుంట్ల < కుంట + లు + అ.

795. తామర. కొల్లు : కైకలూరు , వృక్ష సూచి.

కొల్లు < కొలను – చెరువు.

796. తాళ్ళ. చెరువు : పెడన , వృక్ష చెరువు.

< తాడి + లు + అ.

తాళ్ళ. పాలెం : మచిలీపట్నం , వృక్ష సూచి

– చూ : 796

797. తాళ్ళ. పల్లి : ముసునూరు , వృక్ష సూచి.

చూ : 796

798. తాళ్ళూరు : పమ్మవాయి , వృక్ష సూచి.

తాళ్ళ. ఊరు < తాడి + లు.

799. తిప్పన. గుంట : కాపులపాడు , భూ సూచి.

< తిప్పన < తిప్ప = కన్నా రాళ్ళు లేని బోడిగా ఉన్న ఎత్తైన ప్రదేశం, దిబ్బ.

800. తిప్ప. పాలెం : అవనిగడ్డ , భూ సూచి.

తిప్ప – చూ : 799

801. తిప్ప. మీద. : పెడన , భూ సూచి.

తిప్ప – చూ: 799 , మీద – 'పైన' అని అర్థం.

802. తిమ్మా. పురం : ముదినేపల్లి , వ్యక్తి నామసూచి.

తిమ్మ + అ > తిమ్మా – హనుమంతుని పేరు.

803. తిమ్మా. పురం : వీరులపాడు , వ్యక్తి నామసూచి.

చూ : 802

804 తిరుమల . గిరి : జగ్గయ్యపేట , గ్రామనామసూచి.

ఇక్కడి కొండలపై లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ జరుగుటచే తిరుమల క్షేత్రం పేరున 'తిరుమలగిరి' అని వ్యవహరింపబడుచున్నది.

805. త్రిపుర . వరం : జగ్గయ్యపేట , దేవతా సూచి.
< (సం) త్రిపుర — ఒక దేవత. త్రిపురేశ్వరుని పేరుతో ఈ గ్రామం ఏర్పడి ఉండవచ్చును.

806. త్రిలోచన . పురం : ఇబ్రహీంపట్నం , వ్యక్తినామసూచి.
< మూడు కన్నులు కలవాడు (శివుడు). క్రీ.శ 6 వ శతాబ్ది చరిత్ర కాలంలో త్రిలోచన పల్లవుడు అను పేరుతో ముక్కంటి అను రాజు పాలించినాడు. అతని పేరున ఏర్పడ్డట్లుగా ఊహించుటకు వీలు కలదు.

807. తుంగల వారి . పాలెం : అవనిగడ్డ , ఇంటి పేరు సూచి.

808. తుంగల వారి . పాలెం : నాగాయలంక, ఇంటి పేరు సూచి.

809. తుక్కులూరు : సూరేపల్లి , సామాన్యనామసూచి.
తుక్కు + ఉ + ఊరు ; తుక్కు – అల్పము (శ.ర.)

810. తుట్టు . గుంట : ఉంగుటూరు, స్థల సూచి.
తుట్టు – చివర. ఆ ప్రాంతంలో ఉండే గుంటలలో చివరి గుంట దగ్గర ఏర్పడిన గ్రామం.

811. తునికి . పాడు : గంపలగూడెం , వృక్షసూచి.
తునికి – ఒక రకం చెట్టు. దీని ఆకులను బీడీల తయారీకి ఉపయోగిస్తారు. చెట్లు ఎక్కువగా పెరుగుతాయి.

812. తుమ్మ . గూడెం : చాట్రాయి , వృక్ష సూచి.

813. తుమ్మగూడెం . గుడిపాడు : చాట్రాయి , గ్రామనామసూచి.
గుడి . పాడు ( సమాస సూచి)

814. తుమ్మల కుంట . గన్నవరం : కంకిపాడు , గ్రామనామసూచి
గన్న . వరం (వ్యక్తినామ సూచి)

815. తుమ్మల . చెరువు : మచిలీపట్నం, వృక్ష సూచి.

816. తుమ్మల . పల్లి : నందివాడ , వృక్ష సూచి.

817. ఉమ్మెత్తల . పాలెం : ముచ్చటపల్లెం , వృక్ష సూచి.
818. తుమ్మల . పాలెం : ఇబ్రహీంపట్నం , వృక్ష సూచి.
819. తుమ్మల . పాలెం : గూడూరు , వృక్ష సూచి.
820. మరక . పాలెం : మునగ్గ , జంతు సూచి.
821. మేరాయ . పాలెం : గన్నవరం , వృత్తి సూచి.

మేకలు కాసే మేరాయ అనబడే చిన్న పిల్లలకు నలత చేసినప్పుడు గాలి దేవతలను ప్రార్థించి కష్టించుకొని రక్షి. పశువుల దూడలను కూడా కడుతారు. ఈ మేరాయ కులస్థులు వృత్తి కల కుటుంబము. కొత్తపే మేరాయ చేయు వారిని పిలుస్తుంటే ఏమెట్టిన.

822. తుర్లపాడు : చండప్రోలు , భూసూచి.
తుర్లు < తుర్రు నేల

823. తుప్ప . చిలుక : ... పేట , భూసూచి.
తుప్ప - తుప్ప నేల ( ... నేల)
చిలుక - వృక్ష సూచి.

824. తూరుపు . పాకలు : ముదినేపల్లి , కులసూచి.
తూరుపు తెలుగు ... పాకలు ఉన్న ప్రదేశం పాలేరు ... పిలవబడుతోంది.

825. తొగర్ల . గూడెం : ... , కులసూచి.
... తొగర్లను తెగవారు ఈ జిల్లాకి వచ్చి ... జీవిస్తున్నారు. వారి పేరున ఏర్పడిన ఈ గ్రామం.

826. తొగర్రు . దిగవల్లి : నూజివీడు , దిక్సూచి.
దిగ . వల్లి - ...

827. తొగర్రు . పాలెం : ... , కుల సూచి.

828. తెంపల్లి : గన్నవరం , వృక్ష సూచి.
తెంపు.పల్లి ; తెంపు < తెంప = తుప్ప (సూ.ని.) తుప్పచెట్లు ఉండు పూర్వ పదాంత వర్ణ లోపం వల్ల తెంపల్లిగా వ్యవహారం.

829. తెన్నేరు : కంకిపాడు , దిక్సూచి.
తెన్ను + ఏరు = తెన్ను - దక్షిణపు దిక్కు. ఇది ఇక్కడ పారే నదిపేరు. కాని పేరు స్థిరపడి గ్రామం వ్యవహరింపబడుతోంది.

830. తెల్ల.గూడెం : బంటుమిల్లి , భూ(వర్ణ)సూచి.
తెల్లటి ఇసుక కలిగిన భూమికి తెల్లభూమి అని వ్యవహారం ఉంది. నెల్లూరు జిల్లాలో తెల్లగుంట, తెల్లపాడు అనే గ్రామాలు ఉన్నాయి.

831. తెల్ల దేవర.పల్లి : విస్సన్నపేట , దేవతా సూచి.
తెల్లదేవర — శివుడు,

832. తెల్లదేవర.పాడు : జి. కొండూరు , దేవతా సూచి.

833. తెల్లాకుల.పాలెం : పమిడిముక్కల , వృక్ష సూచి.
తెల్లాకుల — ఒకానొక వృక్ష విశేషం.

834. తెలుగురావు.పాలెం : ఘంటసాల , వ్యక్తి నామ సూచి.

835. తేర.గూడెం : ముదినేపల్లి , స్థల సూచి.
తేరి < తేర = ప్రవాహపు ఒడ్డు.

836. తేల.ప్రోలు : ఉంగుటూరు , వృక్ష సూచి.
ముస్లిం పాలనా కాలంలో తేల్ ఫూల్ (తేల్ అనగా నూనె ఫూల్ అనగా పువ్వులు) అని వ్యవహరింపబడేదిట. సూర్యకాంతం లేక ప్రొద్దు తిరుగుడు పువ్వులు విస్తారంగా కలిగి ఉండిన కారణముగానే ఆ పేరు వ్యవహారము కలిగినదేమో.
—(కృష్ణా జిల్లా గెజిట్ ...; 1988 : 173)

837. తొర్ర.గుంట.పాలెం : ఉ. గ్రంథ్లపేట, భూమ సూచి.
తొర్ర.గుంట ; తొర్ర = కొండ మూలలలో ఉండే పెద్ద బొరియ (తెలుగు: వ్యుత్పత్తి పదకోశం ; 1976: 516.

838. తొర్ర.గుడి.పాడు : భాగ్యపురం ; భూమ సూచి.
తొర్ర.గుడి ; గుడి – సమానము.

839. తొర్రగుడి.పాడు : భాగ్యపురం ; భూమ సూచి.
చూ: 837, 838

840. తొకల.పల్లి : తిరుపూరు, ఇంటి పేరు సూచి.
తొకల – ఎరుకల, [illegible] ఇంటి పేరు. ఇదే పేరుతో ఇతర జిల్లాల్లో కూడా కలవు. తొక పాలెం, తొకలవారి పాలెం, తొకల పల్లె.

841. తోట.పల్లి : [illegible], వనసూచి.
తోట – ఉద్యానవనం, ఉపవనం, ఇంటి చుట్టూ ఉన్న తోట. ఇది ఇంటి పేరుగా కూడా [illegible] జిల్లాల్లో [illegible] తోట. చాలా కులాల్లో కనబడుతోంది. – CTSI – VII.

842. తోట.పల్లి : [illegible], వనసూచి.
చూ: 841

843. తోట.రావులపాడు : నందిగామపాడు, వనసూచి.
రావుల.పాడు ; రావుల < రావి+లు+అ – రావిచెట్లు

844. తొండ.లంక : కపిలేశ్వరం, జంతు సూచి
తొండ < తొండము – ఒకానొక జంతు విశేషము.

845. తొండేళ్ల.దిబ్బ : తొట్లవల్లూరు, జంతుసూచి.
తొండ+లు+అ > తొండేళ్ళ – ఒకానొక జంతువు.

846. తొలు.కోడు : ప్రైలవరం, పరిమాణసూచి.
తొలు – సన్నని, ఇరుకైన ; కోడు – ఉత్తరదిక్కు నీటి పల్లము.

847. దంటు.గుంట్ల : బాపులపాడు , వృక్ష సూచి.
దంటు < దంటు + అ – జొన్న.
దంటును 'జంటు' గా గ్రహించి రెండు చోట్ల గుంటలు సమీపం లో గ్రామమేర్పడిందని జన నిరుక్తి.

848. దుండిగాని.పూడి : నందివాడ , వ్యక్తి నామ సూచి.
దండి.గాని ; దండి – గొప్ప పరాక్రమవంతుడు, శౌర్యవంతుడు
గాని < గాను < గాండు – నిష్పార్థకం లో.

849. దుబ్బుకు.పల్లి : పమిడిముక్కల , వృక్ష సూచి

850. దయ్యం.పాడు : మండవల్లి , దేవతా సూచి.
దయ్యము – దేవుడు, పిశాచము.

851. దావాజి.గూడెం : గన్నవరం , వ్యక్తి నామ సూచి.

852. డాకరం : ముదినేపల్లి , వృక్ష సూచి.
డాక.వరం ; డాక = తెడలుపు నోరుగల ముంతిక, ద్రాక్ష 

853. దాచ.వరం : వీరులపాడు , అస్పష్టం.

854. దాచే.పాలెం : పమిడిముక్కల , అస్పష్టం.

855. దాన.గూడెం : కైకలూరు , అస్పష్టం.

856. దాములూరు : ఇబ్రహీంపట్నం , వృక్ష సూచి.
దాము + లు + ఊరు.
దాము – చిత్రమూలము అను పేరు గల మొక్క (సూ.వృ.కో)

857. దాములూరు : నందిగామ , వృక్ష సూచి.
చూ :

858. దాలి.పర్రు : ఘంటసాల , వృక్ష సూచి.
దాలి – దేవదాలిలత, నవధాన్యములు, పొట్టు తో కూడిన ధాన్యము (పెసర, మినుము, కంది, సెనగ)

859. దావులూరు : కంకిపాడు , అస్పష్టం.

నాపులు · ఊరు.

860. దాసన్న · పాలెం : ఉప్పుటూరుపల్లె , వ్యక్తినామసూచి.

861. దాసరి · గూడెం : కవిటిదిండు , జాతి సూచి.
దాసరులు ఒక తెగకు చెందిన సంచార జీవనులు. వేషం ధరించి భక్తి కీర్తనలు పాడుతూ యాచక వృత్తితో జీవించేవారు.

862. దాసరి · మాలపల్లి : నాగాయలంక , జాతి సూచి.
మాల · పల్లి (కులసూచి)

863. దాసుళ్ళ · పాలెం : కొల్లపాలెం , జాతి సూచి.
దాసుళ్ళ < దాసులు + ఉ + ళ ; దాసుడు – భక్తుడు (సూ.ని)

864. దాడిరక : తోటూరు , గ్రామనామసూచి.

865. దింటిని · మెరక : తోటూరు , వృక్ష సూచి.
దింటిని < దింటెన – గిరికర్ణి (శ.ర.)

866. దిండి : నాగాయలంక , భూసూచి.
దిండి – ఎత్తైన (ఉన్నత) భూ ప్రదేశము.

867. దిగ · వల్లి : నూకపేడు , వృక్ష సూచి.
దిగ – పత్రికాది లత.

868. దిగవల్లి · ఖండ్రిక : నాగేశ్వరపేడు , గ్రామనామసూచి.
దిగవల్లి = చూ: 867 ఖండ్రిక – పన్ను లేకుండా దానం చేయబడ్డ భూమి.

869. దిబ్బన · పూడి : తెంగుటూరు , భూసూచి.
దిబ్బన < దిబ్బ – ఉన్నత భూమి,

870. దిరిసెన · పల్లి : పెదన , వృక్ష సూచి.
దిరిసెన – ఒకానొక వృక్ష విశేషము.

871. దివిదండయాళ్ళ · పురం : నాగాయలంక , వ్యక్తినామసూచి.
1977 సంవత్సరంలో దివిసీమలో సంభవించిన ఉప్పెనలో

నష్టపోయిన వారికి, సర్వం కోల్పోయిన వారికి పునరావాసం నిమిత్తం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ గ్రామాన్ని నిర్మించి దీనదయాళ్ ఉపాధ్యాయ పేరు పెట్టింది. దీని పూర్వ నామం మూలపాడెం.

872. దుందిరాల.పాడు : గంపలగూడెం , వృక్ష సూచి.
దుంది.రాల ; దుంది - ఒకానొక వృక్ష విశేషము (తెం.వ్యు.ప.కో)
రాల - రేవు కు రూపాంతరం.

873. దుంపల.కోరు.బి(ట్ర) : [illegible] , వృక్ష సూచి.
దుంపల.కోరు ;- దుంపల - గెనుసు తీగలుగాని వృక్ష విశేషం.
కోరు - పొలం దగ్గర పల్లము.

874. దుగ్గిరాల.పాడు : చ.కొండూరు , దేవతా సూచి.
దుగ్గి.రాల ; దుగ్గి < దుర్గ = దుర్గాదేవి , రాల < రేవుల.

875. దుబ్బ.గూడెం : విస్సన్నపేట , వస్తు సూచి.
దుబ్బు + అ > దుబ్బ = గడ్డిలోనగు వాని గుంటు, పూర్ణ స్తంభము.

876. దూళ్ళవాని.గూడెం : పెదపారుపూడి , వ్యక్తి నామ సూచి.
దూళ్ళవాడు + ఇ > దూళ్ళవాని

877. దేవరం : ముదినేపల్లి , దేవతా సూచి.
దేవ.వరం. చూ:- (సంఖ్య - )

878. దేవర.కోట : ఘంటసాల , పాలక సూచి
దేవర - పాలకుడు, దేవత.

ఈ గ్రామం శాతవాహనుల పల్లవులకు రాజధానిగా ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. క్రీ.శ 18 వ శతాబ్ది వరకు చల్లపల్లి జమీందారులకు నివాస ప్రాంతంగా ఉండేది. ఏ కారణం చేతనో కోట చల్లపల్లికి మార్చబడినది. అయితే వీరు ఆ తర్వాత కూడా దేవర కోట జమీందారులు గానే వ్యవహరింప బడ్డారు.

879. దేవర. గుంట : నూజివీడు , పాలకసూచి.
దేవర – పాలకుడు. నూజివీడు పాలకులచే త్రవ్వించబడిన చెరువు సమీపంలో ఏర్పడిన గ్రామమని స్థానికుల కథనం.
880. దేవర. పల్లి : పెడన , పాలకసూచి.
881. దేవర. పల్లి : తోట్లవల్లూరు , పాలకసూచి.
882. దేవ. పూడి : ముదినేపల్లి , దేవతాసూచి.
883. దేవాయ. పాలెం : పెడన , వ్యక్తినామసూచి.
దేవాయ < దేవయ్య
884. దేవిశెట్టివారి. పాలెం : ఘంటసాల , 'ఇంటిపేరు' సూచి
885. దేశాయి. గుంట : గుడ్లవల్లేరు , వ్యక్తినామసూచి
దేశాయి < దేశయ్య. (క్రీ.శ. 1638 లో "దేశాయి" పదవి సూచి; భారతి : 1984 ఫిబ్రవరి : 70)
886. దొంతి. పాడు : గుడివాడ , వృక్షసూచి.
887. దొడ్డ. దేవరపాడు : వీరులపాడు , పరిమాణసూచి.
దొడ్డ – పెద్ద.
దేవర. పాడు (పాలకసూచి)
888. దొడ్డి. పల్లి : కైకలూరు , స్థలసూచి.
దొడ్డి – పెరడు, పశువుల దొడ్డి (శ.ర.)
889. దొప్పలపూడివారి. గూడెం : పామర్రు , 'ఇంటిపేరు' సూచి.
దొప్పలపూడి + వారు + ఇ (గ్రామనామసూచి)
890. దోనె. ఆత్కూరు : విజయవాడ (గ్రామీణ) పదార్థనామసూచి.
దోనె – చిన్నపడవ, చిన్నతూము, (శ.ర.)
ఆత్కూరు – చూ: 82.
క్రీ.శ. 1343 (శ.సం. 1265)లో ప్రోలయవేమారెడ్డి కృష్ణకు ఉత్తరమున గల ఆతుకూరు గ్రామమును వేమవరమని పేరుంచి దానం చేశాడు. (–రెడ్డిసంచిక ; పుట: 15)

891. జీన.పాడు : పెదపారుపూడి, వృక్షసూచి.
జీన – నేలమీద పాకే ఒక రకం తీగచెట్టు.

892. ధర్మవరపు పాడు. తండ : జగ్గయ్యపేట, గ్రామనామసూచి.
ధర్మవరము + పాడు (పుజచేనము), తండా = లంబాడీలు వగైరా గిరిజనులు నివసించు ప్రదేశాన్ని తండా అంటారు.

893. ఘూళ్ళపూడి. పాలెం : పమిడిముక్కల, గ్రామనామసూచి.
ఘూళి. పూడి ; ఘూళి – పొత్తని దుబ్బు- (తె.ని.)

894. నంగె.గడ్డ : నాగాయలంక, స్థలసూచి.
నంగె < నంగ
శా.రూ.:- నంగెగడ్డ (శా.కా. 1231 AD)
(రామచంద్రమూర్తి: ఎస్.ఎస్. 1985: 242)
పో.చూ.:- క: నంగర్ – లంగరు,
మ: నంగర్, నంగర్ ఇక్కడ 'లంగరు'
అను అర్థము సరిపోతుంది. ఇది సముద్ర తీర ప్రాంతము. చేపల పడవలు ఇక్కడ లంగరు వేయబడతాయి. కాకతీయ సేనాని గణపేశ్వర శాసనములో నంగెగడ్డ రేవునకు ప్రతి పడవ సుంకము చెల్లించాలని, ఆ సుంకము గణపేశ్వర ఆలయానికి చెందాలని చెప్పటం గమనించ తగ్గది.

895. నందమూరు : ఉంగుటూరు, అస్పష్టం.
నంద + ఊరు – ముగాగమం

896. నందలూరు : వీరులపాడు, అస్పష్టం.
నంద + ఊరు – 'లు' ఆగమం

897. నంది.గామ : నందిగామ, జంతుసూచి
నంది – శివుని వాహనము, శైవ మతానికి ప్రతీక. ఆయా ప్రాంతాలలో నాటి శైవప్రాబల్యాన్ని ఇవి సూచిస్తూ ఉన్నాయి.

898. నంది.గామ : పె.ఉం.న., జంతుసూచి.
చూ. 453.

899. నంది.గామము : జి. కొండూరు , గ్రామసూచి.

900. నందిగామ.లంక : మండపల్లి , గ్రామనామసూచి.

901. నంది.వాడ : నందివాడ , ఆలయసూచి.

ఈ గ్రామంలోని ఈనాటి కోదండరామ స్వామి ఆలయస్థానంలో 1910 నాటికి ఒక పాడు పడిన రెండు - అంతస్థుల విష్ణ్వాలయం ఒకటి ఉండేదట. ఆలయ ప్రాంగణంలో సన్నిధ్యరాళ్ళూరు శంఖచక్ర శిలావిగ్రహాలుండేవని వాటితో తాము చిన్నతనంలో చిన్నపిల్లలుగా ఇట్లు ఆడుకొనే వారమని నాటి స్థానిక ఆస్తికులు శ్రీ సూరిశెట్టి రంగయ్య, ఇందుకూరి నారాయణరాజు గారు తెలియజేశారు. (22-5-1992)(ముఖాముఖి) జైనం ఉన్నత దశలోనున్నప్పుడు ఈ వైష్ణవాలయంపై దాడి జరిగి ఉండవచ్చునని వారి అభిప్రాయము.

902. నక్కలం.పేట : కంచికచర్ల , వ్యక్తినామసూచి.

నక్కలం < నక్కలు+ము(?) . పెద్ద పేర్లుగా నక్కీరు, నక్కతేము(?) ఉన్నాయి. ఉద్యోగాలైనా ఈ పేరు వ్యక్తి నామాల్లో ఉండి ఉండవచ్చు (పేరు) గ్రామదేవత కావచ్చు.

903. నక్కల.పాలెం : గుడ్లవల్లేరు , ఆలయసూచి.

904. నక్కవాని.దారి : కొడూరు , వ్యక్తినామసూచి.

నక్క.వాని – చూ: 902

905. నక్కవారి.గూడెం : నందివాడ , ఇంటిపేరుసూచి.

నక్క.వారి – చూ: 902

906. నచ్చు.మిల్లి : మండపల్లి , అస్పష్టం.

907. నడు.కుదురు : చల్లపల్లి , స్థలసూచి.

నడు < నడిమి < నడుమ – మధ్యభాగము (సూ.ని.)

కుదురు – రెండు ప్రవాహాలు కలిసే చోటు (మాం.క్షే.శా)

శా·రూ:- "నడుకుదురి, సురపరబ్బడి యను ......." — 9, 1174 - ద్రాక్షారామము; SII-IV.

908. నడిం. తిరుపూరు : తిరుపూరు , స్థలసూచి. నూజివీడు శివారులో తిరుపూరు కూడా అంతర్భాగం. వీరి పాలనా కాలంలో (పెద రామారావు కుమారుల కాలంలో) అన్నదమ్ములు తిరుపూరు ను మూడు భాగాలు చేసి పంచుకొన్నారు. అవి: 1. పాత తిరుపూరు, 2. నడిమి తిరుపూరు. 3. రాజుపేట, అందులో మధ్య భాగం నడిమి తిరుపూరు. > నడిం తిరుపూరుగా రూపాంతరం చెందింది. (సం. ఆంధ్ర విజ్ఞాన కోశం - 3వ సంపుటము;

శా·రూ:- "శ్రీపర నగర ......" — విష్ణుకుండినుల శాసనం. (శ్రీ మోగ్రాఫికల్ సేమునైజర్ ఎన్షియంట్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స్, పుట: 123). ఈ శాసనంలోని మొదటి తామ్ర పట్టికలో ప్రస్తావించబడిన "శ్రీపరనగరము" నేటి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబ్బల్‌పూర్ జిల్లాని తేవారని శ్రీ మల్రాజు లక్ష్మణరావు గారూహించారు. కృష్ణా జిల్లాలోని "తిరుపూరు" ని "నేలటూరి వెంకటరమణయ్య" గారు అభిప్రాయపడ్డారు. నడిం తిరుపూరు పాలకులుగా వి. చిన్నరామారావు వ్యవహరించారు. — నూజివీటి అప్పారాయ చరిత్ర.

909. నడిమి. లంక : - అవనిగడ్డ , స్థలసూచి.
నడిమి — మధ్య భాగము.

910. నడుపూరు : పెడన , స్థలసూచి.
నడుము + ఊరు — పు ఆదేశము. చూ: 465

911. నత్తగుల్ల. పాడు : కైకలూరు , సామాన్యనామసూచి.
నత్తగుల్ల — క్షుద్ర శంఖము.

912. నరసన్న. పాలెం : మొవ్వ , వ్యక్తినామసూచి.

నరస. అన్న: నరస < నరసింహా < నృసింహా.

913. నరసప్ప. చెరువు : బంటుమిల్లి, వ్యక్తినామసూచి.

నరస-అప్ప చూ : 912

914. నరసమ్మ. గూడెం : జి.కొండూరు, వ్యక్తినామసూచి

915. నరసా. పురం : విస్సన్నపేట, వ్యక్తినామసూచి.

నరస. పురం - 'ఆ' ఆగమం. చూ : 912

916. నరసింగ. పాలెం : ఆగిరిపల్లి, వ్యక్తినామసూచి.

నరసింగ < నరసింహా

917. నరసింహా. పురం : కోడూరు, వ్యక్తినామసూచి

918. నరసింహారావు. పాలెం : వీరులపాడు, వ్యక్తినామసూచి.

919. నరసింహారావు. పాలెం : చాట్రాయి, వ్యక్తినామసూచి.

నరసింహా. రావు 'ఆ' ఆగమం. రావు - వ్యక్తినామాంత్య గౌరవ వాచకం. ఇది మరాఠీ సంప్రదాయం నుండి తెలుగు వ్యక్తి నామాల్లో ప్రవేశించింది.

920. నర్మదా. నగర్ : విస్సన్నపేట, నదీనామసూచి.

921. నారికేడుల. పాలెం : గుడూరు, వృక్షసూచి.

నారికేళము > నారికేడము + లు + ఆ = పదాంత మువర్ణం లోపించి బహువచన రూపంగా 'నారికేడుల' అని వ్యవహరింపబడుచున్నది. నారికేళము - కొబ్బరికాయ (శ.ర.)

922. నరుకుళ్ళ. పాలెం : రెడ్డిగూడెం, అస్పష్టం

923. నర్సు. తోట : నూజివీడు, వ్యక్తినామసూచి.

నర్సు < నరుసు < నరస < నరసింహా <

నరస + ఉ > నరసు > నరుసు > నర్సు.

924. నరేంద్ర. పురం : కోడూరు, వ్యక్తినామసూచి.

స్వామి వివేకానందుని పూర్వ నామం నరేంద్రుడు.

1977 లో దివి సీమకు వచ్చిన తుఫాను కారణంగా ఉల్లిపాలెం
గ్రామం పూర్తిగా ధ్వంసం కాగా దానిని రామకృష్ణ మిషన్ వారు
పునరుద్ధరించి ఆ గ్రామస్థులకు నిలువ నీడ కల్పించారు.
వివేకానందుని స్మృత్యర్థం "నరేంద్రపురం" అని పేరుపెట్టారు.

925. నల్లపరాజు . గూడెం : బంటుమిల్లి , వ్యక్తినామసూచి.

926. నతి : నాగాయలంక, అస్పష్టం.

927. నవి – గుజ్జి గుత్తిక, రాజార్హము, (ఆం.వా.), పొడి, నతి నది, సన్నము, మోక్షము. (తె.ని.)

928. నరివాని . పాలెం : మోపిదేవి , వ్యక్తినామసూచి.

929. నవాబు . పేట : పెనుగంచిప్రోలు, బిరుదుసూచి.
దీని పూర్వ నామం కుడుకూరు. కు-ఉకురు వ్యవహారం లో
కురుకూరు అయింది. కురు – చిన్న ; కుఱ్ఱ – నేటి ప్రవాహ
సమీపం లోని ప్రాంతం, అనే వి సూచి, (ఆ. చంద్రశేఖరరెడ్డి ; 1989: 231)
భూసూచి. నేలవుల్గుడు వాన్ని సూచిస్తుంది. (బాలగంగాధర శాస్త్రి. 1995: 20)

930. నవజీవన . నగర : మోపిదేవి , వ్యక్తినామసూచి.

931. నవే . పోతవరం : ఇబ్రహీంపట్నం , పౌరాణికసూచి.
నవ + ఏ > నవే . పోత . వరం ; వ్యక్తి నామ సూచి.

932. నాగన్న - గూడెం : ఉయ్యూరు , వ్యక్తినామసూచి.

933. నాగన్న . చెరువు : బంటుమిల్లి , " "

934. నాగ . పురం : పెదపారుపూడి, దేవతా సూచి (జం) వ్య.నా.సూచి.
ఆంధ్ర దేశంలో నాగుపాములను నాగదేవతగా ఆరాధించడం
కనబడుతుంది.

935. నాగభూషణ . పురం : నందివాడ , వ్యక్తినామసూచి
నాగములను భూషణములుగా కలవాడు (శివుడు)

936. నాగభూషణ . పురం : మండవల్లి , వ్యక్తినామసూచి

937. నాగ.వరం : గుడ్లవల్లేరు , వ్యక్తినామసూచి.

938. నాగవరప్పాడు : గుడివాడ , గ్రామనామసూచి.

నాగ.వరము + పాడు = 'పల్లదేశం'

నాగ. వరము. (వ్యక్తి నామసూచి)

939. నాగవరప్పాడు : ఉంగుటూరు , గ్రామనామసూచి.

చూ : 938

940. నాగాయ. తిప్ప : మోపిదేవి , వ్యక్తినామసూచి.

నాగాయ < నాగఅవ్వ

941. నాగాయ. లంక : నాగాయలంక , వ్యక్తినామసూచి.

ఇందలి ద్వితీయావయవాన్ని బట్టి ఇది నది గర్భంలో ఉన్న గ్రామమని పొరపాటు పడే అవకాశముంది. అయితే ఇది కృష్ణ ఒడ్డున ఉంది. దీనికి గల ఆయకట్టు నది లోపల ఉన్నట్లుగా తాలూకా పటం చూపుతోంది. నది లోపల గల రెండు లంకలు కూడా ఈ గ్రామానికి చెందినవి. ప్రస్తుతం ఇది నది దాటడానికి ఉపయోగించే రేవుల గ్రామం. ఇక్కడ నుండి గుంటూరు జిల్లా గ్రామాలకు ప్రతిరోజు లాంచీలు, పడవలు ప్రయాణిస్తాయి. కృష్ణకు గంగేగడ్డకు మధ్య నాగాయలంక గ్రామముంది. దీనిని బట్టి నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకున్నట్లు స్పష్టమవుతోంది.

942. నాగులూరు : రెడ్డిగూడెం , వ్యక్తినామసూచి.

నాగులు + ఊరు :

943. నాగులూరు : చాట్రాయి , వ్యక్తినామసూచి.

చూ : 942

944. నాగేశ్వరరావు. పేట : గూడూరు , వ్యక్తినామసూచి.

ఇది ఎలకుర్రు శివారు గ్రామం. దేశోద్ధారక, విశ్వదాత

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి స్వగ్రామం. వారి దివ్య స్మృత్యర్థం ఈ శివారుకు 'నాగేశ్వరరావుపేట' అని పేరుపెట్టి వ్యవహరించబడుతోంది.

945. నాచు-గుంట : నాగాయలంక, వృక్ష సూచి.

నాచు — కాడలు లేకుండా పొడుగాటి ఆకులుండి నిలకడ నీటిలో పెరిగే నీటి కలుపు మొక్క.

② బ్రయోఫైటుముల తరగతిలో నాక మొగకు చెందిన ఉద్భిజ్జములు (MOSS).

946. నాదెళ్ళ వారి. పాలెం: చల్లపల్లి, ఇంటిపేరు సూచి

947. నాయకుల. గూడెం: విస్సన్నపేట, పదవి సూచి.

నాయకుడు + లు > నాయకులు + అ.

నాయకుడు — అధిపతి, పన్నిద్దరు భటులకధిపతి.

948. నాయుడు. చెరువు: ముదినేపల్లి, పదవి సూచి.

నాయుడు — ప్రభువు, బలిజలు, కాపులు, కమ్మవారిలో గౌరవ వాచకంగా కనబడుతుంది.

949. నాయుడు. పేట : కోడూరు, పదవి సూచి.

ఇది కోడూరు శివారుగ్రామం. ఇక్కడ కాపు కులస్థులు అధికం. వీరిని ప్రాంతంలో నాయుళ్ళు అని పిలుస్తారు.

950. నారయ్యప్పారావు పేట : ఉంగుటూరు, వ్యక్తి నామసూచి

నారయ్యప్పారావుకు చెందిన తోటల్లో ఒక ప్రాంతాన ఇళ్ళు నిర్మించుకొనుటకు అనుమతి కోరగా సంతోషంతో సమ్మతించినందువల్ల అతని పేరుని తమ నివాస ప్రాంతానికి పెట్టుకొన్నట్లు కె.వి. సుబ్బయ్య వివరించారు.
(ముఖాముఖీ - 15/6/96.)

951. నారాయణ. పురం : మైలవరం, వ్యక్తి నామ సూచి.

952. నారాయణ. పురం : పులపాడు, వ్యక్తినామసూచి.
953. నారాయణ. పురం : బంటుమిల్లి, " " "
954. నారాయణ. పురం : మందినేపల్లి, " " "
955. నారాయణ. పురం : పమిడిముక్కల, " " "
956. నారాయణ. పురం : రెడ్డిగూడెం, " " "
957. నారాయణరావుపేట : కొరూరు, " " "
958. నారాయ. పాలెం : కోడూరు, " " "
959. నారికం. పాడు : గంపలగూడెం, వృక్షసూచి.
నారికం < నారికవము < నారికేళము. = కొబ్బరిచెట్టు.
960. నారె. పాలెం : కోడూరు, వృక్షసూచి.
నారు — వరి నాట్లకు ముందు విత్తనాలు చల్లగా మొలకెత్తిన అంకురాలు. నీటి సౌకర్యం ఉన్నచోట వరినారు పోయుదురు. అట్టి గ్రామం గనుక నారుపాలెం అని వ్యవహరింపబడుతోంది. అదే క్రమంగా నారె పాలెంగా మారింది.
961. నార్త్. వల్లూరు : తోట్లవల్లూరు, దిక్సూచి.
నార్త్ (ఇంగ్లీషు భాషా పదము) = ఉత్తరదిక్కు
వల్లి: ఊరు. పూర్వం వల్లూరు సంస్థానంలో తోట్లవల్లూరు ఒకటే పరగణా. అన్నదమ్ముల పంపకాల్లో రెండు భాగాలు చేయబడింది. ఒకటి నార్త్ వల్లూరు, రెండవది సౌత్ వల్లూరని అని పిలువబడుతున్నాయి.
"వల్లూరము" ఒక పదమే. సుందరమైన, దట్టమైన అడవి; నిర్జన ప్రదేశము, పచ్చిక బయలు" — లెక్సికాన్ BV, 130 అముద్రితము.
962. నిట్టవాని. గూడెం : ఘాట్రాయి, ఇంటిపేరు సూచి.
963. నిడు. మర్రు : కృత్తివెన్ను, పరిమాణ సూచి

నడుమ < నడుమ < నడుమ — నడుమ, మధ్యము, నడుమ్ము. (తె.ని.)
పో.చూ.:- నడుమామూరు, నడుదపోలు. వగైరా

964. నడుమామూరు : విజయవాడ [గ్రామీణ] సామాన్యసూచి.
నడుమామా ను. ఊరు, నడు. మా ను పరిమాణ సూచి.
పో.చూ.:- నడుమారు — "A long intervening tract of country, as between two villages" - Kittle.

965. నడుమపోలు : వెంపల్లి, పరిమాణ సూచి.
పోలు < పోలు < ప్రోలు. — జనపద సూచి.

966. నిభానపూడి : వెంపర్రు, వ్యక్తినామ సూచి.
నిభాన — మహమ్మదీయ వ్యక్తినామ సూచి,
పో.చూ.:- సుభాని, రబ్బాని. వగైరా

967. నిమ్మకూరు : పామర్రు, వృక్ష సూచి.
నిమ్మ. కూరు ; నిమ్మ — జంబీరము (నిమ్మ), అగ్ని, పరిగాధము.
కూరు < కూర్ — భూగర్భ భాగాన్ని తెలియజేస్తుంది.

968. నిమ్మగడ్డ : చల్లపల్లి, వృక్ష సూచి.
ఇదే పేరుతో వ్యక్తుల ఇంటి పేరు కూడా ఒకటి వ్యవహారంలో ఉంది.
శా. రూ: [నిమ్మగెడ్డ] (శా.తా. 13 వ శతాబ్దం) (రామచంద్రమూర్తి. ఎస్. ఎస్ 1985:242)

969. నిమ్మలూరు : పామర్రు, వృక్ష సూచి.
నిమ్మ + లు + ఊరు.

970. నీలిపూడి : కృత్తివెన్ను, వృక్ష సూచి.
నీలి - నీలిచెట్టు, నల్లగోరింట, నల్లి గూలు,

971. నున్న : విజయవాడ (పట్టణ), సామాన్యనామసూచి.
విజయవాడ సమీప గ్రామం. నున్న శబ్దానికి అర్థం సమగ్రంగా బోధపడడం లేదు. అయితే దేవాలయానికి ఇచ్చిన భూమిగా అర్థమవుతోంది. శ్రీకూర్మ దేవాలయా

గా సమాజ్లో ఒక జాగాలో, ఇరవై అయిదు పుట్ల నేల భాగా
నికి (దేవాలయం ప్రాంగణం కలిపి) గ్రామానికి 'మాన్యం'
ఇచ్చిన అనంతరం వల్ల స్వంత భూమిని దేవాలయప్రాంగణా
నికి చేరి వున్న భాగాన్ని, ఉమ్మడి భూమిగా అందరి ఉపయోగార్థం
ఇచ్చినట్లుగా భావించబడుతోంది. బహుశా ఈ మన్న గ్రామం
కూడా సమీపంలోని ఏదైనా దేవాలయానికిచ్చింది కావచ్చు
అనిపిస్తోంది. — (బి. గంగాధరరావు: 1995: 98)

972. నూకలవారి పాలెం : చల్లపల్లి , 'ఇంటి పేరు' సూచి.

973. నూగొండ పల్లి : అగరపల్లి , వృక్ష సూచి.
నూగు కొండ > కొండలలో ఒక రకం మొక్క

974. నూజివీడు : నూజివీడు , వృక్ష సూచి.
నూజి < నూజేలు < నూజివేలు < నువ్వు చేలు.
నువ్వు(లు) ~ నూగు(లు) — ఈ ప్రాంతాలలో పెరిగే
ఒక రకం నూనె గింజల మొక్క

నూజివీడు జమీందారుల మూలపురుషులు, మొదట
10 కి.మీ. దూరంలోని ముదుపురం (ప్రస్తుతం - గొల్లపల్లి)లో
స్థావరాన్ని ఏర్పరచుకొన్నారు. ఆ తర్వాత వేట నిమిత్తం
నేటి నూజివీడు ప్రాంతానికి శ్రీ రాజా విజయబహద్దరు
అప్పారావు (1670 ప్రాంతం) గారు ఒకసారి గుర్రంపై తన
అనుచరులతో వెళ్తుండగా ఒక నువ్వు చేను దగ్గర ఒక
మేక, తోడేలును ధైర్యసాహసములతో ఎదుర్కొనుచుండెను.
ఆ దృశ్యము శుభసూచకము. జయం తథ్యము అని భావించి
రాజా విజయ బహద్దరు అప్పారావు ఆ స్థలమున ఒక కోట
నిర్మించెను. నువ్వు చేను వద్ద కోట నిర్మింపబడిన ప్రదేశా
నికి నూజివీడు అని పేరు వచ్చెనని ఒక అభిప్రాయము కలదు.
— (భూగోళ సర్వస్వము - మొదటి సంపుటము: 338-39)

975. సూజెల్ల : గుడుపాడు , వృక్షసూచి.
సూజెళ్ళ < సూచెళ్ళ < సూచేళ్ళ < సూచేళ్ళు < సూచేలు+లు < సువర్ణ + చేలు.
"సూజెళ్ళ వంటివే మునిపల్లె, చిరుపల్లె మొదలైన వృక్ష సూచకాలని, మునిమ + పల్లె, చిరుత + పల్లె అని విభజించి 'పల్లె' ను ద్విత్వ రూపంగా చూపినారు"
— బాలగంగాధరరావు. జి; 1995 : 104.

976. సూరి . పాడు : విస్సన్నపేట , శిలసూచి.
సూరాయి + పాడు — షష్ఠీ విభక్తికం చేరగా సూరి + పాడు
సూరాయి < సురాళ్ళి — సాదృశ్యం.

977. సూరమ్మల . పాడు : నందిపాడు , శిలసూచి
సూరమ్మలు + అ > సూరమ్మల. చూ : 532
సూరి + లు < సూరాయి + లు < సురాళ్ళి + లు.

978. నెప్పల్లి : కొంకిపాడు , పరిమాణసూచి.
నెఱ . పల్లి — సంధి : గసడ—
నెఱ — సంపూర్ణత, విశాలము.

979. నెమలి : గంపలగూడెం , వృక్షసూచి
నెమలి వడ్లు — ఒక విధ ధాన్యము, ధాన్యము. కొలుకులు ఇది పక్షి సూచి కాదు. నెమలి, నెమలి తల్ల అనే పేర్లు వృక్షాలకు కనబడతాయి. నెమలి అడుగు చెట్టు అనేది మెట్టప్రాంతాలలో పెరిగే వెలుతక్క.

980. నెల్లి . తిప్ప : మచిలీపట్నం , వృక్ష సూచి.
నెల్లి > నెలి — ఉసిరిక, శ్రీపర్ణము (శ.ర.) నెల్లి—నెల్లికూరచెట్టు.
[సంక్షిప్త ఆంధ్ర పదార్ణవము — శేషాచార్యులు.వి.; 1982: 52)
విస్తారమైన భూప్రదేశంలో విరివిగా పెరుగుతుంది.

981. నెహ్రూ. నగర : నూజివీడు , వ్యక్తి నామసూచి.
భారతదేశ ప్రథమ ప్రధాని పేరున వ్యవహరింపబడుతోంది.

982. నేతగాని. మాలపల్లి : ఘంటసాల , వృత్తి నామసూచి.
మాల. పల్లి : నేత పని చేయు వారు మాలకులస్థుల్లో కూడా ఉన్నారు. వారి పేరున వ్యవహరింపబడుతోంది. గాని < గాడు, తెలుగులో పూజార్థంలో గారు, నిరాదరార్థంలో గాడు వ్యవహారంలో ఉంది.

983. నేరెళ్ల. పాలెం : అవనిగడ్డ , వృక్ష సూచి.
నేరేడు + లు + అ > నేరెళ్ల - జంబూవృక్షము.

984. నేల. కుర్రు : మచిలీపట్నం , భూ సూచి.
నేల - భూమి, పంటపొలము ; కుర్రు - చూ: 523

985. నేలకొండ. పల్లి : పెడన , వృక్ష సూచి.
నేలకొండ అనేది ఒక మొక్క పేరు. నేలకొంచి అని కూడా అంటారు. నూలగొంచి, నూలగొండి, బురదగొండి జనవ్యవహారంలో ఉన్నాయి. శాస్త్రీయంగా కొండ్రులం అనేది కలుపు మొక్క. ఇక నేల ఉసిరి, నేల వేము, నేల మామిడి మొదలగునవి ఆయుర్వేద వైద్యంలో, (గ్రామాల్లో నాటుకి) ఉపయోగించబడుతున్నాయి.

986. పండిరి పల్లె. గూడెం : కైకలూరు , గ్రామ నామసూచి.
పండిరి. పల్లె.

987. పంబల. గూడెం : గుడివాడ , జాతి సూచి.
పంబలు + అ - చర్మ వాద్య విశేషము. గ్రామదేవతల జాతర్లలో ఈ ప్రత్యేక వాద్య విశేషాన్ని వాయించే వారిని పంబల జాతి అని అంటారు.

988. పచ్చా వారి. లంక : చల్లపల్లి , ఇంటి పేరు సూచి

989. పచార్. లంక : ఘంటసాల , సామాన్యనామసూచి.
పచారి — చిల్లర దినుసులమ్ము వాడు, వర్తకుడు,

990. పటమట : విజయవాడ(పట్టణం), భూమసూచి
శాం.రూ.!- "పట్టుమెట్ట"......" 31, 773. S.I.I - IV.
ప్రస్తుతం విజయవాడ మహా నగరంగా రూపొందింది. కాని నిజానికిది స్వతంత్ర గ్రామం. మెట్ట అంటే ఎత్తైన భూమి. పట్టు మెట్ట అంటే బాగా ఎత్తైన భూమి. లేదా నది ఒడ్డున గల భూమి అని కూడా చెప్పవచ్చు. సమతలంగా వున్న భూమి అని మరొక అర్థం.

991. పటమట. లంక : విజయవాడ(పట్టణం) ; గ్రామనామసూచి.
పటమట — చూ: 990
"పటమటకు అనుబంధంగా ఉన్న లంక. పటమట లంక. దీనిని పడమటిలంక అని కూడా అంటారు. ఉచ్చారణలో పడమట అని కూడా ఉంది. పటమట లంక క్రమంగా పడమట లంక అని వ్యవహార రూపాన్ని పొందింది!"
బాల గంగాధరరావు. తి: 1995: 100.

992. పడమటి. పాలెం : కలిదిండి , దిక్సూచి.
కలిదిండికి పడమటి దిక్కున వున్న గ్రామం ఇది.

993. పడమటి. లంక : అవనిగడ్డ , దిక్సూచి.
ఇది చిరువోలు లంకకు పడమటి దిక్కున ఉన్న లంకలో ఉన్న గ్రామం.

994. పడవల వారి. పాలెం : కొడూరు , వ్యక్తి సూచి.
పడవల్ని నడుపువారు(తెడ్డు) ఈ యూరు చేరియున్నారు కలరింతం.
పడవల ఇంటిపేరుగా కూడా ఉంది.

995. పడాల వారి. పాలెం : కొడూరు , ఇంటిపేరు సూచి.

పడాల < (సం) భట్టపాల. సమీపంలోనే సాధిపతి. తెలుగు
వారిలో 'పడాల' ఇంటి పేరుగా ఉంది.

996. పట్టా రాయుడు . కోట : మొలుపూరి , వ్యక్తినామ సూచి.
పట్టా . రాయుడు ; పట్ట + ఆ , పట్ట < పట్ట(సం)
ఈ (గ్రా)మానికి 'బొత్తెన పాలెం' అనే పర్యాయ నామం ఉంది.

997. పమిడి . ముక్కల : పమిడిముక్కల , వృక్ష సూచి.
పమిడి — ఒక రకం వెలుక్కాయ. పత్తిలో పమిడి పత్తి అనేది
ఒక రకం. గుంటూరు జిల్లాలోని పైడిపాలు, పైడిపాడు
వైపు ఈ పొలాల్లోని ప్రత్యేక మాపయం ఈ పమిడి నుండి
వచ్చినదే. — బాలగంగాధరరావు: 1995: 102.

998 పరమానందుని . పేట : నవాదిండి , వ్యక్తినామ సూచి.

999 పన్నస : గుడివాడ , వృక్ష సూచి.
పన్నస < పన్నాస — సజ్జగడ్డి రకమైన గడ్డి (శం.వా.)

1000 పన్నసాల : గూడూరు , వృక్ష సూచి.
పన్నసాల — ఆకుటిల్లు, పడకపడు (ఆం.వా.)

1001 పత్రు . చివర : సోగాయలంక , భూమి సూచి.
పత్రు < పఱ్ఱ - పఱ్ఱు - ఉప్పు పండే చోటు, బయలు,
సున్నపురాళ్లు లాగా ఉన్న మట్టిని తొలిచేది మొదలైనవి.
పఱ్ఱు — పొలము, పొలంలాగా ఉండే మెట్టనేల (మాం.వ్యా.ప.కోశ)
చివర — అంతము నుండి వాడి. సముద్రానికి దగ్గరలో
ఉన్న గ్రామాల్లో ఒకటి.

1002 పర్వతా . పురం : చినపుల్లాయి , పర్వత సూచి.
పర్వతా < పర్వత + ఆ - ఔపవిభక్తికం.

1003 పరిటాల : కంచికచర్ల , సైన్య సూచి
పరిటి — తేనె, సమూహము (శ.ర.)

1004 "జూరాపల్లి" పాలెంను పెదలు జాతులు దోసికి పాలములుగా వ్యవహరించారు.

1005. పరువారెడ్డి వారి. పాలెం : కోడూరు, కింది పేరుసూచి.
1006. పూలాంకపాటి. గూడెం : గుడ్లవల్లేరు, (గ్రా)మనామసూచి.
1007. పల్లెం. పల్లి : వీరులపాడు, భూసూచి.
పల్లెము — కొలను, పల్లపునేల.
1008. పల్లి. గిరి — నందిగామ, భూసూచి.
పల్లి — పల్లము.
1009. పల్లి. పాలెం (బుద్ధిరెడ్డిలంక గ్రా): అవనిగడ్డ, కులసూచి.
పల్లి < పల్లెకారు - చేపలు పట్టే వృత్తి వారు.
1010. పల్లె. పాలెం (పులిగడ్డ గ్రా): అవనిగడ్డ, కులసూచి.
పల్లి — చూ: 1010
1011. పల్లి. పాలెం (బచ్చువారిలంక గ్రా) అవనిగడ్డ, కులసూచి.
1012. పల్లి. పాలెం (ఎడ్లంక గ్రా) అవనిగడ్డ, కులసూచి.
1013. పల్లెం. పాలెం : [illegible] : కులసూచి.
1014. పల్లె. గూడెం : ముదినేపల్లి : కులసూచి.
1015. పల్లె. మామిళ్ళపాలెం : మచిలీపట్నం, కులసూచి.
మామిళ్ళ. పాలెం (వృక్షసూచి)
1016. పల్లె. పాలెం (నీలిపూడి గ్రా) కృత్తివెన్ను, కులసూచి.
1017. పల్లె. పాలెం (గరిశపూడి గ్రా) కృత్తివెన్ను, కులసూచి.
1018. పల్లె. పాలెం (చిలకలపూడి గ్రా) మచిలీపట్నం, " "
1019. పల్లె. పాలెం (చిన్నాపురం గ్రా) మచిలీపట్నం, " "
1020. పల్లె. పాలెం (మోదుమూడి గ్రా) అవనిగడ్డ, " "
1021. పల్లె. పాలెం (నాగాయతిప్ప గ్రా) అవనిగడ్డ, " "
1022. పల్లె. పాలెం : మోపిదేవి, " "

1023. పల్లెర్ల. మూడి : సూళ్ళపేట, వృక్ష సూచి.
పల్లెర్ల < పల్లేరు ≯ పల్లెరు + లు + అ.

1024. పల్లెర్ల. మూడి : తిరువూరు, వృక్ష సూచి.
చూ : 1023

1025. పల్లె. వాడ : కైకలూరు, కులసూచి.

1026. పసల. పూడి : మండవల్లి, జంతు సూచి.
పసల < పశులు < పశువులు.

1027. పసు. పురం : నాగాయలంక, జంతుసూచి.

1028. పసుభట్ల. పాలెం : గుడ్లవల్లేరు, వృత్తిసూచి.
పసుభట్ల < పశుభట్లు. పాలకులకు (జమీందారులకు) చెందిన పశువులను సంరక్షించేవారిని "పశుభట్లు" అని వ్యవహరిస్తారు.

1029. పసు.మర్రు : పామర్రు, జంతుసూచి.
చూ : 1026 (గ్రామం భౌతిక పరిసరాలను బట్టి పసు శబ్దానికి కన్నడంలోని (పసు - to devide, to separate) విభజించు అను అర్థం. సరిపోలుతుందని పుల్లేరు అనే వాగు ఈ గ్రామం మధ్య నుంచి ప్రవహిస్తోందని గుంటూరు జిల్లాలోని ఇదే పేరు గల గ్రామం మధ్య నుంచి ఓగేరు అనే వాగు ప్రవహిస్తోందని ఒక అభిప్రాయం. (రా.శి.శే. పి. 188 అనుక్రమం.

గుంటూరు జిల్లాలోని "పశువేములు" లోని పశు జంతు సంబంధి కాదు. అది ఒక రకం మొక్క: పశువుల, పశువేరు అనే గ్రామనామాలు దీనిని పోలినవి.

బాల గంగాధరరావు. పై ; 1995 :

1030. ప్రత్తి. పాడు : మండవల్లి ; వృక్ష సూచి.

1031. ప్రసాదం.పాడు : విజయరుపాడు[గ్రామీణ], వ్యక్తినామసూచి.
ప్రసాదం < ప్రసాదమర్రి.

1032. ప్రాకర్ల : పామర్రు , పార్శ్వపదసూచి.
ప్రాత.కర్ల > ప్రాకర్ల ; కర్ల - అస్పష్టం.

1033. ప్రాగోలు : చల్లపల్లి , పార్శ్వపదసూచి.
ప్రాత.గోలు ; గోలు - అస్పష్టం.

1034. పాటి.మీద : మచిలీపట్నం, భూసూచి.
పాటి : ఒకరకమైన భూమి. మీద - ఉత్తరదేశం తెల్పేది.

1035. ప్రాత.ఉపకావి : నాగాయలంక , పార్శ్వపదసూచి.
ఉపకావి - వృక్షసూచి. ఉప్పునేలల్లో పెరిగే ఒకరకం గడ్డిమొక్క. ఉప్పి అంటారు. కావి - అస్పష్టం.
ఇదిగాక ఉప్పుగడ్డి, ఉప్పుగడ్డి అనే పేరుతో మాగాణిలో వచ్చే కలుపు మొక్క ఉంది.

1036. ప్రాత.ఏరు : మచిలీపట్నం , పార్శ్వపదసూచి.
ఏరు - ప్రవాహము.

1037. ప్రాతం.పాడు : చందర్లపాడు , వ్యక్తినామసూచి.
ప్రాతం < పాతమ్మ — గ్రామదేవతాసూచి.

1038. ప్రాత.కోట : అవనిగడ్డ , పార్శ్వపదసూచి.

1039. ప్రాత.తిరుపూరు : తిరుపూరు , పార్శ్వపదసూచి.
తిరు.పూరు : 'తిరు' - శ్రీ, శ్రీ అనే అర్థాలున్నాయి. అందులో మొదటిది 'లక్ష్మి' అనే బోధపడుతోంది. తర్వాతా తమిళ వైష్ణవ మత ప్రచారం, ప్రాబల్యము ఎక్కడెక్కడ ఎలా ఉండేదో మనం తెలుసుకోడానికి వీలు కలుగుతుంది. అనంతర కాలంలో సంస్థానంగా రూపుదిద్దుకొంది. మూడు గా అన్నదమ్ములు విభజించుకొన్నారు. అందులో ఇదొకటి.

1040. పాపన్న. పేట : గూడూరు, వ్యక్తి నామ సూచి.

1041. పాప. నాగులూరు : రెడ్డిగూడెం, పూర్వపద సూచి.
నాగులు. ఊరు. వ్యక్తి నామ సూచి.

1042. పాప. పాడు : విజయవాడ(గ్రామీణ), పూర్వపద సూచి.

1043. పాప. చెల్లంకొండ వారి పాలెం : చందర్లపాడు, పూర్వపద సూచి.
చెల్లంకొండవారి. పాలెం ('ఇంటిపేరు' సూచి)

1044. **పాప**. మడక : కోడూరు, పూర్వపద సూచి.
మడక — భూ సూచి. మడక - పంటభూమి(శ.ర) నాగలి(ఆం.వా)

1045. పాప. మాడేరు : చల్లపల్లి, పూర్వపద సూచి.
మాడేరు — ఒక ప్రవాహం.

1046. పాప. మాలపల్లి : ముగిడి పల్లి, పూర్వపద సూచి.
మాల. పల్లి — కుల సూచి.

1047. పాపలవాని. **పాలెం** : కోడూరు, కుల సూచి.
పాపలవాడు — ఈడిగెల్లో శాఖా భేదము., తొగటల్లో ఇంటి పేరుగా కూడా ఉంది.

1048. పాపవినాశనం : ఘంటసాల, సామాన్యనామ సూచి.
కృష్ణా నది పాయకు 'పాపవినాశనం' అని పేరు. దాని ఒడ్డున ఉన్న గ్రామం ఇది. అదే పేరుతో వ్యవహరింపబడుతోంది. శ్రీ కాకుళేశ్వర మహా విష్ణువు దేవాలయానికి అతి చేరువలో ఉంది. ఇందులో స్నానమాచరించి భక్తులు ఆంధ్రమహా విష్ణువుని దర్శిస్తే తమ పాపాలు నాశనమౌతాయని వారి విశ్వాసం.

1049. పామర్రు : పామర్రు, మండల సూచి.
పాము. మర్రు ; పాము — సర్పము. పడగంతమాకారం తెలిపిస్తుంది.
కృష్ణా జిల్లా గెజిటీర్ దీనిని "పాములమర్రి" గా పేర్కొన్నది.
శా. రూ: - పాంబఱ్ఱు. రెండవ అమ్మరాజు, బందరు శాసనం.

1050. పాములపాటివారి.పాలెం : తోట్లవల్లూరు, ఇంటిపేరుసూచి
పాములపాడు+ఇ. షష్ఠీవిభక్తికం.

1051. పాముల.పాడు : పెదపాడు , జంతుసూచి.

1052. పాములు.లంక : తోట్లవల్లూరు , జంతుసూచి.

1053. పాయకా.పురం : విజయవాడ(పట్నం), బిరుదుసూచి.
పాయకారి — భాగ ప్రకారము భూస్వామ్యత్వము లేనిరైతు. పాయక్ అనే ఉర్దూ పదానికి బిరుదు అని అర్థం. యుద్ధభూమిలో అగ్రభాగాన నిలిచే వాడని శబ్దార్థం. ఇదే పూర్వ నామంతో "పాయకరావుపేట" అనే గ్రామం విశాఖపట్టణం జిల్లాలో ఉంది. పాయకా — village watchman [M.A.M.P. —Vol-II]

1054. పార్వతీ.పురం : కపిడింకి , దేవతాసూచి.

1055. పాలంకి.పాడు : మొవ్వ , గ్రామనామసూచి.
పాల.అంకి — వృక్షసూచి. ముళ్ళపాల, పాలకొడిస అనేవి ఒకే రకం మొక్కలు. శీతక అనేది ఒక వృక్షజాతి.

1056. పాలకాయ.తిప్ప : కోడూరు, వృక్షసూచి.
పాలకాయ — ఒక రకం చెట్టు. నల్ల నేలల్లో ఎక్కువగా పెరిగే గడ్డి మొక్క. ఇది పాడి పశువుల మేతకు ప్రశస్తం.

1057. పాల్.పేట : కవిడింకి , వ్యక్తినామసూచి.
పాల్ అనేది ఒక క్రైస్తవ నామం.

1058. పాల.పురం : నందివాడ , వృక్షసూచి.
చూ: 1055

1059. పిచ్చికల.పాడు : పమిడిముక్కల, పక్షిసూచి.
పిచ్చికలు+అ
పిచ్చిక < పిచ్చుక — ఊరపిచ్చుక, చటకము.

1060 పిచ్చిగల.పాడు : జి. కొండూరు, పక్షిసూచి.
చూ: 1059 పిచ్చిగల < పిచ్చికల.

1061. పిట్టలంక : కోడూరు ; పక్షిసూచి.
పిట్టలు + లంక.

1062. పిన. గూడూరు లంక : గూడూరు ; పరిమాణసూచి.
గూడూరు. లంక (గ్రామనామసూచి) గూడు. ఊరు. [వృక్షసూచి]

1063. పిన. పాక : జి. కొండూరు , పరిమాణసూచి
పిన్న > పిన = చిన్న ; పాక = దూలము యుంచక కట్టిన ఇల్లు (శ.ర)

1064. పిన్నమరెడ్డి. పల్లి : ఆగిరిపల్లి ; వ్యక్తినామసూచి.

1065. పిరుదు. గడ్డ : ఘంటసాల ; దిక్సూచి.
పిరుదు = వెనుక.

1066. పిల్లం. గొల్లపాలెం : మచిలీపట్నం ; అస్పష్టం.
పిల్లం. = తడుకన్ను , తడుకన్ను కలది (చిల్లము, చుల్లము)
గొల్ల. పాలెం (కులసూచి)

1067. పిల్లారిసెట్టి. పాలెం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1068. పిళ్లి. పాడు : మండవల్లి ; జంతుసూచి
పిల్లి = జంగురు పిల్లి, నీరు పిల్లి, జవాది పిల్లి, పునుగు పిల్లి, బూతు పిల్లి.

1069. పిళ్లివాండ్ల. లంక : తోట్లవల్లూరు, ఇంటిపేరుసూచి.

1070. పీత. వలస : కృత్తివెన్ను ; జలచరసూచి.
పీతలు కాలువ గట్ల వెంబడి, పంట చేలగట్లవెంబడి నీరు బాగా ఉన్న చోట్లలో కలుగులు చేసుకొని ఉంటాయి. వేసవి కాలంలో కూడా ఈ ప్రాంతాన నీరు సమృద్ధిగా ఉండడం వల్ల ఇతర ప్రాంతాలలోని పీతలు ఇక్కడికి వలస రావడం వల్ల ఇక్కడేర్పడిన గ్రామం 'పీత వలస' అని వ్యవహరించబడుతోంది.

వలస :- రాజోపద్రవాదులచే, కరువు కాటకాదులచే

ఒక ప్రాంతము విడిచి మరొక ప్రాంతమునకు వెళ్ళుట.

1071. పుచ్చ. గడ్డ : చల్లపల్లి ; వృక్ష సూచి.

పుచ్చ = దోస జాతికి చెందిన తీగ పైరు, వీటిల్లో పండ్లుగా తినేవి, కూరగా ఉపయోగించేవి కూడా ఉన్నాయి. అడవి పుచ్చతో కూర, పెద్ద, వెర్రి పుచ్చలు అనే రకాలున్నాయి.

— మాం. వృ. వం. కో — వాల్యూం -I

1072. పుట్ట. గుంట : నందిగాడు ; భూసూచి.

పుట్ట = వల్మీకము [చెదలు పెట్టిన పుట్ట]

1073. పుట్ల. చెరువు : మండపల్లి ; భూసూచి.

పుట్టలు + అ > పుట్ల. చూ: 88

1074. పుత్రేల : విసనవపేట ; సామాన్య సూచి.

పుట్టి. రేల

పుట్టి = జల ప్రవాహాన్ని ఒక ఒడ్డు నుండి మరో ఒడ్డుకి దాటడానికి ఉపయోగించే సాధన విశేషము.

రేల < రేవుల < రేవులు + అ < రేవు + లు.

రేవు - జలాశయము దగ్గర గాని ప్రవాహం దగ్గర గాని ఒక వైపు నుండి మరో వైపుకి పోవడానికి అనుకూలమైన ప్రదేశము.

1075. పున్నమ్మ. దిబ్బ : కృత్తివెన్ను ; వ్యక్తినామ సూచి

దిబ్బ = ఎత్తైన భూ ప్రదేశము.

1076. పునాది. పాడు : కంకిపాడు ; అస్పష్టం.

పునాది = గోడ క్రింద పుట్ట, మూల బంధము (శ.ర.)

జువ్వాది, మందాడి, మల్లాది, వడ్డాది, వగైరాలతో పోల్చి చూసినప్పుడు 'పునాది' ఒక గ్రామ నామంగా భాసిస్తోంది. ఆ గ్రా పేరుతో నేడు గ్రామం కానరాదు.

1077. పురికి వారి - పాలెం : గుడ్లవల్లేరు ; ఇంటిపేరుసూచి
1078. పురిటి - గడ్డ : చల్లపల్లి ; అస్పష్టం.
అవనిగడ్డ, పులిగడ్డ సామీప్యంలో త్రివాహ సమీప భూభాగంగా తోస్తుంది.

1079. పురిటి - పాడు : గుడ్లవల్లేరు ; అస్పష్టం.
శా.రూ :- 'పొట్టిపాడు' : - రెడ్డి సంచిక, P.45.
1080. పురుషోత్తమ - పట్నం : గన్నవరం ; వ్యక్తినామసూచి.
ఇది ఆగిరిపల్లి గన్నవరం పోవు మార్గంలో ఉంది. "1468-1497 మధ్య కాలంలో కటకం గజపతులు బెజవాడ దగ్గరలో పురుషోత్తమపట్నం అనేది ఒకటి నిర్మించారు. బెజవాడ దగ్గర నున్న పురుషోత్తమ పట్టణమునే ప్రతాపరుద్రగజపతి (1497-1538) కాలమున బాహుబలేంద్ర గజపతి, విద్యాధర గజపతియు నాపట్టణమున నుండిరి." [ఆరుద్ర - సమగ్రాంధ్ర సాహిత్యం - 9 సం, పుట 41]
1081. పుల్ల - పాడు : పెడన ; వృక్షసూచి.
పుల్ల = పుల్లదాని మ్రాను; ఒకానొక వృక్ష, తృణ విశేషము.
1082. పులవర్తి వారి - గూడెం ; పెదపారుపూడి ; ఇంటిపేరుసూచి.
1083. పులి - గడ్డ : అవనిగడ్డ ; భూసూచి.
పులి - సాగు చేయబడని భూమి, అనాది బంజరు (శ.ర.)
పో.చూ :- పులిపెండుల, పులిచింతల వృక్ష సూచిగా భాసిస్తున్నాయి. ఇదే కాక పులికి అనే అర్థం కూడా ఉంది. దాని కుదాహరణగా 'పుల్లేరు' ను చెప్పుకోవచ్చు.
1084. పుల్లాయి వారి - దిబ్బ : నాగాయలంక ; వ్యక్తినామసూచి.
పుల్లాయి < పుల్లయ్య. తెలుగువారు పుట్టిన సంతానం బ్రతకక పురిటిలోనే చనిపోతున్నప్పుడు పుల్లయ్య, పెంటయ్య అని పిలుచుకోవడం ఆచారంగా కనిపిస్తుంది.

1085. పుల్లూరు : మైలవరం ; తృణా సూచి.
పుల్ల + ఊరు ; పుల్ల = కసవు, తృణాము, పశువుల
మేతకు ఉపయోగపడు గడ్డి.

1086. పూల-పత్రు : మండువల్లి ; వృక్ష సూచి.
పూల < పూలు < పువువ్+లు.

1087. పూడూరు : పెడన ; భూమా సూచి.
పూడి · ఊరు ; పూడి = చిన్నగ్రామము (సం) పూర్
పూడి > పూడు = అతి పల్లపు ప్రదేశంలో ప్రవహించు
జల ప్రవాహం వెంబడి గల భూప్రదేశము.
నేపూడి, కాజ పూడి గ్రామ నామాల్లో పూడి ద్వితీయావ
యవంగా కనపడగా, ఈగ్రామనామంలో ప్రథమావయవ
గా కనబడుతోంది.

1088. పూషడము : ఘంటసాల ; వృక్షసూచి
పో.చూ : కన్నడం: పూష్య · అడుం :
పూష = A King of Mulberry Morcus Indica-Kittle.

1089. పెంచికల-మర్రు : కైకలూరు ; సామాన్య సూచి.
పెంచికలు + అ < పెంచిక + లు.
పెంచిక = తలపెంకు, ఇంటికి కప్పుడు ఓడు బిళ్ల (శశ.)

1090. పెండెంద్రు : గుడ్లవల్లేరు ; పరిమాణ సూచి.
పెను + చెంద్రు పో.చూ : నూజెండ్ల, వేజెండ్ల. వీటి
పోలికతో చూసినప్పుడు చెండ్ల చెట్టు పేరుగా భావించడా
నికే వీలుంది. నూగు < నూజు కల చెంద్రు. అంతే కాక
నూజుళ్ళ (నూజెండ్ల) వేజెళ్ళ (వేజెండ్ల)గా వ్యవహారంలో
ఉండటం, అందరి చవారంద్రు ఉచ్చారణ కలదికావడం
కూడా పై ఉదాహరణకు ఉపబలకం. ఇక చెవెంద్రు.

లోని పెండ్రు, వ్యస్తంగా పేండ్రు అనే గ్రామం ఉండటం గమనార్హం. కనుక 'పేండ్రు' కూడా పెంటి పొలికలో చెట్టు పేరు వలనే గోచరిస్తోంది.

1091. పెంటలవారి గూడెం : వత్సవాయి ; ఇంటిపేరుసూచి

1092. పెండ్యాల : కంచికచర్ల ; వృక్షసూచి

పెండు + ఆలం కలయిక పెండులం. పెంటు, పెండు, పేడు, పెడ్డ, బెడ్డ ఇవన్నీ ఒకే మూల ధాతువు నుండి ఏర్పడ్డాయి. అయితే ఈ గ్రామనామం లోని పెండు, పెంటు నుండి ఏర్పడింది. లోగడ వివరించిన పెంట పశువులను మంద వేసే స్థలంగా చెప్పినది, ఇది ఒకటి కాదు. ఆల, అల శబ్దాలు స్థిరీకరణవాచకాలుగా గల గ్రామనామాలు వృక్ష సంబంధులుగా చెప్పడం జరిగింది. పెంటూరు అనేది తెలంగాణా జిల్లాలో విరివిగా పెరిగే ఒక రకం కలుపు మొక్క. పెంటూంటు (Hibiscus species) అనేది అడవి గోగు జాతికి చెందిన కలుపు మొక్క. ఈ రెంటిలో ఒకదాని నుండి వ్యుత్పన్నమై ఉండవచ్చును."①

① ఒక ఊరి కథ ; బాలగంగాధరరావు ; పుట : 109, 1995.

1093. పెందుర్రు : బంటుమిల్లి ; పరిమాణసూచి.

పెను + ఉర్రు ; శా. రూ :- 'పెంటూర' బృహత్పలాయన జయవర్మ (బందరు తాలూకా) కొండముది శాసనము. క్రీ. శ 275. ఎం. ఇం - VI ; సం : 31, 67 P

1094. పెడన : పెడన ; అస్పష్టం.

1095. పెడసన గల్లు : మొవ్వ ; సామాన్యనామసూచి.

పెడసన - అస్పష్టం.

1096. పెద అవుటు పల్లి : ఉంగుటూరు ; పరిమాణసూచి.

అవుటు పల్లి అస్పష్టం.

1097. పెద.ఎరుకపాడు : గుడివాడ ; పరిమాణ సూచి.
ఎరుక. పాడు (కులసూచి)

1098. పెద. కమ్మలవారిపాలెం : నాగాయలంక ; పరిమాణ సూచి.
కమ్మలవారి. పాలెం. (కులసూచి)

1099. పెద. కళ్ళేపల్లి : మోపిదేవి ; పరిమాణసూచి.
కళ్ళే. పల్లి. (సముద్ర సూచి) కడళ్ళు. పల్లి > కళ్ళు+పల్లి.
— ఏ లోప విభక్తికం. కడలి + లు > కడళ్ళు.

శా. రూ:- ① "కళ్లేపల్లి" - పెదకళ్లేపల్లి శాసనము-SII-VI.
② కడలుపల్లి - 81.
③ కడలుపురి నాగేశ్వరు - S.I.I-VI.
④ కడలు పల్లి - 8:56- కడలుపల్లి నాగేశ్వరునకు.

"యత్ర నాగేశ్వరో దేవః కృష్ణా నద్యోత్తర వాహిని
తత్ర స్నాత్వాచ పీత్వాచ పునర్జన్మ నవిద్యతే॥
- అని స్థల పురాణం. ఆధునికులలో ఒకరు దీనిని కదళీ పురమని సంభావించిరి." (కృష్ణా డిస్ట్రిక్ట్- 1988: )

1100. పై-శాసనస్థ రూపాల్ని బట్టి చూస్తే కడలుపల్లి సముద్ర తీరంలో ఏర్పడ్డ గ్రామమని తెలియుచున్నది. అనగా కృష్ణా నది ముఖద్వారమని భావించాలి. నేడు కృష్ణానది తన గమన గతిని మార్చుకోవడం వల్ల నేటి కళ్ళేపల్లికి సముద్ర తీరానికి చాలా దూరం ఏర్పడిందని భావించాలి.

1101. పెద. కామనపూడి : ముదినేపల్లి ; పరిమాణ సూచి.
కామన.పూడి (వ్యక్తినామసూచి) కామన < కామన్న

1102. పెద-కొమిర : గంపలగూడెం; పరిమాణసూచి.
(కా)కొమిర - అస్పష్టం.

1103. పెద. కోటువారి పాలెం : విస్సన్నపేట ; పరిమాణ సూచి.
కోటు వారి. పాలెం (ఇంటి పేరు సూచి)

1104. పెద. గమళ్ళల పాలెం : నాగాయలంక ; పరిమాణ సూచి
గమళ్ళలు + అ + పాలెం : గమళ్ళ+లు < కమళ్ళ (కులసూచి)

1105. పెద. గవళ్ళ పాలెం : చల్లపల్లి ; పరిమాణ సూచి.
గవళ్ళ. పాలెం [కులసూచి]

1106. పెద. గరువు : ముదినేపల్లి ; పరిమాణ సూచి.
గరువు — భూ సూచి.

1107. పెద. గాన్నూరు : ముదినేపల్లి ; పరిమాణ సూచి.
గాన్న. ఊరు - అస్పష్టం

1108. పెద. గొల్ల పాలెం : కృత్తివెన్ను ; పరిమాణ సూచి.
గొల్ల. పాలెం (కుల సూచి)

1109. పెద. గౌడ పాలెం : నాగాయలంక ; పరిమాణ సూచి.
గౌడ. పాలెం (కులసూచి)

1110. పెద. పట్నం : మచిలీపట్నం ; పరిమాణ సూచి.

1111. పెద. పల్లి పాలెం : కృత్తివెన్ను ; పరిమాణ సూచి.
పల్లి. పాలెం (కులసూచి)

1112. పెదపాటివారి. గూడెం : ముసునూరు ; ఇంటిపేరు సూచి.
పెదపాడు + ఇ ; వారు + ఇ షష్ఠీ విభక్తికం.

1113. పెద. పారుపూడి : పెదపారుపూడి ; పరిమాణ సూచి.
పారు. పూడి (ప్రవాహ సూచి)

1114. పెద. పాలపర్రు : ముదినేపల్లి ; పరిమాణ సూచి.
పాల. పర్రు (వృక్ష సూచి)

1115. పెద. పాలెం : నాగాయలంక ; పరిమాణ సూచి.

1116. పెద. పాలెం : ఘంటసాల ; పరిమాణ సూచి.

1117. పెద. పుల్ల పూడి : కలిదిండి ; పరిమాణ సూచి-
పుల్ల. పూడి (భూ సూచి)

1118. పెద. పులిపాక : పెనమలూరు ; పరిమాణ సూచి.
పులి. పాక (భూ సూచి) వి.చూ: 1083

1119. పెద. పూడి : మొవ్వ ; పరిమాణ సూచి.
పూడి : చూ. గ్రా. నా. వ్యు.

1120. పెద. పోతే పల్లి : మచిలీపట్నం ; పరిమాణ సూచి-
పోతే. పల్లి (వ్యక్తి నామ సూచి)

1121. పెద. ప్రోలు : మోపిదేవి ; పరిమాణ సూచి.
ప్రోలు : చూ. గ్రా. నా. వ్యు.
శా. రూ:- పెద్దవోలు, పెద్ద ప్రోలుతో" 100, SII-I శ.సం
1188, లాడుకొండు శాసనము. 95, 408.

1122. పెద. మద్దాలి : పామర్రు ; పరిమాణ సూచి-
మద్ది. ఆలి (వృక్ష సూచి)
శా. రూ: "మాద్దా పల్లి" - మొదటి విజయసింహ వల్లభుని
పెద మద్దాలి శాసనము. (గుడివాడ తాలూకా)
ఇం. ఎం: XIII పుట: 137

1123. పెద. మాలపల్లి : పెదపారుపూడి ; పరిమాణ సూచి
మాల. పల్లి (కుల సూచి)

1124. పెద. ముత్తేవి : మొవ్వ ; పరిమాణ సూచి.
ముత్తేవి < ముక్తేవి < ముక్తి. దేవి.
కృష్ణానది ప్రవాహ గతిని మార్చు కొనక పూర్వము
ఈ ప్రాంతం గుండా ప్రవహించేదని తెలియు చున్నది.

ఇచ్చట కృష్ణానది రెండుగా చీలి ముందు కు సాగి మరల

కలిసి ప్రవహించుటచే ఇచ్చట దీవి ఏర్పడినది. నది సంగమించే చోటు పవిత్రమైన నదిగా భావింపబడేది. ఈ తీర ప్రాంతాన ఋషులనేక మంది ఆశ్రమములు ఏర్పాటు చేసికొనిరనియు, వారిలో అవనిగడ్డ దగ్గర వశిష్ఠ మహర్షి పులిగడ్డ వాల్మీకి వ్యాసమహర్షి, మొదలైనవారు ముఖ్యులుగా ఇక్కడ ముక్తి సదస్సులు జరిపెడివారని, అందువల్ల ఈ ప్రదేశము పవిత్రమై ముక్తి నిచ్చు నది కనుక "ముక్తిదీవి" అనే పేరు వచ్చినదని తెలియుచున్నది [విజయవాడ, కృష్ణాపుష్కర మాహాత్మ్యము P. 65] ఆ ముక్తి దీవి క్షేత్రమంగా ముక్తేవి గా, ముత్తేవిగా జనవ్యవహారంలో రూపాంతరం చెంది ఉండవచ్చు.

1125. పెద. మోదుగపల్లి : వత్సవాయి ; పరిమాణసూచి.
మోదుగ. పల్లి. (వృక్ష సూచి)

1126. పెద . యాదర : నాగాయలంక ; పరిమాణసూచి.
యాదర :- సముద్రము నంటి యున్న గ్రామాన్ని యాదర అంటారు.

1127. పెదరాయుడు . తోట : మొవ్వ ; వ్యక్తినామసూచి.
తోట – పండ్లు లేక పూల వనము.

1128. పెద . లంక : కలిదిండి ; పరిమాణసూచి.
లంక = నదీ ప్రవాహం మధ్యలో ఇసుక, ఒండ్రు మట్టి మేటు వేసిన భాగాన్ని లంక అంటారు.

1129. పెద . విరివాడ : నందివాడ ; పరిమాణసూచి.
విరి. వాడ . [పూలసూచి]

1130. పెద్దమళ్ళ . పాలెం : ఇబ్రహీంపట్నం ; గ్రామదేవతాసూచి.

1131. పెద్ద . వరం : నందిగామ ; పరిమాణ సూచి.
వరం : కుంకుమ పువ్వు, పుణ్యనిధి దేవతాదుల వలన పొందబడిన కోరిక. పై అర్థాన్ని బట్టి చిన్న రాజ్యాలకు, సంస్థానాలకు - ఆర్థిక సైనిక నిధి నిలయాలు.

1132. పెద్ద. వరం : తిరువూరు ; పరిమాణ సూచి.
వరం : చూ : 1131

1133. పెద్దా . పురం : వీరులపాడు ; పరిమాణ సూచి

1134. పెనమ . కూరు : తోట్లవల్లూరు ; వృక్ష సూచి.
'పెనమ' అనేది ఒక రకం మొక్క. 'పేనార' అనే పేరుతో కన్నడంలో ఒక చెట్టు ఉంది. (బాలగంగాధరరావు - జై : 1995 : పుట - 111) భోజరాజీయము కృతి అవతారికలో పెనమకూరు : పేరు ప్రస్తావించబడుటను బట్టి ఇది క్రీ.శ 14 - 15 శతాబ్దాల మధ్య కాలం నాటిదని తెలియుచున్నది.

1135. పెనమలూరు : పెనమలూరు ; వృక్ష సూచి.
పెనములు . ఊరు , పెనమ + లు

1136. పెను.గంచి. ప్రోలు : పెనుగంచిప్రోలు ; పరిమాణ సూచి
పెను = పెద్ద ; గంచి . ప్రోలు .
గంచి < కంచి = చూ : క :
శాసనాలలో ఇది 'బృహత్కాంచీపురం'గా సంస్కరింపబడుంది. ఈ నతవాటి సీమలోని 3 కంచులలో కొణకంచి, కంచికచెర్ల, కంచిప్రోలు లలో ఇది పెద్దది గా వడం వల్ల "పెనుగంచిప్రోలు" అని వ్యవహరింపబడుతుండ వచ్చు. [శ. సం : 1169. అనగా క్రీ. శ : 1247. శాసనకాలం]

1137. పెను.గొలను : గంపలగూడెం ; పరిమాణసూచి.
పెను = పెద్ద. ఈ చుట్టుప్రక్కలనున్న కొలనులలో పెద్ద
కొలనుకి సమీపంలో ఏర్పడిన గ్రామం కావచ్చు.

1138. పెను. మల్లి : పెడన ; వృక్షసూచి.
పో. చూ:- పెనుమల్లి < పెనుమూలి.
పెనుమూలి : ఒక రకం మొక్క.

1139. పెను. మల్లి : ముదినేపల్లి ; వృక్షసూచి.
చూ: 1138

1140. పెనుమాక. లంక : మండవల్లి ; పరిమాణసూచి.
పెనుమాక = పెద్ద వృక్షము. మాక. లంక
మాక < మ్రాకు < మ్రాను.
లంక : చూ - 1138

1141. పెమ్మేరు : ముదినేపల్లి ; పరిమాణసూచి.
పెను. ఏరు - యడాగమం వచ్చి పెను. యేరు. పూర్వ
[illegible] పదద్రుతం లోపించి ఉత్తర పదానికి
ద్విత్వం రాగా పెమ్మేరు అయినది.
శా. రూ:- 'పెమ్మేటి భూమి' అని భూమి తలదు.

1142. పెరకుల. పాడు : కంచికచర్ల ; కులసూచి.
పెరిక + లు > పెరకులు + అ
పెరిక = ఉప్పరులలో ఒక తెగకు చెందినవారు. మరియు
కాపులలో ఒక తెగగాను చెప్పబడే వారు.

1143. పెర్లవాని. లంక : నాగాయలంక ; వ్యక్తినామసూచి.

1144. పెరిక. గూడెం : మండవల్లి ; కులసూచి.
పెరిక - కాపులలో ఒక తెగ.

1145. పెరిక. పాలెం : పెడన ; కులసూచి.

1146. పెరికేడు : బాపులపాడు ; కులసూచి.
పెరిక -[ఈడు = (అస్పష్టం)]

1147. పెరికేడు - వంతెన : బాపులపాడు ; గ్రామనామసూచి.
పెరికేడు గ్రామ సమీపంలో విజయవాడ నుండి ఏలూరు పోవు కాలువ కలదు. దానిపై నిర్మింపబడిన వంతెనకు ఆనుకుని క్రొత్తగా ఏర్పడుచున్న గ్రామం.

1148. పెరిసే - పల్లి : పామర్రు ; అస్పష్టం.
పెరిస - పల్లి.
శా. రూ: పెరిశపల్లి - అనవేముని ధృజ్జువరం శాసనం శ. సం: 1293 - అనగా క్రీ. శ. 1371. ఈ గ్రామనామం తెలుగు వారిలో ఇంటి పేరుగా కనబడుతోంది.

1149. పెరుమాళ్ళ - గూడెం : బంటుమిల్లి ; దేవతాసూచి.
పెరుమాళ్ళ + అ: లోపవిభక్తికం.
ప్రా. చూ:- పెరుమాళ్ - విష్ణువు; వైష్ణవ బిరుదుసూచి. పెరుమ్ + ఆళ్ - పెద్దమనిషి. ప్రాచీన ద్రావిడ రాజ వంశానికి చెందిన నాయకుడు. చేరదేశ అధిపతికి పెరుమాళ్ అని కేరళలో వాడుతారు. హిందూ వ్యక్తినామ ద్వితీయావయవాల్లో ప్రయుక్తం.
[ప్రా. చూ:- నంబెరుమాళ్, తెప్పెరుమాళ్ (విశ్వనాథరెడ్డి. కేతు ; 1976 : పుట 376]

1150 పెసర - మిల్లి : గుడ్లవల్లేరు ; సస్యసూచి.

1151 పేట - కవిదిండి : కవిదిండి ; గ్రామనామసూచి.
కవిదిండి గ్రామాన్ని ఆనుకొని క్రొత్తగా మరొక పేట ఏర్పడుటం చేత "పేట కవిదిండి" అని వ్యవహరింపబడుచున్నది.

1152. పేత్రం.పాడు : డి.కొండూరు ; అస్పష్టం.
పేత్రం < పేత్రము.

1153. పేరాబత్తులవారి.గూడెం : విస్సన్నపేట ; ఇంటిపేరు సూచి

1154. పైడికొండల.పాలెం : పమిడిముక్కల ; వృక్ష సూచి.
నేలకొండ, మార్కొండల వంటిదే పైడికొండలం. పైడికొండలం అనే వృక్ష జాతిలోని రకాలు.

1155. పైడూరు.పాడు : విజయవాడ గ్రామీణ ; గ్రామనామసూచి
పైడి - ఊరు (వృక్ష సూచి)
పో. చూ:- పైడిపాల, పమిడిపర్రు, పైడికొండల.

1156. పొందుగుల : మైలవరం ; అస్పష్టం.
అందుగు = ఒక చెట్టు
పొందుగు + లు + అ = ఇది కూడా ఒక రకం చెట్టు కావచ్చు.

1157. పొక్కునూరు : చందర్లపాడు ; అస్పష్టం.
పొక్కు + ఊరు (నుగాగమం)

1158. పొట్టు.దిబ్బ : తోట్లవల్లూరు ; వృక్ష సూచి.
మొక్కజొన్న, జొన్న లకంకులను పొట్టులని ఈప్రాంతాల వ్యవహరిస్తారు. అట్టి పొట్టులు పండు ఎత్తైన ప్రదేశం కావచ్చు.

1159. పొట్టుదిబ్బ. వేణుగోపాల పురం : తోట్లవల్లూరు ; గ్రామనామసూచి.
వేణుగోపాల . పురం. (వ్యక్తనామసూచి)
పొట్టుదిబ్బకు సమీపంలో వేణుగోపాలస్వామి ఆలయం నిర్మింపబడ్డ చోటు ఏర్పడిన గ్రామానికి వేణుగోపాల పురం అనే పేరువచ్చిందని స్థానికుల కథనం.

1160. పొట్టి.పాడు : ఉంగుటూరు ; పరిమాణ సూచి
పొట్టి = చిన్నది. (శ.ర.)

1161. పొట్టేలుగుంట.పాలెం : గూడూరు ; గ్రామనామసూచి.
పొట్టేలు+గుంట (జంతుసూచి) గుంట = చెరువు.

1162. పొట్ల.పాడు : ఉయ్యూరు ; వృక్షసూచి.
పొట్ల - కూరగాయలులో ఒక రకం.

1163. పొట్లూ.పాలెం : మచిలీపట్నం ; వృక్ష సూచి.

1164. పొణుకు.మూడు : ఉంగుటూరు ; వృక్ష సూచి.
పొణుకు = తేలికవైన ఒకానొక దినుసు కర్ర. కొండపల్లి బొమ్మల తయారీకి ముడి సరుకుగా ఈ కర్రను ఉపయోగిస్తారు.

1165. పొణుకు.మూడు : నందివాడ ; వృక్ష సూచి.
దండుగానపూడికి శివారు (గ్రామం) ఇ.వి. చూ:-

1166. పొన్నగంటి.గూడెం : గుడ్లవల్లేరు ; వృక్ష సూచి.
పొన్నగంటి - ఒక రకం ఆకుకూర.

1167. పొన్న.వరం : వీరులపాడు ; వృక్ష సూచి.
పొన్న - ఒక రకం పూల చెట్టు.

1168. పొన్న.వల్లి : చందర్లపాడు ; వృక్ష సూచి.

1169. పొలతి.తిప్ప : మచిలీపట్నం ; అస్పష్టం.

1170. పొలసివాని.పాలెం : నందివాడ ; జాతిసూచి.
పొలసివాడు+ఇ > పొలసివాని - సంచార జాతులలో ఒక జాతి వారు.

1171. పొలి.మెట్ల : గుడ్లవల్లేరు ; సరిహద్దు సూచి.
పొలి - మెరక నేలలు సరిహద్దుగా గల గ్రామం అగుటచే పొలిమెట్ల వ్యవహరింపబడువచ్చు.

1172. ప్రొద్దుటూరు : కంకిపాడు ; వృక్ష సూచి.
ప్రొద్దుతిరుగుడు = ఒకరకపు నూనెగింజల మొక్క.

1173. ప్రొద్దు. వాక : ముదినేపల్లి ; వృక్షసూచి.

ప్రొద్దు : చూ :

వాక < వాగు

1174. పోచం. పల్లి : జగ్గయ్యపేట ; గ్రామదేవతాసూచి.

పోచం < పోచమ్మ – ఒకానొక గ్రామదేవత.

1175. పోచ. వరం : వత్సవాయి ; వ్యక్తినామసూచి.

పోచ < పోచమ్మ. వి. చూ: 1174

1176. పోచిగాని. పాలెం : మోపిదేవి ; వ్యక్తినామ సూచి.

పోచిగాడు + ఇ.

1177. పోచిగాని. లంక : మోపిదేవి ; వ్యక్తినామసూచి.

1178. పోటు. మీద : కోడూరు ; భౌగోళిక సూచి

సముద్ర తీర ప్రాంతంలో పోటు ప్రాంతానికి ఎగువన ఉన్న గ్రామం.

1179. పోడు : కృత్తివెన్ను ; భూసూచి.

పోడు = చలువేరు పైరగు నేల, భూమి.

1180. పోతవరప్పాడు : నూజివీడు ; గ్రామనామసూచి.

పోతవరము + పాడు (పు ఆదేశము)

పోత. వరము (వ్యక్తినామసూచి)

క్రీ.శ. 12వ శతాబ్దిలో గుడిమెట్ట రాజధానిగా నందిగామ సీమనేలిన చాగి వంశీయులలో కల పోతరాజు నామధేయుల పేర వెలసినవి. (విజయవాడ తాలూకా పోతవరం నూజివీడు తాలూకా పోతవరప్పాడు మొదలగునవి) రెండవ పోతరాజు క్షీరనది (పాలేరు) ఒడ్డున తన పేర 'పోతపురము' అను అగ్రహారమును నిర్మింపించెను. [దత్తాత్రేయ శర్మ. ఎ. వి. 1988 : పుట 169.]

1181. పోత్రం.పాడు : జి. కొండూరు ; అస్పష్టం.

1182. పోతాన.పల్లి : ఘాట్రాయి ; వ్యక్తినామ సూచి.

పోతాన < పోతన్న < పోతు+అన్న.

పోతు = పెద్దమగ పశువు (మేక, గొఱ్ఱె, దున్న), క్షుద్రపు దేవత. (శ.ర.)

నరవాటి సీమ పాలకులైన చాగ వంశీయులలో 'పెదపోతన' పేరున "పోతనపల్లి" (తిరువూరు తాలూకాలో) ఏర్పడియుండ వచ్చును.

1183. పోతిరెడ్డి.పాలెం : మచిలీపట్నం ; వ్యక్తినామ సూచి.

పోతిరెడ్డి (వ్యక్తినామ సూచి) రెడ్డి – పాలకుడు, పాలకప్రతినిధి.

1184. పోతు.మర్రు : కలిదిండి ; గ్రామదేవతా సూచి

శా.సూ:- "పోతుంబర్రు" – ప్రాచీనాంధ్ర శాసనాలు; పుట 267

మర్రు : పో.చూ:- పామర్రు, పసుమర్రు. మర్రు < పర్రు.

1185. పోతుమర్తివారి.పాలెం : చల్లపల్లి ; 'ఇంటిపేరు' సూచి.

పోతు.మర్తి < పోతు.మర్రు + ఇ (గ్రామనామసూచి)

పో.చూ:- చిలకమర్తి < చిలకమర్రు; పామర్తి < పామర్రు.

1186. పోయిరెడ్డి.గూడెం : ఎ. కొండూరు ; వ్యక్తినామ సూచి.

1187. పోయిరెడ్డి.పల్లి : నూజివీడు ; వ్యక్తినామ సూచి.

1188. పోయిరెడ్డి : రాజప్రతినిధిగా నియమింపబడిన వీరుడు కావచ్చు.

1189. పోతే.పల్లి : మచిలీపట్నం ; వ్యక్తినామ సూచి.

పోతు + పల్లి – 'ఏ' ఆగమం. (ఔపవిభక్తికం)

1190. పోనసాన.పల్లి : నూజివీడు ; అస్పష్టం.

1191. పోపూరు. చందర్లపాడు ; అస్పష్టం.

పోపు. ఊరు.

1192. పోరంకి : విజయవాడ (గ్రామీణ) భూసూచి.

పోరు. అంకి

పో. చూ:- త: Leap, accumulation, మ: Leap, క: Leap, mass-Kettle.
పో. చూ:- తై: బోరు మెరక. (వేలూరాణి B.V.; 1986, 138 అను)
పోరు : సాగుబడికి రాని భూములు ; అంకి = సరిహద్దు.

1193. పోరూరు : ముదినేపల్లి ; భూసూచి.
పోరు. ఊరు. వి. చూ: 1192

1194. పోలం. పల్లి : వత్సవాయి ; గ్రామదేవతాసూచి
పోలం < పోలమ్మ < పోలకమ్మ.

1195. పోల. వరం : పామర్రు ; వ్యక్తినామసూచి.
పోల < ప్రోల — కొండవీటి రెడ్డి రాజులలో ఒకరాజు పేరు. ప్రోల శబ్దానికి T.L. లో ఖజానా, సంపద, నిధి అనే అర్థాలున్నాయి. వీటిని బట్టి సంపదలు గలవాడు అనే అర్థంతో ప్రోల శబ్దం వ్యక్తి నామాల్లో చోటుచేసికొన్నట్లు బోధపడుతుంది. అదే విధంగా ప్రోలు గ్రామనామపరంగా పన్ను వసూలు చేయు కేంద్రము, (ఖజానా) అని, వ్యక్తి పరంగా ఖజానా పాలకుడు అని రూఢి కెక్కినది.
శా. రూ:- "గ్రామం ప్రోలవరాహ్వాయం. స్వాయమదా తస్మై ములఘ్న తటే" (కాపయనాయకుని ప్రోలవరం శాసనం T.B.O.R.S vols XX parts - III - IV శ.సం: 1267) ప్రోలయ నాయకుని పుణ్యార్థము దానము చేసినట్లు చెప్పబడిన గ్రామం (పోలవరం) నేటి పామర్రు మండలం లోనిది. శాసనస్థ ములఘ్న తటము అనగా నేటి పామర్రు మండలం లోని పుల్లేటి ఒడ్డు.

1196. పోల. వరం : గూడూరు ; వ్యక్తినామసూచి.
వి. చూ: 1195

1197. పోల. వరం : ఘూల్రాయి ; వ్యక్తినామసూచి.
వి. చూ: 1195

1198. పోతిశెట్టి. పాడు : ఎ. కొండూరు ; వ్యక్తినామసూచి.
1199. పోలుకొండ : నందివాడ ; వృక్షసూచి.
ఇది సముద్ర తీరానికి కొంత దగ్గరలో మైదానప్రాంతంలో ఉన్న గ్రామం. ఇప్పటి కొండలు వేపు. మానికొండ, నేలకొండ, మార్కొండ మొదలగు వృక్ష సూచకాలతో పోల్చి చూసినప్పుడు పోలుకొండను వృక్ష సూచిగా భావించవచ్చును.

1200. పోసినవారి. పాలెం : గూడూరు ; 'ఇంటిపేరు' సూచి.
పోసిన వారు + ఇ - షష్ఠీవిభక్తికం.

1201 ఫత్తే. లంక : పమిడుముక్కల ;

1202. ఫ్రాన్సిస. పురం : నాగాయలంక ; వ్యక్తినామసూచి.
ఫ్రాన్సిస - ఆంగ్లేయ అధికారి పేరు.

1203. ఫిర్యాది. నయనవరం : విజయవాడ(గ్రామీణ); సామాన్య సూచి.
ఫిర్యాది - మొరపెట్టువాడు; మొర, నేరము మోపడము, (హిందూస్థానీ విశేష్యము) నయన. వరం (అస్పష్టం)
ఫిర్యాదులు నమోదు చేయు రూపొందించు ప్రాంతం కావచ్చు.

1204. బంటు. మిల్లి : బంటుమిల్లి ; పదవి సూచి.
బంటు < భటుడు - సేవకుడు, శూరుడు, భక్తుడు, దాసుడు, వృత్తిని బట్టి ఇంటిపేరుగా కలవారు, అంగరక్షకుడు, కాలుబంటు.
మిల్లి < పల్లి

1205. బంటుమిల్లి. పాడు : గన్నవరం ; గ్రామ నామసూచి.
బంటు. మిల్లి (పదవి సూచి) వి. చూ: 1204

1206. బంటెల్లు : కృష్ణపెన్న ; పదవి సూచి.
బంటు + ఎల్లు

1207. బండారు. గూడెం: బాపులపాడు ; పదవీ సూచి.
బండారు < బండారి - బొక్కసమునకధికారి (కోశాగారం)
[చంద్రశేఖర రెడ్డి. ఉ.గ్రా.ఖ్యా.ం : 1989 ; 180]

1208. బండికోళ్ళ. లంక : మోపిదేవి ; జలసూచి.
బండికోడు + లు > బండికోళ్ళు + అ (షష్ఠీ విభక్తికం)
బండి. కోడు (అస్పష్టం) కోడు - జలసూచి.
బండి - ప్రయాణాది వాహనం. బండి ప్రమాణము కలిగిన
కోడుకు సమీపంలో ఏర్పడిన లంక కావచ్చు. 'బండి' శబ్దం
'కోడు'కు విశేషణమని చెప్పవచ్చు.

1209. బండి. పాలెం : జగ్గయ్యపేట ; వస్తు సూచి.
వి. చూ: 1208

1210. బండివారి. గూడెం : నందిగామ ; 'ఇంటిపేరు' సూచి.
కాపు, కవరై, కొరవ, కుంబర, కుర్మ, కురబ, మాల, ఒడ్డె,
స్థానిక, యానాది కులాల్లో ఒక ఇంటి పేరు. కొరవలకు పర్యాయ
నామం.

1211. బండివారి. పాలెం : గుడూరు ; 'ఇంటిపేరు' సూచి.
వి. చూ: 1210

1212. బందాల. చెరువు : బంటుమిల్లి ; జలసూచి
బంద + లు + అ. బంద - సుమారు ఒకటి రెండెకరాల
భూమికి నీరు సరఫరా చేసే చిన్న చెరువు.

1213. బందలాయి. చెరువు : అవనిగడ్డ ; జలసూచి.
వి. చూ:- 1212 'బందలాయి - బందులమ్మ.
గణపేశ్వర శాసనంలో మహంకాళి పేరు మీదుగా బందులమ్మ
అనే చెరువు జాయపసేనాని త్రవ్వించినట్లు గలదు. అదే కాల
క్రమంలో బందలాయి చెరువు అయినది. "గ్రామనామ కోశంలో
(కృష్ణా ఉపెక్స్ - 1988 : 160)."

బండుల · ఉమ్మడి > అయ్యగాం మారినది.

1214. **బడే వారి · పాలెం** : కొండూరు ; ఇంటిపేరు సూచి.
బడే వారు + ఇ – షష్ఠీ విభక్తికం.

1215. బత్తీన · పాడు : కంచికచర్ల ; వృత్తిసూచి.
బత్తు + ఇన – వడ్రంగి, కంసాలి, కమ్మరి మొదలగు వృత్తుల వారి బిరుదు.

1216. బత్తుల వారి · గూడెం : నూజివీడు ; వృత్తి సూచి.
వి · చూ : 1215

1217. బత్రంకుల : నాగాయలంక ; వృక్ష సూచి.
బత్రంకు + లు + అ
బత్రంకు < బత్రింకు = చెట్టు [Ficoblus as pemlourn]
– మాం · వృ · వ · కో – వాల్యూం - II.

1218. బత్రియుల · దిండి : నాగాయలంక ; సామాన్యనామసూచి.

1219. బత్రింకల · గరువు : కవిదిండి ; వృక్ష సూచి.
వి చూ : 1217 గరువు : ఇసుక నేలలకును, బంక నేలలకును మధ్య స్వభావము గల నేలలు.

1220. బత్రి · పాడు : బంటుమిల్లి ; జంతు సూచి.
బత్రి < బత్రె = గేదె

1221. బల్ల · పాలెం : మోపిదేవి ; సామాన్యనామసూచి.
బల్ల = కుంచెము, ఏదైనా నది, కాలువ ప్రవాహాన్ని దాటడానికి ఉపయోగించే బల్లకట్టు.

1222. బలివె : మునునూరు ; వృక్ష సూచి.
గుంటూరు జిల్లాలోని బలివె గ్రామం కూడా మొక్క పేరుతో ఏర్పడింది.

1223. బల్లి. పర్రు : పెదన ; తృణ సూచి.
బల్లి : ఒక రకం గడ్డి.
"గురుగు బల్లి" అనే గ్రామం విశాఖపట్నం జిల్లాలోను,
'బల్లికురవ' అనే గ్రామం గుంటూరు జిల్లాలోను ఉన్నాయి.
బాలగంగాధరరావు. పై ; 1995, పుట 117.

1224. బసవమ్మ. పాలెం : కోడూరు ; వ్యక్తినామసూచి.
బసవ + అమ్మ. ఇది లింగాయతుల్లో, మరాఠీ వారిలో
వ్యక్తి నామం. బసవ<(సం) వృషభః = నంది, శివుని వాహనం.

1225. బసినేని. పాడు : బంటుమిల్లి ; వ్యక్తినామసూచి.
<బసినేని < బసవ+నాయుని < బసవ + నాయుడు + ఇ

1226. బహాదుస్సాయి. పాలెం : పెదన ; వ్యక్తినామసూచి.
దీనికే బాహుష్షేన్ పాలెం అని పేరు కలదు. తర్వాత
కాలంలో బహదుసాని పాలెంగా మారి ఉండవచ్చు.

1227. బళ్ళ. గూడెం : బంటుమిల్లి. స్థల సూచి.
బ్రిటిషు వారి రాకకు పూర్వం రవాణా అంతా బళ్ళ మీదనే
సాగేది. గ్రామాల నుండి తెచ్చిన సరుకుల బళ్ళు రాజ్య
(లేదా) సంస్థాన ప్రధాన కేంద్రాలకు దూరంగా విడిది చేసేవి.
అట్టి ప్రదేశాలు బళ్ళ గూడెం అని పిలువబడుతుండేవి.
గోల్కొండ కోటకు చుట్టూ 12 (బళ్ళ) బండ్ల గూడెములు
ఉన్నాయి.

1228. బ్రహ్మభొట్ల. పాలెం : చందర్లపాడు ; వృత్తి సూచి
వీరు భట్రాజుల్లో ఒక శాఖ.
భొట్ల < భొట్లు + అ. = పండితులు, భట్టువారు, భట్రాజులు
ధనిక ప్రభువుల, నాయకుల ఘనకార్యాల కీర్తిని స్తుతించే
వృత్తి గల వాళ్ళు రాజులని అంటారు.

1229. బ్రహ్మయ్యగారి - మోటు : నాగాయలంక ; వ్యక్తినామసూచి
బ్రహ్మ + అయ్య + గారు + ఇ

1230. బాకినాల : ఉంగుటూరు ; వృక్షసూచి.
బాకి. నాల = హేరాళములు (శ.ర.)

1231. బారువ : మైలవరం ; భౌగోళికసూచి.
బారువ - వాకపొలము, (ఏత) నీరువాక
బారువ - పల్లపునేల (శ.ర.)

1232. బాపుల.పాడు : బాపులపాడు ; కులసూచి.
బాపుల < బాపడు + లు + అ ; బాపడు = బ్రాహ్మణుడు

1232. బాపూజీ.పేట : పామర్రు ; వ్యక్తినామసూచి.
జాతిపిత గాంధీజీకి గల బిరుదు.నామం బాపూజీ.

1233. బాబాజీ.పాలెం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
సాధు సంతులను 'బాబాజీ' లని పిలుస్తారు.

1234. బాబా.నగర్ : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1235. బార్లపూడి : మొవ్వ ; వృక్షసూచి.
బార్ల < బార + లు + అ
బార - ఒకరకం చెట్టు, తీగ, పర్ర.

పొడుగైన సన్నటి, ముళ్ళు పగుళ్ళలో కూడిన బూడిద రంగు బెండు, పగళ్ళ, కొమ్మలు, పసుపుపూలు ఉండు 10-20 అడుగులు ఎత్తు పెరిగే ముళ్ళచెట్లు, కొమ్మలు కంచెగా ఉపయోగిస్తారు. పళ్ళు తింటారు. దీని ఆకు, పళ్ళు, జిగురు వైద్యంలో ఉపయోగిస్తారు.

మూం. మ. ప. కో - వాల్యూం - I.

1236. బావిచెట్టివారి. పాలెం : కోడూరు ; 'ఇంటిపేరు' సూచి.
అప్పంశెట్టి, కారంశెట్టి మొదలగు తెలుగు వారి

వారి ఇంటి పేర్లలో చెట్టి చూసినప్పుడు వ్యాపార వస్తు విశేషాన్ని బట్టి మొదటి శబ్దం పేర్లుగా, తర్వాత ఇంటి పేర్లు స్థిరపడి ఉండవచ్చు.

చెట్టి < శెట్టి < (సం) శ్రేష్ఠి

1237. బాహుబలేంద్రుని . గుంటూరు : గన్నవరం ; వ్యక్తినామసూచి.

క్రీ.శ. 1435 - 68 సంవత్సరాల మధ్య జీవించియున్న కపిలేశ్వర గజపతి బాహు పరాక్రమ శాలియగుటచే బాహు బలేంద్రుడని కూడా ఇతనికి బిరుదు పేరనియు, అట్టి పేరున వెలయుంచు బడినదనియు శ్రీ రాఘవాచార్యులు గారు వ్రాసిరి. తాని బాహు బలేంద్ర గజపతి, పురుషోత్తమ గజపతికి తర్వాతి వాడనియు, అతడు కపిలేశ్వర గజపతి కంటే భిన్నుడని తెలియుచున్నది.

(సం) సుబ్బారావు. ఆర్ ; కళింగదేశచరిత్ర, 1930; 100 పుట.

1238. బిరుదు . గడ్డ : ఘంటసాల ; వృక్ష సూచి.

బిరుదు పెసలు - అనగా పెసలలో ఒక రకం (మాం. వృ. ప. కో-I)

బిరుదు శబ్దానికి కన్నడంలో ఎక్కువ వ్యాప్తి పొందిన, విస్తారము అని అర్థాలు కలవు. దీనిని బట్టి విస్తృతమైన భూభాగము అని ఊహించుటకు వీలు కలుగుచున్నది.

1239. బిళ్ళన . పల్లి : బొప్పులపాడు ; వృక్ష సూచి.

బిళ్ళ + అన.

బిళ్ళు - సౌగంధికము అను పేరుగల చెట్టు.

బిల్వ > బిళ్ళ = బిళ్ళ లాంటి ఆకులు గల కలుపు మొక్క.

1240. బిళ్ళ . పాడు : గుడివాడ ; వృక్ష సూచి.

బిళ్ళ - చి. చూ : 1239

1241. బిచ్ఛవారియా : మచిలీపట్నం ; స్థల సూచి.

బేచ్ ఏరియా: ఆంగ్లంలోని రెండు పదముల కలయిక ద్వారా ఏర్పడిన పదం. సముద్ర తీరంలో నౌకలు ఇతర ప్రాంతాల నుండి రాక పోకలు సాగించు ప్రదేశము.

1242. బీరంగి · పురం : పమిడిముక్కల ; వృక్షసూచి. కొండంగి, తొండంగి, మొదలైనవి ఒక రకం గడ్డి మొక్కల సూచకాలు. వీటితో పోల్చి చూస్తే బీరంగిని కూడా ఒక రకం గడ్డి జాతిగానే పేర్కొనవచ్చు. ఇట్టి గడ్డి జాతిని చేలగట్ల వెంబడి పశువుల మేతనిమిత్తమై ప్రత్యేకంగా పెంచుతూ ఉంటారు.

1243. బుచ్చి · వరం : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి. గ్రామనామ ద్వితీయావయవంగా 'వరం' ఉండుటచేత, వ్యక్తి నామంగా ప్రథమావయవమైన "బుచ్చి" శబ్దం వ్యవహారంలో కలదని చెప్పవచ్చు. పరిమాణార్థం కుదరదు.

1244. బుచ్చివరపు · పాడు : ముసునూరు ; గ్రామనామసూచి. బుచ్చివరము + పాడు – 'పు' ఆదేశ సంధి.

1245. బుద్ధ · పాడెం : మచిలీపట్నం ; మతసూచి.

బౌద్ధమత గురువులు ఈప్రాంతాన స్థూప నిర్మాణం చేసి విదేశాలలో మత ప్రచారం కొనసాగించేవారు. ఆ స్థూప సమీపంలో ఏర్పడిన గ్రామం "బుద్ధపాడెం" అని వ్యవహరింపబడుతోంది.

1246. బుద్ధ · వరం :- గన్నవరం ; మతసూచి.

బుద్ధ : వి. చూ. 1245

కాకతీయుల సామంతులైన నతవాటిసీమ పాలకులలో బేత, రుద్ర, బుద్ధ నామధేయులున్నారు. మహాదేవుని 1195-99 లో కుమార్తె మైలమ నతవాటి బుద్ధుని కుమారుడైన

కుద్రుని కోయబడినది. ఈ వసి పేరు మీదుగానే ఈ గ్రామం ఏర్పడి యుండవచ్చునని ఒక అభిప్రాయం."

[దత్తాత్రేయ శర్మ. ఎ.పి. 1984, ఫి(లు); భారతి - 68 P.]

1247. బులుసు. పాడు : జగ్గయ్యపేట; 'ఇంటిపేరు' సూచి.
ఇది తెలుగు వారిలో ఇంటి పేరుగా కనబడుతోంది.

1248. బూతుమిల్లి. పాడు : గన్నవరం; వృక్ష సూచి.
బూతు. మిల్లి - "అశ్లీలమైన మాట - అనే అర్థంలో కాక వృక్ష సూచిగా ఉంది. ఒక రకం ఔషధపు మొక్క. 'సాతులేగినా బూతులేగినా అగదు' అని సామెత; సాతు, బూతులు వృక్ష సూచకాలు." —(బాలగంగాధరరావు. తై: 1995 : 119 P.)

1249. బూదు. వాడ : జగ్గయ్యపేట; మత సూచి.
బూద - బౌద్ధ మత గురువుల మఠాలకు సమీపంలో గ్రామమేర్పడుట చేత 'బూదవాడ' అని పిలువబడుచున్నది.
బూద - (బుధ) <(సం) బుద్ధ, వాడ: ఇండ్ల వరుస.

1250. బూరుగు. గూడెం : రెడ్డి గూడెం; వృక్ష సూచి.
బూరుగు - బూరు, బూరుగు, శాల్మలి శలాటువు, పట్టు పత్తి కాయల చెట్టు.

1251. బెల్లంకొండ వారి. దిబ్బ: అవనిగడ్డ; 'ఇంటిపేరు' సూచి.
బెల్లంకొండ. వారు + ఇ.
బెల్లంకొండ - ఒక రకము మొక్క. (తెలు. వ్య. ప. కో. - I)

1252. చేత. వోలు : గుడివాడ ; వ్యక్తి నామ సూచి.
చేత - "కోట చేత నాయకుని పేరు మీదుగా ఏర్పడిన గ్రామమై యుండవచ్చు. కాకతీయుల పాలనా కాలంలో కోట చేత నాయకుడు కొండపల్లి సీమను (అమరావతిని) పాలించాడు".

P. రాజేశ్వరి - 1987. 201 అముద్రితం.

1253. బొంతు వెంకన్న.తోట : మచిలీపట్నం ; వ్యక్తి నామ సూచి.
బొంతు - ఇంటిపేరు; వెంక+అన్న - వ్యక్తి నామం.

1254. బొడ్డు.పాడు : పెదవుప్పాగు : వృక్ష సూచి
బొడ్డు — అత్తి, ఉదుంబరము (శ.ర.)
బొడ్డుపావలి - చెమ్మనేలల్లో ఏటా మొలిచే కలుపు మొక్క.
మాం. వృ. ప. కో-I

1255. బొడ్డువాని.గట్టు : కలిదిండి ; వ్యక్తి నామ సూచి.

1256. బొడ్డువాని.పాలెం : పెడన ; వ్యక్తి నామ సూచి.

1257. బొడ్డు వారి.పాలెం : నాగాయలంక ; 'ఇంటిపేరు' సూచి.

1258. బొడ్డు వారి.మాలపల్లి : నాగాయలంక ; 'ఇంటిపేరు' సూచి.
మాల.పల్లి (కుల సూచి)

1259. బొండువాని.మాలపల్లి : నాగాయలంక ; వ్యక్తి నామ సూచి.

1260. బొడ్డన్న.పల్లి : ఆగిరిపల్లి ; వ్యక్తి నామ సూచి.
బొడ్డ+అన్న < బుద్ధ రూపాంతరం కావచ్చు.

1261. బొబ్బర్లంక : మోపిదేవి ; సస్య సూచి.
బొబ్బరు.లంక (సస్య విశేషణం)
పర్యా. బబ్బెర, అలచంద, ఒకరకం పప్పు దినుసు.
(మాం. వృ. ప. కో-I)

బొబ్బెర = చెట్టు మీది బరడు, సస్య విశేషణము, ధాన్యవిశేషణం.
ఈ గ్రామాన్ని 'బాలావారి బొబ్బర్లంక' అని, గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలో గల బొబ్బర్లంకకు 'కొత్తపల్లి బొబ్బర్లంక' 'బోడపాకుపాలెం బొబ్బర్లంక' అని వ్యవహరిస్తూ ఉంటారు. ఇవి కృష్ణానదికి ఇవతల ఒకటి, అవతల ఒకటి ఉన్నాయి.

1262. బొబ్బిలి.గూడెం : ముదినేపల్లి ; వృక్ష సూచి.
బొబ్బిలి < బొబ్బులి = ఒకానొక చెట్టు ; బర్బురము. ఇది తెలుగు వారిలో ఇంటి పేరుగా కనబడుతోంది. ఇదివాడవల్లికిని వారు.

1263. బొబ్బిలి.గూడెం : మునిసేపల్లి ; వృక్ష సూచి.
ఇది ప్రొద్దుపాకకు శివారు గ్రామం; వి. చూ: 817

1264. బొబ్బిలి.గూడెం: కవిటిండు ; వృక్షసూచి.
వి. చూ: 1262

1265. బొబ్బిళ్ళ.పాడు : చందన్నపాడు ; వృక్షసూచి.
బొబ్బిలి + లు + అ. వి. చూ: 1262

1266. బొమ్మిర్లసం.పాడు : ముదినేపల్లి ; అస్పష్టం.

1267. బొమ్ముర్లలూరు : గుడువాడ ; వృక్ష సూచి.
బొముర్లు/బొమ్మర్లలు.ఊరు.
వి. చూ:- బొమ్మిర్లదుపాకు . ఎర్రనేలల్లో ఎక్కువగా పెరిగే కలుపు మొక్క.

1268. బొమ్ముర్లలూరు : బాపులపాడు ; వృక్ష సూచి.
వి. చూ: 1267

1269. బొమ్ముర్లలూరు.కండ్రిక : బాపులపాడు ; గ్రామనామసూచి.
ఈ మండలంలోని బొమ్ముర్లలూరు ప్రక్కన కొంత భూభాగం పన్ను లేకుండా గుత్త కట్టుబడి చేసిన అప్పుడేర్పడిన గ్రామం బొమ్ముర్లలూరు కండ్రిక అని వ్యవహరింపబడుతోంది.

1270. బోయనేడు.పాలెం : పామర్రు ; వ్యక్తినామసూచి.
బోయనేడు < బోయనీడు < బోయనాయుడు < బోయినాయకుడు . పో. చూ: మప్పిడి, వగైరా.

1271. బొర్ర.గూడెం : వైలువరం ; అస్పష్టం.
బొర్ర < బొజ్జ . బొజ్జ, కడుపు ; భూనామము.

1272. బొర్రపోతు.పాలెం: మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1273. బొల్లినపాడు అగ్రహారం: కైకలూరు ; గ్రామనామసూచి.
బొల్లిన.పాడు (వృక్షసూచి)

1274. బొబ్బేడు . దిబ్బ : మచిలీపట్నం ; వృక్ష సూచి.
బొబ్బేడు = ఒక రకం ముళ్ళ కాయలు గల మొక్క. ఖాళీ ప్రదేశాలలో ఈ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి.

1275. బోళ్ళ . పాడు : ఉయ్యూరు ; వృక్షసూచి.
బోళ్ళ < బోరు + లు + అ
బోరు = వైద్యానికి ఉపయోగించే మొక్క.
బోడు – బోడుతం – పశువుల మేతకు ఉపయోగించే మొక్క.
బోడుసరి = ఒక రకం కలుపు మొక్క. (మాం. వృ. ప. కో-I)

1276. బోళ్ళ . పాడు : ఘంటసాల ; వృక్షసూచి.
వి. చూ: 1275 పొగాకు, వేరుశనగ పంటల్లో వచ్చే కలుపు మొక్కను బోడు (లేదా) ముళ్ల అంటారు.

1277. బోడు . గుంట : మోపిదేవి ; వృక్ష సూచి.
వి. చూ: 1275

1278. బోడు . గూడెం : ఘంటసాల ; వృక్ష సూచి.
వి. చూ: 1275 & 1276

1279. బోడు . పాడు : పెనుగంచిప్రోలు ; వృక్ష సూచి.
వి. చూ: 1275 & 1276 దీనికే ముళ్ళపంతల అనే నామాంతరం గలదు.

1280. బోడు . పాడు : వీరులపాడు ; వృక్షసూచి.
వి. చూ: 1275 & 1276.

1281. బోడి . గుంట : బంటుమిల్లి ; వృక్ష సూచి.
బోడు + ఇ - వి. చూ: 1275 & 1276

1282. బోరవంచ : నూజివీడు ; భౌగోళిక సూచి.
బోర . వంచ
బోర = రొమ్ము, అక్కు, ఎద.
వంచ: ముఖ్యము, నక్క (శ. ర.) చూటి వంచ కాలము, గడువు వంచ కాలము మొదలగునవి. [illegible]

మూల, వైపు అని అర్థము చెప్పుకోవాలి.

1283. బోలపాటి . గూడెం : గుడ్లవల్లేరు ; గ్రామనామసూచి.
బోలపాడు + ఇ (షష్ఠీ విభక్తికం) < బోళ్ళపాడు.

1284. భగవాన్లు . పురం : గంపలగూడెం ; వ్యక్తినామసూచి.
భగవాను + లు + అ . సాధు, సంతులకు భగవాన్, భగవాన్లు బిరుదులు కనబడుతుంటాయి.

1285. భట్ల . పెనమర్రు : మువ్వ ; పదవి సూచి.
భట్టు + అ > భట్ల . వంది కులం వారిని భట్రాజులు అంటారు (శ.ర.) పెనము + అర్రు : వృక్ష సూచి - వి.చూ: 689.

1286. భత్రిరాజు . పాలెం : తోట్ల వల్లూరు ; 'ఇంటిపేరు' సూచి.
ఇది నియోగి బ్రాహ్మణులలో ఇంటిపేరుగా
భత్ర + ఇ > భత్రి - పాలక సంబంధ సూచి.

1287. భవానీ . పురం : విజయవాడ (పట్టణ) దేవతా సూచి.
క్షేత్రాధి దేవతయైన భవానీదేవి (కనకదుర్గ-అమ్మవారి) పేరున ఏర్పడిన గ్రామం ఇది.

1288. భవానీపురి . లంక : మచిలీపట్నం ; (వ్యక్తినామ సూచి)
శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ (చల్లపల్లి రాజా) గార్కైన భవానీదేవమ్మ గారి పేరు మీదుగా వెలసిన గ్రామమిది. ఈ కుటుంబంలోని వారి పేర్లతో మరికొన్ని గ్రామాలు ఈ తాలూకాలో కలవు.

1289. భావదేవర . పల్లి : నాగాయలంక ; పాలక సూచి.
"భావ నామసంవత్సరంలో ప్రభువు పాలకుడుగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఏర్పడిన గ్రామం అగుటచే భావదేవర పల్లి అని వ్యవహరింపబడుచున్నది."
— భాస్కరరావు. కె.వి ; పుట 76 . భావదేవరపల్లి
కృష్ణా జిల్లా

1290. భాస్కర. పురం : పెదన ; వ్యక్తినామసూచి.

1291. భాస్కరరావు. పేట : కలిదిండి ; వ్యక్తినామసూచి.

1292. భీమ . వరం : వత్సవాయి ; వ్యక్తినామసూచి.

1293. భీమవరప్పాడు : జి. కొండూరు ; గ్రామనామసూచి.

భీమవరము + పాడు (పులదేశం) భీమ. వరము (వ్యక్తినామసూచి)

1294. భీముని. గుంట : గుళ్ళవల్లేరు ; వ్యక్తినామసూచి.

1295. భుజబల. పట్నం : కైకలూరు ; వ్యక్తినామసూచి.

" ------ కైకలూరు తాలూకాలోని భుజబల పట్నము కూడా ఆ గజపతి బాహుబలేంద్రుని అసలు పేరునో, బిరుదు పేరునో తెలిసినదిగా తోచును." (దత్తాత్రేయశర్మ. ఎ.వి.; ఫి 1988; 69 పు)

1296. భూషణ. గుళ్ళ : పెదపారుపూడి ; అస్పష్టం.

భూషణము = అలంకారము, తొడువు.

గుడులు > గుళ్ళు + అ > గుళ్ళ. గుడులే భూషణములుగా గల గ్రామమిది-అని జననిరుక్తి. నాగభూషణ > భూషణ = శివుడు. ఈ గ్రామంలో ప్రాచీనమైన వీరభద్రేశ్వరాలయం ఉంది. దీనిపూర్వకాలంలో విఘ్నేశ్వర, నాగదేవతల ఆలయాలు ఉండడం వల్ల ఈ పేరుతో వ్యవహరింపబడుచుండవచ్చు.

1297. భైరవ. పట్నం : మండవల్లి ; దేవతాసూచి.

భైరవుడు = శివుడు, కుక్క, రుద్రపుత్రుడు.

1298. భైరాగి. పాలెం : మచిలీపట్నం ; సామాన్యనామసూచి.

భైరాగి = విరాగి, బైరాగి, వైరాగ్యమును పొందినవాడు.

1299 భొట్లవాని. పాలెం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి

భొట్లవాని < భట్టువాని ← వాడు + ఇ

1300 భోగాది వారి. చెరువు : నాగాయలంక ; ఇంటిపేరుసూచి.

భోగాది. వారు + ఇ (లుప్తవిభక్తికం)

1301. భోగిరెడ్డి . పల్లి : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
1302. భోగిరెడ్డి . పాలెం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
1303. మంకొల్లు : భాట్రాయి ; భౌగోళికసూచి.
మను + కొల్లు , సరళాదేశం రాకనే ద్రుతం అనుస్వారంగా మారుతోంది. మను - దీపించు, వర్ధించు, పుట్టి. కొల్లు < కొలను . నీటితో నిండున పెద్దగుంట; చెరువు.
1304. మంగ . పేట : భాట్రాయి ; వ్యక్తినామసూచి.
మంగ < మంగమ్మ (స్త్రీ నామసూచి)
1305. మంగల . పాలెం : కోడూరు ; కులసూచి.
మంగల < (సం) మంగళ . యదార్థానికి మంగళవాయిద్య వాదకులు అని అర్థం. అయితే వీరి ఉపవృత్తి క్షురకర్మ అగుట వలన మంగలి అంటే క్షురకుడు అనే అర్థం ఏర్పడింది. అదే నేటి కులవాచిగా స్థిరపడింది.
1306. మంగళా . పురం : చల్లపల్లి ; కులసూచి.
మంగళ + ఆ - ఔపవిభక్తికం . వి . చూ : 860 .
1307. మంగళా . పురం : విజయవాడ ; కులసూచి.
వి . చూ : 1305
1308. మంగా . పురం : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.
1309. మంగన . పూడి : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
మంగన < మంగన్న .
1310. మంగొల్లు : వత్సవాయి ; భౌగోళికసూచి.
మను + కొల్లు -(సరళాదేశసంధి) వి . చూ : 858
1311. మంజులూరు : బంటుమిల్లి ; పక్షిసూచి.
మంజులు . ఊరు = ఒక రకపు మాకురు గుండెంగ పక్షి.
1312. మంటాడ : పమిడిముక్కల ; సామాన్యసూచి.

మంట. ఆరం = జ్వాల, కోపము, రోషము, చెమలుకు మసెరు మంట.

1313. మంద. పాడు : గుడిపాడు ; స్థల సూచి.

మంద - ఊరికి వెలుపల పశువుల సమూహం ఉండుచోటు.

పో. చూ : మందడం (మంగళగిరి మండలం, గుంటూరు (జిల్లా)

1314. మండు. వల్లి : మండువల్లి ; వృక్ష సూచి.

మండు - ఉసిరిక, శాఖ.

1315. మండువాని. పాలెం : గుడ్లవల్లేరు ; వ్యక్తినామ సూచి.

మండువాడు + ఇ - ఔపవిభక్తికం.

1316. మంత్రి. పాలెం : మొవ్వ ; పరిపాలనా సూచి.

మంత్రి - అమాత్యుడు, బుద్ధిమంతుడు.

1317. మంతెన : కంకిపాడు ; వ్యక్తినామ సూచి.

మంతెన < మంతెన్న

1318. మంద. పాకల : కోడూరు ; స్థల సూచి

మంద - వి. చూ : 1313

పాకల < పాకలు + అ = ఆకులతో వేసిన పూరి గుడిసె.

1319. మంద. పాలెం : మొవ్వ ; స్థల సూచి.

వి. చూ : 1313

1320. మక్క. పేట : వత్సవాయి ; వృక్ష సూచి.

మక్కలు - మొక్కజొన్నలు, స్తంబకరి (ధాన్యము)

1321. మచిలీ. పట్నం : మచిలీపట్నం ; జలచర సూచి.

దీని పూర్వ నామం బందరు. ఇది పర్షియను భాషాపదం.
ఇట్టి పేరుతో గుజరాతు నందు పోరుబందరు, కర్ణాటక
సముద్ర తీరము నందు బందరు, శ్రీకాకుళం జిల్లా సముద్ర
తీరంలో బందరు అని గ్రామనామాలు కనబడుతున్నాయి.
బందరు అనగా ఓడరేవు అని అర్థము

"ఇక్కడ మత్స్యకారులకు 15 నుండి 20 అడుగుల వ్యాసార్థము
కల కన్నంతో కూడిన పెద్ద చేప లభించుట చేత దాని
కన్నను తొలిచి సముద్రము నుండి పట్టణములోకి ప్రవేశిం
చు మార్గమున ముఖద్వారముగా అమర్చుట చేత నాటి
నుండి ఆ పట్నం "మచిలీపట్నం" గా వ్యవహరింపబడుచున్నది"
[సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము, 7వ సంపుటం, పుట 111]

1322. మట్లు. గుంట : కలిదిండి ; వృక్ష సూచి.
మట్లు = తాటి చెట్టు లోనగు వాని కొమ్మలు.

1323. మట్ల. మాలపల్లి : మొవ్వ ; ఇంటి పేరు సూచి.
మట్ల - మాల కులస్థుల్లో ఇంటి పేరుగా ఉంది.
మాల. పల్లి (కుల సూచి)

1324. మడక : పెడన ; భూ(సంబంధ) సూచి.
మడక = నాగలి, వ్యవసాయపు భూభాగము.

1325. మడి. చర్ల : బాపులపాడు ; భూసూచి.
మడి - వరి పంటకుపయోగించు నేల. బావి నీటితో సాగు
చేసే నేలను ఒక ప్రాంతములో మడి అంటారు [మాం. వృ.ప. కో-1]

1326. మడనె వెంకటాపురం : నందివాడ ; వ్యక్తినామసూచి
ఇంటిపేరుతో సహా వ్యక్తినామం గ్రామ నామంగా రూపొందింది.

1327. మణిమేశ్వరం : బంటుమిల్లి ; సామాన్య నామసూచి.
మణిమ - ఈశ్వరం . మణిమ : అష్టసిద్ధులలో ఒకటి; ఈశ్వరుడు (దేవతాసూచి)

1328. మణుగునూరు : మండవల్లి ; జలసూచి.
మణుగు . ఊరు (నుగాగమసంధి)
మణుగు < మడుంగు = సరస్సు, కొలను.

1329. ముద్దవాని. గూడెం : కలిదిండి ; వ్యక్తినామసూచి
ముద్దవాడు + ఇ (షష్ఠీ విభక్తికం)

1330. మద్ది.పల్లె : గూడూరు ; వృక్ష సూచి.
మద్ది – ఒక రకం చెట్టు (Marinea Tinctoric poxub) దీని కొమ్మలను కంచె కంపగాను, ఆకును పచ్చి ఎరువుగాను, ఉపయోగిస్తారు. [మాం.వృ.ప.కో-I]
పల్లె+లు+అ > పల్ల = వాసస్థానం, స్థలం.

1331. మద్దుల.గూడెం : తోట్లవల్లూరు ; వృక్షసూచి.
మద్ది+లు+అ ; వి. చూ: 1330

1332. మద్దుల.పర్వ : రెడ్డిగూడెం ; వృక్షసూచి.
మద్దుల – వి. చూ: 1330, 1331.

1333. మద్దూరు : కలకపాడు ; వృక్ష సూచి.
మద్ది + ఊరు ; భేదములు – తెల్లమద్ది, ఇనుమద్ది, ఏఱుమద్ది, కానుమద్ది మొదలగునవి.

1334. మద్దేటి.పల్లి : బంటుమిల్లి ; స్థలసూచి
మద్ది + ఏరు + ఇ (షష్ఠీ విభక్తికం)

1335. మధిర.పాడు : ఉంగుటూరు ; సామాన్యనామసూచి
మధిర – కల్లు

1336. మధురా.పురం : తోట్లవల్లూరు ; వృక్ష సూచి.
మధుర – ఒక తుప్పరకం ; సదాపాకు, అడవి సదాపాకు (శ.ర.)

1337. మనికొండ.పాడు : ముదినేపల్లి ; వృక్ష సూచి.
మనికొండ – ఒకానొక వృక్ష విశేషము. పో.చూ: – కొండలి, కొండపావలి.

1338. మర్ల.పాలెం : గన్నవరం ; వృక్షసూచి.
మర్ల < మర్లు+అ < మఱ్ఱి+లు – ఒకానొక వృక్ష విశేషం.

1339. మర్ల.పాలెం : చాట్రాయి ; వృక్ష సూచి.
మర్ల – వి. చూ: 1338

1340. మర్రి . గుంట : పెదన ; వృక్ష సూచి.
మర్రి – ఒకానొక వృక్ష విశేషము: ఎక్కువ నీడను, చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల బాటలకిరుప్రక్కల నాటబడుతాయి.

1341. మర్రి . గుంట : నూజివీడు ; వృక్ష సూచి.

1342. మర్రి . దిబ్బ : మచిలీపట్నం ; వృక్ష సూచి.

1343. మర్రి . పాలెం : నాగాయలంక ; వృక్ష సూచి.

1344. మర్రి . బందం : నూజివీడు ; వృక్ష సూచి.

1345. మర్రి . బందం : చాట్రాయి ; వృక్ష సూచి.
బందం < బృందం = సమూహము.

1346. మర్రి . వాడ : పమిడిముక్కల ; వృక్ష సూచి.

1347. మలయప్పన్న . పేట : పామర్రు ; వ్యక్తినామసూచి.
మలయ + అప్పన్న+ఇ. మలయప్ప = మలయ పర్వతం పైనున్న ఈశ్వరుడు

1348. మల్లాయ . పాలెం : గుడివాడ ; వ్యక్తినామసూచి.
మల్లాయ < మల్లయ్య < మల్ల + అయ్య.

1349. మల్కా . పురం : ఇబ్రహీం పట్నం ; వ్యక్తినామసూచి.
మల్కా < మాలిక్ . A heir owner, స్వంతగాడు (సి.పి.బ్రౌన్)
మాలిక్ కాఫర్ అను సేనాని పేరున ఈ గ్రామానికా పేరువచ్చింది.
1568 వ సంవత్సరంలో సుల్తాన ముల్క్ ఇబ్రహీం షాయు, అతనిబీబీయు పల్లి అయున్నందున వారి గౌరవార్థమై మల్కాపుర్రి మల్క పట్టణము అనుపేట నిర్మింపబడినట్లు జననిరుక్తి.

1350. మల్కా . పురం : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.

1351. మల్లిం . పల్లి : ఘంటసాల ; వ్యక్తినామసూచి.
మల్లిం < మల్లమ్మ. వ్యక్తినామ ప్రథమావయవాల్లో కన్పించే మల్ల శబ్దం సంస్కృత భాషలోని మల్లః శబ్ద భవమని మల్లయ, మల్లిరెడ్డి, మల్లినాయుడు రూపాల్లోని

మల్లి, మల్ల, మల రూపాంతరాలేనని ప్రాచీనాంధ్ర శాసనాలలో బూదరాజు రాధాకృష్ణ పేర్కొన్నారు. మల్లంపల్లి తెలుగు వారిలో ఇంటి పేరుగా కనబడుతోంది.

మల్ల :- ఒకానొక కొండ దేవత (సూ. ని.)

1352. మల్లం. పూడి : బంటుమిల్లి ; వ్యక్తి నామసూచి.

1353. మల్ల. వరం : తామర్రు ; వ్యక్తినామ సూచి.

మల్ల – మల్లుడు, శ్రేష్ఠుడు, (మల్ల+ అయ్య)

1354. మల్ల. పల్లె : బాపులపాడు ; వ్యక్తి నామ సూచి

1355. మల్ల. వోలు : గూడూరు ; వ్యక్తి నామ సూచి.

1356. మల్లికార్జున. పురం : మొవ్వ ; వ్యక్తి నామసూచి.

మల్లికార్జున < (సం) మల్లికార్జునః (దేవతా సూచి)

1357. మల్లి బోయిన. పల్లి : అగిరిపల్లి ; వ్యక్తినామసూచి.

మల్లి. బోయిన < బోయన < బోయడు

బోయడు = గ్రామాధికారి. అగ్రహారీకుడు లేదా గ్రామ పెద్ద. "దానం చేయబడిన గ్రామం యావత్తూ రెవిన్యూ పూర్తిగా కానీ, కొంత భాగం కానీ అనుభవించేవాడు." ప్రతాపరెడ్డి. సురవరం, ఆంధ్రుల సాంఘిక చరిత్ర ; పుట : 54.

క్రీ. శ. 4వ శతాబ్దిలో తొలిసారిగా ఈ పదం కన్పిస్తుంది. మొదట పదవి సూచకమైన బోయ గ్రామనామంపై కనపడగా తరువాత క్రీ. శ. 7వ శతాబ్దిలో వ్యక్తనామంపై కనబడుతోంది.

ఉదా:- మూలటు బోళ 7 మూరటు బోయ. ఇది భోజ/శబ్ద భవమని సురవరం పేర్కొంటూ పల్లకీలను, మేనాలను మోసే వారని వివరించారు. గోండు తెగవారు గ్రామ పెద్దను బోయ అంటారని M.A.M.P. పుట 103. లో పేర్కొనబడింది.

1358. మల్లెం. పాడు : గంపలగూడెం ; వ్యక్తినామ సూచి.

మల్లెం < మహిమల్లి.

1359. మల్లెల : తిరువూరు ; వృక్ష సూచి.
మల్లె + లు + అ > మల్లెల.

1360. మల్లేశ్వరం : బంటుమిల్లి ; దేవతా సూచి.
మల్లి > మల్ల + ఈశ్వరం (వృక్ష సూచి)

1361. మల్లేశ్వరం : మొవ్వ ; దేవతా సూచి.

1362. మహామల్లదక్షిణాసిం. పురం : పెదన ; వ్యక్తి నామసూచి.

1363. మహేశ్వర. పురం : పెదపారుపూడి ; వ్యక్తి నామసూచి

1364. మాకులవారి . పాలెం : అవనిగడ్డ ; ఇంటిపేరు సూచి.
మాకుల + అ + వారు + ఇ
మాకు < మ్రాకు < మ్రాను = వృక్షము, చెట్టు (సూ.ని)

ఇంగ్లీషు మందులు రావటానికి ముందు తెలుగు మందుల్లో మాత్రలతో పాటు కొన్ని రోగాలకి ఆకు మందులు కూడా ఇచ్చేవారు. అట్టి ఆకుమందుకే 'మాకు' అని పేరు. అట్టి మాకు ఇచ్చే వారు మాకులవారని పిలువబడేవారు.

1365. మాగల్లు : నందిగామ ; వృక్షసూచి.
శా.రూ : మాంగల్లు -[ఎపిగ్రాఫికా ఆంధ్రికా, వాల్యూం-3, క్రీ.శ 1969: 60]

1366. మాగంటి వారి. పాలెం : మొవ్వ ; 'ఇంటిపేరు' సూచి.
పా.చూ కురగల్లు > కురగంటి ; మాగల్లు + ఇ - లోపవిభక్తికం.

1367. మాచ. వరం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
మాచి (పెండ్లికాని పడుచు) > మాచగా రూపాంతరం.
కొండుజాతి స్త్రీ నామం (MAMP)

సాహిత్య:- కూచమల్లి కూడబెడితే మాచమల్లి మాయం చేసింది.
ఒక వస్త్రాలాపరుద్రుని భోగపత్ని మాచల్దేవి. రెడ్డి వంశీకుల్లో పెదకోమటి వేమారెడ్డి తన సోదరుడైన మాచారెడ్డిని

కొండుపల్లి సేమపాలకునిగా చేసాడు. కృష్ణా జిల్లాలోని మాచవరములు పై ఇరుపుర పేరున వెలసినట్లుగా భావించవచ్చును (సోమశేఖరశర్మ. M., హిస్టరీ ఆఫ్ రెడ్డి కింగ్‌డమ్స్ ; పుట : 39.

1368. మాచినేని . పాలెం : వత్సవాయి ; వ్యక్తినామ సూచి.
మాచినేని < మాచినాయని < మాచనాయుడు + ఇ.

1369. మాచేరు : చల్లపల్లి ; జలసూచి.
'మాచేరు' అను నది ఇక్కడ గ్రామం గుండా ప్రవహిస్తోంది.

1370. మాట్లం : కృత్తివెన్ను ; వ్యక్తినామసూచి.
మాటలు + అమ్మ > మాట్లమ్మ > మాట్లం.

1371. మాదాల వారి. గూడెం : గన్నవరం ; 'ఇంటిపేరు' సూచి.

1372. మాదాసు వారి. పాలెం : కంకిపాడు ; 'ఇంటిపేరు' సూచి.

1373. మాధవ. వరం (తూర్పు) : ఎ. కొండూరు ; వ్యక్తినామసూచి.

1374. మాధవ. వరం (పశ్చిమ) : ఎ. కొండూరు ; వ్యక్తినామసూచి.

1375. మాధవ. వరం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1376. మానికొండ : ఉంగుటూరు ; వృక్ష సూచి.
వి. చూ: 1337

1377. మామిడి. కొల్లు : గుడ్లవల్లేరు ; వృక్షసూచి.
ఇది చెట్టు మామిడి (ఫలాలనిచ్చేది) కాదు. నేలబారున పెరిగే మామిడులు ఉన్నాయి. ఉదా:- అటుక మామిడి నేల మామిడి మొదలగునవి. మామిళ్ళ కోడు అనేది పుల్లేరు నుండి చీలిన ప్రవాహం. ప్రస్తుతం బల్లేరు కోడు అని వ్యవహరింపబడు చున్నది. కొలను > కొల్లు.

1378. మామిళ్ళ. పల్లి : పమిడిముక్కల ; వృక్షసూచి.
మామిడి + లు + అ > మామిళ్ళ. వి. చూ: 1377

1379. మారేడు . మాక : కంకిపాడు ; వృక్ష సూచి.
మారేడు – బిల్వము . (శ.ర.)

1380. మారే . పల్లి : ఎ. కొండూరు ; వృక్ష సూచి.
మారే < మారేడు – అడవుల్లో, తోటల్లో పెరిగే పెద్దచెట్టు.
Belfruit tree. Aegle marmelos corea)

1381. మాలకాయ . లంక : ముదినేపల్లం ; వృక్ష సూచి.
మాలకాయ = ఒకానొక చెట్టు.

1382. మాల . పల్లి : గూడూరు ; కుల సూచి.
షెడ్యూల్డు కులాల్లో ఒక కులము.

1383. మాల . పల్లి : ముదినేపల్లి ; కుల సూచి.

1384. మాలపల్లి : : ముదినేపల్లి ; కుల సూచి.

1385. మాలపల్లె : : నందివాడ ; కుల సూచి.

1386. మిట్ట . గూడెం : గంపలగూడెం ; భూ సూచి.
మిట్ట – ఎత్తైన భూమి.

1387. మిలటరీ . కాలనీ : నాగాయలంక ; స్థల సూచి.
మిలటరీ – ఆయుధ ధారులైన సైనిక భటులు.
కాలనీ – నివాస (స్థావర) ప్రాంతము.

1388. మిలటరీరాయి . పేట : కలిదిండి ; వ్యక్తి నామ సూచి.
మిలటరీ – వి. చూ: 1387 ; రాయి – బిరుద(సూచక) వ్యక్తి నామం

1389. మీనాక్షి . నగర్ : విజయవాడ (పట్టణ) ; దేవతా సూచి.
మధుర లోని అమ్మవారి పేరు మీనాక్షి. నగరం > నగర్
ఆధునిక కాలంలో ఏర్పడ్డ గ్రామాలకు గ్రామ నామసూచిగా వాడబడుతోంది.

1390. మీర్ ఇమామ్ . పాలెం : పామర్రు ; వ్యక్తినామ సూచి.

1391. మీర్జా . పురం : నూజివీడు ; వ్యక్తినామ సూచి.

గోల్కొండ నవాబుల సేనాని ముజఫర్ అను నతడు నేటి నూజివీడు సంస్థానానికి మూల స్థానమైన గొల్లపల్లి (యదుపురం)ని జయించి ఆ ఊరి చివర ఒక స్థావరము నేర్పరచుకొనెను. అదే ముజఫ్ఫరపురంగా పిలువబడు చున్నది."

[సత్యనారాయణరావు KVN - నూజివీటి అప్పారావులు - 1975; 22]

మీర - మహమ్మదీయుల్లో సయ్యదుల ఆదిమ వ్యక్తినామ ప్రథమావయవం. అమీర - సంస్కృత రూపం.

1392. ముండ్ల.పాడు : పెనుగంచిప్రోలు ; వృక్ష సూచి.
ముండ్లు + అ > ముండ్ల - ఒకానొక వృక్ష విశేషము.

1393. ముక్క.పాడు : ఉంగుటూరు ; భూసూచి.
ముక్క - భూఖండము.

1394. ముక్కువారి.తోట : మచిలీపట్నం ; ఇంటిపేరు సూచి.
ముక్కు.వారు + ఇ.

1395. ముక్తేశ్వర.పురం : జగ్గయ్యపేట ; దేవతా సూచి.
ముక్త + ఈశ్వర ; ముక్త = ముక్తిము, ముక్తి నొందినది.
కృష్ణానది, పుష్కేరులు సంగమ స్థానమైన ఈ చోటు ముక్త్యాల గా కూడా చెప్పబడుచుండె. శ.సం: 1811 (క్రీ.శ 1889) ఉగు భవానీ ముక్తేశ్వర స్వామి ఆలయము గల ఒక శాసనము లో గ్రామనామము 'ముక్తి' అని పేర్కొనబడినది. ఈ స్వామి పేరునే ఈ గ్రామ నామం వ్యవహరింపబడుచున్నది.

1396. ముక్కొల్లు : గూడూరు ; సంఖ్యా సూచి.
మూడు + కొల్లు < కొలను. = తటాకము, చెరువు.
ఈ గ్రామానికి మూడు వైపులా మూడు చెరువులు నేటికీ దర్శనమిస్తాయి.

1397. ముక్కొల్లు.పాడు : నూజివీడు ; గ్రామనామ సూచి

ముక్కలు - సంఖ్యాసూచి

1398. ముచ్చిన.పల్లి : రెడ్డి గూడెం ; సంఖ్యాసూచి.

మూడు+ చిన్న > ముచ్చిన. మూడు చిన్న పల్లెలు కలిసి ఒకగ్రామంగా ఏర్పడ్డాయి.

1399. ముచ్చిలి.గుంట : పెడన ; భూసూచి.

ముచ్చిలి - నూయి, పల్లము.

1400 ముచ్చెర్ల : పెడన ; సంఖ్యాసూచి.

మూడు+ చెర్ల. చెర్ల< చెర్లు < చెరువులు - ఉలాన్వయము.

1401 ముత్తరాశి.పాలెం : పెడన ; కులసూచి.

ముత్రాచ > ముత్తరాచ > ముత్తరాసి - ఒక కులం.

కృష్ణా, నెల్లూరు, కడప, ఉత్తర ఆర్కాట్ జిల్లాల్లో అధికంగా ఉండే ఒక కులం -- CTSI - IV.

1402. ముత్తరాసి.పాలెం : విస్సన్నపేట ; కులసూచి.

1403 ముత్తరాశి.పాలెం : మొవ్వ ; కులసూచి.

1404 ముత్తరాశి.పాలెం : చల్లపల్లి ; కులసూచి.

1405 ముత్తరాసి.పాలెం : పమిడిముక్కల ; కులసూచి.
→ మేడూరు (ఇగ్రా)

1406 ముత్తరాసి.పాలెం : గూడూరు ; కులసూచి.

1407. ముత్తరాసి.పాలెం (కపిలేశ్వరపురం శివారు) పమిడిముక్కల ; కులసూచి.

1408. ముదినే.పల్లి : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

ముదినే < ముదిన+ఏ ; ముదిన - ఒక రకం కలుపు మొక్క.

1409. ముదునూరు : ఉయ్యూరు ; వృక్ష సూచి.
ముదిన+ఊరు.
(బాలగంగాధరరావు.పై : 1995 : 133P)

1410. మునగ.చెర్ల : నందిగామ ; వృక్ష సూచి.

మునగ - శిగ్రువు, Moringa pterygosperma growth

మునగ ఆకును, కాయల్ని, కూడా ఆహారంగా ఉపయోగిస్తారు.

1411 మునగ. పాడు : జి. కొండూరు ; వృక్షసూచి.
1412 మునగాల. పల్లి : చందర్లపాడు ; వృక్షసూచి.
"మునగాలపల్లి నందిగామ తాలూకాలో ఉంది. దీని పూర్వనామం మునగలపల్లి. అయితే మునగాల పేరుతో మరొకఊరుంది. మునగాల, మునగ, మునుగ మునగకు మొయను. అయితే ఇది ఆ మునగ కాదు. ఇది ఒక రకం గడ్డి మొక్క."
—(బాలగంగాధరరావు. వై.; 1995 : 133 పుట)
1413. మున్నలూరు : కంచికచర్ల ; అస్పష్టం.
1414. మునిపెడ : కృత్తివెన్ను ; వృక్షసూచి.
ముని — అవిసె చెట్టు. పెడ — పెద్ద, వెనుకటిది
1415. మును. కుళ్ల : తిరువూరు ; వృక్షసూచి.
ముని > మును (చి.చూ: 1414 కుడు + లు > కుళ్లు + అ > కుళ్ల.

1416. ముప్పాళ్ల : చందర్లపాడు ; సంఖ్యాసూచి.
మూడు + పాల. పాల - పాలు కొడుస, క్షేత్రము (శ.ర.)
1417. మురుసల్లి. పాలెం : గన్నవరం ; 'ఇంటిపేరు' సూచి.
మురుసపల్లి మురుస > మురుసు — కర్ణాభరణం, కడియం. (శ.ర)
1418. ములకల. పల్లి : తోట్లవల్లూరు ; వృక్షసూచి.
< ములక + లు + అ. ములక — వార్తాకము (ఇది ఒకరకం)(సూ.ని.)
1419. ములకల. పల్లి : ముదినేపల్లి ; వృక్షసూచి.
1420. ములకలపల్లి. లంక ; తోట్లవల్లూరు ; గ్రామనామసూచి.
ములకల. పల్లి (వృక్షసూచి)
1421. ములుకుల. పెంట : మైలవరం ; వృక్షసూచి
< ములుకులు + అ. పెంట — పెంటు, విసర్జింపబడినది.
1422. ములగలపాటివారి. గూడెం : వెస్సన్నపేట ; 'ఇంటిపేరు' సూచి.
ములగలపాడు + ఇ (గ్రామనామసూచి)

1423. ములుగులమ్మ. సూరవరం : ఆగిరిపల్లి ; గ్రామదేవతాసూచి
సూర. వరం (వ్యక్తినామసూచి)

1424. ముల్పూరి వారి. పాలెం : పెదపారుపూడి; 'ఇంటి పేరు సూచి'
ముల్పూరు + ఇ; వారు + ఇ (గ్రామనామసూచి)

1425. ముష్టి. కుంట్ల : తిరువూరు ; వృక్ష సూచి.
కుంట + లు + అ > కుంట్ల ముష్టి – ముసడి (వృక్షవిశేషము)(శ.ర.)
ఈ గ్రామం కొండల మధ్య ప్రదేశంలో ఉంది. దాని చుట్టూ వర్షా
కాలంలో వెల్లువ పొంగి పొర్లుతుంటాయి. మధ్యలో గ్రామానికి
ఇతర ప్రాంతాలతో రాకపోకలు స్తంభించి పోవడం వల్ల
"మూసిన కుంట్ల" గా వ్యవహారం పొందిందని అదే "ముష్టి కుంట్ల" గా
మారిందని ఒక ఉపాధ్యాయురాలి ఇంటర్వ్యూ ద్వారా తెలిసింది.
— కుమారి కమలాదేవి గారు, SGBT, ZPHS, Atkuru.

1426. ముసలి నాయక. పాలెం : పమిడి ముక్కల; 'వ్యక్తినామసూచి'

1427. ముస్తాబాద : గన్నవరం ; వ్యక్తి నామసూచి.
ముస్తా. బాద. "కొండపల్లి రాజ్యపాలకుల్లో ముస్తాఫా
అలీ అనుపేరు గల వ్యక్తి పేరున ఈ గ్రామం నిర్మించబడింది"
[ఈశ్వరదత్తు. కె. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళం, p153]

1428. ముసునూరు : ముసునూరు ; వంశనామసూచి.
ముసునూరి వంశీకులిచ్చట స్థావరమేర్పరచుకొని వుండటం వల్ల
ఆ పేరుతో ఈ గ్రామం వ్యవహరింపబడుతున్నది. ఇదే పేరుతో
నెల్లూరు జిల్లా కావలి తాలూకాలో ఒక గ్రామముంది.

1429. ముళ్ళ. పూడి : పమిడి ముక్కల ; వృక్ష సూచి.
ముల్లు + లు + అ < కంటకము, (బాసు ముల్లు (ష.స.)
ఇది పలుగు వారిలో ఇంటి పేరు.

1430. మూకల వారి. పాలెం : ముసు ; 'ఇంటి పేరు' సూచి.
మూకలు + అ. వారు + ఇ (ఔపవిభక్తికం)

1431. మూడు. తాళ్ళపాడు : మండువల్లి ; సంఖ్యాసూచి.
తాళ్ళ. పాడు (వృక్ష సూచి) < తాళ్ళ + ల < తాడు + లు.
తాడు — తాటి చెట్టు.

1432. మూర్తిరాజు. గూడెం : ఉంగుటూరు ; వ్యక్తినామసూచి.

1433. మూల. ఉప్పరిగూడెం : కలిదిండి ; దిక్సూచి.
ఉప్పరి. గూడెం (కులసూచి)

1434. మూల. పర్రు : బంటుమిల్లి ; దిక్సూచి.

1435. మూల. పాడు : ఇబ్రహీంపట్నం ; దిక్సూచి.

1436. మూల. పాలెం : మొవ్వ ; దిక్సూచి.
ఇది మొవ్వ గ్రామానికి ఒక మూలగా ఉంది.

1437. మూల. పాలెం : నాగాయలంక ; దిక్సూచి.

1438. మూల. పేట : మండవల్లి ; దిక్సూచి.

1439. మెంతి. దిబ్బ : మోపిదేవి ; సస్యసూచి.
మెంతి — మెట్టునేలల్లో సాగు చేసి పెంచే చిన్న మొక్క. దీనిని ఆకు కూరగా వాడుతారు. (Trigonella foenum graecum — Linn (మాం. వృ. ప. కో — I)

1440. మెట్ల. పల్లి : గన్నవరం ; భూసూచి.
మెట్టు + లు + అ > మెట్ల — నీరాస లేకుండా పండుదేను, మరకనేల (సూ. ని.)

1441. మెట్ల. మాలపల్లి : మొవ్వ ; భూసూచి.
వి. చూ : 1440. ఇది తెలుగు వారిలో ఇంటి పేరు.
మాల. పల్లి : (కులసూచి)

1442. మెరక. గూడెం : గుడివాడ ; భూసూచి.
మెరక — మెట్టు, మెట్టునేల. పొలం మెట్టు — వర్షాధారంతో పండే నేల (మాం. వృ. ప. కో — I)

1443. మెరకన - పల్లి : మోపిదేవి ; భూసూచి.
మెరక. అన - the new i.s understood as locative particle 'అన్' ఇది నిర్దేశిత స్థల సూచిగా ప్రవర్తించుండవచ్చు.

1444. మెరక. పాలెం : నాగాయలంక ; భూసూచి.

1445. మేకా వారి. తోట : మచిలీపట్నం ; 'ఇంటి పేరు' సూచి.
వెలమ, కమ్మ (ల) వారిలో ఇంటి పేరుగా కనబడుతోంది.

1446. మేకా వారి - పాలెం : చల్లపల్లి ; 'ఇంటి పేరు' సూచి.

1447. మేడు . పాలెం : చందర్లపాడు ; వృక్ష సూచి.

1448. మేడు . లంక : అవనిగడ్డ ; వృక్ష సూచి.
మేడు - అత్తి చెట్టు, ఉదుంబరము (శ.ర.)

1449. మేడు . లంక : అవనిగడ్డ ; వృక్షసూచి.

1450. మేడూరు : పమిడిముక్కల ; వృక్షసూచి.
మేడు + ఊరు.

1451. మేడూరు : గంపలగూడెం ; వృక్ష సూచి.
మేడు + ఊరు.

1452. మేడూరు : ఉంగుటూరు ; వృక్షసూచి.
మేడు + ఊరు.

1453. మేద . లంక : అవనిగడ్డ ; వృక్షసూచి.
మేద - ఒకానొక ఓషధి. (సూ.ని.)
తె.మా. :- మాంద పుర - ఒక రకం కలుపు మొక్క.

1454. మేదర. పాలెం : గన్నవరం ; జాతిసూచి.
మేదర - చాపలు, బుట్టలు మొదలగు వానిని చువ్వలతో
వెదురు బద్దలతో అల్లి, ఆ వృత్తి జీవించెడి జాతి (శం.వా.)

1455. మేళ్ళ. మర్రు : మోపిదేవి ; భూసూచి.
మేడు + లు + అ > మేళ్ళ - మేడు - వి. చూ: 1448

1456. మేళ్ళమర్తి . లంక : మోపిదేవి ; భూసూచి.
మేళ్ళ. మర్తి .. మేళ్ళ < .. మేడు + లు + అ . వి.చూ: 1448
మర్తి < మత్రు + తి (ఔపవిభక్తికం)

1457. మైల . వరం : మైలవరం ; వ్యక్తినామసూచి.
మైలమ < మైలార < మైలారు - ఒక క్షుద్రదేవత (శ.ర)
మైలారు తెలుగు నాటు వ్యక్తి నామం. ఆంధ్రదేశంలో
మైలవరాలు చాలా ఉన్నాయి. "కాకతీయ పాలకుల
కుమార్తె మైలమ పేరున ఈ గ్రామానికా పేరు వచ్చి
యుండవచ్చు" (దత్తాత్రేయ శర్మ . ఎ. వి; 1988; 169 P)
కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలో ఇదే పేరుతో
ఒక గ్రామం ఉంది. మైల < ముయిల < ముయిలి
- వృక్ష సూచి. మెకంజీ కైఫీయత్ (1180; 158) లలో
పేర్కొనబడింది. (విశ్వనాథరెడ్డి . కే; 1976 : 431)

1458. ముఖాసా . కలవపూడి : మండవల్లి ; పరిపాలనాసూచి.
ముఖాసా = తీరువ వేసిన భూమి; చిన్న జమీందారి (శ.ర.)
ముకాసా = గ్రా . వి. పన్ను లేకుండా నియ్యబడిన గ్రామము.
ఈ జిల్లాలో రెండు 'కలవపూడి' లు ఉన్నాయి. ఒకటి
ముఖాసా కలవపూడి, రెండవది శేరీ కలవపూడి.
ముఖాసా దారులంటే వారి యాజమాన్యంలో భూమి
ఉంటుంది. వీరు జమీందారులకు లోబడి ఉంటారు.
కలవ. పూడి (వృక్ష సూచి)

1459. ముఖాసా . నరసన్న పాలెం : నూజివీడు ; పరిపాలనాసూచి
ముఖాసా - వి.చూ 253; నరసన్న. పాలెం (వ్యక్తి నామసూచి)

1460. ముఖాసా . మాచవరం : విజయవాడ [పట్టణ] ; పరిపాలనాసూచి-
మాచ . వరం (వ్యక్తి నామసూచి) వి. చూ : 1367

1461. మొఖాసా. ముత్యాలంపాడు : విజయవాడ [పట్టణ] పరిపాలనా సూచి.
ముత్యాలం. పాడు (వ్యక్తి నామ సూచి) ముత్యాలు < ముత్యాలమ్మ.

1462. మొగల్రాజ. పురం : విజయవాడ [పట్టణ]; రాజవంశ సూచి.
మొగల్ వంశపు రాజులు దండయాత్రలు. చేసి ఈ ప్రాంతాన్ని ఆక్రమించి, వీరు రాజప్రతినిధులను నెలకొల్పుట చేత ఈ గ్రామం "మొగల్‌రాజ పురం" అనే పేరుతో వ్యవహారంలోకి వచ్చింది.

1463. మొగులూరు : కంచికచర్ల ; **వర్ణ** సూచి.
మొగులు. ఊరు.

1464. మొర్స. పాడు : నాగవీడు ; భూసూచి.
మొర్స < మొరుస < మొరుసు = మొరపనేల, (ఆం. వా.) సన్నని గులకరాయి ఎక్కువగా కలిసిన నేల [మాం. వృ. పదకో]

1465. మొరుసు. మిల్లి : మైలవరం ; భూసూచి.
మొరుసు - వి. చూ : 1019

1466. మొవ్వ : మొవ్వ ; వృక్ష సూచి.
వి. చూ : మొవలి, మొగలి (శా. శ.) < మోవ = ఒకానొక చెట్టు (శ. ర.); ఒకజాతి అడవిచెట్టు [సూ. ని.]
"మాంధాతృ మహర్షిచే శివలింగ ప్రతిష్ఠ చేయబడిన గ్రామమగుటచే మొవ్వ అను నామమేర్పడినది. ఇంతే కాదు. వేరొక ప్రతీహ్యము కలదు. నటరాజు ఆనంద తాండవము చేయు సమయమున ఆ స్వామి చరణ కింకిణులలో నొక మువ్వ ఇటు నిపతితమగుటచే ఈ పవిత్ర స్థలమునకు "మువ్వ" అను నామమేర్పడినది అందురు. ఇచ్చటి గోపాలస్వామి ఆలయం లోని ఉత్సవ విగ్రహ పీఠముపై "మువ్వ" అని లిఖింపబడినది."
[డా|| రామనాథం. చింతా. కృష్ణాజిల్లా [illegible]

1467. మొవ్వ . పాలెం : మొవ్వ ; గ్రామనామ సూచి.
మొవ్వ - వి. చూ: 1466.

1468. మోటూరు : : గుడివాడ ; సామాన్య సూచి.
మోటు - ఊరు ; మోటు - ఊరు = ఉనికి పెద్దది. (శ.ర.)
మోటు – "మొటో" అనే పదానికి బాట కొనసాగిపోలేని చోటు
అనే అర్థం ఉంది. 1934 సర్వే పటాన్ని బట్టి గుడివాడ
నుండి ముదినేపల్లి పోవు రహదారి నుండి ఒక మట్టి
రోడ్డు మోటూరు వరకు వచ్చి ఆగిపోయింది. మోటూరుకు
మార్పు ఆగ్నేయ దక్షిణ దిశల్లో బాట కొనసాగింపు లేక
పోవడం వల్ల బాట చివర ఉన్న ఊరు కావడం వల్ల
మోటూరని పిలువబడుతోందని ఒక అభిప్రాయం.
(తాకుత్రీ . P ; 1987 : P 210 . అముద్రితం)

1469. మోతేరావు . పేట : విస్సన్నపేట ; వ్యక్తి నామ సూచి.

1470. మోదుగు . మూడు : మండువల్లి ; వృక్ష సూచి.
మోదుగ – ఒక వృక్షము (సూ.ని.)
మోదుక = నల్ల రేగడ ఉప్పుపర్రల్లోను, ఎక్కువగా పెరిగే
వెడల్పాకుల చెట్టు. (మూల. వృ. ప. కో-I)

1471. మోపర్రు : పెదపారుపూడి ; పరిమాణ సూచి.
మోపు . అర్రు . = గడ్డి మొదలగు వాని పెద్ద కట్ట, వింటి
నారి, అధికము. పో. చూ: మోపర్రు (గుంటూరు) మోపిదేవి (కృష్ణా)
మోపు – పెద్దదైన, బరువైన.

1472. మోపిదేవి : మోపిదేవి ; ఉన్నత భూ సూచి.
మోపి < మోపు = పెద్ద, భారము ; దేవి < దీవి = ఎత్తైన
భూప్రదేశం చుట్టూ నీరు చేరితే మధ్య భాగాన్ని దీవి అంటారు.

1473. మోపిదేవి . లంక : మోపిదేవి ; గ్రామ నామ సూచి.
మోపి - దేవి : వి. చూ: 1472 సమీపంలోని లంకలో ఏర్పడ్డ గ్రామం ఇది.

1474. యఱ్ఱ. వల్లి : కలిదిండి ; జంతు సూచి.
ఎఱ్ఱ > యఱ్ఱ + అ > యఱ్ఱ (షష్ఠీ విభక్తికరూపం)

1475. యఱ్ఱవాని. పాలెం : మచిలీపట్నం ; ఇంటిపేరుసూచి.
తెలుగు వారిలో ఇంటి పేరు.

1476. యఱ్ఱన. పూడి : మొవ్వ ; వృక్ష సూచి.
ఎఱ్ఱని : ఎఱ్ఱవరి - ఒక రకపు మొక్క [మాం.వృ.పరి]

1477. యనకూరు : నాగాయలంక ; పారాశ్వపక్ష్య సూచి.
యనక. ఊరు. యనక < పెనుక = పక్షి) సాధము.
— కుష్ఠారుడి టెక్టివ్ ; , 176p.

1478. యనమదల : నూజివీడు ; జంతు సూచి.
యనము + మందల ; మందల > మదల. యనము < ఎనుము = బర్రె.
మందలు + అ = పశువుల ఎరువు కొరకు కొన్నింటిని ఒక చోట కట్టుటను మంద అంటారు. ఒకటి కంటే ఎక్కువ కట్టబడునవి మందలు అందురు.

1479. యనమల. కుదురు : పెనమలూరు ; జంతు సూచి.
వి. చూ: 1478, ; కుదురు = అనుకూలము గు, స్థిరము గు.

1480. యనమల. కుదురు : విజయవాడ (గ్రా); జంతుసూచి.

1481. యర్రా వారి. గూడెం : చాట్రాయి ; ఇంటిపేరుసూచి.

1482. యలమర్రు : పెదపారుపూడి ; పరిమాణసూచి.
ఎలము > యలము + అర్రు : స్వల్పము(?) అర్రు = ప్రవాహము.
పో. చూ :- పామర్రు, పసుమర్రు.
పర్రు > మర్రుగా మారిందనే అభిప్రాయం కూడా కలదు.

1483. యాకమూరు : తోట్లవల్లూరు ; సంఖ్యా సూచి.
ఏకము ఊరు > ఏకమూరు > యాకమూరు = ఒక్కటి.
[శా.రూ] ఎకమూరు [ప్ర.రూ] ఏకమూరు (గన్నవరం తాలూకా)
రెడ్డి సంబంధిక అనుబంధం. శాసనము XX శా.సం: 292

1484. యానాది. కాలనీ : మచిలీపట్నం; కులసూచి.

1485. యార్లగడ్డ : చల్లపల్లి ; జలసూచి.

యార్లగడ్డ < ఏర్లగడ్డ < ఏరు + లు + అ. ఈ ప్రాంతాన కృష్ణా నది అనేక పాయలుగా చీలి ప్రవహిస్తోంది. వీటినే ఏర్లు అంటారు. వాటి మధ్య ఉన్నత భూప్రదేశంలో ఏర్పడ్డ గ్రామం ఇది. గడ్డ - ఉన్నత భూసూచి. తెలుగు వారిలో (కమ్మకులస్థుల్లో) ఇంటిపేరుగా కనబడుతోంది.

1486. యార్లగడ్డవారి. గూడెం : కంకిపాడు ; ఇంటిపేరుసూచి.

1487. యేసు. పురం : నాగాయలంక ; వ్యక్తినామసూచి.

యేసు < ఏసు - క్రైస్తవ మతస్థాపకుడు

1488. రంగం. పేట : ముసునూరు ; గ్రామదేవతాసూచి.

రంగం < రంగమ్మ.

1489. రంగన్న. గూడెం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.

1490. రంగయ్యఅప్పారావు. పేట : బాపులపాడు ; వ్యక్తినామసూచి.

నూజివీటి పాలకులలోని 18వ శతాబ్దికి చెందిన శ్రీ శోభనాద్రి అప్పారావుగారి ద్వితీయ పుత్రులు రంగయ్య అప్పారావుగారు. అన్నదమ్ముల పంపకాల్లో ఉయ్యూరు ఎస్టేట్ వీరి వాటాక్రిందికి వచ్చింది. నాటి నుండీ ఉయ్యూరు రాజాగా ప్రసిద్ధులు. వీరి ప్రాంతాన గృహనిర్మాణానికి పేదలకు అనుమతి నిచ్చినందుకు వారు కృతజ్ఞతాపూర్వకంగా వీరి పేరును గ్రామనామంగా పెట్టుకున్నారు.

1491. రంగా. పురం : వీరులపాడు ; వ్యక్తినామసూచి.

1492. రంగా. పురం : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

1493. రంగా. పురం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1494. రమణక్క. పేట : ముసునూరు ; వ్యక్తినామసూచి.

1495. రవికం. పాడు : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.
రవికం < రవికమల్ల – గ్రామదేవత.

1496. రవి. గుంటు : ముదినేపల్లి ; వృక్షసూచి.
రవి < రావి. ; గుంట < కుంట – చిన్న చెరువు.

1497. రావివారి. పాలెం : మోపిదేవి ; 'ఇంటిపేరు' సూచి.

1498. రాఘువ. పురం : నందిగామ ; వ్యక్తినామసూచి
"పెద వీరపనేని కుమారుడు రాఘవయ్య పెయిష్వ పాదుషా షాజహానను మెప్పించి బిరుదులు బడసిన వారు కాగా ముక్త్యాల కోటయందుని మనియేక రాఘవయ్య ఔరంగజేబు నుండి బిరుదాంకితాలు బడసిన క్రమముగా కన్పడు చున్నాడు. నందిగామ తాలూకాయందు రాఘవపురము నకు పై వారిరువురిలో నెవరైనా కర్తలైయుండవచ్చును."
– [విజయదత్తాత్రేయ సర్మ – భారతి, ఫిబ్రవరి 1984 ; పేజి 69.]

1499. రాఘువ. పురం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1500 రాఘువ. పురం : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

1501. రాచ. పట్నం : కైకలూరు ; పాలకసూచి.
రాజవంశీకులు ఈ ప్రాంతాన కోటనిర్మాణం కావించి యుంటుండే అక్కడ ఏర్పడిన గ్రామంగా భావించవచ్చు.

1502. రాచర్ల వారి. పాలెం : మొవ్వ ; 'ఇంటిపేరు' సూచి.
రాచర్ల < రాచెర్ల < రావి + చెర్ల (వృక్షసూచి)

1503. రాజగోపాల. పురం ; ఆగిరిపల్లి ; వ్యక్తినామసూచి.
నూజివీటి జమిందారులలో 17వ తరములో వెంత్ర ప్రగడ రాజా గారు, (1860) 18వ తరములో ముసునూరు రాజా గారు (1898) 18వ తరములోనే బాదరాల ఎస్టేట్ రాజా గారు ముప్పూరు రాజగోపాల అప్పారావు నామ

ధేయులున్నారు. వారిలో ఒకరిపేరున ఈ గ్రామనామం ఏర్పడి ఉండవచ్చు.

1504. రాజు. వరం : అగరిపల్లి ; పాలకసూచి.

1505. రాజు. వరం : గంపలగూడెం; పాలకసూచి

1506. రాజువరం. గొల్లగూడెం: అగరిపల్లి ; గ్రామనామ సూచి.
గొల్ల. గూడెం (కుల సూచి)

1507. రాజా. నగరం : ముదినేపల్లి ; పాలకసూచి.

1508. రాజా. పురం : మోపిదేవి ; వ్యక్తినామ సూచి.

1509. రాజా. గూడెం : తిరువూరు ; వ్యక్తినామ సూచి.

1510. రాజు. పేట : తిరువూరు ; వ్యక్తినామసూచి.

పెద రామారావుల కుదారుల కాలంలో తిరువూరు సంస్థానం రాజుపేట, పాత తిరువూరు, నడుం తిరువూరు అని మూడుగా చీలినది. సంస్థానాధిపతి ఉన్న చోట్లు గ్రామం కనుక "రాజుపేట" అని వ్యవహరింపబడింది.

1511. రాజు. పేట : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

క్రీ.శ. 13వ శతాబ్ది యందు ముక్కంటి యను రాజు ధరణి కోటలో రాజ్యమేలినట్లు ---- అతడు ఉండురుపల్లి, సమీపము లోని "ఇనుకుదురు" నందు నివాసమేర్పరచుకొని యుండుటచే ఆ ప్రదేశమునకు "రాజుపేట" అను పేరు కల్గినట్లు చెప్పుదురు.(1)

(1) సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము - 7వ సంపుటం, హైదరాబాద్ 1970 పుట 111.

1512. రాజులు. పాలెం : గంపలగూడెం; రాజ సంబంధ సూచి.

1513. రావర్లు : పామర్రు ; వృత్తి సూచి.

రాలు రాస - గర్షి (ఒక రకం కలుపు మొక్క)
పో. చూ: ఊరగమలంగ. (శ.ర.)

1514. రాపర్తి. మాలపల్లి : పామర్రు ; గ్రామనామసూచి.
మాల. పల్లి (కులసూచి)

రాపర్తి పేరుతో తూర్పుగోదావరి జిల్లాలో వుంది. రా అంటే నల్లని అని అర్థము. ఇక్కడ ఈ పదం భూమి రంగును సూచిస్తుంది. పర్రు, పర్తి శబ్దాలను ముందు వివరించడం జరిగింది. రేమడుగు అనే గ్రామం చిత్తూరు జిల్లాలో కలదు" ①

①. బాలగంగాధరరావు. పై : 1995 : 142 p.

1515. రామ. కంటకం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
కంటకం – కోట గోడకు చుట్టూ తవ్వబడిన అగడ్తను కంటకం అంటారు.

1516. రామకృష్ణ. పురం : కోడూరు ; వ్యక్తినామసూచి.
1977 లో సంభవించిన తుఫానుకు ఇళ్ళు కోల్పోయిన వారికి రామకృష్ణ మిషన్ ఇళ్ళు నిర్మించి ఇవ్వడం వల్ల "రామకృష్ణపురం" అని వ్యవహరింపబడుతున్నది.

1517. రామ కృష్ణా. పురం : పెడన ; వ్యక్తినామసూచి.
1518. రామ కృష్ణా. పురం : కలిదిండి ; వ్యక్తినామసూచి.
1519. రామ కృష్ణా. పురం : గంపలగూడెం ; వ్యక్తినామసూచి.
1520. రామ కోటి. పురం : అవనిగడ్డ ; వ్యక్తినామసూచి.
1521. రామ గుంట. పాలెం : గుడ్లవల్లేరు ; గ్రామనామసూచి.
రామ. గుంట (వ్యక్తినామసూచి) పో. చూ: పుట్టగుంట.
1522. రామచంద్ర. పురం : గుడివాడ ; వ్యక్తినామసూచి.
1523. రామచంద్ర. పురం : గుడివాడ ; వ్యక్తినామసూచి.
ఇది చిన్నపాండుక శివారు గ్రామం.
1524. రామచంద్ర. పురం : కైకలూరు ; వ్యక్తినామసూచి.
1525. రామచంద్ర. పురం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1526. రామచంద్రా.పురం : వత్సవాయి ; వ్యక్తినామసూచి.
1527. రామచంద్రా.పురం : గుడివాడ ; వ్యక్తినామసూచి.
1528. రామచంద్రా.పురం : అవనిగడ్డ ; వ్యక్తినామసూచి.
1529. రామచంద్రా.పురం : విస్సన్నపేట ; వ్యక్తినామసూచి.
1530. రామచంద్రా.పురం : కంచికచర్ల ; వ్యక్తినామసూచి.
1531. రామచంద్రా.పురం : ఎ.కొండూరు ; వ్యక్తినామసూచి.
1532. రామచంద్రా.పురం : ఉయ్యూరు ; వ్యక్తినామసూచి.
1533. రామచంద్రా.పురం : గన్నవరం ; వ్యక్తినామసూచి.
1534. రామచంద్రా.పురం : ముసునూరు ; వ్యక్తినామసూచి.

"దక్కన్ సుబేదార అయిన అసఫ్ జా [1713-48] అధికారము నెదిరించిన నూజివీడు జమీందారు "రామచంద్ర అప్పారావు" పేర విస్సన్నపేట, ఉయ్యూరు, గన్నవరం, ముసునూరు మండలాల్లోని రామచంద్రాపురము వేర్పడి యుండవచ్చు.

1535. రామచంద్రుని.పేట : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.
1536. రామ.నగరం : చల్లపల్లి ; వ్యక్తినామసూచి.
1537. రామన్న.గూడెం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.
1538. రామన్న.గూడెం : నూజివీడు (మెట్టప్రాంత) వ్యక్తినామసూచి.
1539. రామన్న.గూడెం : తిరువూరు ; వ్యక్తినామసూచి.
1540. రామన్న.పాలెం : గంపలగూడెం ; వ్యక్తినామసూచి.
1541. రామన్న.పూడి : గుడివాడ ; వ్యక్తినామసూచి
1542. రామన్న.పేట : గూడూరు ; వ్యక్తినామసూచి.
1543. రామన్న.పేట : చందర్లపాడు ; వ్యక్తినామసూచి.

"1668 లో కానుకొలను రామన్న పేర రామన్నపేట నిర్మింపబడెను."
(సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము-7వ సంపుటం; పుటం 111)

1544. రామన్న.మూడి : బంటుమిల్లి ; వ్యక్తినామసూచి.

1545. రామరాజు. పాలెం : గూడూరు ; వ్యక్తి నామసూచి.

1546. రామ. వరం : కైకలూరు ; వ్యక్తి నామసూచి.

1547. రామవరప్పాడు : విజయవాడ గ్రామీణ ; గ్రామ నామసూచి.
రామ వరము + పాడు (పుంప్వాదేశ సంధి) రామ. వరము (వ్యక్తి నామ సూచి)

1548. రామవరపు. మోడి : బంటుమిల్లి ; గ్రామ నామసూచి.
రామ వరము + మోడి (పుంప్వాదేశ సంధి) వి. చూ: 1102

1549. రామశేషా. పురం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.
రామశేషుం + ఆ - లోపవిభక్తికం.

1550. రామా. నగరం : విస్సన్నపేట ; వ్యక్తి నామసూచి.
రామ + ఆ - లోపవిభక్తికం.

1551. రామానుజ. వార్తల్లి పల్లి : గూడూరు ; వ్యక్తి నామసూచి.
వార్తల్ల. పల్లి. (వృక్ష సూచి)
"బందరు తాలూకాలో రెండు గ్రామాలున్నాయి. వర్తలపల్లె, వర్తల్ల లోని లకారం మీద ద్విరుక్తత ఊహనక కారకువచ్చింది. నిజానికది వర్తల పల్లి. వర్తల వర్తకు బహువచనం. ఇది ఒక రకం మొక్క. వర్త తులసి (ocimum genus) రైతులకు ముఖ్యంగా కోస్తా ప్రాంతంలోని వారికి తెలుసు. ఇది తుప్పగా పెరుగుతుంది" (బూలగంగాధరరావు. జై; 1995: 162)
వైష్ణవ మతాచార్యులకిది కేంద్రం కావడం వల్ల రామానుజా చార్యుల పేరున 'రామానుజ వార్తల పల్లి' అని వ్యవహరింప బడుచున్నది.

1552. రామా. పురం : వీరులపాడు ; వ్యక్తినామసూచి.
"ముక్త్యాల దుర్గ నిర్మాత రామ వింగన్న పేరున (1745-63) రామాపురం ఏర్పడి ఉండవచ్చు". (విజయదత్తాత్రేయ శర్మ ఫిబ్రవరి — 1984 ; భారతి ; పుట 69.)

1553. రామా.పురం : నందివాడ ; వ్యక్తినామసూచి.

1554. రామాయమ్మారావు.పేట : నూజివీడు ; వ్యక్తినామసూచి.
నూజివీడు జమిందారులలో 17వ తరానికి చెందిన 6వ వేంకటాద్రి అప్పారావు (1893 జననం) గారి పత్నులలో శ్రీమతి రామయమ్మారావు గారు ఒకరు. వారిపేరున ఏర్పడినదే గ్రామం." [సత్యనారాయణరావు. కె.వి.ఎన్; 1975 వంశవృక్షము పుట : 9]

1555. రామిరెడ్డి.పల్లి : నందిగామ ; వ్యక్తినామసూచి.

1556. రామిరెడ్డి.పాలెం : నందిగామ ; వ్యక్తినామసూచి.

1557. రాముడు.పాలెం : చల్లపల్లి ; వ్యక్తినామసూచి.

1558. రాముడు.పేట : గూడూరు ; వ్యక్తినామసూచి.

1559. రాములవారి.పాలెం : నాగాయలంక ; వ్యక్తినామసూచి.

1560. రాయన.పాడు : విజయవాడ గ్రామీణ ; వ్యక్తినామసూచి.
రాయన < రాయ + అన్న.

1561. రాయన్న.పాలెం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.

1562. రాయ.పల్లి : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1563. రాయ.వరం : గూడూరు ; వ్యక్తినామసూచి.
రాయనపాడు నుండి రాయవరం వరకు గల గ్రామాలు విజయనగర రాజుల ప్రభావంతో ఏర్పడినవి కావచ్చు.

1564. రావి.గుంట : బంటుమిల్లి ; వృక్షసూచి.
గుంట < కుంట - చిన్న చెరువు. రావి - ఒక వృక్షవిశేషం.

1565. రావి.చెర్ల : నూజివీడు ; వృక్షసూచి.
చెర్ల < చెరువు + లు + అ

1566. రావిచెట్టుపేడి.దిబ్బ : తోట్లవల్లూరు ; వ్యక్తినామసూచి.
రావి చెట్టు.వాడి (వృక్షసూచి) దిబ్బ - ఎత్తైన భూప్రదేశము

1567. రావి . రాల : జగ్గయ్యపేట ; వృక్ష సూచి.
రాల < రేవుల. వి. చూ: గ్రా. నా. ద్వి. అ:

1568. రావి వారి . పాలెం : మోపిదేవి ; 'ఇంటిపేరు' సూచి.
రావి - కమ్మ కులస్థుల్లో ఇంటి పేరు. ఇది ఇంటిపేరుగా కలవారే (గ్రామంలో) అధికంగా ఉన్నారు. రావి.వారి (భూసూచి)
"ఇక్కడ రావి వృక్ష, శిలా సంబంధి కాదు. ఏదైనా ఒక ప్రవాహం తీరాన గల ఎత్తైన భూమినుండి ఏటవాలుగా సున్న భూమి 'రావి'." ----- ప్రాంతమంతా రావి నుండి ------" అని శ్రీనాథుని కాశీఖండం లో ఒక ప్రయోగం కలదు. అట్టి ప్రదేశమందు నివాసమున్నవారు 'రావివారు'."
(బాలగంగాధర రావు. వై ; 1995 ; 145 పుట)

1569. రావుల . పాడు : పెదపారుపూడి ; భూ సూచి.
రావుల < రావి + లు + అ . వి. చూ: 1123.

1570. రావులు . మాలపల్లి : మోపిదేవి ; భూ సూచి.
మాల . పల్లి (కుల సూచి)

1571. రిమ్మన . పూడి : పామర్రు ; వృక్ష సూచి.
రిమ్మన : వి.చూ: రిమ్మెన. గార్రు, గుంటక మొదలగు వాటి దిండుకు అమర్చిన మేకు - మాం. వృ. ప. కో - I

1572. రుద్ర . పాక : నందివాడ ; వ్యక్తినామసూచి.

1573. రుద్ర . వరం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1574. రుద్ర . వరం : నందిగామ ; వ్యక్తినామసూచి.

1575. రుద్ర . వరం : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

1576. రుద్ర . వరం : ఇబ్రహీంపట్నం ; వ్యక్తినామసూచి.
"కాకతీయ సామ్రాజ్య పాలకుల్లో రుద్రదేవ (1158-1195) రుద్రమదేవి (1262-89) ప్రతాపరుద్రదేవుడు (1289-1323)లు

కాక కాకతీయ సేనాధినాయకులంతా రుద్రనామధారులు ఒకరికి మించియే యున్నారు. ఎవరెవరు ఏయే రుద్రవరములు నిర్మించిరో లేక వేటికి ఎవరు తమ పేర్లిచ్చిరో తెలియదు." (విజయదత్తాత్రేయశర్మ. ఎ. భారతి, ఫిబ్రు 1984 పుట 68.)

1577. రెడ్డి. కుంట్ల : రెడ్డి గూడెం ; కులసూచి.
కుంట్ల < కుంట + లు + అ. (ఔపవిభక్తికం) రెడ్డి - కాపువారిపట్టపుపేరు (శ.ర)

1578. రెడ్డి. గూడెం : రెడ్డి గూడెం ; కులసూచి.

1579. రెడ్డి నాయక. తండా : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.

1580. రెడ్డి నాయుడు. అగ్రహారం : గూడూరు ; వ్యక్తినామ సూచి.

1581. రెడ్డి. పాలెం : గుడ్లవల్లేరు ; కులసూచి.

1582. రెడ్డి. పాలెం : విస్సన్నపేట ; కులసూచి.

1583. రెడ్డి. పూడి : ముదినేపల్లి ; కులసూచి.

1584. రెడ్రౌతువారి. పాలెం : మోపిదేవి ; సైన్యసూచి.
బ్రిటీషు వారి సైన్యంలోని అశ్వికదళంలో అంతా బ్రిటీషు సిపాయిలే. వారు ఎర్రగా ఉండుటం వల్ల "రెడ్రౌతు" లని పిలువబడేవారు. వారున్న ప్రాంతం "రెడ్రౌతువారిపాలెం" అని వ్యవహరించబడుచున్నది.

1585. రెల్ల. వరం : వత్సవాయి ; అస్పష్టం.

1586. రేమల్లవారి. పాలెం : నాగాయలంక ; ఇంటిపేరు సూచి.

1587. రే. గుంట : నూజివీడు ; వృక్షసూచి.
రే < రేగు గుంట [< కుంట]

1588. రేగుల. లంక : అవనిగడ్డ ; వృక్షసూచి.
రేగులు + అ - ఔపవిభక్తికం. రేగు - బదరీవృక్షము (సూ.ని)

1589. రే. పల్లె : కైకలూరు ; కులసూచి.

రే < ప్రే < ప్రేరు, ప్రేత = గొల్లవాడు MAMP: 758.

1590. రే. పూడి : ఎ. కొండూరు ; వృక్ష సూచి.

రే < రేగు.

1591. రే. మల్లె : బాపులపాడు ; వృక్ష సూచి.

1592. రేమల్లె. గూడెం : గుడ్లవల్లేరు ; గ్రామనామ సూచి.

1593. రేమాలవారి. పాలెం : నాగాయలంక ; 'ఇంటి పేరు' సూచి.

1594. రొయ్యూరు : తోట్లవల్లూరు ; వృక్ష సూచి.

శా. రూ : క్రొయ్యూరు. క్రోయము < క్రోవి = [చెట్టు]

త: కొవయ్. A. climbing shrub.

క: కోవె . The climbing plant. D.E.D: 1862.

రొయ్యి. ఊరు : రొయ్యి < క్రోయు. [కకారం లోపించింది]

తెలుగులో పదాది సంయుక్తంలోని ఒక హల్లు లోపించి ఉచ్చరించబడడం సాధారణంగా కనబడుతోంది.

1595. రోలు. పడి : తిరువూరు ; వస్తు సూచి.

రోలు < ఱోలు : దంపుడుకు, రుబ్బుడుకు ఉపయోగించే రాతిసాధనము. పడి – అస్పష్టం.

1596. లంక. జోకి పర్రు : గుడ్లవల్లేరు ; భూ సూచి.

లంక – నీటి ప్రవాహానికి నడుమ గుబ్బెత్తైన భూభాగము.

జోకి. పర్రు :

1597. లంక. తోట : చల్లపల్లి ; భూ సూచి.

తోట : లంక భూములు సారవంతంగా ఉండి పండ్ల తోటల పెంపకానికి అనుకూలంగా ఉంటాయి. అట్టి చోట పెంచబడు పండ్ల చెట్ల సమూహము తోట.

1598. లంక. దొడ్డి : గుడ్లవల్లేరు ; భూ సూచి.

దొడ్డి – ఖాళీగా ఉండే నివాసయోగ్యమైన ప్రదేశం.

1599. లంక. పల్లి : ఘంటసాల ; భూసూచి.

1600. లంక. పల్లి : పమిడిముక్కల ; భూసూచి.

1601. లంకపల్లి. అగ్రహారం : ఉంగుటూరు ; గ్రామనామసూచి.

1602. లంకపల్లి. లంక : పమిడిముక్కల ; గ్రామనామసూచి.

1603. లంకల. కలవగుంట : పెడన ; భూసూచి.
కలవ. గుంట : (వృక్ష సూచి) జలపుష్పము.

1604. లంబాడి. తండ : విస్సన్నపేట ; జాతిసూచి.
లంబాడి - ఆదివాసీ జాతుల్లో ఒకరకం. షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు. తండ - సమూహనివాసము ఈ గ్రామం. కొర్లమండకు శివారు గ్రామం.

1605. లంబాడి. తండ : విస్సన్నపేట ; జాతిసూచి.
ఇది పుత్రేలకు శివారుగ్రామం. వి. చూ: 1159

1606. లచ్చా. పాలెం : నందిగామ ; వ్యక్తినామసూచి.
లచ్చు + ఆ (షష్ఠీవిభక్తికం) లచ్చు < లచ్చమ్మ.

1607. లక్ష్మి నరసింహ. పురం : నందివాడ ; వ్యక్తినామసూచి.

1608. లక్ష్మి నారాయణ. పురం : బంటుమిల్లి ; వ్యక్తినామసూచి.

1609. లక్ష్మి నారాయణ. పురం : పెడన ; వ్యక్తినామసూచి.

1610. లక్ష్మి నారాయణ. పురం : కలిదిండి ; వ్యక్తినామసూచి.

1611. లక్ష్మి నారాయణ. పురం : కైకలూరు ; వ్యక్తినామసూచి.

1612. లక్ష్మి నారాయణ. పురం : నందివాడ ; వ్యక్తినామసూచి.

1613. లక్ష్మి. పురం : వీరులపాడు ; వ్యక్తినామసూచి.

1614. లక్ష్మి. పురం : కృత్తివెన్ను ; వ్యక్తినామసూచి.

1615. లక్ష్మి. పురం : చల్లపల్లి ; వ్యక్తినామసూచి.

1616. లక్ష్మి. పురం : పెదపారుపూడి ; వ్యక్తినామసూచి.

1617. లక్ష్మి. పురం : విస్సన్నపేట ; వ్యక్తినామసూచి.

1618. లక్ష్మి(ల) . పురం : తిరువూరు ; వ్యక్తి నామసూచి.

1619. లక్ష్మి(ల) . పురం : పెడన ; వ్యక్తి నామసూచి.

1620. లక్ష్మి(ల) . పురం : చందర్లపాడు ; వ్యక్తి నామసూచి.

1621. లక్ష్మి(ల) . పురం : కైకలూరు ; వ్యక్తి నామసూచి.

1622. లక్ష్మి(ల) . పురం : ఎ. కొండూరు ; వ్యక్తి నామసూచి.

1623. లింగ . గూడెం : పెనుగంచిప్రోలు ; వ్యక్తి నామసూచి.

"నందిగామ తాలూకాలోని లింగగూడెం ముక్త్యాల దుర్గ నిర్మాత రామలింగన్న [1745-1763] పేరున రూపొత్తినది కావచ్చును." (విజయదత్తాత్రేయశర్మ.ఎ; భారతి - ఫి(బ్ర) 1984 పుట 69)

1624. లింగ . వరం : గుడివాడ ; వ్యక్తి నామసూచి.

1625. లింగారెడ్డి . గూడెం : కోరుకూరు ; వ్యక్తి నామసూచి.

1626. లింగాల : మండవల్లి ; వ్యక్తి నామసూచి.

లింగ. ఆల . ఆల < ఏల - అస్వతంత్ర రూపం. అస్పష్టం. 'కాల్డ్వెల్' 'ఆల' కు కలిగిన అనే అర్థాన్ని ఇచ్చినారు.

1627. లింగాల : గంపలగూడెం ; వ్యక్తి నామసూచి.

1628. లింగాల : వత్సవాయి ; వ్యక్తి నామసూచి.

1629. లింగాల . పాడు : నందిగామ ; గ్రామ నామసూచి.

1630. వేళ్ళ . గరువు : గూడూరు ; జంతు సూచి.

వేడి + లు + అ > వేళ్ళ. గరువు - నేల, చెంప (శ.ర.)

1631. వేళ్ళ . పూడి : మండవల్లి ; జంతు సూచి.

1632. లోక . మూడి : మండవల్లి ; జనావాస సూచి.

శా.రూ.: [వేకుమూరి] ప్ర.రూ.: [లోకవయాడి] సాలంకాయన నందివర్మ (క్రీ.శ 410-420) కంతేరు శాసనము.

[జె. ఏ. హెచ్. ఆర్. ఎస్. V. పుట 21-22, భూగోళ సర్వస్వము, 2వ సంపుటం, పుట : 485 వ]

1633. లో. పూడి : ముసునూరు ; స్థల సూచి.
లో - లోపల. పూడిక లోపల భాగంలో అనగా రెండు జలప్రవాహాల మధ్య ఏర్పడిన గ్రామం ఇది.

1634. లోయ : జి. కొండూరు ; స్థల సూచి.
లోయ - సొరిదము, రెండు కొండల మధ్య భాగము (ఆం. వా.).

1635. వక్కపల్లివారి. పాలెం : నాగాయలంక; ఇంటి పేరు సూచి.
వక్కపల్లి + వారు + ఇ (షష్ఠీ విభక్తికం) వక్క. పల్లి (వృక్ష సూచి)
వక్క - The plant Sushama Irandiflera (T. L.)

1636. వక్కల. గడ్డ : చల్లపల్లి ; వృక్ష సూచి
వక్క + లు + అ > వక్కల. వి. చూ: 1635

1637. వజ్రాల. పాడు : ముసునూరు ; ఖనిజ సూచి.

1638. వట్టిగుడి. పాడు : నూజివీడు ; దేవాలయ సూచి.
ఈ ప్రాంతాన పాడుపడిన దేవాలయము ఒకటి గ్రామము ఏర్పడడానికి ముందు కలదని స్థానిక కథనం.

1639. వడ. పాలెం : ముదినేపల్లి ; వృక్ష సూచి
వడ < వడ్ల.

1640. వడ్ల . చెరువు : బంటుమిల్లి ; వృక్ష సూచి.

1641. వడ్లపూడి. తిప్ప : కైకలూరు ; గ్రామనామ సూచి.
వడ్ల. పూడి (వృక్ష సూచి)

1642. వడ్ల . మన్నాడు : గుడ్లవల్లేరు ; వృక్ష సూచి.

1643. వడ్ల . మాను : ఆగిరిపల్లి ; వృక్ష సూచి.

1644. వడాలి : ముదినేపల్లి ; వృక్ష సూచి.
వడ. ఆలి. (వృక్ష సూచి) వి. చూ: 1639

1645. వడుగువారి. పాలెం: అవనిగడ్డ ; ఇంటిపేరు సూచి.

వణు.దుర్రు : ముదినేపల్లి ;

1646. వణుకూరు : పెనమలూరు ; వ్యాపార క్షేత్ర సూచి.
వణు. ఊరు (కు గాగమం) వణు < వణకు < (
వణుకు < వడుకు (దికూసు చి) అని యార్లగడ్డ. బాలగంగాధరరావు గారి అభిప్రాయము.

1647. వణు. దుర్రు : ముదినేపల్లి ; వ్యాపార కేంద్ర సూచి.

1648. వత్సవాయి : వత్సవాయి ; పరిమాణ సూచి.
వత్స = చిన్నది, అతి చిన్నది, బిడ్డ (శ.ర.)
వాయి < వాయు = పాయ (ఏటి నీరు తీసిన వర్షోత్కాలుగా ఏర్పడ్డ ప్రవాహ శాఖ.

1649. వదర్ల. పాడు : కైకలూరు ; వృక్ష సూచి.
వదరు + లు + అ > వదర్ల = చేతి సొర, సొరకాయ, (శ.ర.)

1650. వన్నూరు : మచిలీపట్నం (భూ) వర్ణ సూచి)
వన్నెయరు – తెలుపు లేని నగు వర్ణము. వన్నె - ఊరు

1651. వన్నూరు : గూడూరు ; (భూ) వర్ణ సూచి.
వన్నె - ఊరు (ఉప్పునీటి కయ్యల్లో ఉప్పు పండి తెల్లగా మెరియుచుండుటచే సమీపం లోని ఊళ్లు (గ్రామాలు) ఆ పేరుతో వ్యవహరింపబడు చున్నాయి.

1652. వర్ధన. పూడి : నందివాడ ; వ్యక్తి నామ సూచి.
వర్ధన < వర్ధన్న.

1653. వరాహ. పట్నం : కైకలూరు ; జంతు సూచి.
వరాహ నరసింహ స్వామి ఆలయం ఈ ప్రాంతంలో ఒకటి ఉంది.

1654. వలంద. పాలెం : అవనిగడ్డ ; జాతి సూచి.
వలంద < హొలెండు (బ్రిటీషు వారితో పాటు వ్యాపారం

నిమిత్తం వచ్చి కృష్ణా జిల్లాలో సముద్ర తీరం వెంబడి స్థావరాలేర్పరచుకొన్నారు. డచ్చి వారి దేశం హాలెండ్. హాలెండ్‌ను విభ్రంశ లేక కరణంగా చూస్తే 'హాలంద' అయింది. 'హా' కారం లోపించి 'ఓలంద' అయి కాలక్రమంలో 'వలంద' వళందూ అయింది." (బాలగంగాధరరావు.వై; 1995 : 152పుట)

1655. వల్లం. ప్రగడ : ఎ. కొండూరు ; వస్తుసూచి.
వల్లం < వల్లము - వరహాల జోలె ; ప్రగడ - ప్రధాని.

1656. వలస. పల్లి : ముసునూరు ; సామాన్యసూచి.
వలస = రాజోపద్రవాదులచే దేశము విడిచి పోవుట.

1657. వవివర్తి. పాడు : గుడివాడ ; గ్రామనామసూచి.
వవి + వర్తి + ఇ > వవివర్తి (లోపవిభక్తికం) (జలసూచి)
వవి < వాగు : వాన కురిసి పొలంలో పారే నీటి జాలు
(తెం. వ్యు. ప. కో - I)

1658. వల్లూరు. పాలెం : తోట్లవల్లూరు ; గ్రామనామసూచి.
వల్లి + ఊరు (వృక్షసూచి)
"వళ్ అనే తమిళ పదానికి అర్థం గొప్ప, పెద్ద, విస్తృతము సారవంతము అనే అర్థాలున్నాయి. వళ్ళైయూర్ అంటే వ్యవసాయదారులు. ఇది గాక వళ్ళై అంటే ఒక రకం మొక్క."①
పో. చూ :- వల్లి < వళ్ళై. ① [బాలగంగాధరరావు.వై; 1995 : 154]
ఊరు అనుబంధంగా ఉండడం వల్ల వ్యవసాయదారులు అన్న అర్థమే సరిపోతుంది.

1659. వసుమెట్ల. పల్లి : అవనిగడ్డ ; గ్రామనామసూచి.
వసు. మెట్ల (వృక్షసూచి) పో. చూ: బొప్పరమెట్ల.

1660. వాడ. గొయ్యి : మచిలీపట్నం ; వస్తుసూచి.
వాడ < ఓడ (తద్భవరూపం) సముద్ర తీరంలో ఓడల రేవు ప్రాంతంలో ఏర్పడిన గ్రామంగా గ్రహించవచ్చు.

1661. వాడు. పాలెం : మచిలీపట్నం ; వస్త్రసూచి.
వి. చూ: 1215

1662. వాడు. పల్లి : ముదినేపల్లి ; గృహసముదాయసూచి.
పల్లి < పల్లి

1663. వానపాముల : పెదపారుపూడి ; జంతుసూచి.
వానపాములు + అ > వానపాముల = ఎళ్ళి, మకోలథ

1664. వాయు. వాక : ముదినేపల్లి ; వృక్షసూచి.
వావిల Z వాయిల > వాయు = వావిలి చెట్లు

1665. వావిలాల : తిరువూరు ; వృక్షసూచి.
వావిలి. ఆల. "- అలము కుంటే పెళ్లైంది అలము లేక ఆలమూ అయింది. ఆకూ, అలముతో వున్న అలము ఇది - చీరాల, పంటిప్రోల, బొక్కనాల్ల వావిలాల మొదలగు వాటిలోని 'ఆల' ఇదే. ప్రత్యేక స్వభావం కలది.
(బాలగంగాధరరావు తై; 1995-154)

1666. వింజరం : కైకలూరు ; జంతుసూచి.
వింజరం < వింజమరము < వింజమరము < విసు + చామరము

1667. వింజరం. పాడు : పెదపారుపూడి ; గ్రామనామసూచి.
వింజరము < వింజామరము < విసు + చామరము.
చమరీ మృగం వెంట్రుకలతో తయారైన వస్తువు వలె, వింజామ పక్షి ఈకెలతో తర్వాత వస్తువు తయారైనప్పటికీ పూర్వనామమే స్థిరపడుతుంది. ఉదా:- చెంబు (రాగితో తయారైన పాత్ర) నేడు కంచుతో తయారైనా "అది చెంబే" నని వ్యవహారం.

1668. వింద. పల్లి : కృత్తివెన్ను ; అస్పష్టం.
గురివింద గింజలు బంగారం తూకంలో ఉపయోగిస్తూ ఉంటారు. బహుశా 'గురి' లోపించి 'వింద' మిగిలి ఉండవచ్చు. (వృక్షసూచి)

1669. విజయ . పురం : ముదినేపల్లి ; సంఘటనా సూచి.
ఏదైనా యుద్ధ విజయానికి గుర్తుగా ఏర్పడిన గ్రామం కావచ్చు.

1670. విజయ . వాడ : విజయవాడ (పట్టణం+గ్రామీణ); వ్యక్తినామసూచి.
మహాభారతంలోని అర్జునుడు ఈ ప్రాంతాన గల ఇంద్రకీలాద్రి పై ఈశ్వరుని గూర్చి తపస్సు చేశాడని అందువల్ల విజయవాటిక అని వ్యవహరింప బడుతోందని ప్రతీతి. విజయవాడకు బెజవాడ, కనకప్రభ, కనకవాడ, జయపురి, విజయపురి, ఫాల్గుణ క్షేత్రం మొదలైన శాసన, సాహిత్యములందు కనబడుచున్నాయి. బెజయరాజు నిర్మితము, బెజ్జ మహాదేవివాడయని ఒక అభిప్రాయం. (తెలురాశి. చి. వి ; 1986 ; 153p అముద్రితం) "కొన్ని శాసనాల్లో రాజేంద్ర చోడాపురముగా పేర్కొనబడింది. వెలనాటి రాజేంద్ర చోడుని పేర వ్యవహరింప బడుతోంది". (కృష్ణాగెజిటీరు, పుట : 239). "విష్ణుకుండిన మూడవ మాధవ వర్మ (క్రీ.శ 546-611) న్యాయబుద్ధికి మెచ్చి బెజవాడ నిలయుడగు శ్రీమల్లేశ్వరస్వామి కనక వర్షము కురిపించెను అను కథ ప్రసిద్ధము. అందువల్ల కనకప్రభ, కనకవాడ, కనకాపురి మొదలగు పేర్లు కలిగినవని చెప్పవచ్చు."
(సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము – 8వ సంపుటము; పుట 169]

1671. విద్యాధర . పురం : విజయవాడ పట్టణం ; వ్యక్తినామసూచి.
విద్యాధర గజపతి పేర నిర్మింపబడిన గ్రామం. [కళింగదేశ చరిత్ర – అనుబంధము ; పుట 100 – 101]

1672. విద్యా . నగర : జి. కొండూరు ; వ్యక్తినామ సూచి.

1673. విద్యా . వనం : పామర్రు ; వ్యక్తినామసూచి.

1674. విన . గడప : గంపలగూడెం ; వృక్ష సూచి.
విన – వెదురు; గడప – గుమ్మము.

1675. విన్న. కోట : గుడ్లవల్లేరు ; శిథిల సూచి.
విన్న - శిథిలము. శిథిలమవుతున్న కోటకు సమీపంలో ఏర్పడిన గ్రామం ఇది.

1676. విభరాం. పురం : కవిదిండి ; వ్యక్తి నామ సూచి.
~~విశ్వనాథ. పల్లి : కోడూరు ; వ్యక్తి నామ సూచి~~

1677. విభూతేవల. పాడు : చందర్లపాడు ; అస్పష్టం.

1678. విశ్వనాథ. పల్లి : కోడూరు ; వ్యక్తి నామ సూచి.

1679. విశ్వనాథపల్లి. కొత్తపాలెం : కోడూరు ; గ్రామ నామ సూచి.
విశ్వనాథ. పల్లి (వ్యక్తి నామ సూచి) కొత్త. పాలెం (సాపేక్షసూచి)

1680. విశ్వనాథ. పాలెం : ముడినేపల్లి ; వ్యక్తి నామ సూచి.

1681. విసన్న. పేట : విసన్నపేట ; వ్యక్తి నామ సూచి.
తెలుగులో ఒక సామెత : 'విసనన్న చెప్పింది వేదం'

1682. వీరపనేని. గూడెం : గన్నవరం ; వ్యక్తి నామ సూచి.
వీరపనేని < వీరప నాయని < వీరప నాయడు < వీరప నాయుడు.
"వేలివనిపాటి ఊవించారులని సుబాలు మెచ్చుదగ వేమల కన్వీరప నాడు ప్రభుత్వము ప్రారంభించేసె ముస్తఫానగరలన్." అని ద్రౌపది పరిణయమునందు పలికేర్తి యుక్తమైన వీరపనేడు పేర వెలసినది వీరపనేని గూడెము కావలయును. ముక్త్యాల కోటలోని మరియొక వీరపనాడు (మరణం 1763) కూడా ప్రముఖుడే.
(దత్తాత్రేయ శర్మ. ఎ.వి. - భారతి ఫిబ్రవరి 1984; పుట 69).

1683. వీరబత్తిన. పల్లి : పామర్రు ; వ్యక్తి నామ సూచి.
భటుడు వేడు
వీర. బత్తుడు (వృత్తి సూచి) బత్తుడు+ఇన = పట్టుపేరు.

1684. వీరభద్రుని. పాలెం : వత్సవాయి ; వ్యక్తి నామ సూచి.

1685. వీరంకి : పమిడిముక్కల ; భటు సూచి.
వీర+అంకి ; అంకి - సరిహద్దు ప్రాంతము.

1686. వీరమాచనేని వారి. పాలెం : ఘంటసాల ; ఇంటిపేరు సూచి.
వీరమాచనేని+వారు+ఇ (షష్ఠీవిభక్తికం) (వ్యక్తి నామసూచి).
వీరమాచనేని < వీరమాచ నాయని < వీరమాచ నాయుడు+ఇ

1687. వీరయ్య. లంక : మొవ్వ ; వ్యక్తి నామసూచి.

1688. వీర రాఘవా. పురం : విస్సన్నపేట ; వ్యక్తి నామసూచి.

1689. వీర. వల్లి : బాపులపాడు ; భటుసూచి.
నూజివీటి సంస్థానానికి చెందిన సైన్యం శిక్షణాలయాన స్థావరం ఏర్పరచుకొని సంస్థాన రక్షణ కావించినారట.

1690. వీరవల్లి. మొఖాసా : ఉయ్యూరు ; గ్రామనామసూచి.
వీర. వల్లి (భటుసూచి) మొఖాసా: పన్ను లేకుండా ఇవ్వబడిన గ్రామం.

1691. వీరాంజనేయ. పురం : పామర్రు ; దేవతాసూచి.

1692. వీరాయి. పాలెం : మొవ్వ ; వ్యక్తి నామసూచి.
వీరాయి < వీరయ్య.

1693. వీరుల. పాడు : వీరులపాడు ; భటుసూచి.
వీరుల < వీరులు+అ - షష్ఠీవిభక్తికరూపం.

1694. వేవర్స. కాలనీ : గూడూరు ; జాతి సూచి.
పాశ్చాత్యుల్లో ఒక జాతి వేవర్స వారు.

1695. వెంకట దుర్గాంబా. పురం : మచిలీపట్నం ; వ్యక్తి నామసూచి.
చల్లపల్లి రాజా శ్రీమంతు యార్లగడ్డ శివరామప్రసాద గారి సతీమణి అయిన వెంకట దుర్గాంబ గారి పేరుతో నెలకొన్న గ్రామం.

1696. వెంకట నరసింహా. పురం : గన్నవరం ; వ్యక్తి నామసూచి
ఇది అజ్జంపూడి శివారు గ్రామం.

1697. వెంకట నరసింహా. పురం : గన్నవరం ; వ్యక్తి నామసూచి
ఇది పురుషోత్తమపట్నం శివారులో ఉంది.

1698. వెంకటనారాయణ. పురం : పెడన ; వ్యక్తినామసూచి.
1699. వెంకటరాఘవా. పురం : నందివాడ ; వ్యక్తినామసూచి.
1700. వెంకటసుబ్బారావు. పేట : మండవల్లి ; వ్యక్తినామసూచి.
1701. వెంకటాద్రి. పురం : నూజివీడు ; వ్యక్తినామసూచి.
1702. వెంకటా. పురం : ఉ. కొండూరు ; వ్యక్తినామసూచి.
1703. వెంకటా. పురం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.
1704. వెంకటా. పురం : ముసునూరు ; వ్యక్తినామసూచి.
1705. వెంకటా. పురం : పెనుగంచిప్రోలు ; వ్యక్తినామసూచి.
1706. వెంకటా. పురం : కలిదిండి ; వ్యక్తినామసూచి.
1707. వెంకటా. పురం : మోపిదేవి ; వ్యక్తినామసూచి.
1708. వెంకటా. పురం : విజయవాడ(పట్టణ) ; వ్యక్తినామసూచి.
1709. వెంకటా. పురం : ఉయ్యూరు ; వ్యక్తినామసూచి.
1710. వెంకటా. పురం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.
1711. వెంకట్రాజు. గూడెం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.
1712. వెంకట్రామ. పురం : గన్నవరం ; వ్యక్తినామసూచి.
1713. వెంకటాయ. పాలెం : నూజివీడు ; వ్యక్తినామసూచి.
1714. వెంగనాయకుని. పాలెం : పెనుగంచిప్రోలు ; వ్యక్తినామసూచి.
1715. వెంట్రు. ప్రగడ : పెదపారుపూడి ; వ్యక్తినామసూచి.
1716. వెంపటివారి. గూడెం : రెడ్డి గూడెం ; ఇంటిపేరు సూచి.
1717. వెలమూరు. పల్లి : గుడ్లవల్లేరు ; వృక్షసూచి.
వెలమూరు – కలరవము ? (శ.ర.)
1718. వెదురు. గూడెం(బీడు) : మైలవరం ; వృక్షసూచి.
1719. వెదురు. పావులూరు : గన్నవరం ; వృక్షసూచి.
పావులు < పావలి + ఊరు.

1720. వెనయ. పాలెం : చల్లపల్లి ; వ్యక్తి నామ సూచి.
వెనయ < వెనయుడు < వెన్నుడు < విష్ణువు.

1721. వెన్నన . పూడి : నందివాడ ; వ్యక్తి నామ సూచి.

1722. వెలగవేరు : జి. కొండూరు ; వృక్ష సూచి.
వెలగల + ఏరు ; వెలగ - ఒక రకం కలుపు మొక్క (మాం. వృ. ప. కో-I) దీనిని ఆకెరువు మొక్క అని కూడా అంటారు.

1723. వెలగల . గూడెం : రెడ్డిగూడెం ; వృక్ష సూచి.
వెలగలు + అ - షష్ఠీ విభక్తికం. ఏనుగులు వీటిని ఎంతో ప్రీతితో తింటాయి.

1724. వెలది. కొత్త పాలెం : చందర్లపాడు ; జాతి సూచి.
కొత్త. పాలెం (పౌరాణిక పర్వ సూచి)

1725. వెల్లంకి : వీరులపాడు ; భూ సూచి.
వెల్ల . అంకి ; వెల్ల - గడ్డి (శ. ర.) అంకి - సరిహద్దు.

1726. వెల్లటూరు : జి. కొండూరు ; భూవర్ణ సూచి.
వెల్ల . ఊరు (టు ఆగమం) = తెలుపు, వెలుపురు.

1727. వెల్వడం : మైలవరం ; వృక్ష సూచి.
పా. చూ: పూషడం. వెలువడము - సస్యము (ఆం. వా.)

1728. వెలి. నూతుల : ఉంగుటూరు ; భూవర్ణ సూచి.
వెలి - తెలుపు ; నూతులు + అ > నూతుల = బావులు.

1729. వెలి. వోలు : చల్లపల్లి ; భూ వర్ణ సూచి.
వోలు < ప్రోలు = పట్టణం. వి. చూ: 1283

1730. వెల్లి . పాడు : ఉంగుటూరు ; అస్పష్టం.
వెల్లి < వెలిది ;

1731. వెల్లిమిల్లి. రుద్రవరం : ఘంటసాల ; గ్రామ నామ సూచి.
వెల్లి. మిల్లి (భూసూచి) రుద్ర. వరం (వ్యక్తి నామసూచి)

1732. వెలుదుర్తి . పాడు : పెనుగంచిప్రోలు ; గ్రామనామసూచి.
వెలి + దుర్తి < దుర్తు + ఇ (భావవిధక్షకం) < దుర్తు. (భూవర్ణసూచి)
వెలి : వి. చూ : 1728.

1733. వేం . పాడు : ఉంగుటూరు ; వృక్ష సూచి.
వేం < వేము - వేప చెట్టు.

1734. వేం . పాడు : నూజివీడు ; వృక్షసూచి.

1735. వేకనూరు : అవనిగడ్డ ; సంఘటనా సూచి.
వేక+ఊరు (సగాగమము) వేక = ఉపద్రవము (శ.ర.)

1736. వేటు . పాలెం : కోరుకూరు ; జంతు సూచి.
వేటు = మృగము, మేకపోతు, పొట్టేలు.

1737. వేణు గోపాల . పురం : తోట్లవల్లూరు ; దేవతా సూచి.
దీనికి పూర్వ నామం 'గొంది'. అయితే సాతెంపాలెం నుండి
చూసిన తేరులల ఈ గ్రామము గొంది వలె కన్పించును. ఈ
గ్రామ భూభాగము కృష్ణానదిలోకి చొచ్చుకొనిపోయినట్లు
కన్పిస్తోంది. అందువలన దానిని గొంది అనేడివారని తర్వాత
ఆ పేరు మార్చి "వేణుగోపాలపురం" అని వ్యవహరిస్తున్నారు.
నేటికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు 'గొంది' అనియే
పిలుస్తున్నారు.

1738. వేద . గొయ్యి : మచిలీపట్నం ; జంతు సూచి.
వేద - ఏనుగు (శ.ర.) గొయ్యి = తవ్వబడిన భూప్రదేశము.

1739. వేదాద్రి : జగ్గయ్యపేట ; జంతు సూచి.
వేద + అద్రి (వి.చూ : 1738 ) అద్రి - కొండ.
యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఇచ్చట క్షేత్ర దైవము
త్రేతాయుగమున ఋష్యశృంగ మహర్షి ఈ స్వామి విగ్రహము
ను ఇచ్చట ప్రతిష్ఠించినాడని స్థల పురాణము చెప్పుచున్నది.

వేదములు పర్వత రూపము దాల్చి స్వామిని ధరించి యుండెనట. (సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము - 8వ సంపుటము 350)

1740. వేమండ : ఉంగుటూరు ; వృక్ష సూచి.
వేము. అండు (వేపచెట్టు) అండు - సమీపము.

1741. వేమ. వరం : గుడ్లవల్లేరు ; వృక్ష సూచి.

1742. వేమ. వరం : విజయవాడ గ్రామీణ ; వృక్ష సూచి.

1743. వేమ. వరం : వత్సవాయి ; వృక్ష సూచి.

1744. వేమవరప్పాడు : కైకలూరు ; గ్రామనామసూచి.
వేమ.వరము. పాడు (పుంపాదేశం) (వృక్షసూచి)

1745. వేమవరప్పాలెం : గుడ్లవల్లేరు ; గ్రామనామసూచి.
వేమవరము+పాలెం (పుంపాదేశం) వేమ. వరము (వృక్షసూచి)

1746. వేము. కుంట్ల : తిరువూరు ; వృక్ష సూచి.
కుంటు + లు + అ (లుప్తవిభక్తికం)

1747. వేము. గుంట : గుడ్లవల్లేరు ; వృక్ష సూచి.

1748. వేమురెడ్డి. పల్లి : విస్సన్నపేట ; వ్యక్తినామసూచి.

1749. వేముల. పర్తి : వత్సవాయి ; వృక్ష సూచి.
వేముల < వేము లు+అ (లుప్తవిభక్తికం) - వేపచెట్లు.

1750. వేముల. పల్లి : ఘంటసాల ; వృక్షసూచి.

1751. వేముల. పల్లి : కంచికచర్ల ; వృక్ష సూచి.

1752. వేముల. మాడ : మొవ్వ ; వృక్ష సూచి.
వి. చూ : 1749. మాడ - అరవరహా, పదిరూకలు (శ.ర.)

1753. వేల్పు. చర్ల : ముసునూరు ; పాలక సూచి.
వేల్పు < వేలుపు = పాలకుడు, దేవత, దేవతాస్త్రీ.

1754. వేల్పూరు : కంకిపాడు ; పాలక సూచి.
వేల్పు + ఊరు. వి. చూ: 1753. వేల్పు < వేలుపు.

1755. వేల్పూరు : పమిడిముక్కల ; పాలక సూచి.
వేల్పు + ఊరు. వి. చూ : 1754

1756. వేల్పూరు : ఉంగుటూరు ; పాలక సూచి.
వేల్పు + ఊరు : వి. చూ. 1754.

1757. వేలేరు : బాపులపాడు ; ప్రవాహ నామ సూచి.
వేల + ఏరు

1758. వైకుంఠ పురం : మండవల్లి ; దేవతా సూచి.
వైకుంఠ < వైకుంఠము = విష్ణువు నివాస స్థానము.

1759. వైకుంఠలక్ష్మీ పురం : బాపులపాడు ; దేవతా సూచి.
వైకుంఠ లక్ష్మి — విష్ణుమూర్తి భార్య.

1760. వైరిదరి-అన్నవరం : వీరులపాడు ; స్థల సూచి.
వైరిదరి – వైరా నదికి అవతలి వైపున అని అర్థం.
అన్న. వరం (వ్యక్తి నామ సూచి)

1761. శంకర. పాలెం : బంటుమిల్లి ; వ్యక్తినామసూచి.

1762. శాంతి. నగర్ : కలిదిండి ; సామాన్యనామసూచి.

1763. శాయన్న. పాలెం : (ఉగ)రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

1764. శాయన్న. పాలెం : రెడ్డిగూడెం ; వ్యక్తినామసూచి.

ఇది ముచ్చినపల్లి శివారు గ్రామం.

1765. శారదకోడు. హరిజనవాడ : అవనిగడ్డ ; జలప్రవాహసూచి.

శారద. కోడు (వ్యక్తినామసూచి), హరిజన. వాడ (కులసూచి)

1766. శాలెం. పాలెం : కోడూరు ; కులసూచి.

శాలెం < సాలెం . — నేత నేసే కులం వారు.

1767 శ్యామలా. పురం : పామర్రు ; వ్యక్తినామసూచి.

1768 శ్యామలాంబా. పురం : కైకలూరు ; వ్యక్తినామసూచి.

1769 శివ. పురం : పెదపారుపూడి ; దేవతాసూచి.

1770 శివయ్య. పాకలు : నందివాడ ; వ్యక్తినామసూచి.

పాకలు — తాటాకు, వరిగడ్డితో వెయ్యబడే గుడిసెలు.

1771 శివరామ. పురం : గుడివాడ ; వ్యక్తినామసూచి.

'ఇది చల్లపల్లి జమీందారు రాజా యార్లగడ్డ. శివరామ ప్రసాద్ గారి పేరు మీదుగా ఏర్పడిన గ్రామం.'

(బాలగంగాధరరావు. వై. ; 1995 : 160)

1772 శివరామ. పురం : మోపిదేవి ; వ్యక్తినామసూచి.

దీని పూర్వ నామం తాళ్ళూరు.

1773 శివరామదుర్గాంబా. పురం : చల్లపల్లి ; వ్యక్తినామసూచి.

ఈ గ్రామానికి మొదట 'సువిపేట' అని వ్యవహారము ఉండేది. అయితే దీనిని చల్లపల్లి రాజా శివరామప్రసాద్ గారి, దుర్గాంబ గారి పేర్ల మీదుగా ఈ గ్రామ నామం మార్పుటైనది. (బాలగంగాధరరావు. వై. ; 1995 : 160)

1774. శివాజీ. పేట : గుడ్లవల్లేరు ; వ్యక్తినామసూచి.

1775. శివా. పురం : పెనుగంచిప్రోలు; దేవతాసూచి.

1776. శి. పూడి : గుడివాడ ; దేవతాసూచి.
శి. = శ్రీ = లక్ష్మి.

1777 శేలంవారి. పాలెం : ఘంటసాల ; ఇంటిపేరుసూచి.

1778 శ్రీకాకుళం : ఘంటసాల ; స్థలసూచి.
ఆంధ్రదేశంలోనిది తొలి ఆంధ్రరాజులు శాతవాహనుల రాజధాని. ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం. ఆంధ్ర శాతవాహనరాజు నిశంభుడనే రాక్షసుని బారి నుండి ఈ ప్రాంతాన్ని రక్షించాడని అనంతర కాలంలో అతనిని విష్ణువు అవతారంగా భావించి ప్రజలు పూజిస్తున్నారని చరిత్రకారులు పేర్కొన్నారు. ఇ. చూ (ఆంధ్ర నాయక శతక పీఠిక). శ్రీకాకుళం శాసనాలలో శ్రీకాకుళం, సిరికాకుళం, కాకొలను అని శాసనాలలో వైరూపాలతో పాటు శ్రీకాకొలను అని పేర్కొనబడింది. శ్రీ వైష్ణవ సంబంధి పదం శుభప్రదము అని అర్థం. కా అంటే రక్షకుడు, శైవం అని అర్థాలు. కుళం, కొళం అంటే కొలను అని అర్థం. దేవుడు నెలకొన్న చోటు అనే అర్థం కూడా ఉంది. శ్రీకాకుళం లోని ప్రస్తుత దేవాలయము కొత్తది. ప్రాచీన దేవాలయం కృష్ణానది గర్భంలో కలిసి పోయినది. అంటే కృష్ణానది తన గతిని మార్చుకుంది. ప్రాచీన దేవాలయాన్ని పెకలించి అవే రాళ్ళతో ప్రస్తుతమున్న దేవాలయం నిర్మించబడింది. రాయలు దిగ్విజయయాత్రా సందర్భంలో సందర్శించినది పురాతన దేవాలయాన్నే. ఆయన ఆముక్తమాల్యద రచనకు స్ఫూర్తి నిచ్చినది ఈ తెలుగు రాయడే.

1779. శ్రీనివాస. పురం : నందివాడ ; దేవతాసూచి.

1780. శ్రీ రంగా . పురం : పమిడి ముక్కల; గ్రామనామసూచి.
శ్రీరంగ + ఆ (షష్ఠీ విభక్తికం) < శ్రీరంగం - ప్రసిద్ధ వైష్ణవక్షేత్రం.

1781. శ్రీరామ . నగర్ : మండపల్లి ; దేవతా సూచి.

1782. శ్రీరామ - పురం : రెడ్డిగూడెం ; దేవతా సూచి.

1783. శ్రీరామా . పురం : కోడూరు ; దేవతా సూచి.

1784 శ్రీహరి . పేట : గుడ్లవల్లేరు ; వ్యక్తి నామసూచి.

1785. శెట్టి . పేట : గుడ్లవల్లేరు ; కుల సూచి.

1786. శెరి.అమర. పురం : కంచికచర్ల ; భూ సూచి
శెరి - ఈ నాము కాని పొలము. రైతు శిస్తు చెల్లించి ఉన్నంతకునే పొలము. (సొంత భూమి - శిస్తు చెల్లించే వానికి. అనుభవ, విక్రయ హక్కులు గల భూమి.
(మాం. వ్యా. ప. కో - I)

అమర. పురం ; అమర < అమరకము. ఇనాము నేల ఏర్పరచుకొన్న శిస్తుకు భూమిని వ్యవసాయము చేయువానికిచ్చుట, అమరుట. అవసరమైనప్పుడు కొంత దండును తీసుకొని రావలయును అను నిబంధన మీద చిన్న రాజులకు ఇయ్యబడు భూమి.

1787. శెరి. కలవపూడి : గుడ్లవల్లేరు ; భూసూచి.
కలవ. పూడి (వృక్ష సూచి)

1788 శెరి. గొవ్వే పల్లి : గుడివాడ ; భూసూచి.
గొవ్వే. పల్లి (వృక్షసూచి) గొవ్వే < గొవివె - వృక్ష విశేషము.

1789 శెరి. చిరువోలులంక : అవనిగడ్డ ; భూసూచి.
చిరువోలు. లంక (గ్రామనామ సూచి) చిరు. వోలు (పరిమాణ సూచి)

---

1784 (A) శ్రీహరి. పురం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1790. శేరి. దగ్గుమిల్లి : గుడ్లవల్లేరు ; భూసూచి.
దగ్గు. మిల్లి (అస్పష్టం)

1791. శేరి. దింటుకుర్రు : గుడివాడ ; భూసూచి.
దింటు. కుర్రు (వృక్షసూచి) - గరికర్ర [illegible] (శ.ర.)

1792. శేరి. నరసన్నపాలెం : బాపులపాడు ; భూసూచి.
నరసన్న. పాలెం (వ్యక్తినామసూచి)

1793. శేరి. వార్తలపల్లి : పెడన ; భూసూచి.
వార్తల. పల్లి (సమాచారసూచి) < వార్త లు + అ
వార్త - వృత్తాంతము, సమాచారము, వర్తనము.

(*) 1793(A)

1794. శోభనాద్రి-అప్పారావు. పేట : ముసునూరు ; వ్యక్తినామసూచి.
నూజివీటి పాలకుల్లో 11, 15, 18, 19 తరాల్లో 4 శోభనాద్రి అప్పారావులున్నారు. వీరిలో ఎవరి పేరున ఈ గ్రామానికా పేరు వచ్చిందో తెలియదు.

1795. శోభనా. పురం : ఆగిరిపల్లి ; పర్వతసూచి.
శోభనా < శోభనాద్రి. — దీనికి అతిసమీపంలో విద్యుద్ధామం.

1796. శోభనాద్రి. పురం : మండవల్లి ; వ్యక్తినామసూచి.
శోభనాద్రి — వి. చూ. : 54

(*) 1793 (A) శేరి. వేల్పూరు : గుడివాడ ; భూసూచి.
వేల్పు. ఊరు (దేవతాసూచి)

1797. షా. బాద : విజయవాడ(పట్నం) ; వ్యక్తినామసూచి.
ఇబ్రహీం షా అనే బీజపూర్ సుబేదార్ కొండపల్లి పాలకుడుగా ఉన్నప్పుడు రాజధానిగా ఈ ప్రాంతాన పట్టణం నిర్మించుకొనుటచేత షా + అబాద్ > షాబాద గా మారి వ్యవహారంలో ఉంది.

1798. షాబుల్లా . పాలెం : గూడూరు ; వ్యక్తినామసూచి.
కొండపల్లి పాలకుల సేనాపతుల్లో గూడూరు వరకు కొండపల్లి రాజ్య విస్తరణ గావించి సరిహద్దు సూచకంగా గ్రామ నిర్మాణం కావించుట చేత అతని పేరున "షాబుల్లా పాలెం" అని వ్యవహరింపబడుచున్నది. (సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం.

1799. షేర్ మొహమ్మద్ . పేట : జగ్గయ్యపేట ; వ్యక్తినామసూచి.

1800. సంకర . పాడు : ఉంగుటూరు ; దేవతాసూచి.
సంకర < శంకర = శివుడు.

1801. సంకర్షణ . పురం : ముదినేపల్లి ; దేవతాసూచి.
సంకర్షణుడు – విష్ణువు.

1802. సంగ . మూడి : కృత్తివెన్ను ; స్థలసూచి.
సంగ < సంగమము = కలయిక, నదుల కూడిక (శ.ర.)

1803. సంగమేశ్వరము : నాగాయలంక ; స్థలసూచి.
సంగమ + ఈశ్వరము. కృష్ణానది పాయలు సముద్ర సంగమము చేయు ప్రదేశమున ఈశ్వరాలయము కలదు. అక్కడేర్పడిన గ్రామం కూడా అదే పేరుతో "సంగమేశ్వరము" అని వ్యవహరింపబడుచున్నది.
జాయపసేనాని గణపేశ్వరం శాసనంలో తన వంశీకులు కృష్ణానది సముద్ర సంగమ ప్రాంతంలో దేవాలయం కట్టించినట్లు పేర్కొన్నాడు.

1804. సంగెళ్ళ . పాడు : చందర్లపాడు ; స్థలసూచి.
సంగ + ఎళ్ళ ; ఎళ్ళ - ఊరది. సంగ - వి.చూ: 1803.

1805. సంతోష . పురం : కలిదిండి ; దేవతా సూచి.
ఇది కలిదిండికి శివారు గ్రామం.
సంతోష < సంతోషి మాత.

1806. సంతోష . పురం : కలిదిండి ; దేవతా సూచి.
ఇది కొండంగికి శివారు గ్రామం. వి. చూ: 1805

1807. సగ్గుల్లంక : చల్లపల్లి ; భూ సూచి.
సగ్గులు + లంక. సగ్గు = సహించు, ఓపము (శ.ర.)

1808. సగ్గూరు : ఆగిరిపల్లి ; భూ సూచి.
సగ్గ + ఊరు. వి. చూ. 1807.

1809. సగ్గూరు. ఆమని : గన్నవరం ; గ్రామ నామసూచి.
సగ్గు + ఊరు. ఆమని = వసంత ఋతువు, ఫలసమృద్ధి.

1810. సజ్జల వారి. పాలెం : మచిలీపట్నం ; ఇంటిపేరు సూచి.

1811. సత్యనారాయణ. నగర : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1812. సత్యనారాయణ. నగర్ : కలిదిండి ; వ్యక్తినామసూచి.

1813. సత్యనారాయణ. పురం : పామర్రు ; వ్యక్తినామసూచి.

1814. సత్యనారాయణ. పురం : పెడన ; వ్యక్తినామసూచి
ఇది కవిపురం కి శివారు గ్రామం.

1815. సత్యనారాయణ. పురం : పెడన ; వ్యక్తినామసూచి
ఇది చెన్నూరుకి శివారు గ్రామం.

1816. సత్యనారాయణ. పురం : విస్సన్నపేట ; వ్యక్తినామసూచి.

1817. సత్యనారాయణ. పురం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1818. సత్యనారాయణ. పురం : గుడ్లవల్లేరు ; వ్యక్తినామసూచి.

1819. సత్యనారాయణ. పురం : నందివాడ ; వ్యక్తినామసూచి.

1820. సత్య. వరం : నందిగామ ; వ్యక్తినామసూచి.

1821. సత్యాలం. పాడు : గంపలగూడెం ; గ్రామదేవతాసూచి.

సత్యాలం < సత్యాలమ్మ < సత్యాలు + అమ్మ (సత్యంపలికే పల్లె)

1822. సత్రం. పాలెం : మచిలీపట్నం ; సామాన్యసూచి.

సత్రం < సత్రము - అన్నదానం చేసే ఇల్లు, బాటసారుల విశ్రాంతి గృహము.

1823. సత్రవ. పాలెం : మచిలీపట్నం ; సామాన్యసూచి.

సత్రవ < సత్రము వి. చూ : 1822

1824. సత్తెన. గూడెం : విస్సన్నపేట ; వ్యక్తినామసూచి.

సత్తెన < సత్తెన్న.

1825. సత్తెనవారి. పాలెం : మచిలీపట్నం ; 'ఇంటిపేరు' సూచి.

1826. సత్తార్ ఖాన్. పాలెం : పామర్రు ; వ్యక్తినామసూచి.

1827. సబ్జ. పాడు : మైలవరం ; వృక్షసూచి.

సబ్జ = సబ్జామొక్క, రుద్రజడ, Ocimum, basilicum Linn (మాం. వృ. పం. కో - I)

1828. సర్పాల. గూడెం : ఆగిరిపల్లి ; విషజంతుసూచి.

1829. సవర. గూడెం : గన్నవరం ; జాతిసూచి.

సవర - గిరిజన జాతుల్లో ఒకటి.

1830 సవాయి : గుడ్లవల్లేరు ; స్థలసూచి.

శివాయి, జమా, సివాయి జమా.

ప్రక్క ఉన్న పొలం రేటు ప్రకారం శిస్తు కడుతూ ప్రభుత్వం అనుమతి మీద సాగుచేసుకునే పొలం. సాగుకు తయారైన గవర్నమెంటు బంజరు. (మాం. వృ. ప. కో - I). సాగుకు లాయక్కైన గవర్నమెంటు బంజరు సవాయి. అందులో నివాస మేర్పడినందున, ఆ చోటు పేరే ఆ నివేశనానికి వచ్చింది.

1831. స్తంభం. చెరువు : ముదినేపల్లి ; సామాన్యనామసూచి.

స్తంభం - లావుగా, పొడుగుగా ఉండే జాతికట్టె.

1832. స్వతంత్ర . పురం : కోడూరు ; సంఘటనసూచి.
స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతున్న సమయంలోకాని, స్వాతంత్ర్యం వచ్చిన రోజున ఏర్పడిన గ్రామం కావచ్చు.

1833. సామలూరు : బంటుమిల్లి ; రాజవంశసూచి.
"సాత (శాత) సాతవాహన శబ్దములతో సంబంధము కల స్థలనామములు ఎన్నియేరాగలవు. .... కృష్ణాజిల్లా బందరు తాలూకా సామలూరు అటువంటి వాటిలో నొకటిగా పేర్కొనబడినది. (రామారావు. మారేమండ. 1950; 45పుట). సాత (శాత) సాంతు కక్షి మొక్క కావచ్చును. (The soap nut plant, Mimra abster-gens Rixb.) కన్నడంలో సాతవె, కుంకుడు మొక్కగా చెప్పబడుతుంది.

1834. సామలూరు. బంగళా : బంటుమిల్లి ; గ్రామనామసూచి.
సాము లు+ఊరు వి.చూ: 1833 బంగళా- ప్రభుత్వ అతిథిగృహం.

1835. సానం. రుద్రవరం : కలిదిండి ; శిలాసూచి.
రుద్ర. వరం (వ్యక్తినామసూచి)

1836. సావి. పేట : కైకలూరు ; కులసూచి.

1837. సింగన్న. గూడెం : ఆకిరిపల్లి ; వ్యక్తినామసూచి.

1838. సింగన్న. గూడెం : బాపులపాడు ; వ్యక్తినామసూచి.

1839. సింగన్న. పూడి : మండవల్లి ; వ్యక్తినామసూచి.

1840. సింగరం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.
సింగరం < సింగవరం

1841. సింగ. పురం : కైకలూరు ; వ్యక్తినామసూచి.

1842. సింగరాయ. పాలెం : పెడన ; వ్యక్తినామసూచి.

"నతవాటి సీమ పాలకుల్లో చాగ వంశీయుల్లైన సింగరాజు పేరున బందరు, కైకలూరు తాలూకాల్లో 'సింగరాయ పాలెం' ఏర్పడి ఉండవచ్చును." (దత్తాత్రేయశర్మ. ఎ.ప. 1988; 169 p)

1843. సింగయూరు : ముదినేపల్లి ; వ్యక్తినామ సూచి.

సింగ + ఊరు (యగాగమం)

1844. సింగయూరు : గుడ్లవల్లేరు ; వ్యక్తినామసూచి.

1845. సింగ . వరం : వత్సవాయి ; వ్యక్తినామసూచి.

1846. సింగిలంక : చల్లపల్లి ; సంఖ్యా సూచి.

సంగిల్ + లంక : సింగల్ (ఆంగ్లం) = ఒక్కటి, (ఒంటరిగా)

1847. సింహా . చలం : మచిలీపట్నం ; గ్రామనామ సూచి.

విశాఖపట్నం జిల్లాలో సింహాచలం నారసింహ క్షేత్రం. అంతేకాక అది కొండపై ఉంది. కాని ఇది సముద్ర తీర గ్రామం. ఆ క్షేత్రంపై గల భక్తి గౌరవాల వల్ల ఈ పేరుతో వ్యవహరింపబడుతోందని చెప్పవచ్చు.

1848. సింహాద్రి . పురం : మునసూరు ; వ్యక్తినామ సూచి.

నూజివీడు పాలకుల్లో 14, 18, 19 తరాల్లో ముగ్గురు సింహాద్రి అప్పారావులున్నారు. వీరిలో ఒకరి పేరున దీనికాపేరు వచ్చింది.

1849. సీతన్న . పల్లి : కైకలూరు ; వ్యక్తినామసూచి.

1850. సీతాయ . లంక : అవనిగడ్డ ; వ్యక్తినామసూచి.

సీతాయ < సీత + అయ్య

1851. సీతారామ . పురం : జి.కొండూరు ; వ్యక్తినామ సూచి.

1852. సీతారామ . పురం : నూజివీడు ; వ్యక్తినామసూచి.

1853. సీతారామ . పురం : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.

1854. సీతారామ . పురం : మచిలీపట్నం ; వ్యక్తినామసూచి.

1855. సీతారామ. పురం : విజయవాడ(పట్టణం); వ్యక్తి నామసూచి.

1856. సీతారామ. పురం : ఆగిరిపల్లి ; వ్యక్తి నామసూచి.

1857. సీతారామ. పురం : బాపులపాడు ; వ్యక్తి నామసూచి.

1858. సీతారామ. పురం : ముసునూరు ; వ్యక్తి నామసూచి.

1859. సీతారామ. పురం : రెడ్డి గూడెం ; వ్యక్తి నామసూచి.

1860. సీతారామ. పురం : గంపలగూడెం ; వ్యక్తి నామసూచి.

1861. సీతారామపురం. అగ్రహారం : కలిదిండి ; గ్రామ నామసూచి.

1862. సుంకొల్లు : నూజివీడు ; సస్య సూచి.
సుంకు + కొల్లు ; సుంకేశులు = ఒకరకపు ఉల్లి, సస్యకుసుమము.

1863. సున్నం. పాడు : జి. కొండూరు ; భూసూచి.
సున్నం < సున్నము - ఇళ్లు వేయుటకు, బట్టలు ఉతుకుటకు ఉపయోగించునది.

1864. సున్నం. పాడు : కలిదిండి ; భూసూచి.

1865. సుబ్బాయి. గూడెం : పెనుగంచిప్రోలు ; వ్యక్తి నామసూచి.
సుబ్బాయి < సుబ్బయ్య.

1866. సుబ్బి. చెరువు : గుడ్లవల్లేరు ; వ్యక్తి నామసూచి.

1867. సుబ్బు. లంక : చల్లపల్లి ; వ్యక్తి నామసూచి.
సుబ్బు < సుబ్రహ్మణ్యం. ఈ పేరుతో కృష్ణాలో నాగేంద్రుని ఆరాధిస్తారు. కుమారస్వామికి కూడా ఈ పేరుంది.

1868. సుల్తాన. నగరం : మచిలీపట్నం ; వ్యక్తి నామసూచి.

1869. సుల్తాన్ నగరం. గొల్లపాలెం : మచిలీపట్నం ; గ్రామ నామసూచి.
సుల్తాన్. నగరం(వ్యక్తినామసూచి) గొల్ల. పాలెం (కులసూచి)

1870. సూరం. పల్లి : గన్నవరం ; వ్యక్తి నామసూచి.
సూరం < సూరమ్మ.

1871. సూరం. పాలెం : చాట్రాయి ; వ్యక్తి నామసూచి.

1872. సూరపనేనివారి. పాలెం : ఘంటసాల ; ఇంటిపేరు సూచి.

1873. సూరయ్య. పాలెం : నందివాడ ; వ్యక్తి నామ సూచి.

1874. సూర . వరం : ఆగిరిపల్లి ; వ్యక్తి నామ సూచి.
సూర < సూరయ్య

1875. సూర. వరం : తిరువూరు ; వ్యక్తి నామ సూచి.

1876. సూరాయ. పాలెం : విజయవాడ (రూరల్); వ్యక్తి నామ సూచి.

1877. సూరే. పల్లి : ముసునూరు ; వ్యక్తి నామ సూచి.
సూర + ఏ + పల్లి (ఔపవిభక్తికం)

1878. సూర్యనారాయణ. పురం : ముదినేపల్లి ; వ్యక్తి నామ సూచి.

1879. సూర్యప్రకాశరావు . పేట : నందివాడ ; వ్యక్తి నామ సూచి.

1880. సూర్యారావు. పేట : గూడూరు ; వ్యక్తి నామ సూచి.

1881. సెనగ . పాడు : పెనుగంచిప్రోలు; సస్య సూచి.
'శనగపాడు' అని కూడా వ్యవహారముంది.

1882. సైదా. పురం : కంచికచర్ల ; వ్యక్తి నామ సూచి.
సైద్ < సయ్యద్.

1883 సైదే. పూడి : గుడివాడ ; వ్యక్తి నామ సూచి.
సైదే < సైదు < సయ్యద్ (మహమ్మదీయ వ్యక్తి నామం)

1884. సొచ్చాల : గంపలగూడెం ; సామాన్య నామ సూచి.
సొచ్చు. ఆల. (అస్పష్టం) ఆల - ఆవుల సమూహము.

1885. సొర్ల. గొంది : నాగాయలంక ; సామాన్య నామ సూచి.
సొర్ల < సొరలు (వృక్ష సూచి) గొంది < గొంది = ఇరుకైన మార్గము.
సొర - కోతకు గురైన భూభాగము.
కృష్ణానది పాయలు ఈ ప్రాంతంలోని మేటువేసిన ఇసుక దిబ్బల సందుల గుండా [illegible] పోవుచూ సముద్రంలో కలియు ప్రాంతం.

1886. సోమ. వరం : నందిగామ ; వ్యక్తి నామ సూచి.
సోమ < సోమయ్య(చంద్రుడు).

1887. సోమవరప్పాడు : పెదపారుపూడి; గ్రామనామసూచి.
సోమవరము + పాడు (పుంప్వాదేశసంధి).
సోమ. వరము (వ్యక్తినామసూచి)

1888. సోమేశ్వరం : కైకలూరు ; దేవతా. సూచి.
సోమ + ఈశ్వరం

1889. సౌత్.వల్లూర్లు : తోట్లవల్లూరు ; దిక్సూచి.
సౌత్ = (ఆంగ్లభాషాపదము) దక్షిణాదిక్కు.
వల్లి. ఊరు (వృక్షసూచి)

1890. సోషల్.పేట : గుడ్లవల్లేరు ; స్థలసూచి.
సోషల్ – సామాజిక సేవాదళ వాలంటీర్లు.

1891. హంసల. దీవి : కోడూరు ; వృక్షసూచి.
హంసలు + అ ; హంస < హంస పాదాకు = ఒక రకం మొక్క
హంస పాదాకు < అంస పాతాకు. ఇది అల్లుకునే స్వభావం
గల తీగ మొక్క. ఈ ప్రాంతం దీవి. అందువల్ల హంసదీవి
(బాలగంగాధరరావు.పై. 1995 : 170)
జనసనిరుక్తి :- ఈ ప్రదేశము కృష్ణానది సాగర సంగమము
చేసే చోటు కావున దీనిని అనేక మంది పరమహంసలు
దర్శించుటచే హంసలదీవి అయినదని చెప్పుతారు.

1892. హనుమంతరాయ. పురం : అవనిగడ్డ ; వ్యక్తినామసూచి.

1893. హనుమంతా. పురం : పమిడిముక్కల; వ్యక్తినామసూచి.

1894. హనుమంతు. పాలెం : నందిగామ ; వ్యక్తినామసూచి.

1895. హనుమాను. కొండపాడు : ముదినేపల్లి ; వ్యక్తినామసూచి.
కొండ. పాడు (వృక్షసూచి)

1896. హరిజన.వాడ : గుడివాడ ; కులసూచి.

1897. హరిజన. వాడ : గూడూరు ; కులసూచి.

1898. హరిజన. వాడ : మురిసేపల్లి ; కులసూచి.

1899. హరిజన. వాడ : పామర్రు ; కులసూచి.

1900. హరిజన. వాడ : కలిదిండి ; కులసూచి.

ఇది పెదలంక శివారు గ్రామం.

1901. హరిజన. వాడ : కలిదిండి ; కులసూచి.

ఇది పాడునాడు శివారు గ్రామం.

1902. హరి. పురం : కోడూరు ; వ్యక్తినామసూచి.

1903. హరిశ్చంద్ర. పురం : ముసునూరు; వ్యక్తినామసూచి.

1904. హవేలీ. ముత్యాలంపాడు : జి. కొండూరు; సామాన్యసూచి.

హవేలీ శబ్దానికి రాజునకు చెందినది, భవనమనే అర్థాలు ఉన్నాయి. (హిందూ స్థానవిశేషనామాలు) నవాబు చేత అతని ఆంతరంగికుల స్వాధీనంలో క్షేత్రం వారి స్వంత ఖర్చుల నిమిత్తం వచ్చే ఆదాయాన్ని నిర్దేశించబడుండేది.

1905. హసన. బాద : వత్సవాయి ; వ్యక్తినామసూచి.

హసన్. ఆబాద : హసన్ — ముస్లిం వ్యక్తినామం.

ఆబాద్ — జనపదసూచి.

బహుశా హుస్సేన్ ఖాన్ > హసన్ ఖాన్ పేరున 'హుస్సేన్ బాద' > హసన బాద వచ్చిందని ఊహ.

(సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము ; 7వ సంపుటం; P133)

1906. హస్తినా. పురం : పెదపారుపూడి; గ్రామనామసూచి.

నేటి మనదేశ రాజధాని ఢిల్లీ నగరానికి పూర్వనామం హస్తినాపురం. ప్రాచీన పట్టణావాస నామాలపై గల అనురాగం వల్ల ఈ విధంగా వివిధ గ్రామాలకు పెట్టబడుతాయి.

1907. హుస్సేన్. పాలెం : మచిలీపట్నం; వ్యక్తినామసూచి.

ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనా కాలంలో బనగానపల్లి నవాబుల బంధువైన హుసేన్ ఖాన్ అనువాజాకడు కొండపల్లి, ఏలూరు, రాజమండ్రిలపై అధికారిగా నియమింపబడ్డాడు. అతడు బందరు నవాబుని పిలువబడ్డాడు. (దత్తాత్రేయశర్మ. ఎ.వి; 1988: 194-195)

గ్రామనామాలు

# ద్వితీయావయవ వ్యుత్పత్తి నిఘంటువు

# గ్రామనామ ద్వితీయావయవాల నిఘంటువు

1. అంకి (5) : స్థల సూచి.
= సరిహద్దు (తె. వ్యు. ప. కో.)

సమీపంలోని నదీ ప్రవాహానికి ఆ చోటు హద్దు. (బాలగంగాధరరావు; యార్లగడ్డ : 1995 : పుట 13) ఇందలి ఐదు గ్రామాలు కృష్ణానది ఒడ్డున ఉన్నాయి.

వృక్ష సూచి - 2
వ్యక్తి నామ సూచి - 2
జన సూచి - 1

2. అంగి (1) : చూ: - అంకి.
వృక్ష సూచి : 1 కొండు. అంగి.

3. అగ్రహారం (11) జనపద సూచి.

① దాతలు బ్రాహ్మణులకు తక్కువ పన్నుతోనో, పన్ను లేకుండానో దానం చేసిన భూమి, నిర్మించిన ఊరిగా దానం చేసిన భూమినీ, నివసించిన ఇండ్లనూ అనుభవించుకొనే బ్రాహ్మణ జనపదం. < [సం. అగ్రహారః]. అ+కర+హారము అంటే పన్నులేని భూమి అనీ, అకర అగ్రగా ఉచ్చారణా వేగం వల్ల మారి ఉండవచ్చునని మల్లంపల్లి సోమశేఖర శర్మ పేర్కొన్నట్లు వేదం. వెంకటరాయశాస్త్రి గారు (1970 ; 65) ఉదాహరించారు.

② బ్రాహ్మణుల ఇండ్ల వరుస (శ.ర.)

③ అగ్రులకు ఇచ్చిన హారము (భూమి) (జయంతప్రకాష్. యస్.; 1991; 225)

④ గ్రామం మొత్తాన్ని కానీ, కొంత భాగాన్ని కానీ ఏ విధమైన పన్ను లేకుండా లేక కొంత రాయితీతో కూడిన పన్ను విధించి

కానీ, బ్రాహ్మణులకు ఇచ్చినది (బాలగంగాధరరావు. వై.; 1995 : 111)

① పరిమాణ వాచక సూచి : 1   ② ఇంటి పేరు సూచి : 2
③ గ్రామ నామ సూచి : 5   ④ వ్యక్తి నామ సూచి : 1
⑤ దాన సూచి : 2 (అగ్రహారం, కరగ్రహారం.)

4. — అచలం (1) : పర్వత సూచి.
కదలనిది, కొండ, పర్వతం < (సం) అచలమ్.
① గ్రామ నామ సూచి : 1 (సింహాచలం)
ఇది కొన్ని పుణ్య క్షేత్రాల పేర్లకు చివర కనబడుతుంది. పుణ్యక్షేత్రాలు పర్వతాలపైన ఉన్నా, పర్వతాలు లేని ప్రదేశాల్లో కూడా ఆయా క్షేత్రాల పట్ల ఉండే భక్తి, గౌరవాల వల్ల పల్లెలకు ఆయా పేర్లు పెట్టుకొన్నట్లు కనబడుతోంది. ఈ ప్రదేశంలో మాత్రం పర్వతం లేదు.

5. — అడు < ఆడు < వాడు (1) : జనపద సూచి.
ఉదా:- కూరడు < కూరాడు : వృక్ష సూచి : 1

6. — అద్రి (1) : పర్వత సూచి.
పవిత్ర గ్రంథ సూచి : 1 (వేద. అద్రి).

7. — అర్ల (3) : అస్పష్టం.
ఉదా:- కాకర్ల, పాకర్ల, రావర్ల.

8. — ఆక < పాక (2) జనపద సూచి.
ఉదా:- చిన పండ్రాక, పెద పండ్రాక.

ఉదా. పంద్ర. ఆక < పంద్రి. ఆక < పంద్రి పాక
పంద్రి < పందిరి.

9. – ఆడు < వాడు (4) : జనపద సూచి.
శాసనాల్లో 'వాడు' తో ఉన్న కొన్ని రూపాలు నేడు 'ఆడు' గా కనిపిస్తున్నాయి. (పి. రాధారాణి ; 1997: 396).
సంత సూచి : 1 (అక్షాడు < అక్ష. ఆడు < అక్ష. వాడు)
పరిమాణ సూచి : 1 (చిన కొట్టాడు.)
వ్యక్తినామ సూచి : 1 (రాజుల కొట్టాడు)
దుకాణ సూచి : 1 కొట్టాడు.

10. – ఆబాద్ : (4) : జనపద సూచి.
జన సంకీర్ణమైన చోటు, నగరం (< పర్షి. ఆబాదన్ నివసించు) పో. చూ: హిం: ఆబాదానీ = జనం, కాపులు, వ్యవసాయం.
వ్యక్తినామ సూచి : 3 వృక్ష సూచి : 1

11. – ఆల ; – ఏల : (13) ల స్వతంత్ర రూపం. అస్పష్టం.
= కలిగిన. "āla as suffix, possessing as Vavāla Horse possessing. Dr. al, to possess. ? āli, a ditch; Drav, āl, a deep place; root al to be deep." (Caldwell; 1979:579)
చెట్టి. ఆల, చెట్టి. ఏల అను సంవృత, వివృత రూపాల మధ్య పలకబడే ధ్వని.
(1) దేవతా సూచి : 1 (2) పరిమాణ సూచి : 4 (3) వృక్ష సూచి : 4
(4) కులవృత్తులు : 4.

చిట్టి + ఆల > చిట్టి + యాల > చిట్యాల.
పెండి + ఆల > పెండి + యాల > పెండ్యాల.

12. — ఇల్లు (1) : జనపద సూచి.
సంఖ్యా సూచి : 1 ఒంటిల్లు. (పె. పా. మం).

13. — ఊరు (133) : జనపద సూచి.
గ్రామము.
పో. చూ : త: ఊర్, మ: ఊర్, క: ఊర్, తు: ఊరు.
నాయి: ఊర్; ప్రా: ఊర. < * ఊర్. (ద్రా.ని.: 643 or 648)
"ద్రావిడ భాషా గ్రామనామాల్లో సామాన్యంగా కనిపించే ఊరు, ఊర్ కు బైబిల్ లోని Ur of Chaldees or) Ur Kasidim తో సంబంధముందని ఒక ఊహ."
(A.F. TYAGARAJU., 1944, 64)
వృక్ష సూచి - 30, జలచరసూచి - 1, కులసూచి - 1, అటవీసూచి - 3, స్థల సూచి - 3, వంశ సూచి - 4, పరిమాణ సూచి - 6, పౌర్వాపర్య సూచి - 12, జాతీసూచి - 1, దేవతా సూచి - 2, భూసూచి - 4, జలసూచి - 11, ఆయుధ సూచి - 1, దుకాణ సూచి - 1, పర్వత సూచి - 5, వృత్తి సూచి - 9, వ్యాపార సూచి - 1, సంఘటన సూచి - 1, వస్తు సూచి - 1, జంతు సూచి - 2, సంఖ్యా సూచి - 1, దిక్సూచి - 2, అస్పష్టాలు - 20.

14. — ఎల్లు (1) : జనపద సూచి.
సంఖ్యా సూచి - 1 ఒంటెల్లు.

20. — కాలనీ (3) (ఆంగ్లం): ఆవాస సూచి.

COLONY ÷ Colonization : బస్తీ చేయడము.

కొత్తగా వచ్చి కాపురముండుట, ఇంగ్లీషు వారు భారత దేశానికి వచ్చి స్థావరాలు నిర్మాణం చేసుకొన్నప్పుడు పెట్టుకొనే పేరు. తర్వాత కాలంలో కొత్తగా నిర్మాణమయ్యే ఇండ్ల సముదాయాలకు పెట్టే పేర్ల చివర చేరడం ప్రారంభమైంది.

① A group of a people who form in a New-land settlement subject to a parent state.

② The country of district suited or colonized. (– Random House Dictionary of the English language Edition.)

కుల సూచి – 1; వ్యక్తి నామ సూచి–1, సైన్య సూచి–1.

21. కుంట న/గుంట ( ) : జలసూచి.

వీటి బహువచన రూపాలే కుంట్లు / గుంట్లు.

జలాశయము, దొరువు. నీరు నిల్వ ఉంచిన చిన్న పల్లపు ప్రాంతాన్ని కుంట లేదా గుంట అంటారు.

— కుంట – అనుబంధంగా ఈ జిల్లాలో లేవు.

— కుంట్లు (5) వ్యక్తి నామ సూచి– 1, కులసూచి–2, వృక్ష సూచి – 2

— గుంట (32) కులసూచి – 3, వ్యక్తి నామ సూచి– 6+1 ఇంటి పేరు సూచి–1, వృక్ష సూచి–10, భూసూచి–4 జలసూచి–1 అస్పష్టాలు – 6.

— గుంట్లు (1) ఉత్తర సూచి –(1) దంట్లు గుంట్లు

15. — ఎళ్ళ (1) : తృణ సూచి.

రూ : ఎండ్లి > ఎళ్ళ. ఒక రకం గడ్డి.

Hetropogon Contortus Beauv

(మూం. వృ. ప. కో - వాల్యూం - I)

వృక్ష సూచి - 1 - నూజెళ్ళ.

16. — ఎర్ల (2) : ~~అస్పష్టం~~.

తృణ సూచి :- కనిమోర్ల[2] (గు. మం, కైం. మం)

17. — ఏరు (13) జల సూచి.

నది, సెలయేరు, వాగు.

పూర్వపద్య సూచి - 4, వృక్ష సూచి - 2, దిక్సూచి - 1

పరిమాణ సూచి - 1, అస్పష్టాలు - 5

18. — కంత్రిక/ఖంత్రిక (9) : భూ సూచి.

పన్ను లేకుండా గుత్తకిచ్చిన భూఖండము. కొద్ది పన్ను మాత్రం చెల్లించే గ్రామ భూభాగం (విశ్వనాథరెడ్డి, కేతు. 1976 ; 490)

పూర్వపద్య సూచి - 2, ఇంటిపేరు సూచి - 2, గ్రామనామ సూచి - 5. ఇది అసమస్తంగా గ్రామనామంగా కూడా ఉంది.

19. — కల్లు (6) : > గల్లు. శిలా సూచి.

రాయి

— కల్లు అంతమందున్నవి.

విశేష సూచి - 2, భూ సూచి - 1

— గల్లు అంతమందున్నవి.

అస్పష్టాలు :- 3. (ఈడ్పుగల్లు, పెడసనగల్లు, మూగల్లు)

22. — కుడురు (5) : జలసూచి.

దీవి, నదీగర్భము, రెండు ప్రవాహాలు, (రెండు) నదులు కలిసే చోటు, నీరు స్థిరత్వము పొందు చోటు. (సూ. ని.)

② జనపద సూచి. ఆధారం, స్థానం, నెలవు, ఉనికిపట్టు

(చంద్రశేఖరరెడ్డి. ఊ(గ్రా)నాం; 1989; 231)

① జంతుసూచి : 2, స్థలసూచి-1, వృక్షసూచి-1, అస్పృశ్యసూచి-1.

23. — కుర్రు (4) : భూసూచి.

కు ఉండు, మెరక, ఉన్నత స్థలం (శా. శ.)

కుర్రు < కుట్టు — ఎత్తు ఎదగని పొట్టులు గల చిట్టడవి.

(చంద్రశేఖరరెడ్డి. ఊ(గ్రా)నాం; 1989; 231)

'కుర్రు' అనేది జలాధారానికి అత్యంత సమీపంలో, కుర్రు, మర్రు, దుర్రు, అనేవి జలప్రవాహాలకు కొంచెం ఎగువున కనిపిస్తాయి. కేవలం ప్రవాహాన్ని అనుకునిపుండే అనే పదంతో అంతమైన గ్రామనామాలు కనిపిస్తున్నాయి. దీన్ని బట్టి 'కుర్రు' అనగా ఒకపాటి మెరక నేల, ప్రవాహాలు ఎక్కని ప్రాంతం. (బాలగంగాధరరావు. మై.; 1995: 21)

ఈ కుర్రుకు సరూప పదాలు ఉర్రు, తుర్రు, దుర్రు, పర్రు, మర్రు, వర్రు. నదీతీరాలవెంట, జలప్రవాహాలవెంట ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి ఎక్కువ భాగం తూర్పు కృష్ణా జిల్లాలోనే కనిపిస్తున్నాయి.

— కుర్రు (4)

భూసూచి :-3, వృక్షసూచి :-1,

— దుర్రు < మర్రు (3)

పరిమాణసూచి-1, దిక్సూచి-1, వృక్షసూచి-1.

—పర్రు : (14)
వృక్ష సూచి –(8), ప్రాంతీయ పక్షి సూచి – 2 అస్తి సూచి – 2
అస్పష్టం – 1, దిక్సూచి – 1.
–మర్రు (11) పరిమాణ సూచి – 1, స్థలసూచి – 1, వృక్షసూచి – 3, జంతుసూచి – 1, పక్షిసూచి – 1, భవనసూచి – 1. వృత్తి సూచి – 3.
–వర్రు (2) వృక్షసూచి – 1 అస్పష్టం – 1.

24. — కొలను > కొళ్ళు (11) : జలసూచి.
గొలను < కొలను.
మంచినీరు నిల్వ చేయబడిన పల్లపు ప్రదేశము. (సూ.వి)
వృక్షసూచి – 3, సంఖ్యా విశేషణ సూచి – 2, మట్టి పాత్రల సూచి – 1, పరిమాణ సూచి – 1, అస్పష్టం – 4.

25. — కోట (5) దుర్గ/రాజప్రాసాద సూచి
పాలకుల పాలనా సౌలభ్యం కొరకు ఎంపిక చేసుకొన్న స్థలంలో నివాస యోగ్యంగా నిర్మించుకొన్న రాజప్రాసాదము.
పాలక సూచి – 1, జలసూచి – 1, వ్యక్తినామ సూచి – 1, భూసూచి – 2.

26. — కోడు (2) జలసూచి –
ప్రవాహం, వాగు, నదిశాఖ, ఊరి దగ్గర నీటిపల్లం, చిన్న కాలువ (చంద్రశేఖరరెడ్డి. ఉ.గ్రా.నాం; 1989: 121)
ఈ 'కోడు' శబ్దం రెండు చోట్ల గ్రామనామ ద్వితీయ

అవయవంగా ఉంది. చాలా చోట్ల గ్రామ నామ
ప్రథమావయవంగా కనబడుతోంది.
① వ్యక్తినామ సూచి-1, పర్వ సూచి - 1.

27. - గడప (౨) : భూ పరిమాణ సూచి.
'గడప' అనగా నాగటితో దున్నిన రెండు చాళ్ళ మధ్య
కల భూభాగం. (మాం. వృ. ప. కో - వాల్యూం - 1)
బహుశా భూపరిమాణ సూచకంగా గ్రామనామాల్లో
చోటు చేసుకొని ఉండాలి.
వృక్ష సూచి-1, అస్పష్టం - 1.

28. - గడ్డ (11) : భూసూచి. < గండ- (ద్రావి)
మట్టి దిబ్బ, ఒడ్డు, మిట్ట.
1. పంటకాలువ (పెద్దది, ఏరు. (శ్రీకాకుళం జిల్లా
మాండలికం - 54) గెడ్డ - వాగు (చిన్నది).
(బాలకృష్ణ శర్మ; 1975 : 54)
వృక్ష సూచి - 4, భూసూచి - 6, జల సూచి - 1.

29. - గరువు (34) : భూ సూచి.
పంట పొలము,
ఇది గ్రామ నామ ద్వితీయావయవంగానే కాక ప్రథమ
అవయవంగా కూడా ఈ జిల్లాలో కనబడుతోంది.
పరిమాణ సూచి - 1, జంతు సూచి - (౨)
గ్రామనామంగా - 1 (గరువు).

30. - గామ (3) : జనావాస సూచి.
గామ < గ్రామ. < (సం) గ్రామమ్. (సూ. ని.)
మత సూచి : 3 (నందిగామ[3])

31. — గిరి (౨) : పర్వత సూచి. < (సం) గిరిః
కొండ, పర్వతము.
① గ్రామనామ సూచి-1, భూసూచి - 1.

32. — గూడెం (106) : జనపద సూచి.
బోయపల్లె, పక్కగ్రామము (సూ.ని.)
చిన్నపల్లె : A hamlet of small village
—( Brown. C.P)

"అటవీ ప్రాంతాల్లో తమకు దొరికిన ఆకులు అలములతో ఆటవికులు వలయాకారంగా నిర్మించుకున్న గుడిసెలు ఉండే జనపదం. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన నిమ్న జాతుల వాళ్ళు ఊరికి వెలిగా కట్టుకున్న శివారు.
(విశ్వనాథరెడ్డి. కేతు; 1976; 265)

కృష్ణాజిల్లాలోని గ్రామాల్లో గూడెం ద్వితీయావయవంగా గల గ్రామాల్లో వివిధ కులాలు ఒక చోట ఏర్పరచుకున్న నివాస ప్రాంతాలను నిర్దేశిస్తూ ఆయా కులాల పేర్లతో పిలిచే ప్రాంతాలకు చివర "గూడెం" చేర్చి వ్యవహరించడం కనబడుతుంది.

"గూడెం" ద్వితీయావయవంగా గల గ్రామనామాల్లో అధిక భాగం అటవీ ప్రాంతంలోని పశ్చిమ కృష్ణా జిల్లాలో కనబడతాయి.

కుల సూచి - 28, భూసూచి - 5, వ్యక్తినామ సూచి-49, గ్రామ నామ సూచి - 3, వృక్ష సూచి - 11, దేవతా సూచి-1, జంతు సూచి-2, పౌర్వాపర్య సూచి -1, వస్తు సూచి-6.

33. – చెరువు (26) : జలసూచి.

తటాకము

"చెరువు" యొక్క బహువచన రూపము 'చెర్ల'

చెరువు + లు > చెరు + లు > చెర్లు > చెర్ల > చర్ల

> జర్ల.

– చెరువు అనుబంధంగా (13)

కులసూచి – 2, వ్యక్తి నామసూచి – 3, వృక్ష సూచి – 4,

శిలా సూచి – 2, ఇంటిపేరు సూచి – 1, భూసూచి – 1.

– చెర్ల అనుబంధంగా (2)

సంఖ్యా విశేషణ సూచి – 1, వృక్ష సూచి – 1.

– చర్ల అనుబంధంగా (10)

వృక్ష సూచి – 4, శౌర్యాపత్య సూచి – 2, వ్యక్తి నామ

సూచి – 2, దేవతా సూచి – 1, భూ సూచి – 1

– జర్ల అనుబంధంగా (1)

అసంపష్టం – 1

34. – చెంద్రు (1) వృక్ష సూచి.

చంద్రు > చెంద్రు – చంద్రు చెట్టు. ఇంటిపైకప్పు

బంగా దూలాలుగా, గుంజలుగా ఉపయోగిస్తా

ఉంటారు.

పరిమాణ సూచి – 1.

35. – తండ (2) : జనపద/జన సమూహ సూచి.

తండ = ఒక తెగకు చెందిన వ్యక్తుల సమూహ

నివాస ప్రాంతము. తెలుగు నాట లంబాడీ

జాతి వారు నివసించు ప్రాంతాన్ని 'తండ' అంటారు.

వ్యక్తి నామ సూచి – 1, గ్రామ నామ సూచి – 1.

36. — తిప్ప (6) : ఉన్నత భూ సూచి.
చిన్న కొండ, దిబ్బ, ఎత్తైన భూమి, వరదల వలన మేటు వేసిన భూమి. (తెలుగు నిఘంటువు, 1989)
వ్యక్తి నామసూచి —1, ధాన్యసూచి-2, భూసూచి—1
(గ్రామ నామసూచి—1, అస్పష్టం—1

37. — తోట (6) వన సూచి.
ఉపహారోప వనము, పెంపుడు వనము (శ.ర.)
మామిడి, చింత, నిమ్మ, టెంకాయ, చందనం, కొబ్బరి మొదలగు చెట్లు ప్రత్యేకంగా పెంచబడే ప్రాంతపు నేల.
(మాం. వృ. ప. కో — వాల్యూం-I)
(కుటుంబ ఇంటిపేరు సూచి-2, వ్యక్తినామ సూచి-3, భూసూచి—1

38. — దిండి (5) : భూసూచి.
— ఎత్తైన భూమి, మేటు వేసిన భూమి.
సంఘటనా సూచి —2, రాజప్రాసాద సూచి —1, వస్తు సూచి —2.

39. — దిబ్బ (11) : ఉన్నత భూసూచి.
ఎత్తైన నేల, కుప్ప, దీవి (శ.ర.)
వృక్ష సూచి —7, జంతు సూచి —1, వ్యక్తినామ సూచి-2, అస్పష్టం —1.

40. — దీవి (3) భూ సూచి. < (సం) ద్వీపః
నీటి నడిమి ఎత్తైన భూభాగము. — దీవి > దేవి.
పక్షి సూచి —1, భూ సూచి —1, పరిమాణ సూచి —1 (వెంటిదేవి)

41. — దొడ్డి (3) : స్థల సూచి.
పెరడు (ఇంటి ముందు, వెనుక గల స్థిర హద్దు లోపలి ఖాళీ ప్రదేశము.
జంతు సూచి-1, భూ సూచి-1, వృక్ష సూచి-1.

42. — నగర్ / నగరం (20) : జనపద సూచి.
నగరం > నగర్ = పట్టణం, పురం (సూ.ని.)
. పూర్వము రాజధాని ప్రాంతాలను, అభివృద్ధి చెందిన ప్రాంతాలను నగరము అని పిలిచేవారు. నేటికీ అదే అర్థంలో వాడబడుతోంది. కాని నేడు వాటిలోని పేటల్ని "నగర్" అని వ్యవహరించడం కలదు.
"నగరం" అనుబంధంగా (5)
వ్యక్తి నామసూచి-2, దేవతా సూచి-2, పుష్ప సూచి-1
-"నగర్" అనుబంధంగా- (15)
వ్యక్తి నామ సూచి-10, దూరవాణి సూచి-1, దేవతా సూచి-2,
రాజవంశ సూచి-1, నది సూచి-1.

43. — పట్నం (10) : జనపద సూచి.
వ్యాపార కేంద్రం, నగరం, సముద్ర తీరంతో ఏర్పడిన రేవు కేంద్రాలు, పాలనా ప్రాంతపు కేంద్ర స్థానాలు.
— పట్నం ద్వితీయావయవంగా గల గ్రామ నామాలు కృష్ణా జిల్లాలో రెండు, మూడు మినహా మిగిలినవన్నీ సముద్ర తీరం లోగానీ, చెరువు లోగానీ ఉన్న గ్రామాలవి-దీనిని బట్టి ఇవి ఒకానొక కాలంలో వ్యాపార కేంద్రాలుగా గానీ, రాజవంశాల కాలంలో వారి పాలనా కేంద్రాలు గానో

వారి ప్రతినిధుల స్థావరాలుగా నిర్మింపబడి ఉండవచ్చు.
జలచర సూచి - 1, దేవతా సూచి - 3, వ్యక్తినామ సూచి - 3,
పౌర్వాపర్య సూచి - 1, పట్టణ సూచి - 1, పాలక సూచి - 1,

44. — పట్ల (2) : జనపద సూచి.

పట్ల < పట్టు + లు + అ (అత్వసహిత బహువచనం)
వాసస్థలం, ఊరు, చిన్న పల్లె (విశ్వనాథరెడ్డి, కేతు; 1976;496)
వృక్ష సూచి - 1, స్థలనామ సూచి - 1.

45. — పర్తి (5) : పర్వత సూచి.

కొండ, చిన్న పర్వతము.
వృక్ష సూచి - 3, వ్యక్తినామ సూచి - 1, పర్వత సూచి - 1.

46. — పర్రు (13) చూ: గ్రా. నా. వ్యా. అ : 23.

47. — పల్లి / పల్లె (130) : జనపద సూచి.

చిన్న గ్రామం, గుడిసె (శ.ర.)
పల్లి, పల్లె లకు సమానార్థకంగా మల్లి, మల్లె, వల్లి, మొదలగునవి పర్యాయ వాచకాలుగా కనబడుతున్నాయి. సంధిలో ప > వ మార్పు నియతి స్పష్టం. (శాసన భాషలోని గ్రామనామాల సంధిగత ప < వ మార్పు నియతి అస్పష్టము (రాధాకృష్ణ, బూదరాజు; 1964 : 617)

— "పల్లి" అనుబంధంగా

వ్యక్తినామ సూచి - 34, వృక్ష సూచి - 23, కుల సూచి - 14
శిలా సూచి - 1 జల సూచి - 2, భూసూచి - 4 పౌర్వాపర్య సూచి - 6 అస్పష్టాలు - 42.

— "పల్లె" అనుబంధంగా - 4.

పౌర్వాపర్య సూచి - 1, కుల సూచి - 3.

- "మల్లి" అనుబంధంగా. (2)
పరిమాణ సూచి - 2.

- "మిల్లి" అనుబంధంగా (8)
వృక్ష సూచి - 2, భూ సూచి - 3, జలసూచి-1, అస్పష్టం-2.

- "మల్లె" అనుబంధంగా (2)
కులసూచి - 1, పౌరాణ్యపర్వ సూచి - 1.

- "వల్లి" అనుబంధంగా
వృక్ష సూచి-6, జలసూచి -2, పౌరాణ్యపర్వ సూచి -1
పరిమాణ-1, దిక్సూచి-1, జంతు సూచి-2, అస్పష్టం-3.

48. - త్రగడ (3) : పదవి సూచి.

త్రగాని. < త్రెగడ, త్రగ్గడ.

ఇది వ్యక్తి నామవాచకాలలో 14 వశతాబ్ది నుంచి కనబడుతోంది. కవిత్రయంలో చివరివాడైన ఎఱ్ఱన పేరుకి చివర 'త్రగడ' కనబడుతోంది. ఇదే గ్రామ నామాల్లో కూడా కనబడటాన్ని బట్టి త్రగానిగా నున్నవారు ఏర్పరచుకొన్న స్థావరములై ఉండవచ్చు.

వ్యక్తినామ సూచి-1, అస్పష్టం - 2.

49. - పాక/పాకలు (11) జనపద సూచి.

స్థావరం, దూలములుంచక కట్టిన ఇల్లు (శ.ర.)
వీటికి పర్యాయ రూపాలుగా 'మాక, వాక' కూడా కనబడుతున్నాయి.

- 'పాక' అనుబంధంగా (6)
పరిమాణ సూచి -3, పౌరాణ్యపర్వ సూచి-1, దేవతా సూచి-1, అస్పష్టం - 1

– పాకలు" అనుబంధంగా: (2)
వ్యక్తి నామ సూచి – 1, జలసూచి – 1.

– "వాక" అనుబంధంగా – (1)
వృక్ష సూచి – 1.

– "వాక" అనుబంధంగా (2)
వృక్ష సూచి – 1, పంచభూత సూచి – 1.

50. – పాడు (148) : జనపద సూచి.

స్థావరం, గ్రామ శివారు, పాటిసేల, పల్లె (తె.ర.) ఒక పెద్ద గ్రామాన్ని చేరి ఉన్న చిన్న గ్రామం, చిన్న గ్రామం (తె.శా.) శాసన భాషలో – పాలు, పాడు; క్రీ.శ. 9వ శతాబ్ది నుంచి కనిపిస్తాయి. "పొట్టిపాడు" అనే పేరు అనపోతారెడ్డి కోడూరు శాసనములో (శ.సం: 1280) కృష్ణా జిల్లాలో కనబడుతోంది. దీన్నిబట్టి దాని ప్రాచీనతను తెలుసుకోవచ్చు. "గుంటూరు జిల్లాలో 'పాడు' అనేది హరిజన వాడలను ఉద్దేశించి వ్యవహారంలో ఉంది." (లీలారాణి. బి.వి. 1990: 190)

జంతు సూచి – 11, వ్యక్తి నామ సూచి – 12, వృక్ష సూచి – 43, పక్షి సూచి – 6, ఇంటిపేరు సూచి – 1, కులసూచి – 2, జలసూచి – 1, దేవతా సూచి – 3, పౌరాణిక సూచి – 1, పాలకనివాస సూచి – 1, క్షుద్ర సూచి – 1, వ్యవసాయ పనిముట్ల సూచి – 1, అస్పష్టాలు – 60. (గ్రామనామ సూచి – 6,

51. – పాతెం (228) < పాళెం. దేశవిభాగ సూచి.
– సైన్యయాత్రలో, దండు విడిచే చోటు, పాలెగాని ఊరు. (చంద్రశేఖర రెడ్డి. తె.గ్రా.నా. 1989: 243). సేవా నివేశము

చిన్నగ్రామం. (శా.శ.).
వృక్ష సూచి — 18, వ్యక్తినామ సూచి — 77, జాతిసూచి — 1, పాలక సూచి — 1, కులసూచి — 28, పరిమాణసూచి — 7, ఇంటి పేరు సూచి — 90, జంతుసూచి-3, పక్షిసూచి-2 భూసూచి — 14, అతిథి గృహ సూచి — 2, గ్రామనామ సూచి-5, దిక్సూచి — 5, దేవతా సూచి — 1, పదవి సూచి — 2, అస్పష్టాలు — 38

52. — పురం (202) జనపద సూచి.
< (సం) పురః.
గ్రామం, పట్టణం, దుర్గం.
వ్యక్తినామ సూచి — 160, వృక్ష సూచి — 1, పర్వత సూచి — 3 జంతుసూచి — 4, నదీనామ సూచి — 1, కుల సూచి — 1, పరిమాణ సూచి — 2, పౌర్వాపర్య సూచి — 1, అస్పష్టాలు — 29.

53. — పూండి ( ) : జనా సూచి.
సమీపంలోని జలానికి ఇది సమాంతరంగా ఉండే భూభాగము. మునకకు గురి కాగల భూభాగం. (బాలగంగాధరరావు — వై.; 1995 : 16)
— "జనపద సూచి, చిన్నపల్లె, కుగ్రామం.
— పూండ్ల < పూండి — లు — అ." (చంద్రశేఖర రెడ్డి. తె.గ్రా.నా.; 1989 : 243)
పరిమాణ సూచి — 8, పౌర్వాపర్య సూచి — 2, పక్షి సూచి — 2, వృక్ష సూచి — 6 వ్యక్తినామ సూచి — 12 జాతిసూచి 1 కులసూచి — 5, అస్పష్టాలు — 31.

54. – పెంటు : ను పెంట్లు ( 1 ) : అటవీ సూచి.
పెంట = చెదారం; స్థావరం; స్థలం, భూమి; ఇలమొండలున్న చోటు. (విశ్వనాథరెడ్డి. కేతు ; 1976 : 498)
వృక్ష సూచి – 1. (ముంకులపెంట)

55. – పేట (55) జనపద సూచి.
వాడ, వాటికి జిల్లా కేంద్రం. (విశ్వనాథరెడ్డి. కేతు; 1976:498)
A suburbs or divisions of large city
– Brown. C.P.
పట్టణా సమీప మందుండు సంతసాగే ఊరు. (శా. శ.)
వ్యక్తినామ సూచి – 46, పర్వత సూచి – 1, పార్థీనామ సూచి – 1, జంతు సూచి – 1, సంఖ్యా సూచి – 1, మత సూచి – 1, దిక్సూచి – 1, అనుష్టాలు – 3

56. – ప్రోలు. రూ: బోలు. పోలు (2) : జనపద సూచి.
= పురం, పట్టణం. (శా. శ.)
తెలుగు శాసనాల్లో వ్యక్తినామంగా, ప్రోవిప్రముఖంగా కనిపిస్తుంది. ఇప్పటికీ పోలయ్య, పోలమర్రి అనే పేర్లు కనిపిస్తాయి. తమిళంలోని అర్థాలను పోల్చి చూసినప్పుడు ప్రోవి అనేది నాయకుడు, ఖజానా అధికారి అనే అర్థాల్లో ఉపయోగించినట్లు కన్పిస్తోంది. అయినప్పుడు 'ప్రోలు' అనేది అధికారుండే గ్రామం. (పాలెగాడు ఉండేది పాలెం అయితే 'ప్రోవి' ఉండేది 'ప్రోలు' కావచ్చునని ఊహ.
పరిమాణ సూచి – 2

57. — బండ ( ) : శిలా సూచి.
కఠినమైన శిల, పెద్దరాయి.
ఈ పదం పర్వత శిఖరాలు (గ్రామనామాలు) చివర మాత్రం కనబడుతోంది.
భూసూచి/శిల్పవిశ్లేషణ సూచి — 1 (చనుబండ)

58. — బీడెం (1) : భూ సూచి.
బీటిపైలు (శ.ర.) పంట పండక పసిరిక మాత్రమే మొలకెత్తు భూమి. waste uncultivated land.
(D.E.D. 3472)
వృక్ష సూచి — 1. (వెదురు బీడెం)

59. — మద్దాలి (4) : జలసమీప భూసూచి.
వృక్ష సూచి — 1 పరిమాణ సూచి — 2, పౌరోహిత్య సూచి — 1

60. — మనుగు < మణుగు < మడుగు ( ) జలసూచి.
చెరువు, గుంట, ఏటి మధ్యలో లోతైన చోటు.
జలసమీపభూసూచి — 1 (గద్దమనుగు)

61. — మన్నాడు (2) భూసూచి.
సారవంతమైన భూమి. ఇసుక మేట వేసిన భూమి.
వృక్ష సూచి — 2 (వెద్దమన్నాడు, ఆకులమన్నాడు)
మన్న — సాగు భూమి; నాడు = ప్రాంతం. (బాలగంగాధరరావు 1995 : 18)

62. — మాడు (3) భూసూచి.
మాడుకు రూపాంతరమే మాడు. అస్పష్టం.
వృక్ష సూచి — 2, భూసూచి — 1

63. — ములకలల (3) ఆధిక్య సూచి.

తెలుగులో దీనికి గల ఖండము అనే అర్థం గ్రామనామాల పరంగా కుదరదు. కన్నడంలో గల "ముక్కళ" పదంతో దీనికి సంబంధాన్ని ఊహించవచ్చు (తెలారాశ. చ. ది-1990:159)

పో. చూ:- క.: మొక్కళ abundance, abundant, much — Kittle.

ఈత ముక్కల, నిడుముక్కల, పమిడిముక్కల మొదలగునవి.

① జలసూచి - 1, వృక్షసూచి - 2.

కుంటముక్కల, పయిడిముక్కల, గొట్టిముక్కల.

64. - మూడి (11) : జలసూచి.

పూడి > మూడి.

వృక్షసూచి - 6, వ్యక్తినామసూచి - 1 అస్పష్టాలు - 4

దీని రూపాంతరమే 'మూడి'. — (2)

(గ్రామనామసూచి - 1, ఇంటిపేరుసూచి - 1)

(రామవరపుమూడి) జొన్నలవారిమూడి

65. - మెట్ల (4) : ఉన్నతభూసూచి.

< మెట్టు + లు + అ: నీటి అవసరం లేకుండా పంట పండేటు భూమి.

దిశాసూచి - 1 వృక్షసూచి - 1 అస్పష్టాలు - 2.

66. - మెర్ల (3) : అస్పష్టం.

వృక్షసూచి - 2 (కనిమెర్ల) అస్పష్టం - 1 (కారంమెర్ల)

67. - మోలు (3) : < వోలు < ప్రోలు : జనపదసూచి.

పురము, పట్టణం.

వృక్షసూచి - 1, స్థలసూచి - 1 అస్పష్టం - 1

68. — మూల. (1) దిక్సూచి.
రెండు దిక్కులనడిమి దిక్కు; గాంది, చోటు.
వ్యక్తినామసూచి :- 1

69. — రాయి (2) : శిలా సూచి.
పెద్ద బండ.
పరిమాణ సూచి – 1 (గండ్రాయి) స్వరూప సూచి - 1 (చాట్రాయి)

70. — రాల. (9) : < రేవుల: జల సూచి.
జలాశయం దగ్గరో, ప్రవాహం చెంతనో దిగే చోటు
పరిమాణ సూచి – 3, వృక్ష సూచి – 6.

71. — లంక (41) భూ సూచి.
నది, నీటి ప్రవాహముతో కొట్టుకొని వచ్చిన మట్టి వేత ఇసుక నీటి మధ్యలో మేట వేయబడిన ప్రదేశాన్ని లంక అంటారు.
వృక్ష సూచి - 7, జంతుసూచి - 5, దేవతా సూచి - 2, పరిమాణ సూచి - 4, పక్షి సూచి - 1, వ్యక్తినామసూచి - 4, గ్రామనామసూచి - 8, దిక్సూచి - 1, సంఖ్యాసూచి - 1, అస్పష్టాలు - 8.
ఈ అనుబంధం గల గ్రామనామాలు తూర్పు కృష్ణా జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రదేశంలోనివే ఉన్నాయి.

72. — వంచ (1) : < వంచే : స్థల సూచి.
= ముఖము. (చౌటి వంచే పొలము, గరువు వంచే పొలము (శ.ర.)
శిలా సూచి – 1 (బోర్వంచ)

73. – వరం (86) : జనపద సూచి.
ఇది పుర శబ్ద భవం. (జాన్సి. కె. ఎమ్. 1986; 264)
సంస్కృతం లోని వృ ధాతువుకు ఆవరణము, ఆవరించ బడిన అనే అర్థాలున్నాయి. అంటే ఏదైనా పెద్ద గ్రామం నుండి కొంత భాగాన్ని ప్రత్యేకించి గ్రామంగా నిర్మించి ఇచ్చినది వరం. (బాలగంగాధరరావు. వై. 1995 : 3)
వ్యక్తినామసూచి – 47, వృక్ష సూచి – 9, వంశనామసూచి – 3, పక్షి సూచి – 1, జంతు సూచి – 1, పర్వత సూచి – 1, పరిమాణ సూచి – 4, జల సూచి – 1, పుణ్యక్షేత్ర సూచి – 4, దేవతా సూచి – 5, పౌరాణిక పక్షి సూచి – 1, అస్పష్టాలు – 12

74. – వాడు (18) : జనపద సూచి.
< వాటిక
గ్రామం, శాఖా నగరం, పట్టణం. (శా. శ.)
వీధి, ఇండ్ల వరుస (శ. ర.) ఊరి వెలుపలి నిమ్న జాతుల పల్లెకట్టు – ([illegible] రెడ్డి. 1976 : 502)
ఆలయ సూచి – 1, మత సూచి – 1, కుల సూచి – 8, పరిమాణ సూచి – 3, పురాణపురుష సూచి – 1, పౌరాణిక పక్షి సూచి – 1, వృక్ష సూచి – 2, అస్పష్టాలు – 1

75. – వాయి (2) < ? పాయ : జల సూచి.
ఏటినీరు చీలిన తర్వాత జాయిగా ఏర్పడ్డ ప్రవాహశాఖ, పాయ కట్టు. (చంద్రశేఖరరెడ్డి. డి. గ్రామం ; 1989 : 250)
వృక్ష సూచి – 1, పరిమాణ సూచి – 1.

76. – వీడు (3) : జనపద సూచి.
దండు, నగరం (శ. ర.) పాలనా కేంద్రస్థానం.
వృక్ష సూచి – 1, పరిమాణ సూచి – 1, అస్పష్టం – 1

77. — వెన్ను (3) : జానపదసూచి.
తీపు, వరి మొదలగు వాని ఎన్ను, ఇంటినడికొప్పు (శ.ర.)
వృక్ష సూచి - 3

78. — శాల (3.) : నివాస సూచి.
ఇల్లు, పాక. (శ.ర.).
జంతు సూచి -1, వృక్ష సూచి -1, జంతుసూచి -1
సాల. ఇది శాల కు పర్యాయ వాచిగా వాడబడుతోంది.

# సారాంశం

# 5. సారాంశం.

1. ప్రస్తావన : ఈ అధ్యాయంలో గ్రామనామ పరిశోధన ప్రయోజనాలను మొదటి భాగంలోనూ, జిల్లా గ్రామనామాల పరిశోధనకు రూపొందించుకున్న ప్రణాళికను, పరిమితులు, నిఘంటువు, నిర్వాచనా పద్ధతి మొదలైన అంశాలను స్థూలంగా రెండవ భాగంలో వివరించడం జరిగింది.

2. జిల్లా స్వరూపం :- ఈ అధ్యాయంలో కృష్ణాజిల్లా స్వరూప స్వభావాల క్రింద భౌగోళిక, సాంస్కృతిక చారిత్రక అంశాలను వివరించడం జరిగింది. భౌగోళికాంశాల క్రింద కృష్ణా జిల్లా వైశాల్యం, సరిహద్దులు, జలవనరులు, అటవీ ప్రాంతం, వర్షపాతం, పంటలు, మొదలగు అంశాలను వివరించడం జరిగింది. సాంస్కృతికాంశాల క్రింద ప్రధాన వృత్తులు, వ్యవసాయం, పరిశ్రమలు, కులం, మతం, గ్రామదేవతలు పుణ్యక్షేత్రాలు మొదలైన అంశాల్ని వివరించడం జరిగింది. కృష్ణాజిల్లా చరిత్ర క్రింద ఈ ప్రాంతాన్ని పాలించిన రాజవంశాలు, ఈ జిల్లా గ్రామనామ రూపకల్పనపై చూపిన ప్రభావం వివరించబడింది.

3. భాషా పరిశీలన :- ఈ అధ్యాయంలో ఈ జిల్లా గ్రామ నామాలను భాషాపరంగా — సంధి, రూప నిర్మాణ పరిశీలన, నిర్వాచన పరిశీలన, అర్థపరిశీలన, అనే అంశాల క్రింద అనుశీలించి విశ్లేషించడం జరిగింది. ఈ జిల్లా గ్రామనామ సంధి స్వరూపానికి సంబంధించి

వివిధ సంధి కార్యాలను వివరించడం జరిగింది. ఈ గ్రామ నామాల్లో తెలుగు భాషకు సహజమైన 'పరరూప సంబంధి' అధికంగా కనిపిస్తుంది. సవర్ణదీర్ఘ, గుణ, విసర్గ సంధులు కొన్ని గ్రామ నామాల్లో కనిపిస్తున్నప్పటికీ అది అతి స్వల్పం. న, ఉ, త, య ఆగమాలు, పుంప్వాదేశ, సరళాదేశ, గసడదవాదేశం వంటివి విలక్షణంగా కనిపిస్తాయి. 'అమ్మతూరు' వంటి కొన్ని గ్రామనామాల్లో 'కు' ను కొందరు పూర్వ పరిశోధకులు ఆగమంగా చూపారు. అమ + తూరు < అమ + కుఱ్ఱుగా బాలగంగాధరరావుగారు (1995 : 20) చూపించారు. 'మునుకుళ్ళ' లో 'కు' ఆగమంగా భాసిస్తోంది. కుఱ్ఱు > తూరుగా మారడానికి ఆస్కారముంది. మరి 'కుళ్ళ' పరిస్థితి ప్రశ్నార్థకం అవుతున్నది. వర్ణాగమం, వర్ణలోపం, వర్ణాదేశం, వర్ణ సమీకరణం వంటి అనేక భాషాంశాలను కూడా సంధిలో వివరించడం జరిగింది. బహువచనం వివిధ హల్లులకు పరమైనప్పుడు కలిగే మార్పులను వివరించడం జరిగింది.

గ్రామ నామ రూప నిర్మాణ పరిశీలన అనే అంశంలో గ్రామ నామాల్లోని తత్సమ, తద్భవ, దేశ్య, అన్యదేశ్య పదజాలం వివరించబడింది. తద్భవాలలో సర్వసాధారణంగా కనిపించే నామాలే ఉన్నాయి.

గ్రామ నిర్మాణ పరిశీలన అనే అంశంలో ఈ జిల్లా గ్రామ నామాలను నిర్మాణ దృష్ట్యా వర్గీకరించి వాటిని శాఖా చిత్రాల్లో ప్రదర్శించడం జరిగింది. గ్రామ నామాల్లోని కారక విశ్లేషణను కూడా శాఖా చిత్రాల్లో ప్రదర్శించడం

జరిగింది. పరస్వరూపాల్లో - 'దర', - 'మర' అనువాటిలో -'దరి' రూపం ఇక్కడ ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ సమస్త రూపాల్లో భూ, జంతు, కుల, వృక్ష వాచకాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ఉదా:- గరువు, చెరివి, కాజ. వంటివి కొన్ని. వ్యస్తంగా వింటే అవి అంత వేరుగా భాసించవు. కోస్తా జిల్లాల్లో ఇట్టివి ఎక్కువనే చెప్పాలి.

అర్థపరిశీలనలో ఈ జిల్లా గ్రామ నామాలను అర్థపరంగా ఎన్నో విధాలుగా వర్గీకరించవచ్చో చూపబడింది. ఈ వర్గీకరణ ద్వారా ఈ జిల్లా గ్రామ నామాల్లో వ్యక్తి, వృక్ష, కుల, ఇంటిపేర్లు ఉన్న గ్రామనామాలన్నీ కలిపితే సగానికి పైగా ఉన్నట్లు తెలుస్తోంది.

## 4. భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక విశేషాలు:

ఈ అధ్యాయంలో గ్రామనామాల్లో ప్రతిఫలించే భాషేతర అంశాలైన భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక విశేషాలను స్థూలంగా చర్చించడం జరిగింది. పర్వత ఉన్నత భూ, భూ, జల, అటవీ, వృక్ష, జంతు సూచక గ్రామనామాలను భౌగోళికాంశంలో పరిశీలించడం జరిగింది. వీటిలో వృక్ష సూచక గ్రామనామాలే అధిక మొత్తంలో 283 వరకూ ఉన్నాయి. -అంకి, అద్రి, ఆల, కల్లు, కుదురు, కొండ, కోడు, గడ్డ వంటి నైసర్గిక సూచక ద్వితీయావయవాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. వీటిలో అధిక సంఖ్యను కలిగినవి జనపద సూచకాలే. పాలెం తో- 281, పురం తో-202, పాడు తో-148, పల్లి తో-155, గూడెం తో-101, ఊరు తో-133

వరంగల్‌లో-86, మెదక్‌లో-55 గ్రామనామాలపై ద్వితీయ అవయవాలను తగిన హెచ్చు సంఖ్యలో కనిపిస్తున్నాయి.

ఈ జిల్లాలోని తిప్ప, బావి, కోట, దొడ్డి, పల్లి, పెంట వంటి ద్వితీయావయవాలు తక్కువ సంఖ్యలో ఉండి మిగిలిన వాటిలో కంటే భిన్నంగా తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి.

సాంస్కృతిక కోణంలో కుల, మత, వృత్తి జాతి, దేవతా సూచక గ్రామనామాలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో వివిధ వృత్తులకు సంబంధించిన కులనామాలే అధికంగా కనిపిస్తాయి.

ఉదా:- కుమ్మరి, పల్లె, గౌడ కులనామాలతో గ్రామనామాలధికమని చెప్పవచ్చు. మత సూచక గ్రామనామాలను అనుసరించి చూస్తే హిందూమత ప్రాధాన్యతే అధికమని చెప్పవచ్చు. బౌద్ధ, జైనమత సూచక గ్రామనామాలు ప్రాచీన కాలంలోని ఆయా మతాల ప్రాబల్యాన్ని, వ్యాప్తిని తెలియజేస్తున్నాయి. జిల్లా గ్రామనామాల్లో అక్కదేవతల పేర్లధికంగా ఉండడం ఒక విశేషం.

చారిత్రక కోణంలో ప్రాచీన రాజ్య వంశాల, ఆధునిక జమిందారీ వంశాల ప్రాబల్యాన్ని గ్రామనామాలు ఎలా చూపుతున్నాయో వివరించడం జరిగింది.

5. <u>ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు</u> :-

ఈ అధ్యాయంలో 1907 గ్రామనామాలకు సాధ్యమైనంత వరకు ప్రథమావయవ వ్యుత్పత్తిని పరిశీలించి అర్థపరంగా అది ఏవర్గీకరణకు చెందుతుందో

ఆ సూచిని పేర్కొనడం జరిగింది. ఇతర జిల్లాల గ్రామ నామ వ్యుత్పత్తుల్ని, శాసనాలను పరిశీలించడం ద్వారా కొంత వరకు అర్థ నిర్ణయాలు చేయడం జరిగింది.

6. ద్వితీయావయవ వ్యుత్పత్తి నిఘంటువు :- ఈ అధ్యాయం లో కృష్ణా జిల్లా గ్రామనామాల్లో గుర్తించిన 78 ద్వితీయ అవయవాల్ని అర్థ పరంగా అవి ఏ సూచి లో. చూపడం జరిగింది. ఆయా ద్వితీయావయవాలతో కూడిన ప్రథమావయవాలు అర్థపరంగా ఏయే సూచు లో గుర్తించి ఒక్కొక్క సూచి క్రింద వచ్చిన గ్రామ నామాల సంఖ్యను పేర్కొనడం జరిగింది. సర్వసాధారణంగా కనిపించే - 'పురం, ఊరు, పల్లె, గూడెం' లతో పాటు - పూడి, పర్రు, దుర్రు, ముర్రు, మర్రు, వర్రు, వీడు, లంక, వంటివి మిగిలిన చోట్ల కానరాని తమ ప్రత్యేకత ను చాటుకొంటున్నాయి. ఆడ, ఆత లకు మూల రూపాలుగా శాసనాధారాల్ని బట్టి 'పాడు, పాక'ల్ని నిర్ణయించడం జరిగింది. కాలనీ, పాలెం లు ఆంగ్ల భాషా ప్రభావంతో, ఆబాద్ వగైరాలు ఉర్దూ భాషాప్రభావం తో ఏర్పడినాయి.

ఈ జిల్లా గ్రామనామాలను సాధ్యమైనంత మేరకు లభించిన ఆధారాలతో పరిశీలించి నిర్దిష్ట స్వరూప నిర్ణయానికి, వ్యుత్పత్తి వివరణకూ సాధ్యం కాని గ్రామనామాల్ని అస్పష్టాలుగా పేర్కొనడం జరిగింది. తగిన చారిత్రక ప్రమాణాలు, భాషాధారాలు లభ్యమైన నాడు అవి పరిష్కృతాలు కావచ్చునని భావించవచ్చు.

# అనుబంధాలు

# అనుబంధం - 7

## మండలాల వారీగా గ్రామనామాల పట్టిక.

| | మండలం పేరు | గ్రా.నా.సంఖ్య |
|---|---|---|
| 1 | మచిలీపట్నం (డివిజన్) | 81 |
| 2 | గూడూరు | 54 |
| 3 | పెడన | 61 |
| 4 | కృత్తివెన్ను | 32 |
| 5 | బంటుమిల్లి | 45 |
| 6 | మొవ్వ | 38 |
| 7 | ఘంటసాల | 37 |
| 8 | చల్లపల్లి | 49 |
| 9 | మోపిదేవి | 49 |
| 10 | అవనిగడ్డ | 52 |
| 11 | నాగాయలంక | 46 |
| 12 | కోడూరు | 45 |
| 13 | గుడివాడ (డివిజన్) | 54 |
| 14 | పెదపారుపూడి | 35 |
| 15 | నందివాడ | 49 |
| 16 | ముదినేపల్లి | 78 |
| 17 | గుడ్లవల్లేరు | 55 |
| 18 | పామర్రు | 52 |
| 19 | మండవల్లి | 56 |
| 20 | కైకలూరు | 50 |
| 21 | కలిదిండి | 61 |
| 22 | విజయవాడ (పట్టణ) | 12 |
| 23 | విజయవాడ (గ్రామీణ) (డివిజన్) | 23 |
| 24 | పెనమలూరు | 10 |
| 25 | కంకిపాడు | 25 |
| 26 | తోట్లవల్లూరు | 30 |
| 27 | ఇబ్రహీంపట్నం | 19 |
| 28 | జి. కొండూరు | 34 |
| 29 | మైలవరం | 25 |
| 30 | కంచికచర్ల | 18 |
| 31 | వీరులపాడు | 28 |
| 32 | నందిగామ | 31 |
| 33 | చందర్లపాడు | 31 |
| 34 | పెనుగంచిప్రోలు | 18 |
| 35 | జగ్గయ్యపేట | 27 |
| 36 | వత్సవాయి | 27 |
| 37 | నూజివీడు (డివిజన్) | 38 |
| 38 | ఆగిరిపల్లి | 38 |
| 39 | ముసునూరు | 32 |
| 40 | బాపులపాడు | 43 |
| 41 | గన్నవరం | 34 |
| 42 | ఉంగుటూరు | 32 |
| 43 | ఉయ్యూరు | 22 |
| 44 | వమిడిముక్కల | 38 |
| 45 | విస్సన్నపేట | 34 |
| 46 | చాట్రాయి | 33 |
| 47 | ఎ. కొండూరు | 26 |
| 48 | రెడ్డిగూడెం | 27 |
| 49 | గంపలగూడెం | 38 |
| 50 | తిరువూరు | 35 |

| డివిజన్ | గ్రా.నా.సంఖ్య |
|---|---|
| మచిలీపట్నం | 589 |
| గుడివాడ | 490 |
| విజయవాడ | 358 |
| నూజివీడు | 470 |
| | 1907 |

# ఉపయుక్త గ్రంథసూచి

# ఉపయుక్త గ్రంథ సూచి

తెలుగు:


1. ఆంధ్ర నామ సంగ్రహం. వావిళ్ళ రామస్వామి శాస్త్రి అండ్ సన్స్, మద్రాసు. 1949.
2. ఆంధ్రప్రదేశ్ దర్శిని. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్. 1976.
3. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. హైదరాబాద్. 1938
4. ఈశ్వరదత్తు, కుందూరి. ప్రాచీనాంధ్ర భూగోళము. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1963.
5. ఈశ్వరదత్తు, కుందూరి. శాసన శబ్దకోశం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1967.
6. కాకతీయ సంచిక. ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, రాజమహేంద్రవరము. 1936.
7. కృష్ణకుమారి, నాయని. 'తెలుగులో ఊళ్ళ పేర్లు'. భారతి, ఫిబ్రవరి, 1957. పుటలు 43-50.
8. కృష్ణమూర్తి, భద్రిరాజు. (సం) (వ్యవసాయ పదాలు) మాండలిక వృత్తి పదకోశం, ప్రథమ సంపుటం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1962.
9. కృష్ణమూర్తి, భద్రిరాజు. (సం) తెలుగు భాషా చరిత్ర. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1979.
10. కృష్ణా ఓటెక్టీవ్. దివి తాలూకా గ్రామనామాలు — సామాజిక, భాషా పరిశీలన. నాగార్జున విశ్వవిద్యాలయం. Ph.D సిద్ధాంత వ్యాసం 1988 (అముద్రితం).

11. కొండపనాయుడు, గొట్టిపాటి. మనమూ - మన మండలాలు (కృష్ణాజిల్లా సమగ్ర స్వరూపం). కావలి. డిసెంబర్, 1985.

12. కోటమల్లేశ్వరరావు, లక్కింశెట్టి. ఆంధ్ర జిల్లాల గ్రామనామాలు - జననిరుక్తి శివకథలు. స్రవంతి. హైదరాబాదు. జూన్, 1986. పుట 32-34.

13. కోదండరామిరెడ్డి, మరుపూరు. (సం) మాండలిక పదకోశము. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1970.

14. కోదండరామిరెడ్డి, మరుపూరు. మందాకిని- ఊరిపేర్లు. జూన్, 1955 - అక్టోబర్ 1956.

15. చంద్రశేఖరరెడ్డి, ఉగ్రాణం. నెల్లూరుజిల్లా గ్రామనామాలు - భాషా, సామాజిక పరిశీలన. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి. 1989.

16. చిన్నయసూరి. బాలవ్యాకరణము. వావిళ్ల రామస్వామి శాస్త్రి అండ్ సన్స్, మద్రాసు. 1950

17. చక్రధరరావు, లంకసాని. 'తెలుగు వ్యుత్పత్తి పదకోశం', ప్రథమ సంపుటం [అ-ఔ]. ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్టణం. 1978.

18. తిరుపతి వేంకటకవులు. 'గ్రామనామాలు', కథలు-గాథలు (3వ సంపుటం). వెల్లపిళ్ల వెంకట శాస్త్రి అండ్ సన్స్, చెన్నపురి. 1960.

19. దోణప్ప, తూమాటి. ఆంధ్ర సంస్థానములు - సాహిత్య పోషణం. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు, వాల్తేరు. 1969.

20. నారాయణరావు, చిలుకూరి. ఆంధ్రభాషా చరిత్ర. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, వాల్తేరు. 1937.

21. నారాయణరావు, చిలుకూరి. 'ఇంటిపేరు', భారతి. ఏప్రిల్, 1945. పుట. 371-76

22. ప్రతాపరెడ్డి, సురవరం. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు. 1951

23. ప్రభాకర శాస్త్రి, వేటూరి. శాసన విశేషములు. వావిళ్ల రామస్వామి శాస్త్రి అండ్ సన్స్, మద్రాసు. 1924

24. ప్రసాద భూపాలుడు. (సం) 'ఆంధ్రదేశమండలి గ్రామ సాంకేతికములు', ఆంధ్రవిజ్ఞాన సర్వస్వం ప్రథమ సంపుటం. 1938. పుట. 250-252.

25. బాలగంగాధర రావు, యార్లగడ్డ. ఒక ఊరి కథ. వి.జి.యస్. పబ్లిషర్స్, విజయవాడ. 1995.

26. భూగోళ సర్వస్వము. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంపుటాలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1971. 1974. 1976

27. బ్రౌన్, సి.పి. ఇంగ్లీషు - తెలుగు బ్రౌణ్య నిఘంటువు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1954

28. రాజగోపాల్, ఎమ్.వి. (సం) ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ గెజిటీర్స్ - కృష్ణా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్. 1977. (ఇదే కృష్ణా గెజిటీర్)

29. రాజశ్రీ, పి. గుడివాడ తాలూకా గ్రామనామాలు సామాజిక, భాషా పరిశీలన. నాగార్జున విశ్వవిద్యాలయం. 1987 ph.D సిద్ధాంత వ్యాసం అముద్రితం.

30. రాధాకృష్ణ, బూదరాజు. వాస్తుపద జాలం, మాండలిక పదకోశము, చతుర్థ సంపుటం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1968.

31. రాధాకృష్ణ, బూదరాజు. ప్రాచీనాంధ్ర శాసనాలు. (క్రీ.శ 1100 వరకు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాదు. 1971.

32. రామారావు, మారేమండ. (సం). సాతవాహన సంచిక. ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, గుంటూరు. 1950.

33. రామారావు, చేకూరి. తెలుగులో బహువచన రూప నిష్పత్తి, భారతి. జూన్, 1970.

34. రామారావు, చేకూరి. తెలుగులో సవర్ణ సమీకరణం, భారతి. సెప్టెంబర్, 1975.

35. లక్ష్మీరంజనం, ఖండవల్లి. ఆంధ్రదేశ చరిత్ర - భూగోళ సర్వస్వము, మొదటి సంపుటము. మొదటి ముద్రణ. ఆంధ్ర రచయితల సంఘము, హైదరాబాద్. 1969.

36. వీరారాజో, బి.వి. విజయనగరం జిల్లా గ్రామనామాలు - సామాజిక, భాషా పరిశీలన. నాగార్జున విశ్వవిద్యాలయం. 1986. అముద్రితం. (Ph.D సిద్ధాంత వ్యాసం)

37. విజయదత్తాత్రేయ శర్మ, వి. ఆంధ్ర జిల్లాల గ్రామ నామములు. సమీరయ పబ్లికేషన్స్, విజయవాడ. 1988.

38. విజయదత్తాత్రేయ శర్మ, వి. ఆంధ్ర ప్రాంతంలో బౌద్ధమత సూచక గ్రామనామాలు - ఒక పరిశీలన. భారతి. సెప్టెంబర్, 1986.

39. విశ్వనాథరెడ్డి, కేతు. కడప ఊర్ల పేర్లు. నవ్యపరిశోధక ప్రచురణలు, తిరుపతి. 1976.

40. వెంకటరంగయ్య, మామిడిపూడి. (సం) సంగ్రహాంధ్ర విజ్ఞానకోశం. 5వ సంపుటం. హైదరాబాద్. 1966.

41. వేంకటరమణయ్య, నేలటూరి. విష్ణుకుండినులు. హైదరాబాద్. 1973.

42. శ్యామల కామశాస్త్రి, కొట్ర. ఆంధ్ర వాచస్పత్యం. 1-4 సంపుటాలు. 1936. 1937. 1938. 1940. లక్ష్మీ ముద్రాక్షరశాల, కాకినాడ.

43. శాస్త్రి, బి. ఎన్. ఆంధ్రదేశ చరిత్ర - సంస్కృతి. మూసీ పబ్లికేషన్స్, హైదరాబాద్. 1991.

44. శేషాచార్యులు, చిత్రాల. సంస్కృతాంధ్ర పదబంధాలు. (సూక్తములు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1982.

45. శ్రీనివాసరావు, వేమూరి. పూర్వగాథాలహరి. వెంకట్రామ అండ్ కో. 1976.

46. సత్యనారాయణరావు, పి. ఎస్. కె. నూజివీడు అప్పారావులు. (M. R. అప్పారావు షష్టిపూర్తి సంచిక). నూజివీడు. 1975.

47. సత్యవతి, తేళ్ల. తెలుగువారి ఇంటిపేర్లు. జె. ఆర్. పబ్లికేషన్స్, గుంటూరు. 1987.

48. సీతారామాచార్యులు, బహుజనపల్లి. శబ్దరత్నాకరము. ది మద్రాస్ స్కూల్ బుక్ అండ్ లిటరేచర్ సొసైటీ, మద్రాసు. 1969.

49. సుబ్రహ్మణ్యం. పి. ఎస్. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1984.

50. సూర్యనారాయణ, కోటి. గ్రామనామాలు, తెలుగు వైజ్ఞానిక మాసపత్రిక. జూలై, 1989.

51. సూర్యరాయాంధ్ర నిఘంటువు. 1-6 సంపుటాలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1982.

52. సోమయాజి, గంటి జోగి. ఆంధ్ర భాషా వికాసం. చతుర్థ ముద్రణ. ట్రివేండ్ పబ్లికేషన్స్, మచిలీపట్నం. 1976

53. సోమయాజుల వరహాలు, మీరు. 'ఇంటిపేరంటే', భారతి. మార్చి, 1945. పుట 228–233.

54. సోమశేఖర శర్మ, మల్లంపల్లి. 'ప్రాచీనాంధ్ర భాషా స్వరూపము' సారస్వత వ్యాసములు. ప్రథమ సంపుటం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, హైదరాబాద్. 1969. పుట 1-18.

**ఆంగ్లం:-**

1. Burrow, T. & M. B. Emeneau. A Dravidian Etymological Dictionary. Clarendon Press, OXFORD. 1968.

2. Census of Krishna District. 1961 & 1981 A.P District Gazetteers. A.P. Govt. HYDERABAD.

3. Census of India (Fairs & Festivals of Krishna District) A.P. District Gazetteers. 1961.

4. Census of India. A Survey Report on Village Mafus Bandar: Krishna District. 1961.

5. Cunningham, A. Ancient Geography of India.

6. Epigraphica Andhrica Vol.-II & VIII Hyderabad. 1974.

7. Epigraphica India Vol III & IV, 1982.
8. George, K.M. Place Names of Southern India. 1986.
9. Jayaprakash, S. Village Names of Chengalpat District. Madhurai. Sri Durga publications. 1991.
10. Journal of Andhra Historical Research Society. XXII pages from 182 to 194. & XXIII pages from 124 to 144.
11. Lincon, B.A. A Study of the place Names of Bapatla Taluk, Guntur District. Subhashini publications, Guntur. 1992.
12. Mackenzie. G. A Manual of the Krishna District in the presidency of Madras. (1883) Reprint A.P. District Gazetteers Hyderabad. 1992.
13. Ramachandra Murthy, S.S. "A Study of place Names Earliest to 13th Century, Agamkala prakashan, Delhi.
14 South Indian Inscriptions Vol-IV, V, VI.
15. Thurston Edgar. Castes & Tribes of Southern India. Vol I to VII. Madras.